

ముహూర్తం

శ్రీ హేవళంబినామ సంవత్సరం, ఉత్తరాయణం, శిశిర ఋతువు, ఫాల్గుణ మాసం, తిథి: శుద్ధ నవమి రా. 7.57 వరకు, అనంతరం దశమి; నక్షత్రం: రోహిణి ఉ.9.13 వరకు, అనంతరం మృగశిర; అమృతకాలం: ఉ. శే 7.40 వరకు రా 11.25 నుండి 12.55; వర్జ్యం: మ. 2.25 నుండి 3.55 వరకు; దుర్ముహూర్తం: ఉ. 6.00 నుండి 7.36 వరకు; రాహుకాలం: ఉ. 9.00 నుండి 10.30వరకు; యమగండం: మ.1.30 నుండి 3.00 వరకు;

ఆంధ్రప్రభ

Estd 1938
www.prabhanews.com
Journalism first!

సంపుటి:56 • సంచిక:314 • శనివారం 24 ఫిబ్రవరి 2018 • హైదరాబాద్ * పేజీలు:12+4 • వెల: 5.00 • Published from: Hyderabad | Vijayawada | Guntur | Rajahmundry | Visakhapatnam | Tirupati | Karimnagar | Kurnool | Suryapet | Anantapur | Nellore | Nizamabad

కాళేశ్వరానికి సుప్రీంలోనూ లైన్ క్లియర్



- కేసు కొట్టేసిన అత్యున్నత న్యాయస్థానం
- ఫోరం హంటింగ్ చేస్తున్నారని ధర్మాసనం వ్యాఖ్య
- కేసుల వెనుక కాంగ్రెస్, సాక్ష్యాలతో బయటపెడతా
- అపెక్స్ కోర్టుకు హాజరైన మంత్రి హరీష్‌రావు

న్యూఢిల్లీ, ఆంధ్రప్రభ: కాళేశ్వరం పర్యావరణ అనుమతులను సవాల్ చేస్తూ దాఖలైన పిటీషన్‌ను సుప్రీంకోర్టు కొట్టివేసింది. శుక్రవారం జస్టిస్ రోహింగ్టన్ ఫాలి నారిమన్, జస్టిస్ నవీన్ సిన్హాతో కూడిన సుప్రీం ధర్మాసనం ఈ కేసును విచారణ చేసింది. కాళేశ్వరం పనులను నిలిపివేయాలని జాతీయ గ్రీన్ ట్రిబ్యునల్ ఇచ్చిన ఉత్తర్వులపై హైకోర్టు స్టే ను సవాలు చేస్తూ ఎం.డి హయతుద్దీన్ దాఖలు చేసిన పిటీషన్‌పై వాదనలు ఆలకించింది. తెలంగాణ ప్రభుత్వం తరపున సీనియర్ న్యాయవాది ముకుల్ రోహత్గీ వాదించారు. కాళేశ్వరం ప్రాజెక్టుకు ఇప్పటికే పర్యావరణ, అటవీ అనుమతులు వచ్చిన విషయాన్ని తెలిపారు. ఈ విషయాలను పిటీషన్‌లో పొందుపర్చలేదని చెప్పారు. ఈ నేపథ్యంలో పిటీషన్ నిష్ఫలమైందని ధర్మాసనం ముందు వాదించారు. అయితే పిటీషనర్ తరపు న్యాయవాది సంజయ్ ఉపాధ్యాయ వాదనలు ప్రారంభిస్తూ, హైకోర్టుకు స్టే ఇచ్చే న్యాయపరిధి లేదన్నారు. అయితే అభ్యంతరాలుంటే చెన్నై ఎన్‌జిటికి వెళ్లకుండా, ఢిల్లీ ఎన్‌జిటికి రావడమేమిటని ధర్మాసనం ప్రశ్నించింది. తొమ్మిదేళ్ల తర్వాత కోర్టుకు రావడాన్ని ప్రశ్నించింది. అలాగే ఢిల్లీ ఎన్‌జిటిని ఆశ్రయించే హక్కు తమకు ఉందని, కానీ చెన్నై బెంచ్‌లో పర్యావరణ నిపుణుడు లేడని చెప్పారు. అయితే మీరు ఫోరం హంటింగ్ చేస్తున్నారా ? అని పేర్కొంటూ పిటీషన్‌ను డిస్మిస్ చేసింది. పిటీషన్ విచారణ సందర్భంగా రాష్ట్ర నీటిపారుదలశాఖ మంత్రి హరీష్‌రావు, అడిషనల్ అడ్వకేట్ జనరల్ ➪ 10వ పేజీలో...



హెచ్-1బీ వీసాలపై ఆంక్షలు

భారత ఐటీ కంపెనీలకు కష్టాలు

వాషింగ్టన్: హెచ్-1బి వీసాల జారీని మరింత కఠినతరం చేసే ఒక సరికొత్త విధానాన్ని ట్రంప్ ప్రభుత్వం ప్రకటించింది. ఒకటి లేదా అంతకు మించి థర్డ్ పార్టీ వర్క్‌సైట్ల వద్ద నియమించబడేవారికి ఇది వర్తించనుంది. మరీ ముఖ్యంగా కొత్త విధానం భారతీయ ఐటీ కంపెనీలు, సదరు కంపెనీల ఉద్యోగులపై పెను ప్రభావంచూపనుంది. కొత్త విధానం కింద ఒక కంపెనీ ➪ 3వ పేజీలో...



చేనేత రుణమాఫీ లక్ష..!

- విధివిధానాలు ఖరారు చేసిన సర్కార్
- 2014 జనవరి 1 నుంచి 2017 మార్చి 31 వరకు రుణాలకు వర్తింపు

హైదరాబాద్, ఆంధ్రప్రభ: చేనేత కార్మికులకు రుణమాఫీ చేస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. 2014, జనవరి నుంచి 2017, మార్చి 31 మధ్యకాలంలో లక్షలోపు రుణాలు తీసుకున్న వారికి రుణమాఫీ వర్తింపజేస్తూ శుక్రవారం ఈ మేరకు ఉత్తర్వులు విడుదల చేశారు. లక్షలోపు రుణంపై అసలు, వడ్డీ కలిపి ప్రభుత్వమే చెల్లిస్తుంది. లక్షకుపైగా రుణం ఉంటే లక్షకు మించిన మొత్తాన్ని చేనేత కార్మికుడే భరించాల్సి ఉంటుంది. లక్షలోపు రుణం ➪ 3వ పేజీలో...

ఆధార్‌లేని భూములు బినామీయే

అసైన్డ్ భూములకు పాసు పుస్తకాలు

"దేశంలో ఎక్కడా లేనివిధంగా తెలంగాణ రాష్ట్రంలో భూ రికార్డుల ప్రక్షాళన జరిగింది. ఈ అనేక పీటముడులున్న ఈ క్లిష్టమైన పనిని రెవెన్యూ అధికార యంత్రాంగం రేయింబవళ్ళు ఎంతో కష్టపడి విజయవంతం చేసిన అధికార యంత్రాంగానికి ప్రత్యేక అభినందనలు" - సీఎం కేసీఆర్

- ప్రభుత్వ భూములకు పాస్ బుక్కులు
- పట్టాదారు పాసు పుస్తకాల్లో పొరపాట్లు లేకుండా క్షుణ్ణంగా పరిశీలించండి
- 22.63 లక్షల ఎకరాల భూ రికార్డులు
- 15.83 లక్షల మందికి ప్రయోజనం
- పాసు బుక్కుల పంపిణీ ఆలస్యమైనా ఫర్వాలేదు.. కొత్త తేదీ పెట్టుకుందాం
- ఎలాంటి తప్పిదాలు లేకుండా చూడాల్సిందే
- అధికారులకు సీఎం కేసీఆర్ ఆదేశాలు
- ప్రగతి భవన్‌లో ఉన్నత స్థాయి సమీక్ష

హైదరాబాద్, ఆంధ్రప్రభ: పెట్టుబడి మద్దతు పథకాన్ని అత్యంత పారదర్శకంగా అమలు చేసేందుకు భూముల రికార్డులన్నీ ఆధార్ కార్డులతో అనుసంధానం చేయాలని ముఖ్యమంత్రి కె.చంద్రశేఖరరావు అధికారులకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. ఆన్‌లైన్ రికార్డుల్లో ఏ ఒక్క రైతు కూడా ఆధార్‌తో లింకు చేసుకోకుండా ఉండకూడదని చెప్పారు. ప్రభుత్వ ఆదేశాలు బేఖాతరు చేస్తూ అనుసంధానం చేయించుకోని వారి భూములను బినామీ ఆస్తులుగా గుర్తించాలని సూచించారు. వచ్చే నెలలో పంపిణీ చేయనున్న పట్టాదారు పాసు పుస్తకాల్లో ఎలాంటి పొరపాట్లు లేకుండా చూడాల్సిన బాధ్యత రెవెన్యూ అధికారులదేనని తేల్చి చెప్పారు. ఒకటికి రెండుసార్లు క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాతే పంపిణీ ప్రక్రియను మొదలుపెట్టాలన్నారు. రైతు సమన్వయ సమితులు, వాటి విధులు, బాధ్యతలు, అధికారాలు, పట్టాదారు పాసుబుక్కులు తదితర అంశాలపై శుక్రవారం ప్రతిభవన్‌లో సీఎం ఉన్నతస్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వ్యవసాయ భూముల రికార్డులను ప్రక్షాళన చేసిన అధికారులు ఆ లెక్కల ప్రకారమే పట్టాదారు యాజమాన్య హక్కుల వివరాలను ఆన్‌లైన్‌లో పొందుపర్చాలన్నారు. ఇతర పట్టదారులతో పాటు అసైన్డ్ భూములు కలిగిన రైతులకు కూడా ఖచ్చితంగా కొత్త పట్టాదారు పాస్‌పుస్తకాలు ఇవ్వాలని ఆదేశించారు.

నిజమైన లబ్ధిదారుల స్వాధీనంలో ఉన్న భూములను గుర్తించిన తర్వాతే వాటి యాజమాన్యంపై స్పష్టత ఇవ్వాలన్నారు. ఆ రైతుల పేరుమీదే పాస్‌పుస్తకాలు తయారు చేయాలని కేసీఆర్ ఆదేశించారు, పాస్‌పుస్తకాల్లో ఎలాంటి పొరపాట్లు లేకుండా ప్రతీ ఎంట్రీని ఒకటికి రెండుసార్లు క్షుణ్ణంగా పరిశీలించాల్సిన అవసరాన్ని గుర్తుచేశారు. ఎలాంటి తొందరపాటు అవసరం లేదని సీఎం ఈ సందర్భంగా అధికారులకు చెప్పారు. వ్యవసాయ భూమి కలిగిన రైతుకు అదే గ్రామంలో వ్యవసాయేతర భూమి ఉంటే, ఆ వివరాలు కూడా పాస్‌పుస్తకంలో నమోదు ➪ 3వ పేజీలో...



ఐక్యతను సవాల్ చేస్తే

సహించం

- ఉగ్రవాదం, తీవ్రవాదంపై ఉమ్మడి పోరు
- వేర్పాటువాదులకు ఎక్కడా స్థానం లేదు
- కెనడా ప్రధాని సమక్షంలో మోదీ వ్యాఖ్యలు
- భారత్-కెనడా మధ్య ఆరు కీలక ఒప్పందాలు

11వ



2వ

క్రికెట్ ఆడిన రాష్ట్రపతి

వర్చువల్ రియాలిటీ ద్వారా బ్యాటింగ్ చేసిన రామ్‌నాథ్ కోవింద్

జినోమ్ వ్యాలీలో బయోకాన్ రీసెర్చ్ సెంటర్

- 1000 ఉద్యోగాల కల్పన
- టాస్క్‌లో జీఈ భాగస్వామ్యం
- ఫార్మా దిగ్గజాలతో మంత్రి కేటీఆర్ భేటీ



బయో ఏషియా సదస్సుకు హాజరైన వివిధ దేశాల ప్రతినిధులతో మంత్రి కేటీఆర్

2వ

రాజ్యసభ ఎన్నికల షెడ్యూల్ విడుదల

- 16 రాష్ట్రాల నుంచి 58 మంది ఎంపికకు
- తెలుగు రాష్ట్రాల్లో 6 స్థానాలకు ఎన్నికలు
- మార్చి 5న నోటిఫికేషన్.. 23న పోలింగ్

న్యూఢిల్లీ, ఆంధ్రప్రభ : దేశ వ్యాప్తంగా రాజ్యసభ సభ్యుల ఎన్నికకు కేంద్ర ఎన్నికల కమిషన్ పచ్చ జెండా ఊపింది. ఏప్రిల్ నెలతో పదవీకాలం ముగుస్తున్న 58 మంది ఎంపీ పదవులను భర్తీ చేయడానికి షెడ్యూల్ ఖరారు చేసింది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల నుంచి చెరో 3 స్థానాలు ఖాళీ అవుతున్నాయి. పదవీకాలం ముగుస్తున్న ఎంపీల్లో ఆంధ్రప్రదేశ్ నుంచి రేణుకా చౌదరి (కాంగ్రెస్), చిరంజీవి (కాంగ్రెస్), టి. దేవేందర్ గౌడ్ (తెలుగుదేశం) ఉండగా, తెలంగాణ నుంచి సీఎం రమేశ్ (తెలుగు దేశం), రాపోలు ఆనంద భాస్కర్ (కాంగ్రెస్), పాల్వాయి గోవర్ధన్ రెడ్డి (కాంగ్రెస్) ఉన్నారు. ఇందులో పాల్వాయి గోవర్ధన్‌రెడ్డి ➪ 9వ పేజీలో...

తెలంగాణ నుంచి ఖాళీలు

- రాపోలు ఆనంద భాస్కర్
- పాల్వాయి గోవర్ధన్‌రెడ్డి
- సీఎం రమేష్

ఆశావహులు

- సంతోష్ పేరు ఖరారు
- యాదవ సామాజిక వర్గం నుంచి ఐదుగురు పోటీ
- కేసీఆర్ ముమ్మర కసరత్తు

3 స్థానాలు ఏకగ్రీవం - 9లో



2వ

నీరవ్‌కు ఈడీ సమన్లు

రూ.44 కోట్ల డిపాజిట్లు, షేర్లు స్తంభన

నీరవ్ మోడీ ఇంపోర్టెడ్ వాచీలు స్వాధీనం



ఎంసెట్ ద్వారానే బీఎస్సీ ఫారెస్ట్రీ ప్రవేశాలు

ఎంసెట్ రూల్స్‌ను సవరిస్తూ ప్రభుత్వ ఉత్తర్వులు

హైదరాబాద్,ఆంధ్రప్రభ: బీఎస్సీ ఫారెస్ట్రీ కోర్సులో ప్రవేశాలను ఎంసెట్ ద్వారా చేపట్టాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇందుకు సంబంధించి ఎంసెట్ రూల్స్‌ను సవరిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులను జారీ చేసింది. ఇంటర్మీడియట్‌లో ఎంపీసీ, బైపీసీ గ్రూపులను తీసుకుని ఉత్తీర్ణులైన విద్యార్థులు బీఎస్సీ ఫారెస్ట్రీ కోర్సులో చేరడానికి అర్హులుగా ప్రకటించింది. ఇంటర్‌లో 45 శాతం మార్కులు సాధించాలి, ఎస్సీ, ఎస్టీలకు 40 శాతం వచ్చినా అనుమతిస్తారు. కోర్సులో చేరడానికి 17 సంవత్సరాలు నిండి ఉండాలి. బీసీ, జనరల్‌వారికి 22 సంవత్సరాల వరకు, ఎస్సీ, ఎస్టీలకు 25 సంవత్సరాల వరకు అనుమతి ఇస్తారని శుక్రవారం ఉన్నత విద్యా శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రంజీవ్ ఆర్ ఆచార్య జారీ చేసిన జీవో నంబర్ 5లో పేర్కొన్నారు.



2వ

ఢిల్లీ కోర్టుకు విక్రమ్ కొఠారి


థాయ్‌లాండ్ మంత్రికి మెమొంటో అందజేస్తున్న మంత్రి కేటీఆర్

జీనోమ్ వ్యాలీలో బయోకాన్
రీసెర్చ్ సెంటర్
నైపుణ్యత కలిగిన వెయ్యి ఉద్యోగాలు

- టాస్క్‌తో జీఈ భాగస్వామ్యం
- పెట్టుబడులకు థాయ్, ఇటలీ ఆసక్తి
- ఫార్మా దిగ్గజాలతో మంత్రి కేటీఆర్

హైదరాబాద్, ఆంధ్రప్రభ: హైదరాబాద్ ఫార్మారంగంలో మరో దిగ్గజ సంస్థ తమ యూనిట్‌ను నెలకొల్పేందుకు ముందుకు వచ్చింది. జినోమ్ వ్యాలీలో బయోకాన్ రీసెర్చ్ అండ్ డవలప్‌మెంట్ (ఆర్అండ్‌డి) సెంటర్ ఏర్పాటు చేయడంతో పాటు ప్రస్తుతం ఉన్న యూనిట్‌ను విస్తరించనున్నారు. రాష్ట్ర పరిశ్రమలశాఖ మంత్రి కేటీ రామారావు బయోకాన్ ఎండి మజుందార్ షాతో శుక్రవారం సమావేశం అయ్యారు. బయోకాన్ ఆర్అండ్‌డి సెంటర్ ఏర్పాటు చేసేందు కు ఆమె సంసిద్ధత వ్యక్తంచేశారు. తమ అనుబంధ కంపెనీ అయిన సింజెన్ ద్వారా ఈ యూనిట్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ యూనిట్ ద్వారా 1000 మంది ఉన్నత నైపుణ్యత కలిగిన వారికి ఉద్యోగాలు వస్తాయన్నారు. దీంతోపాటు బయోకాన్‌లోని సిబ్బందిని రెట్టింపు చేస్తామని తెలిపారు. వీటికి సంబంధించిన పూర్తి వివరాలు త్వరలో అందిస్తామని ఆమె మంత్రికి తెలిపారు. బయోకాన్ నూతన యూనిట్ ఏర్పాటును స్వాగతించిన మంత్రి కిరణ్ మంజుదార్‌కు ధన్యవాదాలు తెలిపారు.

ముఖ్యంగా తెలంగాణ ప్రభుత్వం తరఫున టెక్నాలజీ, ఇన్నోవేషన్ రంగంలో మంత్రి చేస్తున్న కార్య క్రమాలకు ఆమె అభినందనలు తెలిపారు. ఫార్మాసిటీ ఏర్పాటు గురించి మంత్రి వివరించారు. భవిష్యత్తు విస్తరణకు ఫార్మాసిటీని పరిగణలోకి తీసుకోవాలని కోరారు. హైదరాబాద్ స్టార్టప్ ఏకో సిస్టం గురించి ఈ సందర్భంగా మంత్రి ప్రస్తావించారు. మజుందార్ తదుపరి పర్యటనలో 20 స్టార్టప్‌లతో ఒక ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేస్తామని కేటీఆర్ చెప్పారు. హైదరాబాద్ నగరంపై మజుందార్ షా ప్రశంసలు కురిపించారు. నగరం భవిష్యత్తులో ఎలాంటి ఇబ్బందులు లేకుండా మరింత పురోగతి సాధించేందుకు ఆయా రంగాల్లోని నిపుణులు, పారిశ్రామికవేత్తలు, ప్రభుత్వ అధికారులతో కూడిన ఒక కమిటీని ఏర్పాటు చేయాలని షా సూచించారు.

జీఈ (సుస్థిర ఆరోగ్య సంరక్షణ పరిష్కారాలు) ప్రెసిడెంట్, సీఈవో టెర్రి బ్రెసెన్హమ్‌తో మంత్రి సమావేశమయ్యారు. మెడికల్ డివైజస్ పార్కులో పెట్టుబడులు పెట్టాల్సిందిగా ఆయనను కోరారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన టాస్క్‌తో హెల్త్‌కేర్ స్కిల్లింగ్‌లో కలిసి పనిచేసేందుకు టెర్రి సంసిద్ధం వ్యక్తంచేశారు. త్వరలోనే జినోమ్ వ్యాలీ పర్యటనకు వస్తారని ఆయన సంసిద్ధం వ్యక్తంచేశారు. హైదరాబాద్ నగరంలో దాదాపు 30 లక్షల అడుగుల ల్యాబోరేటరీ స్పేస్ ఉందని, దీన్ని వినియోగించుకోవాల్సిందిగా కేటీఆర్ కోరారు. జినోమ్ వ్యాలీలో ఏర్పాటుచేసే ఇంక్యుబేటర్‌లో జీఈ భాగస్వామ్యం కావాలని కోరారు.

థాయ్‌లాండ్ ఉప వాణిజ్యశాఖ మంత్రి చుటిమ బునియా ప్రఫసారాతో కేటీఆర్ సమావేశమయ్యారు. థాయ్ నుంచి వచ్చిన 20 కంపెనీలతో కూడిన మంత్రి బృందం తెలంగాణలోని వ్యాపార అవకాశాలపై కేటీఆర్‌తో చర్చించారు. తెలంగాణ పారిశ్రామిక విధానం, ఫార్మాసిటీ, జినోమ్ వ్యాలీ, హైదరాబాద్ నగరంలో ఫార్మా, లైఫ్ సైన్సెస్ రంగంలో ఉన్న అవకాశాలపై ఆ బృందం ఆసక్తి వ్యక్తంచేసింది. థాయ్‌లాండ్ దేశానికి భారతదేశం కీలకమైన వాణిజ్య సంబంధాలు ఉన్న దేశ మని, తొలిసారి పర్యటనలోనే ఇక్కడి పాలసీలు, పెట్టుబడి అవకాశాలు తమను ఆకట్టుకున్నాయని చుటిమా తెలిపారు.

ముంబైలో ఉండే ఇటాలియన్ కాన్సూల్ జనరల్ స్టెఫానియా కస్తాన్జాతో కేటీఆర్ సమావేశమయ్యారు. తొలిసారి హైదరాబాద్‌లో పర్యటిస్తున్న తనకు ఇక్కడి టెక్స్‌టైల్, ఫార్మాసిటీ, సినిమా పరిశ్రమ, వాటి అనుబంధ రంగాల్లో పెట్టుబడుల అవకాశాలను పరిశీలిస్తున్నామని ఆయన చెప్పారు. బయోటెక్ రంగంలో ఇటలీ దేశ ఎకో సిస్టంతో ఇక్కడి కంపెనీలతో కలిసి పనిచేసే అంశాలపై తమ దేశ కంపెనీలు ప్రయత్నిస్తున్నాయని తెలిపారు. టెక్స్‌టైల్ రంగాన్ని ఇటలీలోని ఫ్యాషన్ రంగంలో కలిపేందుకు ఉన్న అవకాశాలపై కేటీఆర్‌ను అడిగి తెలుసుకున్నారు. అగ్రిటెక్, ఫుడ్ ప్రాసెసింగ్, ఏరోస్పేస్, టెక్స్‌టైల్ రంగాల్లో పెట్టుబడులకు అవకాశాలు ఉన్నాయని, పెట్టుబడులతో వచ్చే కంపెనీలకు ప్రభుత్వం అన్ని విధాలా సహకరిస్తుందని కేటీఆర్ హామీ ఇచ్చారు. మంత్రి విజ్ఞప్తి మేరకు త్వరలోనే ఇటాలియన్ కంపెనీలతో ప్రత్యేకంగా సమావేశం ఏర్పాటు చేస్తామని, రాష్ట్రంలోని వ్యాపార అవకాశాలు, పారిశ్రామిక విధానాలు తెలియజేస్తామని ఆమె మంత్రికి హామీ ఇచ్చారు. మెర్క్‌లైఫ్ సైన్సెస్ సీఈవో ఉదిత్ బాత్ర, నోవార్టీస్, డెలాయిట్ కంపెనీల ప్రతినిధులతో మంత్రి సమావేశమై తమ యూనిట్లను ఫార్మాసిటీలో ఏర్పాటు చేయాల్సిందిగా కోరారు.

బయో ఏసియా సదస్సులో రెండవ రోజున పలువురు ఫార్మా దిగ్గజాలతో సమావేశమై రాష్ట్రంలో పెట్టుబడులకు అనుకూలంగా ఉన్న పరిస్థితులను వివరించారు. టిఎస్-ఐపాస్, ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న ఫార్మాసిటీ, సెజ్‌లు, రాయితీలు, కల్పిస్తున్న సదుపాయాల గురించి వారికి వివరించారు.

వర్చువల్ రియాల్టీ ద్వారా..
క్రికెట్ ఆడిన రాష్ట్రపతి కోవింద్

న్యూఢిల్లీ : రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ క్రికెట్ ఆడారు. అది మైదానంలో కాదు. వర్చువల్ రియాల్టీలో ఆయన క్రికెట్ ఆడారు. ఈ-స్పోర్ట్స్ ప్రోడక్ట్ ఆవిష్కరణ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ప్రెసిడెంట్ రామ్‌నాథ్.. వర్చువల్ రియాల్టీ క్రికెట్ ఆడారు. కళ్లకు వీఆర్ అద్దాలు పెట్టుకుని, చేతిలో బ్యాట్‌తో ఆయన కొన్ని షాట్స్ కొట్టారు. ఈ ఈవెంట్‌కు యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్ కూడా హాజరయ్యారు. ప్రెసిడెంట్ క్రికెట్ ఆడిన పాటోను మాత్రం మాజీ క్రికెటర్ వీరేంద్ర సెహ్వాగ్ ట్వీట్ చేశారు.

దేవాదుల పైపులైన్ లీక్



ధర్మసాగర్, ప్రభన్యూస్ : ఆకాశం వైపునకు పైపైకి 30 మీటర్ల ఎత్తు వరకు దేవాదుల పైపులైన్ నుండి నీరు పైకెగిసిన లీకేజీ సంఘటన శుక్రవారం చోటు చేసుకుంది. ధర్మసాగర్ మండలం బంజారుపల్లి గ్రామ సమీపంలోని దేవాదుల పైపులైన్ వద్ద లీకేజీ ఏర్పడింది. ఈ లీకేజీ వలన చాలా వరకు నీరు వృధాగా పోగా పక్కనే ఉన్న పంట పొలాలను మొత్తం నీరు కప్పేసింది. విషయం తెలుసుకున్న అధికారులు సంఘటన స్థలానికి చేసుకొని మరమ్మతులు పనులు చేపట్టారు.

మొన్న వేలేరు.. నేడు ధర్మసాగర్...

మొన్న వేలేరు, నేడు ధర్మసాగర్ మండలాల్లో వారం రోజుల లోపు రెండు సార్లు పైపులైన్ లీకేజీ జరిగింది. ఈ లీకేజీల వలన నీరు వృధాగా పోగా పలువురి రైతుల పంటపోలాలను నీరు ముంచెత్తింది.

శరవేగంగా ఫార్మా రంగం

- బయో ఏసియా సదస్సు ప్యానల్ చర్చలో కేటీఆర్



హైదరాబాద్, ఆంధ్రప్రభ : హైదరాబాద్‌లో శరవేగంగా ఫార్మరంగం అభివృద్ధి చెందుతోందని రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ అన్నారు. ఈ రంగం అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యతను ఇస్తోందన్నారు. ఇందులో భాగంగానే ఉన్నత ప్రమాణాలున్న సైన్స్, ఇన్నోవేషన్ పరిశోధనలకు కూడా నాందిపలికామన్నారు. నగరంలోని హెచ్ఐసీసీలో జరుగుతున్న బయో ఏసియా సదస్సులో శుక్రవారం లైఫ్ సైన్సెస్ గ్రోత్ అనే అంశంపై నిర్వహించిన ప్లానెల్ చర్చలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి కేటీఆర్ మాట్లాడుతూ, వరల్డ్‌క్లాస్ ఫార్మారంగం నగరంగా హైదరాబాద్‌ను తీర్చిదిద్దాలని రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందన్నారు. ఈ నేపథ్యంలో దేశంలోనే అతిపెద్ద ఫార్మాక్లస్టర్, ఫార్మాసిటీని హైదరాబాద్‌లో ఏర్పాటు చేయబోతున్నామని తెలిపారు. ఇప్పుడున్న జీనోమ్ వ్యాలీని మరింత విస్తరిస్తామన్నారు. దీంతో ఫార్మా, లైఫ్ సైన్సెస్, బయోటెక్ రంగాల్లో పరిశోధనలు మరింత పెరుగుతాయన్నారు. ఫార్మాలో వస్తున్న అధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని హైదరాబాద్ నగరంలోని కంపెనీలు అందిపుచ్చుకునే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ రంగంలో ఇంకా రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ జరగాల్సిన అవసరముందని కేటీఆర్ పేర్కొన్నారు. డ్రగ్స్ కంట్రోలర్ జనరల్ ఆఫ్ ఇండియా ఈశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ, ఫార్మారంగం అభివృద్ధిలో పారదర్శకత, నియంత్రణ ఉండాలన్నారు. దీని కోసం త్వరలో ఒక కీలక నిర్ణయం తీసుకోబోతున్నట్లు ఆయన వెల్లడించారు. కేవలం మూడు రోజుల క్రితమే ఈ పదవిని తానుచేపట్టానన్నారు. డాక్టర్ రెడ్డీస్ లాబరేటరీ వైస్ చైర్మన్ సతీష్‌రెడ్డి మాట్లాడుతూ, చైనా వంటి దేశంలో 2008లోనే మూడు బిలియన్ డాలర్ల నిధులను ప్రభుత్వమే వెచ్చిందన్నారు. టాప్‌మోస్ట్ సైంటిస్టులను ప్రొత్సహించి ఫార్మా రీసెర్చ్‌లో మొదటి స్థానం ఆక్రమించిందన్నారు.

వైద్య రంగంలో కొత్త ఆవిష్కరణలు

- క్యాన్సర్‌కు మెరుగైన చికిత్సలు
- సర్జరీల్లో పెరిగిన టెక్నాలజీ
- బయో ఏసియా వేదికగా మేధో మార్పిడి

హైదరాబాద్, ఆంధ్రప్రభ : అధునాతన పరిశోధనల ద్వారా ఫలవంతమైన ప్రగతిని సాధిస్తూ వైద్యరంగం నవీన ఆవిష్కరణలతో పురో గమిస్తోంది. మృత్యువుకు చేరువగా చేర్చే భయకర క్యాన్సర్ వ్యాధులకు సైతం మెరుగైన చిక్సిత్సలు అందుబాటులోకి వచ్చాయి. ప్రయోగశాలల్లో వ్యాధికారకాలను గుర్తించటంలో పరీక్షలు వ్యాధుల నిర్ధారణ నిగ్గు తేలుస్తున్నాయి.హైటెక్స్ వేదికగా జరుగుతున్న బయో ఆసియా -2018 సదస్సు అర్ధవంతమైన చర్చాగోష్టిలతో వైద్యులకు ఆధునాతన చికిత్సా పద్దతులను పరిచయం చేస్తున్నాయి. వైద్యవిద్యార్థులకు వైద్యరంగం పట్ల మరింత ఆసక్తిని పెంచుతూ మేధోమార్పిడికి బయోఆసియా వేదికగా నిలిచింది. శుక్రవారం క్యాన్సర్ వ్యాధి నిర్ధారణ, చికిత్సా పద్దతులు, ఔషధాలు అన్న అంశంపై చర్చాగోష్టి జరిగింది. డా,శాంతి నాయుడు, ప్రో,దేవేంద్ర మిశ్రా, ఫ్రాంక్‌టుషియంట్, డా.జంపన్న తదితరులు కాన్సర్ వ్యాధి చికిత్సా పద్ధతులపై మాట్లాడారు. శరీర అంతర్భాగంలో ఏప్రాంతంలో వ్యాధి కారకాలు ఉన్నాయి, వ్యాధి తీవ్రత ఏపరిస్థితిలో ఉంది అన్నది గుర్తించి శస్త్ర చికిత్సల ద్వారా క్యాన్సర్ కారకాలను సులువుగా శరీర అంతర్భాగం నుంచి వేరుచేయగలిగే పరిస్థితులు అందబాటులోకి వచ్చాయని తమ ప్రసంగాల్లో వివరించారు. పర్సనలైజ్డ్ మెడిసిన్ అన్న అంశంపై డా.శ్రీరాం మాట్లాడుతూ మెడికల్ టెక్నాలజిని అందుబాటులోకి తెచ్చేందుకు పారిశ్రామిక, ఔషధ రంగాల్లో మరింత కృషి జరగాలన్నారు. డ్రగ్ కంట్రోల్ జనరల్ ఆఫ్ ఇండియా(డిసిజీఐ) ద్వారా జరిగే ప్రాసెసింగ్‌లో జాప్యాన్ని నివారించి వివిధ రకాల అనుమతులకు సంబంధించిన అంశాల్లో వేగం పెంచాలన్నారు. బయో ఆసియా సదస్సు వల్ల వైద్యరంగంలోని ఎన్నో అధునాత ఆవిష్కరణలు పరిచయం అవుతున్నట్టు పూజా వెంకటేష్ పేర్కొన్నారు.

30 జిల్లాలకు రైతు సమన్వయ సమితుల సమన్వయ కర్తలు వీరే

హైదరాబాద్, ఆంధ్రప్రభ : రైతు సంక్షేమం, గిట్టుబాటు ధర అందజేత లక్ష్యాలుగా ప్రభుత్వ కార్యాచరణ ఊపందుకుంది. కొత్త కార్పొరేషన్ ఏర్పాటుకు సర్వం సిద్ధమయిన తరుణంలో శుక్రవారం 30 జిల్లాల రైతు సమన్వయ సమితుల సమన్వయ కర్తలను ప్రభుత్వం ప్రకటించింది.

జిల్లా	పేరు	కులం
కరీంనగర్	గుండెల్లి తిరుపతి	బిసి ముదిరాజ్
పెద్దపల్లి	కోట రాంరెడ్డి	ఓసి, రెడ్డి
జగిత్యాల	చీటి వెంకటరావు	ఓసి వెలమ
సిరిసిల్ల	గడ్డం నర్సయ్య	బిసి మున్నూరుకాపు
సిద్దిపేట	వి నాగిరెడ్డి	ఓసి రెడ్డి
మెదక్	టి సోములు	బిసి మున్నూరుకాపు
సంగారెడ్డి	వెంకటరాంరెడ్డి	ఓసి రెడ్డి
ఆదిలాబాద్	అడ్డి భోజిరెడ్డి	ఓసి రెడ్డి
మంచిర్యాల	యం గురవయ్య	బిసి పెరిక
అసిఫాబాద్	బసవత్ కార్‌విశ్వనాథ్	ఎస్సీ
నిర్మల్	ఎన్ వెంకట్‌రాంరెడ్డి	ఓసి రెడ్డి
నిజామాబాద్	బనావత్ మంజుల	ఎస్టీ లంబాడ
కామారెడ్డి	డి అంజిరెడ్డి	ఓసి రెడ్డి
వరంగల్ అర్బన్	ఈ లలితా యాదవ్	బిసి యాదవ్
వరంగల్ రూరల్	బొల్లె భిక్షపతి	ఎస్సీ
భూపాలపల్లి	పల్లా బుచ్చయ్య	బిసి పెరిక
మహబూబాబాద్	భూక్యా బాలజీ	ఎస్టీ లంబాడ
జనగాం	ఐ రమణారెడ్డి	ఓసి రెడ్డి
ఖమ్మం	నల్లమల వెంకటేశ్వరరావు	ఓసి కమ్మ
కొత్తగూడెం	అంకిరెడ్డి కృష్ణారెడ్డి	ఓసి రెడ్డి
నల్గొండ	ఈ రాంచందర్ నాయక్	ఎస్టీ లంబాడ
యాదాద్రి	కొల్పుల అమరేందర్ ముదిరాజ్	బిసి ముదిరాజ్
సూర్యాపేట	ఎస్ఏ రజాక్	ముస్లిం మైనార్టీ
మహబూబ్‌నగర్	ఎస్ బస్వరాజ్‌గౌడ్	బిసి గౌడ్
నాగర్ కర్నూలు	పోకల మనోహర్	బిసి పెరిక
గద్వాల	కె వెంకట రాములు	బిసి కురవ
వనపర్తి	పి జగదీశ్వర్‌రెడ్డి	ఓసి రెడ్డి
రంగారెడ్డి	వంగేటి లక్ష్మారెడ్డి	ఓసి రెడ్డి
వికారాబాద్	కె మహేష్‌రెడ్డి	ఓసి రెడ్డి
మేడ్చేల్	నారెడ్డి నందారెడ్డి	ఓసి రెడ్డి

నీరవ్‌కు ఈడీ సమన్లు
ఇంపోర్టెడ్ వాచీలు స్వాధీనం



- రూ.44 కోట్ల విలువైన డిపాజిట్లు, షేర్లు స్తంభన

ముంబై/న్యూఢిల్లీ: వజ్రాల వ్యాపారి నీరవ్ మోడీ గ్రూప్‌కు చెందిన దాదాపు రూ.44 కోట్ల విలువైన బ్యాంకు డిపాజిట్లు, షేర్లను స్తంభింపజేసినట్టు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్(ఈడీ) శుక్రవారం తెలిపింది. నీరవ్ మోడీకి చెందిన చోట్ల నుంచి పెద్ద సంఖ్యలో ఇంపోర్టెడ్ వాచీలను స్వాధీనం చేసుకున్నట్టు వెల్లడించింది. మనీలాండరింగ్ నిరోధక చట్టం కింద నీరవ్ గ్రూప్‌కు చెందిన రూ.30 కోట్ల నగదు కలిగిన బ్యాంక్ ఖాతాలు, రూ.13.86 కోట్ల విలువైన షేర్లను స్తంభింపజేస్తూ ఆదేశాలు జారీ చేసినట్టు ఈడీ అధికారులు తెలిపారు. గత వారం రోజుల్లో వేర్వేరు చోట్ల ఈడీ జరిపిన సోదాల్లో పెద్ద సంఖ్యలో ఇంపోర్టెడ్ వాచీలు, 176 స్టీలు అల్మరాలు, 158 బాక్సులు, 60 కంటైనర్లను స్వాధీనం చేసుకున్నట్టు చెప్పారు. దీంతో ఇప్పటిదాకా స్వాధీనం చేసుకున్న వాటి విలువ రూ.5,870 కోట్లకు చేరుకుందని తెలిపారు.

26న ఈడీ విచారణకు హాజకావాల్సిందే..

ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్(ఈడీ) మనీలాండరింగ్ నిరోధక చట్టం కింద వజ్రాల వ్యాపారి నీరవ్ మోడీ, ఆయన భార్య, అమెరికా పౌరురాలు అమీ, నీరవ్ మేనమామ మెహుల్ చోక్సీలకు తాజాగా సమన్లు జారీ చేసింది. ఈ నెల 26న ముంబైలో ఈడీ కార్యాలయంలో విచారణకు హాజరు కావాలని వారిని ఆదేశించింది. నీరవ్ మోడీ గురువారం ఈడీ ఎదుట గైర్హాజరు కావడంతో ఆయనకు తాజాగా సమన్లు జారీ చేసింది.

బ్యాంకుల్లో లొసుగులు నిజమే.. సరిదిద్దాలి
పిఎన్‌బి మాజీ ఎండి ఉషా

కోర్ బ్యాంకింగ్ సిస్టమ్(సిబిఎస్)కు స్విఫ్ట్ లింకేజీ వైఫల్యం పంజాబ్ నేషనల్ బ్యాంకు(పిఎన్‌బి)లో రూ.11,400 కోట్ల కుంభకోణానికి దారి తీసిందని పిఎన్‌బి మాజీ మేనేజింగ్ డైరెక్టర్, సిఇఒ ఉషా అనంత సుబ్ర మణియన్ శుక్రవారం విలేకరుల ఎదుట అంగీకరించారు. పిఎన్‌బి కుంభకోణం 2011లో పురుడుపోసుకుంది. ఉషా అనంతసుబ్రమణియన్ 2011 జులై నుంచి 2013 నవంబరు దాకా పిఎన్‌బి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా పనిచేశారు. అనంతరం పిఎన్‌బి మేనేజింగ్ డైరెక్టర్, సిఇఒగా 2015, ఆగస్టు నుంచి 2017 మే వరకు విధులు నిర్వర్తించారు. ప్రస్తుతం ఆమె అలహాబాద్ బ్యాంక్ మేనేజింగ్ డైరెక్టర్, సిఇఒగా వ్యవహరిస్తున్నారు.

తమ బ్యాంకులో కూడా స్విఫ్ట్‌ను సిబిఎస్‌కు లింక్ చేయలేదని ఉషా తెలిపారు. లొసుగులు ఎప్పుడూ ఉంటాయి. ఎందుకంటే టెక్నాలజీ అత్యంత వేగంగా అడ్వాన్స్ అవుతున్నది. ఇవాళ ఉన్నది రేపటికి పాతపడి పోతున్నది. దానికి తగ్గట్టుగా మీరు అప్‌గ్రేడ్ కాలేరు అని ఆమె అన్నారు. ఆ క్రమంలో నిఘా వ్యవస్థను మరింత నిశితంగా పరిశీలించాల్సిన సమయం మాకు (బ్యాంకులకు) ఆసన్నమైంది అని తెలిపారు. లొసుగులు లేని విధంగా గరిష్టమైన భద్రతకు అన్ని రకాల చర్యలు తీసుకోవాల్సి ఉంది అని అన్నారు. సిబిఎస్‌తో స్విఫ్ట్ లింకేజీ ప్రక్రియను ఏప్రిల్ 30 లోగా పూర్తి చేయాలని భారతీయ రిజర్వు బ్యాంకు(ఆర్‌బిఐ) బ్యాంకులను ఆదేశించిందని తెలిపారు.

గత వారం జరిగిన ఐబీఏ సమావేశంలో ఏం నిర్ణయం తీసుకున్నది తనకు తెలియదని ఒక ప్రశ్నకు సమాధానంగా ఉషా అనంత సుబ్ర మణియన్ చెప్పారు. సమావేశానికి హాజరైన బ్యాంకర్లలో ఆమె కూడా ఉన్నారు.

నీరవ్, చోక్సీలది జన్ ధన్ లూటీ యోజన

పిఎన్‌బి కుంభకోణంలో అభియోగాలు ఎదుర్కొంటున్న నీరవ్ మోడీ, తదితరులకు పై స్థాయిలో రక్షణ లభిస్తున్నదని కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి శక్తిసిన్హ్‌గోహిల్ ఆరోపించారు. నీరవ్, చోక్సీలు జన్ ధన్ లూటీ యోజన లాంటి స్కీములతో రూ.5 వేల కోట్ల భారతీయుల సొమ్మును స్వాహా చేశారని విమర్శించారు.

కోహ్లీ ఇప్పటికీ మా బ్రండ్ అంబాసిడరే : పీఎన్‌బీ



క్రికెటర్ విరాట్ కోహ్లీ ఇప్పటికీ తమ బ్రాండ్ అంబాసిడర్‌గా కొనసాగుతున్నారని కుంభకోణంతో కునారిల్లుతున్న పంజాబ్ నేషనల్ బ్యాంక్(పిఎన్‌బి) శుక్రవారం స్పష్టం చేసింది. రూ.11,400 కోట్ల కుంభకోణంపై పరిశోధనకు బ్యాంకు ప్రయిస్ వాట ర్‌హౌస్ కూప ర్స్ (పిడబ్ల్యుసి) ఆడిట్ కంపెనీని నియో గించుకున్నందంటూ వచ్చిన వార్తలను తోసిపుచ్చింది. పిఎన్‌బి తన ప్రతి ఖాతాదారునకు విత్ డ్రాయల్ పరిమితిని రూ.3,000 కు విధించిందంటూ సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్న వార్తలను ఖండించింది. అది పూర్తిగా నిరాధారం. అలాంటి పరిమితి విధంచలేదు. సాధారణ బ్యాంకింగ్ కార్యకలాపాలు ఎప్పటిలాగానే కొనసాగుతున్నాయని పిఎన్‌బి తెలిపింది. రిజర్వు బ్యాంకు, ప్రభుత్వం ఇతర బ్యాంకులకు మోసపూరిత మొత్తాన్ని చెల్లించాలని బ్యాంకును ఆదేశించిందంటూ వచ్చిన వార్తలపై స్పందిస్తూ ఆ వార్తలు పూర్తిగా అవాస్తవమని పిఎన్‌బి పేర్కొంది. అలాంటి ఆదేశాలు అందుకోలేదని స్పష్టం చేసింది.

నీరవ్ కాంట్రాక్టుకు ప్రియాంక గుడ్‌బై



నీరవ్ మోడీ బ్రాండ్‌తో కుదుర్చుకున్న కాంట్రాక్టును సినీ నటి ప్రియాంక చోప్రా ఉపసంహరించుకున్నట్టు ఆమె అధికారప్రతినిధి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. పిఎన్‌బీ కుంభకోణంలో నీరవ్ మోడీపై అభియోగాలతో ప్రియాంక ప్రచార ప్రకటనల కాంట్రాక్టు నుంచి వైదొలుగుతున్నట్టు చెప్పారు. నీరవ్ మోడీ బ్రాండ్ కోసం సిద్ధార్థ మల్హోత్రాతో కలిసి ఆమె ఒక టివీ యాడ్‌లో కనిపించారు. కాంట్రాక్టు అయిపోవడంతో తానెలాంటి న్యాయపరమైన చర్య తీసుకోవడంలేదనని సిద్ధార్థ తెలిపారు. మోడీ మేనమామ మెహుల్ చోక్సీకి చెందిన గీతాంజలి జెమ్స్ యాడ్‌లో కనిపించిన మరో నటి బిపాసా బసుతో కాంట్రాక్టు ముగిసినప్పటికీ ఆమె ఫొటోలు వాడుకుంటున్నారు. అయితే దీనిపై తామెలాంటి న్యాయపరమైన చర్యకు ఉపక్రమించడంలేదని బిపాసా బసు అధికార ప్రతినిధి తెలిపారు.

వేరొకరు పారిపోతే...
నన్ను బలిపశువు చేస్తారా?


ఢిల్లీలోని పాటియాల కోర్టుకు హాజరవుతున్న రొటోమాక్ పెన్స్ యజమాని విక్రమ్ కతారి, కుమారుడు రాహుల్.

- సీబీఐకి ముఖం చెల్లడం లేదు
- కోర్టులో రొటోమాక్ కొఠారి వాదన
- ఒక రోజు ట్రాన్సిట్ రిమాండ్ విధింపు
- లక్నోకు తరలింపు

న్యూఢిల్లీ: రూ.3,695 కోట్ల రుణ ఎగవేత కేసుకు సంబంధించి రొటోమాక్ యజమాని విక్రమ్ కొఠారి, ఆయన కుమారుడు రాహుల్‌లకు ఢిల్లీలో అదనపు మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్ సమర్ విశాల్ శుక్రవారం ఒక రోజు ట్రాన్సిట్ రిమాండ్‌కు పంపించారు. వారిని లక్నో తీసుకువెళ్లేందుకు రెండు రోజుల ట్రాన్సిట్ రిమాండ్ కోసం నిందితులను మేజిస్ట్రేట్ ముందు సిబిఐ హాజరుపరిచింది. నేరం అంతర్జాతీయ పరిణామాలకు దారి తీస్తుందని, నేరం చేసిన విధానం తెలుసుకునేందుకు, బ్యాంకును మోసగించి స్వాహా చేసిన సొమ్మును స్వాధీనం చేసుకునే నిమిత్తం నిందితులను రిమాండ్‌కు పంపించాలని కోర్టును అభ్యర్థించింది. న్యాయ లబ్ధిలో భాగంగా నిందితులను లక్నోలో ప్రత్యేక జడ్జి ఎం.పి.చౌదరి ఎదుట హాజరుపరచాల్సి ఉందని విన్నవించుకుంది. నిందితులు ఉత్తరప్రదేశ్‌లో ఉండటం అవసరం కాబట్టి వారిని 24 గంటల్లోగా సంబంధిత కోర్టు ఎదుట హాజరుపరచాలని సిబిఐని జడ్జి ఆదేశించారు. ఇద్దరు నిందితులను సిబిఐ గురువారం అరెస్టు చేసింది. వాదోపవాదాల సందర్భంగా రిమాండ్ కోసం సిబిఐ చేసుకున్న అభ్యర్థనను కొఠారీల తరఫు అడ్వకేట్ ప్రమోద్ కుమార్ దూబే వ్యతిరేకించారు. మీ నిందితుల్లో ఒకరు దేశం విడిచి పారిపోవడంతో ముఖం చెల్లక నన్ను బలిపశువు చేశారు. నేను ఎక్కడా దాక్కోలేదు. నా కస్టడీ వెనుక ఎవరు దాగి ఉన్నారనేది ప్రశ్నార్థకంగా మారిందని కొఠారీల తరఫున దూబే నిలదీశారు.

ఆర్థిక అక్రమాలపై ఉక్కుపాదం



- ప్రజాధనం లూటీ సహించం
- పీఎన్‌బీ కుంభకోణంపై మోడీ పరోక్ష వ్యాఖ్యలు

న్యూఢిల్లీ: తమ ప్రభుత్వం అవినీతిని ఏ మాత్రం సహించదని, అన్ని రకాల ఆర్థిక అక్రమాలపై ఉక్కు పాదం మోపుతున్నదని ప్రధాని నరేంద్ర మోడీ అన్నారు. ఈ ప్రభుత్వం ఆర్థిక వ్యవహారాలకు సంబంధించిన అక్రమాలపై కఠిన చర్యలు తీసుకుంటున్నది. మున్ముందు కొనసాగిస్తుంది. ప్రజా ధనం అక్రమార్జనను ఈ వ్యవస్థ అంగీకరించదు అని స్పష్టం చేశారు. మోడీ శుక్రవారం ఇక్కడ జరిగిన అంతర్జాతీయ వాణిజ్య శిఖరాగ్ర సదస్సు వేదికపై పిఎన్‌బి కుంభకోణంపై పెదవి విప్పారు. పంజాబ్ నేషనల్ బ్యాంక్ లేదా ప్రధాన నిందితుడు నీరవ్ మోడీ పేరు ప్రస్తావించకుండా రెండవ అతిపెద్ద బ్యాంకింగ్ కుంభకోణంపై ప్రభుత్వ వైఖరిని ప్రధాని తేటతెల్లం చేశారు. ప్రజా ధనం లూటీని ప్రభుత్వం సహించదని హెచ్చరించారు. ఆర్థిక సంస్థలు, ఆడిటర్లు, రెగ్యులేటర్లు వారి విధులను పూర్తి అంకితభావంతో చేయాలని ప్రధాని కోరారు. నియమ నిబంధనలు, విధానాల రూపకల్పన విధులను నిర్వర్తించేవారు వారి కర్తవ్యాన్ని విలువలతో, అంకిత భావంతో చేపట్టాలని విజ్ఞప్తి చేస్తున్నాను అని మోడీ అన్నారు. మరీ ముఖ్యంగా పర్యవేక్షణ, నిర్వహణ బాధ్యతల్లో ఉన్నవారికి కూడా ఈ విజ్ఞప్తి వర్తిస్తుందని తెలిపారు.


ఢిల్లీ-గుర్‌గావ్ మధ్య రైతుల ధర్నాతో భారీ ట్రాఫిక్ జామ్

వచ్చే నెలాఖరు నాటికి
ప్రతి గ్రామానికీ శుద్ధినీరు

- యుద్ధప్రాతిపదికన పైప్‌లైన్ పనులు పూర్తి చేయించండి
- ఇంటింటికీ నల్లాలు ఇగించడంలో ఎమ్మెల్యేలు చొరవ చూపాలి: సీఎం కేసీఆర్

హైదరాబాద్, ఆంధ్రప్రభ : ముందుగా ఎంచుకున్న లక్ష్యాల మేరకు ఈ ఏడాది మార్చి నెలాఖరు నాటికి రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి గ్రామానికీ శుద్ధిచేసిన తాగునీటికి అందిం చాలని ముఖ్యమంత్రి కె.చంద్రశేఖరావు స్పష్టం చేశారు. ప్రతిష్టాత్మకమైన మిషన్ భగీరథ పథకాన్ని విజయవంతంగా ముందుకు తీసుకెళ్లగలిగితే రాష్ట్ర ప్రతిష్ట రెండింతలు పెరుగుతుందని ఆయన ఆకాంక్షించారు. ఇప్పటికే ఈ పనులు పురోగతి దిశగా కొనసాగుతున్నప్పటికీ యుద్ధప్రాతిపదికన పూర్తి చేయించాలని అధికారులను ఆదేశించారు. ఇంటింటికీ నల్లాలను బిగించే కార్యక్రమాన్ని స్థానిక శాసనసభ్యులు స్వయంగా పర్యవేక్షించాలన్నారు. ఈ అంశంపై శుక్రవారం ప్రగతి భవన్‌లో ప్రత్యేకంగా సమీక్షా సమావేశం నిర్వహిం చారు. ఈ పథకంలో ఎంచుకున్న లక్ష్యాలు, పనుల పురోగతిని అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సీఎం కేసీఆర్ మాట్లాడుతూ, ఈ ఏడాది మార్చి నాటికి అన్ని గ్రామాలకు మంచినీళ్ళు సరఫరా చేస్తామని ప్రజలకు ఇచ్చిన హామీని గడువులోగా పూర్తి చేయాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. గ్రామాలకు పైప్‌లైన్లు వేసుకుంటూనే సమాంతరంగా గ్రామాల్లో అంతర్గత పైప్‌లైన్ల నిర్మాణ పనులు కూడా చేపట్టాలని చెప్పారు. గ్రామాల్లో అంతర్గత పైప్‌లైన్లు నిర్మించి, ఇంటింటికి నల్లాలు బిగించి మంచినీళ్ళు సరఫరాచేసే విషయంలో ఎమ్మెల్యేలతో పాటు ప్రజా ప్రతినిధులు బాధ్యతగా చొరవ చూపాలని కోరారు. మార్చి చివరి నాటికి తప్పనిసరిగా రాజధాని నగరం హైదరాబాద్ చుట్టూ ఉన్న ఔటర్ రింగ్‌రోడ్డు (ఓఆర్ఆర్) లోపల గ్రామాలన్నింటిలో ఇంటింటికి మంచినీరు సరఫరా చేయాలని నిర్దేశించారు. ఈ సమావేశంలో మిషన్ భగీరథ వైస్‌చైర్మన్ వేముల శ్రీకాంత్‌రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎస్‌కే జోషి, ముఖ్య కార్యదర్శి నర్సింగ్‌రావు, స్మితా సబర్వాల్ తదితరులు పాల్గొన్నారు.

అసైన్డ్ భూములకు పాస్ పుస్తకాలు

(మొదటిపేజీ తరువాయి)

చేయాలన్నారు. అందుకోసం అదనపు కాలమ్ పెట్టాలని సూచించారు. ప్రతి పాస్ పుస్తకానికి ఆధార్‌కార్డు నెంబరు కూడా ఖచ్చితంగా అనుసంధానం చేయాలని చెప్పారు. మార్చి 11న పట్టాదారు పాస్‌పుస్తకాలన్నీ పంపిణీచేసి తీరాలనే తొందరలో పొరపాట్లు జరగడానికి ఏమాత్రం ఆస్కారం ఇవ్వొద్దని పేర్కొన్నారు. అసైన్డ్ భూములు కలిగిఉన్న రైతులకు సంబంధించిన పట్టాదారు పాస్‌పుస్తకాల ముద్రణ కూడా పూర్తి చేయడంతో పాటు, పాస్ పుస్తకంలో నమోదయ్యే వివరాలను క్షుణ్ణంగా పరిశీలించడానికి కొంత సమయం తీసుకున్నా అభ్యంతరం లేదని సీఎం స్పష్టంచేశారు. భూ రికార్డులకు ఆధార్‌కార్డు లింక చేయడానికి కొంతమంది ముందుకు రావడం లేదని, ఇప్పటికైనా వారు ఆధార్‌కార్డు నెంబర్ నమోదు చేయించుకోవాలన్నారు. లేనట్లయితే ఆ భూములను బినామీ ఆస్తులుగా గుర్తించాల్సి వస్తుందని కేసీఆర్ వెల్లడించారు. ''దేశంలో ఎక్కడా లేనివిధంగా తెలంగాణ రాష్ట్రంలో భూ రికార్డుల ప్రక్షాళన జరిగింది. ఈ అనేక పీఠముడులున్న ఈ క్లిష్టమైన పనిని రెవెన్యూ అధికార యంత్రాంగం రేయింబవళ్ళు ఎంతో కష్టపడి విజయవంతం చేశారు'' అని పేర్కొంటూ అధికార యంత్రాంగానికి ప్రత్యేక అభినందనలు తెలిపారు. ''రికార్డుల ప్రక్షాళన తర్వాత వచ్చిన వివరాలన్నీ ధరణి వెబ్‌సైట్‌లో నమోదుచేసి పని జరుగుతున్నది. ఆ వివరాల ఆధారంగా కొత్త పాస్‌పుస్తకాలు పంపిణీ చేయాలని నిర్ణయించాం. సొంత భూమి కలిగిన రైతులతో పాటు ప్రభుత్వం అసైన్డ్ చేసిన భూమిని సాగు చేసుకుంటున్న రైతుల వివరాలు కూడా సేకరించాలి. వారికి కూడా కొత్త పట్టాదారు పాస్ పుస్తకాలు ఇవ్వాలి. ఇందుకోసం కొంత సమయం పడుతుంది. అయినా ఫర్వాలేదు. తొందరపాటు ఏమాత్రం వద్దు'' అంటే సీఎం కేసీఆర్ మార్గనిర్దేశం చేశారు.

''వ్యవసాయ భూములకు సంబంధించిన అంశంపై జిల్లా కలెక్టర్లతో మాట్లాడి ఖచ్చితమైన వివరాలు తెప్పించాలి. అసైన్డ్‌దారులకు కూడా భూమి యాజమాన్య హక్కులపై స్పష్టత ఇవ్వాల్సిన అవసరం ఉంది. పాస్‌పుస్తకాల్లో నమోదయ్యే వివరాలను ఒకటి, రెండుసార్లు క్షుణ్ణంగా పరిశీలించాలి. తొందరపాటుతో పొరపాట్లు దొర్లే అవకాశం ఉంది. మార్చి 11న పట్టాదారు పాస్‌పుస్తకాల పంపిణీ చేయాలని నిర్ణయించిన మాట నిజం. అయితే అసైన్డ్ భూముల యజమానులను గుర్తించడం, వివరాలను పరిశీలించడం, వ్యవసాయేతర భూముల వివరాలు కూడా నమోదు చేయడంలాంటి పనులన్నీ చేయడానికి కొంత సమయం పడుతుంది'' అని ముఖ్యమంత్రి వ్యాఖ్యానించారు. ఆ తేదీ నాటికి పాస్ పుస్తకాల ముద్రణ పూర్తికాకుంటే మరో తేదీని పెట్టుకుందామని అన్నారు. పాస్‌పుస్తకాల తయారీ పక్కాగా జరిగిన తర్వాతే పంపిణీ కార్యక్రమం చేపట్టాలని చెప్పారు.

''భూ రికార్డులను పక్కాగా నిర్వహించాలనే ఉద్దేశంతో ఆధార్ నెంబర్‌ను అనుసంధానం చేయాలని నిర్ణయించాం. మేడ్చల్, రంగారెడ్డితో పాటు కొన్ని జిల్లాల్లో కొందరు తమ ఆధార్ నెంబర్‌ను అనుసంధానం చేయించుకోలేదు. అలాంటి వారు ఇప్పటికైనా అధికారులకు ఆధార్ నెంబర్ ఇవ్వాలి. ఆధార్ నెంబరు ఇవ్వని వారి భూములను బినామీలుగా గుర్తిస్తామని గ్రామాల్లో ప్రచారం చేయండి'' అని సీఎం స్పష్టంచేశారు. ఈ సమావేశంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎస్‌కే జోషి, ప్రభుత్వ సలహాదారు అనురాగ్ శర్మ, ముఖ్య కార్యదర్శులు నర్సింగ్‌రావు, రాజేశ్వర్ తివారి, భూరికార్డుల ప్రక్షాళన కార్యక్రమం ప్రత్యేక అధికారి వాకాటి కరుణ, సీఎం కార్యదర్శి స్మితా సబర్వాల్ తదితరులు పాల్గొన్నారు.



ప్రగతిభవన్‌లో శుక్రవారం కొత్త పాస్ పుస్తకాల పంపిణీపై ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి కేసీఆర్ సమీక్ష

చేనేత రుణమాఫీ లక్ష..!

(మొదటిపేజీ తరువాయి)

ఉన్న చేనేత కార్మికుడు ఎవరైనా రుణం చెల్లించి ఉంటే వారికి ప్రభుత్వం పూర్తిగా రీయింబర్స్ చేస్తుందని ఆ ఉత్తర్వులో పేర్కొన్నారు. ఈ రుణమాఫీ ద్వారా 4,400 మంది లబ్ధి పొందనున్నారు. ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయంతో ఖజానాపై రూ.20 కోట్ల మేరకు భారం పడుతుందని అధికారులు అంచనా వేశారు.

హెచ్-1బీ వీసాలపై ఆంక్షలు

(మొదటిపేజీ తరువాయి)

తన హెచ్1బి ఉద్యోగి ఒక థర్డ్ పార్టీ వర్క్‌సైట్ వద్ద ప్రత్యేక హోదాలో అసైన్‌మెంట్లను కలిగి ఉన్నట్టు నిరూపించడానికి మరింత ప్రయాసపడాల్సి ఉంటుంది. హెచ్-1బి ప్రోగ్రామ్ తాత్కాలిక అమెరికా వీసాలను ఇస్తుంది. అది అర్హులైన అమెరికన్ వర్కర్ల కొరత ఉన్న రంగాల్లో అత్యధిక నైపుణ్యం కలిగిన విదేశీ నిపుణులను నియమించుకునేందుకు కంపెనీలను అనుమతిస్తుంది.

హెచ్-1బి వీసాల ద్వారా అత్యధిక లబ్ది పొందిన కంపెనీల్లో ఉన్న భారతీయ ఐటీ కంపెనీలు థర్డ్ పార్టీ వర్క్‌సైట్ల వద్ద పెద్ద సంఖ్యలో తమ ఉద్యోగులను నియమించాయి. అమెరికన్ బ్యాంకింగ్, ట్రావెల్ మరియు కమర్షియల్ సేవలు ఆన్ సైట్‌పై వాటి పనులు చేయించుకోవడానికి భారత్‌కు చెందిన ఐటీ వర్కర్లపై ఆధారపడతాయి. ఏడు పేజీల విధానం ద్వారా గురువారం ప్రకటించిన కొత్త చర్య యూఎస్ సిటిజన్‌షిప్ అండ్ ఇమ్మిగ్రేషన్ సర్వీసెస్‌కు(యుఎస్‌సిఐఎస్) మరిన్ని అధికారులు ఇస్తుంది. ఒక థర్డ్ పార్టీ వర్క్ సైట్ వద్ద నిర్దేశిత కాలవ్యవధికి పనిచేసేందుకు ముందుకు వచ్చే ఉద్యోగులకు మాత్రమే హెచ్1బి వీసా జారీ చేస్తుంది. ఆ పద్ధతిలో జారీ చేసే హెచ్-1బి వీసాల కాలపరిమితి మూడేళ్ళ కన్నా తక్కువ ఉంటుంది. ఇది ఏకమొత్తంగా మూడేళ్లకు వీసాలు జారీ చేసే సంప్రదాయాన్ని తిరగరాస్తున్నది. వీసాల ఫైలింగ్ సీజను మొదలు కానున్న తరుణంలో తక్షణం అమల్లోకి వచ్చేలా కొత్త మార్గదర్శనం జారీ కానుంది. 2018, అక్టోబర్ ఒకటవ తేదీ నుంచి ప్రారంభమయ్యే ఆర్థిక సంవత్సరానికిగాను వీసాల ఫైలింగ్ సీజను ఏప్రిల్ రెండవ తేదీ నుంచి మొదలవుతుందని భావిస్తున్నారు.

ప్రభుత్వ భూములకూ పాస్ పుస్తకాలు

- అసైన్డ్ భూములకు యాజమాన్య హక్కులు
- 22.63 లక్షల ఎకరాల భూములకు రికార్డులు
- 15.83 లక్షల మందికి ప్రయోజనం
- సీఎం కేసీఆర్ నిర్ణయం

హైదరాబాద్, ఆంధ్రప్రభ : పేదలకు చెందిన అసైన్డ్ భూములపై వారికి యాజమాన్య హక్కులు దక్కనున్నాయి. ఇప్పటి వరకూ పట్టా కాగితాలకే పరిమితమైన ఈ భూములకూ పట్టాదార్ పాస్ పుస్తకాలిచ్చి వారికి సమున్నత హోదా కల్పించాలని ప్రభుత్వం నిర్ణయించింది. తద్వారా రాష్ట్రంలోని 22,63,139ఎకరాల అసైన్డ్ భూములకు చెందిన 15.83లక్షల మందికి భూ యాజమాన్య హక్కుల కల్పన మార్చి 11 తర్వాత సాధ్యం కానున్నది. కులాల వారీగా కూడా భూ సేకరణ లబ్దిదారుల వివరాలు గుర్తించారు. వివిధ వర్గాల వారీగా 4,79,897మంది ఎస్సీలకు 5లక్షల 62వేల 789 ఎకరాలను, 3లక్షల 8వేల 48మంది ఎస్టీలకు 6లక్షల 66 వేల 37ఎకరాలను, 6లక్షల 14వేల 325 మంది బీసీలకు 7లక్షల 90వేల 679 ఎకరాలను, 37879మంది మైనార్టీలకు 54వేల 625 ఎకరాలను, లక్షా 5వేల 183మంది ఓసీలకు 1,42,733 ఎకరాలను భూమిని అసైన్డ్ చేసింది. ఇందులో 84,706ఎకరాల భూమి ఇతరుల చేతుల్లో ఉన్నట్లుగా నిర్ధారించిన సర్కార్ వాటిపై సమగ్ర వివరాలను సేకరించింది. 1,85,101 ఎకరాలతో అసిఫాబాద్ మొదటి స్థానంలో ఉండగా, భద్రాద్రి కొత్తగూడెంలో 1,66,557 ఎకరాలు, నల్గొండలో 1,38,686ఎకరాలు, కామారెడ్డిలో 1,33,157 ఎకరాల అసైన్డ్ భూములు ఉన్నాయని గుర్తించారు.

దేశంలోనే అత్యధికంగా భూమిలేని నిరుపేదలకు ప్రభుత్వ భూములు పంచిన జాబితాలో ఇరు తెలుగు రాష్ట్రాలు ముందంజలో ఉండి చరిత్ర సృష్టించాయి. రెండు రాష్ట్రాల్లో 50లక్షల ఎకరాలు పేదలకు పంపిణీ చేశారు. ఇది దేశం మొత్తంలో పంపిణీ అయిన భూముల్లో దాదాపు 28శాతంగా ఉందని లెక్కలు ధృవీకరిస్తున్నాయి. సీలింగ్ మిగులు భూములు, భూదాన్ భూములు, వివిధ పథకాల కింద కొనుగోలు చేసి పంచిన భూములను కలుపుకుంటే ఈ లెక్క 60 లక్షల ఎకరాల పైమాటే. అయితే పేదలకు పంపిణీ చేసిన వ్యవసాయ, ఇంటిస్థలాల భూములు అన్యాక్రాంతం కాకుండా కాపాడేందుకు ఉమ్మడి రాష్ట్రంలో 1977లో అసైన్డ్ భూముల బదలాయింపు నిషేద చట్టం(పీఓటి 77) అమలులోకి తెచ్చింది. కాగా ఇటీవలే జిల్లా కలెక్టర్లనుంచి సేకరించిన సమాచారం మేరకు 98 వేల అసైన్డ్ భూములు ఇతరుల చేతుల్లోకి చేరినట్లుగా గుర్తించారు. పట్టా ఒకరి పేరుతో ఉండగా పొజిషన్‌లో మరొకరు ఉండటం, కొందరి భూములు నాలుగైదు చేతులు మారడం, కొందరి భూములు వివాదాల్లో ఉండటం, కోర్టు పరిధిల్లో పేరుకుపోవడం వంటి సమస్యలు నెలకొన్నాయి.

కాగా అసైన్డ్ భూముల అన్యాక్రాంతం ఎక్కువగా విలువైన భూములకు నిలయమైన రంగారెడ్డి జిల్లాలోనే జరిగినట్లుగా ప్రభుత్వానికి నివేదిక అందింది. రంగారెడ్డి పూర్వపు జిల్లా పరిధిలో దాదాపు 6500 ఎకరాల అసైన్డ్‌భూమి ప్రైవేటు పరం అయినట్లుగా అధికారులు ప్రాథమికంగా నిర్ధారించారు. ప్రధానంగా సరూర్‌నగర్, మహేశ్వరం, బాలాపూర్, రాజేంద్రనగర్, శంషాబాద్ ఇబ్రాహీంపట్నం, గండిపేట, షాద్‌నగర్, చేవెళ్ల ప్రాంతాల్లో చేతులు మారినట్లుగా గుర్తించారు. రంగారెడ్డి జిల్లాలో 51363 మందికి 83268 ఎకరాల భూమిని అసైన్డ్ చేశారు. కాగా ఉప్పల్, వికారాబాద్, మేడ్చేల్, కుత్బుల్లాపూర్, చేవెళ్ల వంటి ప్రాంతాల్లో భూములకు ఉన్న అధిక ధరల కారణంగా విలువైన అసైన్డ్ భూములు చేతులు మారాయి.

నిలకడగా సీఎం సతీమణి ఆరోగ్యం

హైదరాబాద్ , ఆంధ్రప్రభ : సీఎం కేసీఆర్ సతీమణి శోభ ఆరోగ్యం నిలకడగా ఉండడంతో శుక్రవారం ఆమెను ఆస్పత్రి డిశ్చార్జీ చేశారు. స్వల్ప అస్వస్థకు గురికావడంతో ఆమెను సోమాజీగూడ లోని యశోధ ఆస్పత్రిలో బుధవారం అర్ధరాత్రి చేర్పించారు. గురువారం ఆమెకు పరీక్షలు నిర్వహించడంతో డయేరియా వచ్చినట్టు నిర్ధారణ అయ్యింది. దీనికి సంబంధించి ఆమెకు చికిత్స నిర్వహించడంతో ప్రస్తుతం ఆమె పూర్తిగా కోలుకుంది. దీంతో ఆమెను ఆస్పత్రి నుంచి శుక్రవారం డిశ్చార్జ్ చేసినట్టు యశోద ఆస్పత్రి వర్గాలు తెలిపాయి.

ఆనంద నగరాల సదస్సు వేదిక బెజవాడ

అమరావతి ఆంధ్రప్రభ: ఈ ఏడాది ఏప్రిల్ మాసంలో జరుగనున్న ఆనంద నగరాల సదస్సు-2018 కు అమరావతి రాజధాని నగరం విజయవాడ వేదిక కానుంది. భారతదేశంలో అతిపెద్ద హరిత నగరంగా అమరావతి రూపొందనుంది. అంతటా పచ్చదనానికి ప్రభుత్వం ప్రాధాన్యతిస్తోంది. ప్రజా రాజధానిగా అమరావతి అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో నిర్మితమవుతున్న తరుణంలో అమరావతి రాజధానిలో ఆనంద నగరాల సదస్సు--2018 జరగడం రాజధాని ప్రజలకు గర్వకారణంగా భావించవచ్చు. ఈ ఏడాది ఏప్రిల్ 10వ తేదీ నుంచి 12వ తేదీ వరకు విజయవాడ ఏ కన్వెన్షన్ సెంటర్‌లో జరుగనున్న ఈ సదస్సుకు దేశవిదేశాల నుంచి అనేకమంది ప్రముఖులు రానున్నారు. స్విట్జర్లాండ్ దావోస్‌లో ఏటా జరిగే ప్రపంచ ఆర్థిక వేదిక సదస్సు తరహాలో ఆనంద నగరాల సదస్సుని నిర్వహించేందుకు ఏర్పాట్ల పర్యవేక్షణ బాధ్యతలను ఏపీసీఆర్డీఏ స్వీకరించింది. సదస్సుకు హాజరయ్యే దేశవిదేశాల అతిధులకు ఏర్పాట్లతో పాటు వారి రక్షణ బాధ్యతలపై పోలీసు శాఖ దృష్టిసారించనుంది.

సీఎం కేసీఆర్ కార్మిక పక్షపాతి

హోంమంత్రి నాయిని



హైదరాబాద్, ఆంధ్రప్రభ : రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ కార్మికుల సంక్షేమం కోసం అనునిత్యం పాటుపడుతున్నారని రాష్ట్ర హోం మరియు కార్మిక శాఖ మంత్రి నాయిని నర్సింహారెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం రామగుండం రైల్వేస్టేషన్‌లో మజ్దూర్ యూనియన్ నాయకుడు కర్ర యాదవరెడ్డి నాయకత్వంలో జరిగిన బహిరంగ సభలో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం దేశంలోనే మొదటిస్థానంలో అభివృద్ధిలో దూసుకుపోతుందని కార్మికులు, కర్షకుల సంక్షేమం కోసం ముఖ్యమంత్రి పథకాలు రూపొందిస్తూ అమలు చేస్తున్నారని ఆయన తెలిపారు. రాష్ట్ర బడ్జెట్‌లో సింహభాగం సంక్షేమరంగంపై ఖర్చు చేస్తూ బడుగు, బలహీన వర్గాలను, అట్టడుగు వర్గాలను ఆర్థికంగా నిలదొక్కుకునేందుకు కృషి చేస్తున్నారన్నారు. రైతులకు ఎకరానికి పెట్టుబడి కోసం రూ.4000, 24 గంటలు విద్యుత్ సరఫరా వంటి అంశాలు రైతులకు ఎంతగానో ఉపయోగ పడుతుందన్నారు. బంగారు తెలంగాణ సాకారం కావాలంటే ప్రస్తుతం ముఖ్యమంత్రి తలపెట్టిన సాగునీటి ప్రాజెక్టులు, మిషన్ భగీరథ పథకం సంపూర్ణం కావాలన్నారు.

రామగుండం రైల్వే కార్మికుల హక్కులను కాలరాసిన కాంగ్రెస్ కేంద్రంలో, రాష్ట్రంలో అడ్రస్ లేకుండా పోయింది. రైల్వే కార్మికులకు, రైల్వే సంస్థకు ప్రజల ఆశీర్వాదం, మద్దతు ఉందని, కార్మికుల హక్కులను కాలరాస్తే రామగుండం అగ్నిగుండంగా మారుతుందన్నారు. రైల్వే కార్మికులు అధైర్యపడొద్దని కేంద్ర ప్రభుత్వం రైల్వే ప్రైవేటీకరణ కోసం తీసుకువస్తున్న చీకటి జీవోలను ఆల్ ఇండియా రైల్వేమెన్ ఫెడరేషన్, దక్షిణ మధ్య రైల్వే మజ్దూర్ యూనియన్, హెచ్ఎంఎస్ సంయుక్తంగా అడ్డుకుని కార్మికుల పక్షాన పోరాటం చేస్తుందన్నారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ కార్మికులను, కర్షకులను దృష్టిలో ఉంచుకుని పథకాలను సాగిస్తున్నారని, దేశంలోకెల్లా తెలివికల ముఖ్యమంత్రి కేసీఆర్ అని కొనియాడారు. సింగరేణి, ఎన్టీపీసీ, ఎఫ్‌సీఐ, కేశోరాం సిమెంట్ కర్మాగారాలతో రామగుండం పారిశ్రామిక ప్రాంతం కార్మిక క్షేత్రమని ఇక్కడ ప్రతి సమస్య కార్మికులకు సంబంధించేదేనన్నారు. గతంలో సింగరేణి కర్మాగారంలో ఎల్ కె దాస్ అనే అధికారిని మావోయిస్టులు చంపితే, హెచ్ఎంఎస్ చేయించిందని అప్పటి ముఖ్యమంత్రి ఎన్‌టీఆర్ కమిటీ వేస్తే హెచ్ఎంఎస్‌కు సంబంధం లేదని తేలిందన్నారు. రౌడీయిజం, గూండాయిజం, హత్యా రాజకీయాలకు సంబంధం లేకుండా హెచ్ఎంఎస్ ప్రజాస్వామ్య బద్ధంగా ఎర్రజెండా నీడలో నాగలి, చక్రం గుర్తుతో కార్మికులను, కర్షకులను కలుపుకుని పోరాటం చేస్తోందన్నారు. రామగుండంలో మజ్దూర్ యూనియన్ నాయకుడు కర్ర యాదవరెడ్డి ప్రతి యేటా మేథావులను గుర్తిస్తూ కాలెండర్ ఆవిష్కరిస్తున్నారని ఈ ఏడాది రైల్వే ట్రేడ్ యూనియన్‌లో అమరవీరుడు బెల్లంపల్లి వాసి పిళ్ళైను, కరీంనగర్‌కు చెందిన సినారేను, పత్రికా ఎడిటర్ గౌరీశంకర్‌ను గుర్తుచేస్తూ క్యాలెండర్ తయారు చేయించడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా కాజీపేటకు చెందిన మౌనిక, నక్షత్ర, అనంత్‌నగర్‌కు చెందిన రజితా పవిత్రన్‌ల కళాకారుల కూచిపూడి నృత్యం, కేసీఆర్ పుట్టినరోజు పాట, దుర్యోధన ఏకపాత్రాభినయం చేసిన వారిని అభినందించారు. కార్యక్రమం అనంతరం కళాకారులను రైల్వే అధికారులను, వివిధ బ్రాంచీల నాయకులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఆర్టీసీ చైర్మన్ సోమారపు సత్యానారాయణ, హెచ్ఎంఎస్ రాష్ట్ర కార్యదర్శి ఉపేందర్, ఎంపీపీజడ్పీటీసీ , మజ్దూర్ యూనియన్ రాష్ట్ర నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నాన్నా.. నన్నెందుకు కన్నావ్? అమ్మనెందుకు పెళ్ళి చేసుకున్నావ్?

- తాగుబోతు తండ్రిని నిలదీసిన కొడుకు
- ఫిర్యాదు చేసి కటకటాల్లోకి పంపిన వైనం



జమ్మికుంట, ప్రభన్యూస్ : నాన్నా నన్నెందుకు కన్నావు? మా అమ్మనెందుకు పెండ్లి చేసుకున్నావు? నిత్యం మద్యం తాగి అమ్మని, నన్ను ఎందుకు చితక బాదు తున్నావు? అంటూ పదకొండేళ్ల బాలుడు తండ్రిని నిలదీ శాడు. తాగుబోతు తండ్రి పెడుతున్న బాధలు భరించ లేక తల్లితో కలిసి వెళ్లి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. తాగుబోతు తండ్రి మీద పోలీసులు కేసు నమోదు చేసి జైలుకు పంపారు. తెలంగాణ రాష్ట్రంలోని కరీంనగర్ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. జమ్మికుంట నగర పంచాయతీ పరిధిలో మోత్కులగూడెం గ్రామానికి చెందిన మొలుగు శ్రీనివాస్, రమ్య దంపతులు కూలీనాలీ చేసుకొని జీవితం కొనసాగిస్తున్నారు. వారికి శ్వేత, శశికుమార్ అనే ఇద్దరు సంతానం. శ్వేత కస్తూర్బా గాంధీ పాఠశాలలో 9వ తరగతి చదువుతున్నది. శశికుమార్ ఇంటి దగ్గరే ఉంటూ మోత్కులగూడెం ప్రభుత్వ పాఠశాలలో ఐదో తరగతి చదువున్నాడు. శ్రీనివాస్ తెగ తాగుతాడు. ఇంటికొచ్చి పెళ్ళాన్ని, కొడుకుని తరచూ చితక బాదుతుంటాడు. రెండు రోజుల కిందట ఓ సంఘటన జరిగింది. ఇంట్లో నుండి డబ్బులు తీసాడనే నెపంతో కట్టెకు కారం రాసి వాతలు తేలేలా కొడుకుని చితక బాదాడు. కొడుకు సహించలేకపోయాడు. తాగుబోతు తండ్రి బాధను భరించలేక ఆ మైనర్ బాలుడు పట్టణ పోలీస్ స్టేషన్‌కు వెళ్ళాడు. సిఐ ప్రశాంత్‌రెడ్డిని ఆశ్రయించినా తాగుబోతు తండ్రి పైశాచికం మీద ఫిర్యాదు చేశాడు. సిఐ ఆ తండ్రిని అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసి శుక్రవారం జైలుకు పంపారు. ఆ మైనర్ బాలుని ఆవేదనను చూసి చలించిపోయిన సిఐ ప్రశాంత్‌రెడ్డి శశికుమార్‌ను హాస్టల్లో చేర్పిస్తానని హామీ ఇచ్చారు. తాగుబోతు తండ్రిపై కొడుకు పోలీసులకు ఫిర్యాదు చేసిన విషయం ఆ మండలమంతా తెలిసింది. ఆ తండ్రి పైశాచికత్వాన్ని విమర్శిస్తూ, కొడుకు చేసిన పనిని సమర్ధిస్తూ పలువురు చర్చించుకోవడం విశేషం.



ఐటీ టవర్స్ ఆకృతులు సిద్ధం

త్వరలో ప్రజాభిప్రాయసేకరణ : ఏపీ మంత్రి నారాయణ

అమరావతి, ఆంధ్రప్రభ: రాజధాని అమరావతిలో నూతనంగా నిర్మించనున్న సిటీ సివిల్ కోర్టు, ఐటీ టవర్స్ డిజైన్లు సిద్ధమయ్యాయని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వాటిని పరిశీలించినట్లు పురపాలక శాఖామంత్రి నారాయణ తెలిపారు. శుక్రవారం రాత్రి సీఆర్డీఏ పురపాలక శాఖపై ముఖ్యమంత్రి నిర్వహించిన సమీక్ష అనంతరం వివరాలను మంత్రి సచివాలయంలోని పబ్లిసిటీ సెల్‌లో మీడియాకు చెప్పారు. సిటీ సివిల్ కోర్టు, ఐటీ టవర్ల ఆకృతులు దేశంలో నిపుణులైన వారితో డిజైన్ చేయించినట్లు మంత్రి వెల్లడించారు.

సిటీ సివిల్ కోర్టుకు సంబంధించి 12 ఐటీ టవర్స్‌కు 19 ఆకృతులను రూపొందించి ప్రజాప్రాయ సేకరణకు నెట్‌లో పెట్టినట్లు చెప్పారు. ఇప్పటికే 3 వేల మంది వీటిని వీక్షించి తమ అభిప్రాయాలను వెల్లడించారన్నారు. మరో రెండ్రోజులు ప్రజాభిప్రాయ సేకరణ అనంతరం డిజైన్లను ముఖ్యమంత్రి పరిశీలించి తుది నిర్ణయం తీసుకోవడం జరుగుతుందన్నారు. ఆకృతుల ఖరారు అనంతరం టెండర్లు పిలిచి నిర్మాణాలు మొదలు పెడతామన్నారు.



నేలపాడులో సివిల్ కోర్టు

నిర్మాణాలకు హైకోర్టు అంగీకారం

అమరావతి, ఆంధ్రప్రభ: హైకోర్టు తాత్కాలిక భవనాలను నేలపాడులో నిర్మించేందుకు హైకోర్టు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చినట్లు తెలిసింది. హైకోర్టు నుంచి సానుకూల సంకేతాలు రావడంతో వచ్చే దసరా నాటికల్లా వీటిని పూర్తి చేసేందుకు ప్రభుత్వ పరంగా చర్యలకు సిద్ధమవుతున్నారు. రాష్ట్రంలో తాత్కాలిక హైకోర్టు ఏర్పాటుకు ఎంపిక చేసిన భవనాల పరిశీలనకు గతంలో ప్రభుత్వం హైకోర్టు ప్రధాన న్యాయమూర్తికి లేఖ రాసింది. ప్రభుత్వ లేఖ మేరకు గత వారం అమరావతి ప్రాంతంలో హైకోర్టు బృందం పర్యటించి ప్రభుత్వం ఎంపిక చేసిన భవనాలను పరిశీలించింది. వీటిల్లో తాత్కాలిక హైకోర్టు ఏర్పాటుకు అవకాశాలు లేవంటూ న్యాయమూర్తుల బృందం ఉమ్మడి రాష్ట్రాల హైకోర్టు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ రమేష్ రంగనాధన్‌కు నివేదిక ఇచ్చారు. వీరి నివేదిక నేపథ్యంలో గురువారం హైకోర్టు సమావేశ మందిరంలో ప్రధాన న్యాయమూర్తి ఫుల్‌కోర్టు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంలోనే న్యాయ మూర్తుల నివేదికను ప్రస్తావించడంతో పాటు నేలపాడు ప్రాంతంలో సిటీ సివిల్ కోర్టుల నిర్మాణంపై ప్రభుత్వం రాసిన లేఖను కూడా ప్రధాన న్యాయమూర్తి ప్రస్తావించారు. అమరా వతి రాజధానికి సమీపంలో నిర్మించనున్న జస్టిస్ సిటీకి సమీపం లోనే సిటీ సివిల్ కోర్టు నిర్మాణం చేపట్టనున్నామని తెలిపారు.

సత్యం బ్రూయాత్, ప్రియం బ్రూయాత్
నబ్రూయాత్ సత్యమప్రియం, ప్రియంచ నానృతం బ్రూయాత్

ఆంధ్రప్రభ

శనివారం 24 ఫిబ్రవరి 2018

అవినీతిలో పోసిన పన్నీరు!

వెయ్యి, ఐదొందల రూపాయిల నోట్ల రద్దు వల్ల అవినీతి చాలా వరకూ అదుపులోకి వచ్చిందంటూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, ఆర్థిక మంత్రి అరుణ్ జైట్లీ వేర్వేరు సందర్భాల్లో ప్రకటనలతో హోరెత్తించినప్పటికీ, డీమానిటైజేషన్ ప్రభావం అవినీతిపై అతి స్వల్పమేనని ఆర్థిక రంగ నిపుణులు ఇదివరకే పేర్కొన్నారు. ఇప్పుడు వారి అంచనాలు సరైనవేనని ట్రాన్స్‌పరెన్సీ ఇంటర్నేషనల్ సంస్థ నిర్వహించిన సర్వే రుజువు చేస్తోంది. కరెన్సీ రద్దు నిర్ణయం వల్ల ఎటువంటి ప్రయోజనం ఒనగూరలేదని ట్రాన్స్‌పరెన్సీ సంస్థ తేల్చింది. అవినీతి విషయంలో భారత్‌లో పరిస్థితి రెండేళ్ళలో ఎటువంటి మార్పూ లేదని ఆ సంస్థ స్పష్టం చేసింది. పెద్ద నోట్ల రద్దు, జీఎస్‌టీల వల్ల అవినీతి తగ్గిపోతోందన్న మోడీ, జైట్లీల అంచనాలు తప్పాయని రుజువవుతోంది. ఇందుకు లోతుగా అధ్యయనం చేయాల్సిన అవసరంలేదు. తమ ప్రభుత్వం అవినీతి చెద అంటని ప్రభుత్వమని ఇంతకాలం మోడీ జనాన్ని నమ్మింపజేశారు. బీజేపీ జాతీయాధ్యక్షుడు అమిత్ షా కుమారుడు జయ్ షాకి ప్రమేయం ఉన్న కుంభకోణం వెలుగులోకి రాగానే దానిపై మోడీ నుంచి ఎటువంటి స్పందన లేదు సరికదా, కాంగ్రెస్ హయాం నాటి పాత కుంభకోణాలను పదే పదే గుర్తు చేస్తూ వచ్చారు. రాఫెల్ యుద్ధ విమానాల కొనుగోలులో అవినీతి చోటు చేసుకుందని కాంగ్రెస్ అధ్యక్షుడు రాహుల్ గాంధీ ఇప్పటికి ఎన్నో సార్లు ఆరోపించారు. దానిపై కూడా ప్రధాని నుంచి స్పందన లేదు. చాలారోజుల తర్వాత రక్షణమంత్రి నిర్మలా సీతారామన్ స్పందించి ఈ విమానాల కొనుగోలు ఒప్పందంలో ఎటువంటి కుంభకోణం లేదని స్పష్టం చేశారు. అంతా పారదర్శకమైనప్పుడు ఆ లావాదేవీల వివరాలను బయటపెట్టాలంటూ కాంగ్రెస్ నాయకులు విసిరిన సవాల్‌ని ప్రభుత్వం ఎందుకు స్పందించలేదో ఇప్పటికీ అంతు చిక్కని విషయమే. యూపీఏ హయాం నాటి అగస్టా హెలీకాప్టర్ల కొనుగోలు కుంభకోణంలో ఇటలీ కోర్టు ఆ సంస్థకు చెందిన ఇద్దరు అధికారులను నిర్దోషులుగా ప్రకటించడంతో ఇందులో కుంభకోణమేదీ లేదని ఆ సంస్థ స్పష్టం చేసింది. దీంతో అంతకుముందు ఇది పెద్దకుంభకోణమనీ, ఇందులో కాంగ్రెస్ అధ్యక్షురాలు సోనియా గాంధీ పుట్టింటి వారికి ప్రమేయం ఉందని అంటూ డాక్టర్ సుబ్రమణియంస్వామి చేసిన ఆరోపణల్లో నిజం లేదని తేలింది. ఒక వంక తమ ప్రభుత్వంలో కుంభకోణాల గురించి నోరు మెదపకుండా, పాత విషయాలను పదేపదే తవ్వుతుండటం వల్ల మోడీ చేస్తున్న ఆరోపణల పట్ల జనం గతంలో మాదిరిగా శ్రద్ధ చూపడంలేదు. ఇవన్నీ ఇలా ఉండగా, ఇప్పుడు కొత్తగా వెలుగు చూసిన పంజాబ్ నేషనల్ బ్యాంకు కుంభకోణంలో 17 వేల కోట్ల రూపాయల మేరకు, రోటోమ్యాక్ పెన్నుల కంపెనీ యజమాని కొఠారీ ప్రమేయం ఉన్న కుంభకోణంలో మూడువేల కోట్ల రూపాయిల మేరకు బ్యాంకులకు బురిడీ కొట్టించినట్టు వచ్చిన ఆరోపణలు మోడీ ప్రభుత్వ ప్రతిష్ఠను మసకబార్చాయి. ఈ రెండు కుంభకోణాల విషయంలో ముందస్తు హెచ్చరికలను బ్యాంకులు ఖాతరు చేయకపోవడానికి పైనుంచి వచ్చిన ఆదేశాలే కారణమని ప్రజలు ఇప్పటికే నిర్ధారణకు వచ్చారు. లెటర్ ఆఫ్ అండర్ స్టాండింగ్‌ల జారీలో సంబంధిత అధికారి నిబంధనలను పాటించకపోవడం వల్లనే భారీ కుంభకోణం చోటు చేసుకున్నట్టు తేలింది. అంటే, యూపీఏ హయాంలో మాదిరిగానే అవినీతి చేపలను మోడీ ప్రభుత్వం చూసీ చూడనట్టు వదిలేసిందనే జనం అనుకుంటున్నారు. ట్రాన్స్‌పరెన్సీ ఇంటర్నేషనల్ అవినీతి నిరోధంపై చర్యలు తీసుకుంటున్న దేశాల ర్యాంకులలో 2017కి గాను మన దేశం 81వ స్థానంలోఉండగా, చైనా 77వ స్థానంలో ఉంది. పొరుగు దేశాలైన పాక్, బంగ్లాదేశ్‌లు మనకన్నా దారుణంగా 117, 143 స్థానాల్లో ఉన్నట్టు ఆ సంస్థ పేర్కొంది. అవినీతి గురించి, కుంభకోణాల గురించి వార్తలను అందించిన జర్నలిస్టులపై తరచూ దాడులు జరుగుతున్నా, ప్రభుత్వాలు తగిన రక్షణ కల్పించలేకపోతున్నాయి. దేశంలో పెరిగి పోతున్న అవినీతి, అసహన ధోరణులకు వ్యతిరేకంగా వార్తలందించిన గౌరీ లంకేష్ వంటి జర్నలిస్టులు దుండగుల దాడుల్లో ప్రాణాలు కోల్పోయిన సంఘటనలు ఇంకా మన స్మృతిపథంలోనే ఉన్నాయి. అవినీతి సమాచారాన్ని బయటపెట్టే జర్నలిస్టులకు భద్రత కల్పించాలని ఆ సంస్థ సూచించింది. జర్నలిస్టులపై దాడుల సంఘటనలు భారత్, ఫిలిప్పీన్స్, మాల్దీవుల్లో ఎక్కువగా ఉన్నాయి. మాల్దీవులు, మారిషస్‌లు నల్ల కుబేరులకు స్వర్గధామాలుగా ఉన్నాయి. భారత్‌లోని నల్లకుబేరులు ఈ దేశాల్లోని బ్యాంకుల్లో డబ్బు నిల్వ చేసుకుంటారన్నది బహిరంగ రహస్యం. విదేశీ బ్యాంకుల్లో కోట్లాది నల్లధనాన్ని వందరోజుల్లో వెలికి తీసి తెస్తానని మోడీ గత లోక్‌సభ ఎన్నికల ప్రచారం సందర్భంగా ఊరూరా తిరిగి హామీ ఇచ్చారు. అదేమీ సాకారం కాకపోవడంతో దేశంలో ఉన్న నల్లకుబేరులపై విరుచుకు పడేందుకు తీసుకున్న చర్యలు ఫలించలేదు. పెద్ద కరెన్సీ రద్దు వల్ల ఉగ్రవాదులకు నిధులు నిలిచి పోయాయన్న ప్రభుత్వ వాదనలో కూడా నిజం లేదన్న విషయం ఇటీవల తిరిగి ఉగ్రవాదులు చెలరేగుతుండటమే నిదర్శనం. ఉగ్రవాదులకు సహాయం అందిస్తున్న వారి బ్యాంకు ఖాతాలపై నిఘా లేకపోవడం, ఉగ్రవాదులకు మిత్రులెవరో, సామాన్యులెవరో నిఘాసంస్థలు తేల్చలేకపోవడమే ఇందుకు కారణం. దేశం సాధించిన అభివృద్ధి అంతా కొద్దిమంది చేతుల్లోకే వెళ్తోందంటూ ఆక్స్ ఫామ్ సంస్థ మరోసారిస్పష్టం చేసింది. దేశ స్థూల జాతీయోత్పత్తిలో 15 శాతానికి సమానమైన సంపద కొద్ది మంది సంపన్నుల చేతుల్లోకి వెళ్ళినట్టు కూడా ఆ సంస్థ సర్వేలో వెల్లడైంది. బిలియనీర్ల సంఖ్య ఐదేళ్ళ క్రితం స్థూల జాతీయోత్పత్తిలో 10 శాతం మాత్రమే ఉంది. ఏడాదికి ఒకశాతం వంతున పెరిగినట్టన్నమాట. మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత కుబేరుల శాతం పెరుగుతూ వస్తోందే తప్ప ఏమాత్రం తగ్గలేదని రుజువవుతోంది. ఈ గణాంకాలను పరిశీలిస్తే, సాధించిన అభివృద్ధి అంతా అవినీతిలో పోసిన పన్నీరవుతోంది.

బీజేపీ... తనకి తనే శత్రువు



ఎన్నికల్లో సాధారణంగా ప్రత్యర్థులు తలపడుతుంటారు. ఈసారి అందుకు భిన్నమైన వాతావరణాన్ని మనం చూడబోతున్నాం. 2019 ఎన్నికల్లో బీజేపీతో తలపడేది బీజేపీనే. ఇది వినడానికి విచిత్రంగా ఉండవచ్చు. బీజేపీ తన కోటలను ఒకదాని తరవాత ఒకటి తనే కూల్చుకుంటోంది. కాంగ్రెస్ ఎన్నికల్లో నెగ్గడానికి ఏమీ చేయాల్సిన అవసరం లేకపోవచ్చు. బీజేపీలో చోటుచేసుకుంటున్న మార్పులనూ, రాజుకుంటున్న అగ్గినీ ఎగదోస్తే చాలు. రాజస్థాన్ ఉప ఎన్నికల్లో చోటు చేసుకున్నది ఇదే. ఆ ఎన్నికల్లో కాంగ్రెస్ చేతిలో బీజేపీ చిత్తుగా ఓడిపోయింది. కర్ణాటకలో సైతం జరగబోతున్నది ఇదే. కాలు కదపకుండానే కాంగ్రెస్ ఆ రాష్ట్రంలో మార్కులను సంపాదించుకుంటోంది. పార్టీలోని శ్రేణులే బీజేపీలో అంతస్ఫోటనానికి కారణమవుతున్నాయి. రాజస్థాన్‌లో హిందుత్వ మద్దతుదారు ఒకరు ముస్లిమును నరికి చంపి, కాల్చేసిన దృశ్యాన్ని ఒక మొబైల్‌లో చిత్రీకరించారు. సామాజిక మాధ్యమంలో ఇది వైరల్‌గా మారింది. ఇదే వీడియో మధ్య తరగతి ఓటర్ల మనస్సుల్ని మార్చి, కాంగ్రెస్ వైపు మొగ్గేలా చేసి ఉండవచ్చు. రాన్రానూ అవాంఛనీయ శక్తులు పెరిగిపోతున్నా, పైచేయి సాధిస్తున్నా బీజేపీ ఏమీ పట్టనట్టుంటోంది. కాషాయ పార్టీకి ఓటర్లను దూరం చేస్తున్న కొన్ని సంఘటనలవి..

◆ తాజ్ మహల్ నిజానికి తేజ్ మందిర్ అనీ దానిని ఆలయంగా మార్చాలనీ లోక్ సభ సభ్యుడు వినయ్ కటియార్ అంటున్నారు. అక్కడితో ఆగకుండా ముస్లింలను పాకిస్థాన్‌కు తరిమేయాలనీ, అప్పుడే నిజమైన హిందూ రాజ్యం లేదా దేశం సాధ్యమనీ అంటారు.

◆ సెక్యులర్ అనే పదాన్ని తీసివేసేలా రాజ్యాంగాన్ని సవరించాలనీ, అప్పుడే భారత్ నిజమైన హిందూ రాజ్యంగా మారుతుందనీ కేంద్ర మంత్రి అనంత్ కుమార్ హెగ్డే అంటున్నారు. ఆ తరవాత ఆయన చెప్పీ చెప్పనట్లు క్షమాపణలు చెప్పారు. అకాల వర్షాలు, తుపాన్ల కారణంగా మధ్య ప్రదేశ్‌లో పంటలు నాశనం కాకుండా హనుమాన్ చాలీసా పఠించాలని ఆ రాష్ట్రానికే చెందిన ఓ బీజేపీ ఎమ్మెల్యే సూచిస్తారు.

◆ మరోపక్క గోరక్షకులు. హింసాత్మక ఘటనలకు పాల్పడతారు. వారి లక్ష్యం మైనారిటీ వర్గీయులు. ఇది బీజేపీ ప్రధాన స్రవంతికి విభిన్నంగా కనిపిస్తుంది. అతివాద, హింసాత్మక ప్రవృత్తి కలిగి ఉంటుంది. పార్టీ ప్రధాన స్రవంతి దీనికి పూర్తిగా వ్యతిరేకంగా ప్రవర్తిస్తుంది. వాస్తవంగా పరిశీలిస్తే రెండింటికీ తేడా ఏమీ కనపడదు. ఉన్నా అది చాలా కృత్రిమం. రెండూ ఒక తాను ముక్కలే. అవాంఛనీయ శక్తులకు పార్టీ ప్రధాన స్రవంతితో జీవ సంబంధమైన అనుబంధం. ప్రధాన స్రవంతి లేకుండా అది తన స్వభావాన్ని చాటలేకపోవడమే దీనికి కారణం. ప్రధాన స్రవంతి నుంచి ఈ శక్తులు బలాన్ని పుంజుకుంటాయి. ప్రధాన స్రవంతికి సైతం పునాదిని కాపాడుకోవడానికి ఇటువంటి శక్తులు అవసరమే. ఈ రెండూ కలిసిపోయిన సందర్భాలనూ మనం చూశాం. రెండు సార్లు ఎమ్మెల్యేగా పనిచేసిన సంగీత్ సోం 2017 అక్టోబర్‌లో ప్రతిష్టాత్మకమైన తాజ్‌మహల్‌పై దిగ్భ్రాంతికరమైన వ్యాఖ్య చేశారు. భారత దేశ చరిత్రలో అదొక మచ్చని ఆయన వ్యాఖ్యానించారు. ఈయనకు మరో ముస్లిం వ్యతిరేకి వినయ్ కటియార్ తోడొచ్చారు. ఆయన భారతీయ జనతా పార్టీకి జాతీయ ప్రధాన కార్యదర్శి. మూడుసార్లు లోక్‌సభ సభ్యునిగా వ్యవహరించారు. వీళ్ళిద్దరే ఇలా వ్యాఖ్యలు చేస్తే ప్రధాన స్రవంతి ఏం చేయగలదు. సోం వ్యాఖ్యలతోపార్టీ జాతీయ అధికార ప్రతినిధి జీవీఎల్ నరసింహారావు అంతగా అంగీకరించలేదు. అక్కడితో ఆగకుండా 800ఏళ్ళ పాటు ముస్లిం పాలన ప్రజలను తీవ్రంగా ఇబ్బందులకు గురిచేసిందన్నారు. ఊహాతీతమైన అసహనం, పాశవిక ప్రవృత్తి ఆ కాలం లో రాజ్యమేలాయన్నారు. ప్రధాన స్రవంతీ, అతివాద శక్తులూ ఎలా మాట్లాడాయో చెప్పడానికి ఇదో ఉదాహరణ మాత్రమే. ఒక పార్టీ.. రెండు వర్గాలూ.. రెండు స్వరాలు.. చెప్పేది మాత్రం ఒకటే. చెప్పే విధానంలోనే వ్యత్యాసం. ఇలాంటిదే మరో ఉదాహరణ. సంఘ్ పరివార్‌లోని ప్రధాన అనుబంధ సంస్థ అయిన విశ్వ హిందూ పరిషత్ భారత్‌ను హిందూ రాష్ట్రంగా మార్చాలని పిలుపునిచ్చింది. అతివాద శక్తుల కర్కశమైన దృక్కోణమిది. లౌకిక అనే పదాన్ని తొలగిస్తూ రాజ్యాంగాన్ని సవరించాలని కేంద్ర మంత్రి అనంత్ కుమార్ హెగ్డే ఓ సూచన చేశారు. ఇలా అన్న హెగ్డే ప్రధాన స్రవంతికి చెందిన వారా.. అతివాదశక్తా?

నాథూరాం గాడ్సే అమరత్వాన్ని స్మరించుకోవాలని సాక్షి మహారాజ్ ఒకసారి అన్నారు. ఇది కచ్చితంగా అతివాదమే అనడానికి ప్రబలమైన ఉదాహరణ. 2017లో సెప్టెంబర్‌లో ఆయన మరో వ్యాఖ్య చేశారు. బహిరంగ ప్రదేశంలో అభ్యంతరకరంగా ప్రవర్తించిన జంటల తీరును రేప్‌గా పరిగణించాలన్నారు. దీనికి హర్యానా ముఖ్యమంత్రి మనోహర్ లాల్ ఖట్టర్ మద్దతు పలికారు. 2014లో ఆయన లా అన్నారు. ఒక యువతి చక్కని వస్త్రధారణ చేసుకుంటే.. యువకులెవరూ ఆమెవైపు చెడుగా చూడరన్నారు. అంటే ఆడవారికి స్వేచ్ఛగా ఉండే అవకాశం లేదా అని విలేకరులు ప్రశ్నించినప్పుడు వారికి స్వేచ్ఛ కావాలనుకుంటే నగ్నంగా ఎందుకు తిరగకూడదని ఖట్టర్ ఎదురు అడిగారు. దీనానాథ్ బాత్ర అనే చరిత్రకారుడు ఆధారాలు లేకుండానే ఒక వ్యాఖ్య చేశారు. విజ్ఞాన శాస్త్రం ఇప్పుడు సాధిస్తున్న వాటినన్నింటినీ ప్రాచీన భారతం ఎప్పుడో సాధించిందని పేర్కొన్నారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ 2014 అక్టోబర్‌లో ముంబైలో నిర్వహించిన ఓ సభలో దీన్నే పునరుద్ఘాటించారు. మహాభారతంలో కర్ణుడి జననం, ఏనుగు తలతో ఉన్న గణపతి ఉదంతాలు ప్రాచీన భారతంలో ప్లాస్టిక్ సర్జరీ, అభివృద్ధి చెందిన విజ్ఞానశాస్త్రాలు ఉదాహరణలని పేర్కొన్నారు. బాత్రా అతివాద శక్తా లేక ప్రధాన స్రవంతిలో ఉన్నట్టా? ఈ రెండింటి మధ్యా ఎటువంటి అడ్డుగోడ లేదనేది మాత్రం వాస్తవం. అతివాదులు ప్రధాన స్రవం తిని లపరుస్తుంటారు. ప్రధాన స్రవంతి అతివాదాన్ని పోషిస్తుంటుంది. ఇవి రెండూ నాణేనికి రెండు వైపులు అంతే. అందరి కోసం అభివృద్ధి అనే మోడీ నినాదంలో దీనికి భిన్నంగా కొంత డొల్లతనం కనిపిస్తోంది. మోడీ, పార్టీలోని ముఖ్య నాయకులు పార్టీలోని అతివాద శక్తులపై మౌనం వహిస్తున్నారు. అతివాద శక్తులకు మూఢభక్తున్న ఓటర్లున్నా రు.. అదే బీజేపీకి అద్భుతమైన బలాన్ని చేకూరుస్తోంది. వారు బీజేపీ అంటే ప్రాణమిస్తారు. ఎవరూ రెచ్చగొట్టనక్కర్లే కుండానే రామ నామం ఉచ్చరిస్తారు.. కమలం గుర్తుకు ఓటేస్తారు. కానీ అతివాద వర్గంతో రెండు రకాల ప్రమాదా లున్నాయి. ఉత్తర భారతదేశం, కోస్తా కర్ణాటక, దక్షిణ కన్నడ జిల్లాల్లో ఉన్న మతపరంగాసున్నితమైన ప్రాంతాలలోనే వీరున్నారు. ఉత్తర భారత దేశంలో ఈ వర్గం మధ్యతరగతి వారిని భయపెట్టడంలాంటి పనులకు పాల్పడుతోంది. గతంలో చెప్పుకున్న రాజస్థాన్ ఉప ఎన్నికల ఫలితం దీనికో ఉదాహరణ. కర్ణాటక తరవాత మధ్యప్రదేశ్ దీనిని అనుసరించనున్నాయి. అతివాద శక్తులు నిప్పు రాజేస్తే, ఈ మూడు రాష్ట్రా ల్లోనూ బీజేపీకి కష్టకాలమే ఎదురవుతుంది. వచ్చే సాధారణ ఎన్నికల్లో స్వీయ రక్షణ కూడా పార్టీకి కష్టసాధ్యం కాగలదు. మధ్య తరగతి అభిప్రాయాలను మన్నించనీయకుండా ఈ శక్తులు అడ్డంకులు కల్పిస్తున్నాయి.


> అందరికోసం అభివృద్ధి అనే మోడీ నినాదంలో దీనికి భిన్నంగా కొంత డొల్లతనం కనిపిస్తోంది. మోడీ, పార్టీలోని ముఖ్య నాయకులు పార్టీలోని అతివాద శక్తులపై మౌనం వహిస్తున్నారు. అతివాద శక్తులకు మూఢభక్తున్న ఓటర్లున్నారు.. అదే బీజేపీకి అద్భుతమైన బలాన్ని చేకూరుస్తోంది. వారు బీజేపీ అంటే ప్రాణమిస్తారు. ఎవరూ రెచ్చగొట్టనక్కర్లే కుండానే రామ నామం ఉచ్చరిస్తారు.. కమలం గుర్తుకు ఓటేస్తారు. కానీ అతివాద వర్గంతో రెండు రకాల ప్రమాదా లున్నాయి. ఉత్తర భారతదేశం, కోస్తా కర్ణాటక, దక్షిణ కన్నడ జిల్లాల్లో ఉన్న మతపరంగా సున్నితమైన ప్రాంతాలలోనే వీరున్నారు. ఉత్తర భారత దేశంలో ఈ వర్గం మధ్యతరగతి వారిని భయపెట్టడంలాంటి పనులకు పాల్పడుతోంది.

అవేమై ఉంటాయి? నరేంద్ర మోడీ నాయకత్వంలోనే భారత్ హిందూ రాష్ట్రంకాగలదనీ, అదే ముస్లిములను అదుపులో ఉంచగలదనీ ఆ శక్తులు భావిస్తున్నాయి. ఈ దేశంలో హిందువులే ఉత్తమమనీ, మిగిలినవారు కూడా హిందువుల్లాగే జీవించాలనీ లేదా రెండో తరగతి పౌరుల్లా ఉండాలనీ కాకుంటే దేశం విడిచి వెళ్ళాలని ఆ శక్తులు అంటున్నాయి. ఆశావహులైన భారతీయ ఓటర్లలో మోడీ అభిమానులూ ఉన్నారు. తాజా పరిణామాల వల్ల ఈ ఓటరు సంఖ్య వేగంగా క్షీణిస్తోంది. అతివాదం వేగంగా వ్యాపిస్తుండడం దీనికి ప్రధాన కారణం. మధ్య తరగతి ఓటర్లకు హిందూ రాష్ట్రం, రామాలయం నిర్మాణం సంగతులు పట్టవు. వారికి ఉద్యోగాలు కావాలి. స్థూల జాతీయోత్పత్తి పెరగాలి, ఆర్థిక కార్యకలాపాలు ముమ్మరం కావాలి.. తద్వారా అవకాశాలు అభివృద్ధి చెందాలి. ఇవన్నీ ఇచ్చే ప్రభుత్వం వారికి కావాలి అంతే. ఇది అతివాద శక్తుల లక్ష్యానికి పూర్తిగా వ్యతిరేకం. వీటికి స్వాతంత్ర్యం కావాలి, తాగాలి, తిరగాలి, నచ్చిన వారిని వివాహమాడాలి అంతే. హింస, మత పిచ్చితో కర్ణిసేన పద్మావత్ సినిమాపై చేసిన రగడ మనం చూశాం. ఇంత జరుగుతున్నా బీజేపీ ఇలాంటి శక్తులను అడ్డుకోదు. పద్మావత్ అనే నిప్పు రగిలేలా మిన్నకుం డిపోయింది. కర్ణిసేన తన విశ్వరూపాన్ని చూపించింది. విద్యార్థులతో ఉన్న బస్సుకు నిప్పంటించింది. ఆ సమ యంలోనే ఔత్సాహిక మధ్య తరగతి ఓటర్లు బీజేపీకి వ్యతిరే కంగా తన మనస్సును మార్చుకుని ఉంటారు. తాము ఓటేసింది ఈ బీజేపీకి కాదని అనుకుని ఉంటారు. ఈ ఓటర్లకు కావల్సింది సూపర్ పవర్‌గా మారిన భారత దేశం... అంత కు మించి ఆర్థికంగా బలపడిన దేశం. వినయ్ కటియార్ చెపిన తేజ్ మందిర్ కానీ, కత్తులు, కర్రలతో 18వ శతాబ్దం నాటి రాజపుత్రుల గౌరవ ప్రతిష్టలను కాపాడేందుకు ప్రయత్నిం చేవాళ్ళు కాదు వీరికి కావల్సింది. మధ్య తరగతి ఓటర్ల కు ఇప్పుడో సందేహం కలుగుతోంది. భారత్ ముందడుగేస్తోందా.. వెనక్కి మళ్ళుతోందా అనేదే ఆ సందేహం. వారిలో ఈ సందేహాన్ని కలుగజేసినందుకు పోకిరీ మూకలకు కృతజ్ఞతలు చెప్పాలి. ఆరెస్సెస్ ఉద్దేశాలపై విద్యాధికులైన ఓటర్లలో అనుమానాలు కమ్ముకుంటున్నా యి. ఆరెస్సెస్ మూడు రోజుల్లో సైన్యాన్ని సమావేశ పరుస్తుం ది.. అదే భారత సైన్యం ఇందుకు ఆరు నెలల సమయం తీసుకుంటుందని ఆరెస్సెస్ అధినేత మోహన్ భగవత్ ఇటీవల చేసిన వ్యాఖ్య ఆ ఓటర్లను కలవరపెట్టింది. మధ్య తరగతి ఆర్మీని గౌరవిస్తుంది.. ఇలాంటి ప్రకటనలు వారిని వైఖరిని మార్చుకునేలా చేస్తాయి.

మధ్యతరగతి ఓటర్లు మోడీని దావోస్‌లో చూడ్డానికి ఇష్టపడతారు. ఆయన వాక్చాతుర్యాన్ని అభిమాని స్తారు. కుంభకోణాలు లేని పాలన చూసి ప్రేమిస్తారు. అతివాద శక్తుల చర్యలపై ఆయన మౌనం ఈ తరగతి ఓటర్లను గాభరా పెడుతోంది. మోడీ మరికొంత కాలం ఇదే వైఖరిని కొనసాగిస్తే వీరు కాంగ్రెస్ పంచన చేరే అవకాశాలున్నాయి. అతివాద శక్తులపై మోడీ, బీజేపీ ఎందుకు మౌనం పాటిస్తున్నారు. ఒక పక్క న్యాయస్థానాలు వాటిపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడుతుండడం చూస్తూనే ఉన్నాం. మౌనం ఎందుకంటే ఆ శక్తులు మోడీ, బీజేపీ ఇద్దరికీ అవసరమే కావడం. ఉద్యోగాలు రావడం లేదు.. బ్యాంకు కుంభకోణాలు చుట్టుముడుతున్నాయి.. వీటిని నిస్సహాయ ప్రేక్షకుడిలా మోడీ చూస్తుండిపోతున్నారు. ఇది మధ్యతరగతి ఓటరల్ మనోభావాలను గాయపరుస్తోంది. ఆగ్రహాన్ని తెప్పిస్తోంది. పేద రైతులకు రుణాలు అందవు, ధనికులు మాత్రం బ్యాంకులను లూటీ చేసేస్తుంటారు.. విలాసంగా గడిపేస్తుంటారని కాంగ్రెస్ చేస్తున్న ఆరోపణ రైతులను ఆలోచింపజేస్తోంది. ఫలితంగా పంజాబ్ నేషనల్ బ్యాంక్ స్టాక్స్ మాదిరిగా మోడీ ఓట్ బ్యాంకు పతనమ వుతోంది. 2019లోకి అడుగుపెట్టేముందే అతివాద శక్తులను బీజేపీ యుద్ధ ప్రాతిపదికపై అదుపులో పెట్టుకోవాలి. కాకుంటే భారత్‌ను రక్షణ కరవైన, హింసాత్మకమైన ప్రాంతంగా మార్చే యడమే కాకుండా బీజేపీ నిర్మించుకున్న రాజ భవనంలో ప్రకంపనలు కలుగజేస్తుంది. వారిని అదుపు చేయ కుంటే కాంగ్రెస్ మోడీ కలలను కల్లలు చేస్తుంది. సాధు హిందు త్వమా నే నినాదంతో ప్రజల మనసులను కొల్లగొడుతుంది. చపల చిత్తం లేని వారిని ముందుకు తోసి, మధ్యతరగతి ఓటర్లనుఆకర్షిస్తుంది.

◆ సుబ్రహ్మణ్యం వివిఎస్ కూచిమంచి

భావ కవితా పితామహుడు



దేవులపల్లి కృష్ణశాస్త్రిది పండిత వంశం. వారింట్లో నిత్యం పండిత గోష్టు లు నిర్వహిస్తుండడంతో కృష్ణశాస్త్రికి చిన్నతనం నుండే సాహిత్యాభిలాష అలవడింది. దేవులపల్లి తన ఏడేళ్ళ వయస్సులోనే సామర్లకోటలో ఒక సాహిత్య సభలో ఆశువుగా కవిత్వం విన్పించారట. దేవులపల్లి తూర్పు గోదావరి జిల్లా పిఠాపురం దగ్గర్లోని రామచంద్రం పాలెంలో 1897 నవం బర్ 1న జన్మించారు. స్వగ్రా మం పిఠాపురం హైస్కూలులో విద్యా భ్యా సం పూర్తి చేశారు. రఘుపతి ఆధునిక యుగ ధర్మానికి అనుగుణం గా కిటికీ లు తెరచి కొత్తచూపు ప్రసాదించారని దేవులపల్లి అంటారు. బ్రహ్మసమాజం అధ్యక్షుడు అయిన రఘుపతిగారి ప్రభావం దేవులపల్లిపై ప్రగాఢంగా పడింది. వ్యవహార భాషా వాదం, బ్రహ్మసమాజ ఉద్యమం ఉద్ధృతంగా ఉన్న రోజులవి. దాంతో మిషన్ స్కూలులో అధ్యాపక వృత్తిని వదలి దేవులపల్లి బ్రహ్మ సమాజ ఉద్యమం లో పాల్గొన్నారు. సాహిత్యరంగంలో కొత్త చైతన్యాన్ని నూతన కవిత్వోద్యమానికి దారిని చూపిన కావ్యం కృష్ణ పక్షం. 1920లో వైద్యం కోసం బళ్ళారి వెళ్తూ, మార్గమధ్యంలో నల్లమల అడవుల ప్రకృతి శోభను తిలకించి, రాసిన భావోద్వేగ తరంగమే కృష్ణ పక్షం కావ్యం. బ్రహ్మసమాజం, నవ్యసాహితీ సమితి సభ్యుడిగా భావ కవిత్వోద్యమ ప్రవర్తకు డిగా దేశమంతటా తిరిగి ప్రచారం సాగించారు. ఈ కాలంలో ఎందరో కవీశ్వరులతో పరిచ యం కల్గి, ప్రాచ్య, పాశ్చాత్య కవుల రచనల ను క్షుణ్ణంగా అధ్యయనం చేశారు. పిఠాపురం లోని హరిజన వసతి గృహంలో సంబంధం ఏర్పరచు కుని హరిజనోద్ధరణ కార్యక్రమం చేశారు. ఊర్వశి 1928 ఖండకావ్య రచన చేశారు. 1929లో విశ్వకవి రవీంద్రునితో పరిచయం కలిగింది. వారిద్దరి మధ్య సాహితీ సంబంధాలు ఏర్పడ్డాయి. 1942 లో ప్రముఖ చిత్రనిర్మాత బి.ఎన్.రెడ్డి ప్రోత్సాహంతో దేవులపల్లి చలన చిత్రరంగంలో అడుగుపెట్టి మల్లీశ్వరి చిత్రానికి మాటలు, పాటలు రాశారు. 1957 నుండి ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రంలో తెలుగు సాహిత్య ప్రయోక్త గా అనేక గేయ నాటికలు, బాలగే యాలు, శ్రామిక, భక్తిగీతాలు ప్రసంగా లు చేశారు. 1963లో అర్థాం తరంగా అనారోగ్యా నికి గురై ఆయన గొంతు మూగబో యింది. కానీ ఆయన కలం మూలనప డలేదు. తెలుగులో దేవులపల్లి విశ్వకవి రవీంద్రనాథ్ ఠాగూర్ అంతటి వాడని, విశ్వనాథ సత్యన్నారాయణ ప్రశంసించారు.

నేడు వర్థంతి

విద్యా వైతాళికుడు కట్టమంచి



తెలుగుజాతి కీర్తి పతాకాన్ని అజరామరంగా ఎగర వేసిన వైతాళికుల్లో కట్టమంచి రామ లింగారెడ్డి ఒకరు. డాక్టర్ సి.ఆర్. రెడ్డిగా ప్రఖ్యాతి గాంచారు. తిరుపతి-చిత్తూరు రహదారికి ఒక పక్కగా కన్పించే చిన్న గ్రామం కట్టమంచి. ఆ గ్రామానికి ఎనలేని కీర్తి, గుర్తింపు తెచ్చారు సి.ఆర్. రెడ్డి. ఆయన 1880 డిసెంబర్ 10న జన్మించారు. పందొమ్మిదేళ్ళ వయస్సులోనే ముసలమ్మ మరణం అనే కావ్యాన్ని రాశారు. ఉత్తమ విద్యార్థులకు ఇచ్చే రైట్ బహుమతి ఈయనకు లభించింది. కేంబ్రిడ్జి విశ్వవిద్యాలయ యూనియన్ సొసైటీకి ఉపాధ్యక్షుడిగా ఎన్నికైన తొలి భారతీయుడు సి.ఆర్.రెడ్డి. ఆనాటి బరోడా మహారాజు తన సంస్థానంలో విద్యాశాఖలో వినియోగించదలచి సి.ఆర్.రెడ్డిని అమెరికాలోని ప్రసిద్ధ విశ్వవి ద్యాలయాలన్నింటినీ సందర్శించే ఏర్పాటు చేశారు. వాటిని ఆకళింపు చేసుకుని స్వదేశానికి తిరిగివచ్చి బరోడా మహారాజా కళాశాలలో ఆచార్యుడుగాను, ఉపాధ్యక్షుడు గాను తన తొలి పదవి స్వీకరించాడాయన. అమెరికా, జపాన్, ఫిలిప్పైన్స్ దేశాలతోపాటు, విద్యావ్యవస్థలో మరిన్ని నూతన సంస్కరణలు తెచ్చే నియంతృత్వ దేశాలను సందర్శిం చాడు. తరువాత మహారాజా కళాశాల లో ఆచార్యు డిగా, ప్రిన్సిపాల్‌గా, విశ్వవిద్యాలయా నికి రూపకల్పన చేసిన మేధావిగా, మద్రాసు శాసన సభలో ఒక స్థానానికి జరిగిన ఉప ఎన్నికల్లో గెలిచి తొలిసారిగా 1922 ఫిబ్రవరిలో శాసనసభ్యునిగా, రాజకీ యాల్లో ప్రవేశించా రు. రెండవసారి చిత్తూరు నియోజకవర్గం నుండి పోటీచేసి అత్యధిక మెజార్టీతో గెలుపొందారు. ఆంధ్రుల కు ఒక విశ్వవిద్యాలయం ఉండాలని శాసనసభలో అనేకసార్లు ప్రసంగించి ఆంధ్ర విశ్వవిద్యాలయం ఏర్పాటుకు కృషి చేశారు. 1930 - 36 లలో చిత్తూరు జిల్లా బోర్డు సభ్యులుగా, మద్రాసు రాష్ట్ర శాసన మండలి సభ్యునిగా పనిచేశారు. 1936 లో అప్పటి ఆంధ్ర విశ్వవిద్యా లయం వైస్ ఛాన్సలర్ డాక్టర్ రాధాకృష్ణన్ విదేశాలకు వెళ్ళడంతో ఆంధ్ర విశ్వవిద్యాలయ ఉపాధ్యక్ష పదవిని చేపట్టి 1949 వరకూ దాదాపు 14 సంవత్సరాల విశ్వవిద్యాలయ అభివృద్ధికి ఎనలేని సేవలు అందచేశారు. 1949లో విశాఖపట్నం వదలి కొంత కాలం మైసూరు విశ్వవిద్యాలయంలో ఛాన్స లర్‌గా, పదవీ బాధ్యతలు చేప్టటారు. 1951 ఫిబ్రవరిలో అనారోగ్యానికి గురై ఫిబ్రవరి 24న కన్నుమూసారు.

◆ కొలనుపాక కుమారస్వామి, 9963720669



కర్లపాలెం హనుమంతరావు
8142283676

కథ చెప్పినా 'ఊ' కొట్టను

కథ చెప్పినా 'ఊ' కొట్టేది లేదమ్మా! పాట పాడినా వంత పలకడం ఉండదమ్మా! ఎంతసేపని ఒకే అక్షరం? బోరు. 'ఊ' అన్నంత మాత్రాన నే వింటున్నట్టు లెక్కా? నీకు చెప్పాలని అనిపిస్తే చెప్పుకో! కానీ నాకు వినాలనిపిస్తేనే వినేది.

ఇవాళ 'కథ' అంటావు. రేపు సుద్దులు మొదలు పెడతావు. ఎల్లుండి నీ కడుపులో ఉన్నదంతా పాటగా మొదలు పెడతావు! ఎన్ని పాత సినిమాలు చూడలేదూ! శ్రీ రంజనులు.. వాణిశ్రీలు వేలెడంతైనా లేని బుడ్డి పాపాయల్ని సొంత గొడవలతో వేధించి ఎందుకు మేపుకు తింటారో?!

కళ్ళైనా ఇంకా పూర్తిగా తెరిచి చూడలేని బుజ్జి పాపాయిలం! మీ సోది పాటలు మేమెలా అర్థం చేసుకోగలమే? ఆ మాత్రమైనా తెలివిలేని నీ కడుపులో పడ్డందుకు నన్ను నేను తిట్టుకోవాలనుకుంటేనే.. నీ బోరు మొదలు పెట్టుకో! విన్నట్లు దాఖలా కోసం నన్ను మాత్రం 'ఊ' కొట్టమంటే .. నో వే!

చిన్నపిల్లోడి నోట్లో ఇన్ని పెద్దమాటలేంటని బుగ్గలు నొక్కుకుంటావని తెలుసు. మరేం చేసేది? ఇవాళ అమ్మవు నువ్వు చెప్పావు కదా అని అభిమానంతో 'ఊ' కొట్టానే అనుకో! అదే అలుసుగా రోజూ నువ్వు పురాణాలు మొదలు పెడితే నేనెట్లా చచ్చేది? వేలెడంతైనా లేని పసి వెధవను కదా! ఇప్పుడే నాకీ వేదాలూ.. కథలూ.. అంతవసరమా.. చెప్పమ్మా?

కథలు వినడానికి భయమెందుకురా? అని నువ్వడగవచ్చు. మన ఇంటి తంటాలో.. చుట్టాలతో గొడవలో.. పక్కింటి వాళ్లతో పోట్లాటలో.. కథలుగా అల్లి చెబితే.. అదో రకం! పురాణాలు మొదలు పెడతావు. పుణ్యపురుషుల కథలంటావు. త్యాగాలు చేసిన మహానుభావులంటూ అతిశయోక్తులు జోడించి మరీ సుత్తి కొడతావు. మీ లలిత్ మోదీలు మాదిరో.. నీరవ్ మోదీలు లాగానో .. ముదిరి పోవద్దని బెదరగొడతావు!

నీరవ్ మోదీల గాథలు చెవిదొప్పలైనా సరిగ్గా విచ్చుకోని నా బుర్రలోకి ఎలా వచ్చాయన్నది కదా నీ ధర్మ సందేహం? నాన్నారు చదివే పేపరు.. నువ్వు పొద్దస్తమానం చూసే టీవీలు చాలవా అమ్మా.. నా బుర్ర తొలిచేసేందుకు?

ముక్కుపచ్చలారని పసిగుడ్డుని. ముక్కులు పగిలిపోయే ఈ దుర్గంధాలను భరించి ఎట్లా తట్టుకోగలనా అని కదా నీ బెంగ. అమ్మా! నేను నీ కడుపులో ఉన్న తొమ్మిది నెలలూ నువ్వు తాగింది ఏమైనా స్వచ్ఛమైన గంగాజలమా? సురభి ధేనువు ఏమయినా ధరణికి దిగి వచ్చి పితికి పోసిన క్షీరమా?!



నాన్నారు పొద్దస్తమానం ఆ పత్రికల్లోని వార్తలు బైటికి చదువుతూంటారు కదా.. వింటుంటాను. కల్లా కపటం లేకుండా నేను పెరిగి పెద్దవ్వాలని నువ్వు కలలు కంటున్నావు కానీ పిచ్చి తల్లీ! కల్లిబొల్లి కబుర్లకు ఉండే విలువ నిజాలకు ఈ లోకంలో ఉండదని తెలుసుకున్నాను. అబ్బాయి అమెరికాలో. అమ్మాయి ఆస్ట్రేలియాలో. నెలకో యాభై వేలొచ్చే చల్లని సర్కారుద్యోగం. నెల మొదటి తేదీనే ముద్ద కుడుముల్లా అరవై వేలు కిరాయి పితికిచ్చే కామధేనువ్వంటి కమర్షియల్ కాంప్లెక్సు. అయినా సర్పంచి మనోడేనని తెల్లకార్డుకు తెగబడ్డం. ఎమ్మెల్యే ఎరికెలో ఉన్నాడని ఇందిరమ్మ ఇంటికి ఎగబడ్డం! ఏ నీరవ్ మోడీగాడి మార్కు గారడీనో టీవీలో వినబడంగానేపంచెలెగకట్టి మరీ దొంగ గాడిదలంటూ ఓ పంచాంగం గడగడా చదివేయడం! పక్కింటి వెంకట్రావ్ ఆర్టీవో ఆఫీసరు. వంద కోట్లు బొక్కిన వైనం వాడకంతా తెలుసు! చిన్నకొడుకు కంట్రాక్టరు. గవర్నమెంటు సొమ్ము కోట్లు బొక్కినా సైలెన్సు! అవినీతి మన ఇంటా బైటానే పొంగి పొర్లుతుంది కదమ్మా! ఎక్కడో పారే మురుక్కు మాత్రమేనా ముక్కులు మూసుకోడం?

పోనీ.. నువ్వు చెప్పావు కదా! హిపోక్రసీ వద్దు. నీతిగానే బతుకంతా గడుపుదామనుకున్నా అవినీతిలో నా వాటా అప్పుడే నూట ఎనభై రూపాయలంట! లెక్కగట్టేశారు! ఇంటికి ఇట్లా ఓ నాలుగు నూటపదార్ల చొప్పున అక్రమార్జన గానీ లెక్క గడితే.. నూటిరవై కోట్ల మంది వాటా ఎన్ని లక్షల కోట్లుంటుందో నువ్వే చెప్పమ్మా! ఆ పైనే నీ నీతి కహానీలు నేను వినేది. మనసారా 'ఊ' అనేది.

ఆపలేవా? మరింకెదుకమ్మా ఈ ఆపసోపాలు? కథలు.. కాకర కాయలు?

అందుకే..బొడ్డూడనప్పటినుంచే నాకీ బంధనాలు వద్దనేదమ్మా!

ఈ లోకం మహాత్ములు మహాత్ముల మాదిరి బతికే తీరులో ఉందంటావా? అమాయకంగా నువ్వేదో కథలల్లి పాడడం .. వెర్రి పుచ్చకాయలా నేనలా నోరు వెళ్లబెట్టి వినడం!

నేను మహాత్మా గాంధీలా పెరగాలని నీ పేరాశ! అదంతా వల్లకాక, పెడసరంగాళ్లతో వీలుపడక ఆనక ఏదో తప్పు చేసినవాడిలా ఇంట్లో మీ ముందు తప్పించుకు తిరగడం.. ఇదంతా ఎందుకు. అందుకే నా కే కథలూ.. కహానీలు వద్దనే వద్దు!

పసిబిడ్డలకు జోల పాటలు పాడి వినిపిస్తే.. తల్లి మనసుకు కాస్తింత ఊరటగా ఉంటుందని హాలెండు యూనివర్శిటీ అన్నదని అంటావా? కథలూ పాటలంటే కన్నవాళ్లకి సరదానే! వినే పిల్లకాయలకే ఇబ్బంది. ఉయ్యాల దిగడం ఆలీసం.. మళ్లా ఏ విమానమో ఎక్కి అమెరికా వెళ్లే వరకూ మమ్మల్ని మీరు ప్రశాంతంగా నిద్ర పోనిస్తారా? పాడు చదువులతో మా మూడ్ పాడు చేయకుండా వదిలే కన్నవారు ఎందరున్నారమ్మా?

ఇంతోటి భాగ్యానికి ఇప్పుడీ కథలూ, కాకర కాయలు, పాటలూ, సుమతి పద్యాలు ఎందుకు చెప్పు? నొప్పెట్టు వరకూ 'ఊ' కొట్టడాలెందుకు .. దవడలకు ముప్పు.


నీ మానాన నువ్వు కళ్ళు మూసుకు పడుకో పో అమ్మా! నా మానాన నేను నాకు నచ్చిన ర్యాపో, ర్యాకో కునుకు పట్టే దాకా కళ్లు మూసుకు వింటూ పడుకుంటా! గుడ్ నైట్ మామ్! గది తలుపేసి వెళ్లు! పోతూ పోతూ.. ఆ లైటార్పేసి.. మ్యూజిక్ సిస్టమ్ ఆన్ చేసి పో!'

నేటినుంచి టీఆర్‌టీ పరీక్షలు

● 4 వరకు కొనసాగింపు ● పకడ్బందీ ఏర్పాట్లు చేసిన టీఎస్‌పీఎస్సీ

హైదరాబాద్,ఆంధ్రప్రభ: ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయుల భర్తీ కోసం నిర్వహించనున్న ఉపాధ్యాయ నియామక పరీక్షలు నేటి నుంచి జరగనున్నాయి. పరీక్షలకు సంబంధించిన అన్ని ఏర్పాట్లను పూర్తి చేసినట్టు తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ప్రకటించింది. పరీక్షలు మార్చి 4 వరకు కొనసాగుతాయి. టిఆర్‌టి పరీక్షలకు హాజరవుతున్న అభ్యర్థులు ఆందోళన చెందకుండా ప్రశాంతంగా పరీక్షలను రాయాలని కమిషన్ కార్యదర్శి వాణి ప్రసాద్ సూచించారు. సెకండరీగ్రేడ్ టీచర్ పరీక్షలను హెచ్‌ఎండీఏ పరిధిలో నిర్వహిస్తుండగా స్కూల్ అసిస్టెంట్ పరీక్షల్లోఎక్కువ భాగం హైదరాబాద్‌లో నిర్వహిస్తున్నారు. పరీక్షలను ఉదయం, మధ్యాహ్నం రెండు పూటల నిర్వహించనున్నారు. ఉదయం 10 నుంచి 12.30 గంటల వరకు ఉంటుంది. మధ్యాహ్నం పరీక్ష 2.30 నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఉంటుంది. కంప్యూటర్ బేస్డ్ రిక్రూట్‌మెంట్ పరీక్షలను ఎక్కువ శాతం నిర్వహిస్తున్నారు. ఎస్‌జిటి పరీక్షలను మాత్రం ఓఎంఆర్‌తో నిర్వహిస్తున్నారు. పరీక్షలను ఆన్‌లైన్‌లో నిర్వహిస్తున్నందున నిరుద్యోగ అభ్యర్థులకు ఉపయోగకరంగా ఉంటుందని కమిషన్ తన వెబ్‌సైట్‌లో మాక్ ప్రశ్నాపత్రాన్ని ఉంచిందని, అభ్యర్థులు దీనిని ఉపయోగించుకోవాలని కమిషన్ కార్యదర్శి ఏ వాణిప్రసాద్ తెలిపారు. వెబ్‌సైట్‌లో ఇన్‌స్ట్రక్షన్స్ టు క్యాండిడేట్స్ ఆన్ సీబీఆర్‌టీ ఎగ్జామ్స్ అని టైప్ చేస్తే మాక్ పరీక్షపత్రం వస్తుందని దీనిని ఉపయోగించుకోవాలని సూచించారు. అభ్యర్థులకు వచ్చే ఇబ్బందులు, సమస్యలను పరిష్కరించుకోవడం కోసం ప్రత్యేకంగా హెల్ప్ డెస్క్‌ను పరీక్షలు ముగిసే వరకు టిఎస్‌పిఎస్సీ కార్యాలయంలో ఏర్పాటు చేశామని తెలిపారు. ఫోన్ నంబర్ 8333923740కు సమస్యలను చెప్పి పరిష్కరించుకోవచ్చని హెల్ప్ డెస్క్ ఉదయం 10. 30 సాయంత్రం 6.30 గంటల వరకు అందుబాటులో ఉంటుందని తెలిపారు. టిఆర్‌టి పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థులు నిమిషం ఆలస్యం అయినా పరీక్షా కేంద్రంలోనికి అనుమతించరు. పరీక్షా కేంద్రానికి 15 నిమిషాలు ముందుగానే హాజరు కావాలని తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ సూచించింది. హాల్‌టికెట్‌తోపాటు ఒరిజినల్ గుర్తింపు కార్డును చూపించాలి. 2 పాస్‌పోర్ట్ ఫోటోలు తప్పనిసరిగా తీసుకురావాలి. పరీక్షసమయం ముగిసే వరకు అభ్యర్థులను బయటికి పంపించరు. ఎటువంటి ఎలక్ట్రానిక్ వస్తువులు, బంగారు ఆభరణాలను అనుమతించరు. వేలిముద్రలు సేకరిస్తున్న నేపథ్యంలో అమ్మాయిలు చేతులకు మెహందీని పెట్టుకోకుండా ఉండటం మంచిందని సూచించింది. ఉదయం జరిగే లాంగ్వేజ్ పండిట్ తెలుగు పరీక్షకు 17,970 మంది దరఖాస్తుకోగా, మధ్యాహ్నం జరిగే స్కూల్ అసిస్టెంట్ తెలుగు పరీక్షకు 16,827 మంది దరఖాస్తు చేసుకున్నారు.

పరీక్ష	సబ్జెక్ట్	మీడియం	పరీక్ష విధానం	పరీక్ష తేదీ, సమయం	కేంద్రాలు
భాషాపండితులు	తెలుగు	-	సీబీఆర్‌టీ	ఫిబ్రవరి24, ఉదయం	హైదరాబాద్, రంగారెడ్డి, మెదక్, వరంగల్, కరీంనగర్, నల్గొండ, ఖమ్మం
స్కూల్ అసిస్టెంట్	తెలుగు	-	సీబీఆర్‌టీ	ఫిబ్రవరి24, మధ్యాహ్నం	హైదరాబాద్, రంగారెడ్డి, మెదక్, వరంగల్, కరీంనగర్, నల్గొండ, ఖమ్మం
ఎస్‌జిటి	-	తెలుగు	ఓఎంఆర్	ఫిబ్రవరి 25, ఉదయం	హెచ్‌ఎండీఏ పరిధి
ఎస్‌జిటి		ఇంగ్లీష్	ఓఎంఆర్	ఫిబ్రవరి 25, మధ్యాహ్నం	హెచ్‌ఎండీఏ పరిధి
స్కూల్ అసిస్టెంట్	ఇంగ్లీష్	-	సీబీఆర్‌టీ	ఫిబ్రవరి 26, ఉదయం	హైదరాబాద్
స్కూల్ అసిస్టెంట్	గణితం, సోషల్, ఇంగ్లీష్		సీబీఆర్‌టీ	ఫిబ్రవరి 26, మధ్యాహ్నం	హైదరాబాద్
స్కూల్ అసిస్టెంట్	భౌతికశాస్త్రం	తెలుగు, ఉర్దూ, హిందీ, మరాఠీ, తమిళ్	సీబీఆర్‌టీ	ఫిబ్రవరి 27, ఉదయం	హైదరాబాద్
	హిందీ, మరాఠీ	భాషాపండితులు -	ఉర్దూ, సీబీఆర్‌టీ	ఫిబ్రవరి 27, మధ్యాహ్నం	హైదరాబాద్
పిఈటీ	-	తెలుగు, ఉర్దూ, హిందీ, మరాఠీ, కన్నడ	సీబీఆర్‌టీ	ఫిబ్రవరి 28, ఉదయం	హైదరాబాద్, రంగారెడ్డి, మెదక్, వరంగల్, కరీంనగర్, నల్గొండ, ఖమ్మం
స్కూల్ అసిస్టెంట్	ఉర్దూ, హిందీ, కన్నడ, తమిళ్	-	సిబీఆర్‌టీ	ఫిబ్రవరి 28, మధ్యాహ్నం	హైదరాబాద్
ఎస్‌జిటి	-	ఉర్దూ, బెంగాలీ హిందీ, మరాఠీ, కన్నడ, తమిళ్	సీబీఆర్‌టీ	మార్చి 2, ఉదయం	హైదరాబాద్
ఎస్‌ఏ(ఫిజికల్‌ఎడ్యుకేషన్)	-	తెలుగు	సీబీఆర్‌టీ	మార్చి 2, మధ్యాహ్నం	హైదరాబాద్
స్కూల్ అసిస్టెంట్	జీవ శాస్త్రం	ఉర్దూ, మరాఠీ, కన్నడ	సీబీఆర్‌టీ	మార్చి3 ఉదయం	హైదరాబాద్
స్కూల్ అసిస్టెంట్	గణితం	ఉర్దూ, కన్నడ మరాఠీ, హిందీ, తమిళ్	సీబీఆర్‌టీ	మార్చి3 ఉదయం	హైదరాబాద్
స్కూల్ అసిస్టెంట్	సోషల్	ఉర్దూ, మరాఠీ, హిందీ, తమిళ్	సీబీఆర్‌టీ	మార్చి3 ఉదయం	హైదరాబాద్
స్కూల్ అసిస్టెంట్	భౌతికశాస్త్రం	ఇంగ్లీష్	సీబీఆర్‌టీ	మార్చి 3, ఉదయం	హైదరాబాద్
స్కూల్ అసిస్టెంట్	జీవశాస్త్రం, గణితం, సోషల్	తెలుగు	ఓఎంఆర్	మార్చి 4, ఉదయం	పాత10 జిల్లాలు
పిఈటీ	ఇంగ్లీష్	-	సీబీఆర్‌టీ	మార్చి 4, మధ్యాహ్నం	హైదరాబాద్





టీఆర్‌టీ నిలుపుదలకు హైకోర్టు నో

హైదరాబాద్, ఆంధ్రప్రభ : ఉపాధ్యాయ నియామక పరీక్ష (టీఆర్‌టీ)ను నిలుపుదల చేసేందుకు హైకోర్టు నిరాకరించింది. ఈ పరీక్షకోసం వేలాది మంది నిరుద్యోగులు ఎదురు చూస్తున్నారని హైకోర్టు వ్యాఖ్యానించింది. శనివారం ఉదయం నుంచి ఈ పరీక్షలు ప్రారంభం అవుతుండగా, చివరి నిముషంలో తాము జోక్యం చేసుకోలేమని హైకోర్టు స్పష్టం చేసింది. ఈ వ్యాజ్యాన్ని ఉపసంహరించుకుంటారా, లేక కొట్టివేయమంటారో చెప్పాలని పిటిషనర్ల తరపు న్యాయవాదిని ప్రశ్నించింది. ఉపసంహరించుకునేందుకు స్వేచ్ఛ నివ్వాలని ఆ న్యాయవాది అభ్యర్థించారు. అందుకు హైకోర్టు అనుమతించింది. ఉమ్మడి హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఎమ్మెస్ రామచంద్రరావు శుక్రవారం ఈ మేరకు ఆదేశాలు జారీ చేశారు.

మాజీ ఎమ్మెల్సీ ప్రేమ్‌సాగర్‌కు బెయిల్

హైదరాబాద్, ఆంధ్రప్రభ: ఆదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ మాజీ ఎమ్మెల్సీ ప్రేమ్‌సాగర్‌రావుకు హైకోర్టు బెయిల్ మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఉమ్మడి హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ టి.రజనీ గురువారం ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేశారు. తెలంగాణలో ఆదివాసీలకు, లంబాడాలకు మధ్య తగాదాలను సృష్టించేందుకు ఆదివాసీలకు ఆర్థిక సాయాన్ని అందిస్తున్నారనే అభియోగంతో పోలీసులు విద్యాసాగర్ రావును అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. పిటిషనర్ తరపున సీనియర్ న్యాయవాది ఎ.సుదర్శన్ రెడ్డి వాదనలు వినిపిస్తూ..ప్రేమ్ సాగర్ రావుకు వ్యతిరేకంగా కేవలం ఒక బాధితుడు మాత్రమే ఫిర్యాదు చేశారన్నారు. ఇరువర్గాల మధ్య చోటుచేసుకున్న ఘర్షణలో ఆయన స్కూటర్ మంటల్లో కాలిపోయిందని ఆ బాధితుడు చెప్పారన్నారు. అయితే ఆ స్కూటర్ ను ధ్వంసం చేసిన వ్యక్తులకు ప్రేమ్ సాగర్ ఆర్థిక సాయాన్ని అందించినట్లు ఆ బాధితుడు పేర్కొన్నట్లు తెలిపారు. ఇంతకు మించి ప్రేమ్ సాగర్ రావు కు వ్యతిరేకంగా ఎలాంటి సాక్ష్యం లేదన్నారు.

కోర్టుకు హాజరైన జగన్

హైదరాబాద్, ఆంధ్రప్రభ: ప్రజా సంకల్ప యాత్రలో ఉన్న వైఎస్‌ఆర్‌సిపి అధ్యక్షుడు వైఎస్ జగన్మోహన్‌రెడ్డి శుక్రవారం హైదరాబాద్‌లోని సిబిఐ కోర్టుకు హాజరయ్యారు. ప్రకాశం జిల్లా కనిగిరి తదితర ప్రాంతాలలో పాదయాత్రలో ఉన్న జగన్ విచారణ నిమిత్తం హైదరాబాద్ వచ్చారు. విచారణను కోర్టు మార్చి 9కి వాయిదా వేసింది. వాస్తవానికి జగన్ అక్రమాస్తుల కేసును కోర్టు వారం వారం విచారణ జరుపుతున్న విషయం తెలిసిందే. అయితే మార్చి 2 వ తేదీ శుక్రవారం హోళీ పండగ సెలవు కారణంగా 9 వ తేదీకి వాయిదా వేసింది.

'సింగరేణిని ప్రైవేటీకరించవద్దు'

హైదరాబాద్, ఆంధ్రప్రభ: సింగరేణి బొగ్గు గనుల ప్రైవేటీకరణను కేంద్ర ప్రభుత్వం తక్షణమే ఉపసంహరించుకోవాలని టిఎన్‌టియూసి అధ్యక్షుడు బిఎన్ రెడ్డి డిమాండ్ చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి సింగరేణిని ప్రైవేట్ వ్యక్తులకు అప్పగించేందుకు కుట్రలు చేస్తున్నాయని శుక్రవారం విలేకరుల సమావేశంలో ఆయన ఆరోపించారు. 130 ఏళ్ళ చరిత్ర కలిగిన సింగరేణి బొగ్గు గనులను ప్రైవేటీకరణ చేసేందుకు కేంద్రం ప్రతిపాదించడం కార్మికులకు అన్యాయం చేయడమేనని ఆయన మండిపడ్డారు. కోల్ ఇండియా ప్రైవేటీకరణను తక్షణమే కేంద్ర ప్రభుత్వం విరమించుకుని, ప్రభుత్వరంగంలోనే దాన్ని నిర్వహించాలని బిఎన్ రెడ్డి డిమాండ్ చేశారు. మరో 150 ఏళ్ళకు సరిపడా బొగ్గు నిల్వాలు ఉన్నాయని, ఇవి దేశ ప్రయోజనాలకు ప్రభుత్వం వినియోగించుకునేందుకు అవకాశం ఉందని అన్నారు.


అప్రూవర్‌గా జెరూసలేం మత్తయ్య

● సుప్రీంకోర్టులో పార్టీ-ఇన్-పర్సన్‌గా అఫిడవిట్

● ఓటుకు నోటు కేసులో నిందితుడు

న్యూఢిల్లీ, ఆంధ్రప్రభ : రెండు తెలుగు రాష్ట్రాల్లో సంచలనం సృష్టించిన 'ఓటుకు నోటు' కేసులో అనూహ్య పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసులో 4వ నిందితుడిగా ఉన్న జెరూసలేం మత్తయ్య అప్రూవర్‌గా మారుతున్నట్టు ప్రకటిస్తూ సుప్రీంకోర్టులో అఫిడవిట్ దాఖలు చేశారు. 'పార్టీ-ఇన్-పర్సన్'గా న్యాయవాదితో అవసరం లేకుండా తన వాదన వినిపించుకుంటానంటూ సుప్రీంకోర్టును అభ్యర్థించారు. అనంతరం ఆంధ్రప్రదేశ్ భవన్ వద్ద మీడియాతో మాట్లాడుతూ తనను రెండు రాష్ట్రాల ప్రభుత్వాలు పావుగా వాడుకుని ఒకరిపై ఒకరు కక్షసాధించుకునే ప్రయత్నాలు చేశాయని సంచలన వ్యాఖ్యలు చేశారు. తనకు ఓటుకు నోటు కేసుతో అసలు సంబంధం లేదని, తాను కేవలం దళిత క్రిస్టియన్ సమస్యలపై చర్చించేందుకే స్టీఫెన్‌సన్‌ను కలిశానని చెప్పుకొచ్చారు. తన ద్వారా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబును కేసులో ఇరికించేందుకే తన పేరును తెలంగాణ ప్రభుత్వం కేసులో చేర్చిందని మత్తయ్య ఆరోపించారు. అలాగే తనకు తెలంగాణ రాష్ట్ర మంత్రి కేటీఆర్ గన్‌మెన్ ఫోన్ నుంచి మాట్లాడిన విషయం ట్యాప్ చేశారని, ఇక్కడ కూడా తననే పావుగా వాడుకుని టీఆర్ఎస్ నేతలపై కక్షసాధించే ప్రయత్నం జరిగిందని వెల్లడించారు. ఇలా రెండువైపులా తనను వాడుకోవాలని చూశారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పుడు ఎక్కడికి వెళ్లినా తనను ఒక దోషిగా చూస్తున్నారని, తీవ్ర మానసిక వేదనకు గురవుతున్నానని అన్నారు. ఓటుకు నోటు కేసును హైదరాబాద్ హైకోర్టు కొట్టేసిందని, అప్పటి వరకు సహకరించిన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, తెలుగుదేశం పార్టీ తరపు న్యాయవాదులు కేసు సుప్రీంకోర్టుకు వచ్చాక అసలు పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అప్పుడు వాడుకున్నవారే ఇప్పుడు ఫోన్ ట్యాప్ చేస్తూ వేధిస్తున్నారని జెరూసలేం మత్తయ్య ఆరోపించారు. తనకు తెలిసిన నిజాలన్నీ చెబితే తనను బతకనివ్వరని ఆందోళన వ్యక్తం చేశారు. తనకు ప్రాణహాని ఉందని, మీడియానే రక్షించాలని వేడుకున్నారు.

కార్పొరేట్‌కే కేంద్రం పెద్దపీట




హైదరాబాద్, ఆంధ్రప్రభ : కేంద్రంలోని నరేంద్ర మోడి ప్రభుత్వం కార్పొరేట్ సంస్థలకు పెద్ద పీట వేస్తున్నదని మాజీ ఎంపీ వి హనుమంతరావు విమర్శించారు. శుక్రవారం ఆయన గాంధీభవన్‌లో మీడియాతో మాట్లాడారు. విదేశాల నుంచి నల్లడబ్బును తెస్తామన్న హామీ ఏమైందన్నారు. కార్పొరేట్ సంస్థలకు తక్కువ వడ్డీకి రుణాలు ఇస్తున్న బ్యాంకులు పేద ప్రజలపైన మాత్రం అధిక వడ్డిని విధిస్తున్నారని ఆరోపించారు. నీవర్ మోడి విదేశానికి పారిపోవడంలో కేంద్రంలోని పెద్దల హస్తం ఉందన్నారు. టీపీసీసీ అధ్యక్షుడు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి రాష్ట్రంలో చేపట్టిన బస్సుయాత్రతో కాంగ్రెస్ పార్టీ కేడర్‌లో జోష్ వస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు.

తెలంగాణకు కేటాయింపులు పెరగాలి

● కృష్ణా ట్రిబ్యునల్‌లో రెండో రోజూ సాగిన క్రాస్ ఎగ్జామినేషన్

● విచారణ మార్చి 26కు వాయిదా

● వాదనలు విన్న మంత్రి హరీష్‌రావు



సుప్రీంకోర్టు నుంచి బయటకు వస్తున్న మంత్రిహరీష్‌రావు

న్యూఢిల్లీ, ఆంధ్రప్రభ : కృష్ణా ట్రిబ్యునల్ విచారణ మార్చి 26కు వాయిదా పడింది. మూడురోజుల పాటు వరుసగా వాదనలు వింటామని జస్టిస్ బ్రజేష్ కుమార్ ట్రిబ్యునల్ తెలిపింది. శుక్రవారం వరుసగా రెండోరోజు కూడా కృష్ణా ట్రిబ్యునల్ ఎదుట క్రాస్ ఎగ్జామినేషన్ కొనసాగింది. ఏపీ ప్రభుత్వం తరుపున సాక్షి డాక్టర్ సత్యనారాయణను తెలంగాణ ప్రభుత్వం తరుపు సీనియర్ న్యాయవాది వైద్యనాథన్ క్రాస్ ఎగ్జామినేషన్ చేశారు. ఆంధ్రప్రదేశ్‌లో వరి సాగు ఎక్కువగా ఉంటుదని ఏపీ ప్రభుత్వం అఫిడవిట్ ఇచ్చిన నేపథ్యంలో ఆ అంశంపై పలు ప్రశ్నలు వేశారు. కృష్ణా బేసిన్‌లోని తెలంగాణ, ఏపీలలో వరిసాగు ఎలా ఉంది ? నాగార్జున సాగర్ ఆధునీకరణ నివేదిక నేపథ్యంలో కుడి, ఎడమ కాలువల కింద సాగవుతున్న నేలల పరిస్థితి ఏమిటి ? నీరు ఆవిరైపోవడం, ఇంకిపోవడం తదితర కారణాలతో వృథా అవుతున్న జలాలు తదితర అంశాలకు సంబంధించిన ప్రశ్నలు సంధించారు. వీటన్నింటికి ఏపీ తరపున సాక్షి డాక్టర్ సత్యనారాయణ సమాధానాలు ఇచ్చారు. ట్రిబ్యునల్‌లో వాదనలు వినేందుకు తెలంగాణ నీటిపారుదల శాఖ మంత్రి హరీష్ రావు హాజరయ్యారు. సుమారు గంటన్నరపాటు ఆయన అక్కడే ఉండి, క్రాస్ ఎగ్జామినేషన్ జరుగుతున్న తీరును విన్నారు.

అనంతరం మీడియాతో మాట్లాడుతూ, ట్రిబ్యునల్ లో తెలంగాణ వాటాపై ప్రభుత్వ తరపు వాదనలు సంతృప్తికరంగా జరుగుతున్నాయన్నారు. అయితే విచారణను వేగవంతం చేసి కేటాయింపులు చేయాలని అభిప్రాయపడ్డారు. ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణ అవసరాలపై ఎంత కొట్లాడినా సరైన వాటా దక్కలేదన్నారు. అప్పట్లో రాష్ట్ర వాటాను ఎక్కడైనా వినియోగించుకోచ్చని నాటి ప్రభుత్వాలు వాదించాయన్నారు. అయితే తెలంగాణ వాటా తెలంగాణ రాష్ట్రానికే దక్కాలన్నదే తమ లక్ష్యమన్నారు. నీళ్లు, నిధులు, ఉద్యోగాల కోసమే తెలంగాణ ఉద్యమం జరిగిందన్నారు. ప్రస్తుతం కృష్ణా జలాల కేటాయింపుల్లో తెలంగాణకు 299, ఆంధ్రాకు 511 వాటా ఉందన్నారు. ఖచ్చితంగా ఈ వాటా మరింత పెరుగుతుందనే నమ్మకం ఉందన్నారు. కోర్టులు, ట్రిబ్యునల్‌లపై పూర్తి విశ్వాసం ఉందన్నారు. న్యాయబద్ధంగా, నిబంధనల ప్రకారం రావాల్సిన వాటా పై పోరాడుతున్నామని చెప్పారు. అంతర్జాతీయ జలాల పంపిణీ ప్రకారమే తమ వాదన జరుగుతుందన్నారు. నీటి వాటాల కేటాయింపు పై కేంద్ర ఇప్పటి వరకు స్పందించకపోవడం బాధాకరమన్నారు. అంతర్జాతీయ నీటి చట్టాలను అనుసరించి కోర్టులను ఆశ్రయిస్తే కేంద్రం సంవత్సరం లోపు తన వైఖరిని తెలపాలన్నారు. కానీ, ఇప్పటి మూడేళ్లు గడుస్తున్నా కేంద్రం తన వైఖరి చెప్పడం లేదని, ట్రిబ్యునల్ కు తగిన సూచనలు చేయడం లేదన్నారు.

కార్మికుని సొంత ఇంటి కల సాకారం

● రూ. 10 లక్షల రుణంపై వడ్డీ చెల్లింపునకు సింగరేణి బోర్డు ఆమోదం

● సీఎం హామీ అమలు: సంస్థ చైర్మన్ అండ్ ఎండీ శ్రీధర్



భూపాలపల్లి, ప్రభన్యూస్ : ఎన్నో సంవత్సరాల సింగరేణి కార్మికుల స్వంత ఇంటి నిర్మాణ కల సాకారం అయిందని, రూ.10 లక్షల రుణంపై వడ్డీ చెల్లింపునకు సింగరేణి ఆమోదం తెలిపినట్లు సింగరేణి ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్ శ్రీధర్ అన్నారు. ఈ మేరకు శుక్రవారం ఆయన ఓ పత్రిక ప్రకటన విడుదల చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు సింగరేణి కార్మికులకు ఇచ్చిన హామీలన్నింటిని సింగరేణి యాజమాన్యం అమలు జరుపుతూ నిర్ణయాలు తీసుకుంటుందని, శుక్రవారం హైదరాబాద్ సింగరేణి భవన్‌లో జరిగిన బోర్డు ఆఫ్ డైరెక్టర్ల సమావేశంలో సింగరేణి కార్మికుని స్వంత ఇంటి నిర్మాణానికి ముఖ్యమంత్రి ప్రకటించిన రూ.10 లక్షల వడ్డీ లేని రుణంపై చర్చించి, దీని అమలుకు సంబంధించిన విధి, విధానాలను తన అంగీకారం తెలిపిందని, దీనికి సంబంధించి విధి, విధానాలతో కూడిన సర్క్యులర్‌ను వెంటనే జారీ చేయడం జరుగుతుందని ప్రకటించారు. కార్మికుల కష్టాన్ని, త్యాగాన్ని గుర్తించిన సీఎం వారి సేవలకు సముచిత గుర్తింపుగా పలు సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలతో పాటు ఈ వినూత్న పథకాన్ని అమలు చేయాలని ఆదేశించారని, ఈ దృష్ట్యా వెంటనే వీటిని అమలు జరపడం జరుగుతుందని పేర్కొన్నారు. కాగా ఈ తరహా పథకం కోలిండియాతో సహ దేశంలోని ఏ ప్రభుత్వరంగ సంస్థల్లో కూడా అమలులో లేదని ఆయన వెల్లడించారు. దీని ప్రకారం సింగరేణి కార్మికుడు (ఎస్.సీ.డబ్ల్యూ.ఎ ఉద్యోగులు) ఎవరైనా స్వంత ఇంటి నిర్మాణం కోసం బ్యాంకు ద్వారా తీసుకునే రూ.10 లక్షల రుణానికి సంబంధించి అతను చెల్లించే వడ్డీ సొమ్మును సింగరేణి యాజమాన్యం తిరిగి కార్మికునికి చెల్లిస్తుందని, ఇప్పటికే గృహనిర్మాణ రుణం పొందిన వారికి కూడా ఈ సౌకర్యాన్ని వర్తింప చేస్తామని పేర్కొన్నారు. అంటే ఎవరైనా ఉద్యోగి ఇప్పటికే కొంత రుణం తీసుకొని నెలవారిగా వడ్డీని, వాయిదా సొమ్మును చెల్లిస్తున్నట్లయితే ఇక నుంచి సదరు కార్మికుడు రూ. 10 లక్షల రుణం వరకూ చెల్లించే వడ్డీ మొత్తాన్ని యాజమాన్యం తిరిగి అతనికి చెల్లిస్తుందని పేర్కొన్నారు. ఏ కార్మికుడైనా సరే స్వంత ఇంటి నిర్మాణానికి ఏ బ్యాంకు నుండి ఎంతైనా రుణం పొందవచ్చు, కానీ ప్రభుత్వ బ్యాంకులు (ఎస్‌బీఐ) వంటివి నిర్దేశించే వడ్డీ రేటుతో గరిష్టంగా రూ. 10 లక్షల రుణానికి సంబంధించిన వడ్డీని సింగరేణి సంస్థ కార్మికునికి పైన పేర్కొన్న విధంగా రియంబర్స్ (తిరిగి చెల్లింపు) చేస్తుందని వెల్లడించారు.

వడ్డీ కింద ఏటా రూ. 130 కోట్ల వరకూ చెల్లింపులు

బోర్డ్ ఆఫ్ డైరెక్టర్ల సమావేశంలో తీసుకున్న ఈ నిర్ణయం వలన సింగరేణి సంస్థ ఏడాదికి సుమారు రూ. 120 నుంచి 130 కోట్లను గృహనిర్మాణ రుణాల వడ్డీల కింద చెల్లించాల్సి ఉంటుందని అంచనా. ఈ సదవ కా శాన్ని సద్వినియోగం చేసుకోవాలని కార్మికులకు ఎండీ పిలుపునిచ్చారు.

వ్యవసాయ ఆధారిత అభివృద్ధే ప్రత్యామ్నాయం

● వ్యవసాయ సంబంధ పరిశ్రమలు నెలకొల్పాలి

● గొలుసుకట్టు చెరువులను పునరుద్ధరించాలి

● అర్థశాస్త్ర జాతీయ సదస్సులో వక్తలు



జ్యోతి ప్రజ్వలన చేస్తున్న కేయూ వీసి ప్రొ. ఆర్. సాయన్న

వడ్డేపల్లి, ప్రభన్యూస్ : వ్యవసాయ ఆధారిత అభివృద్ధి నమూనాలే ప్రత్యామ్నాయ నమూనా అని సామాజిక , ఆర్థిక శాస్త్రాల అధ్యయన కేంద్రం డైరెక్టర్ ఎస్. గాలబ్ అన్నారు. శుక్రవారం యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో ఆర్థ శాస్త్ర విభాగంలో తెలంగాణ ఆర్థికాభివృద్ధి భారత దేశంలో ఒక ప్రత్యామ్నాయ నమూనా అనే అంశంపై రెండు రోజుల సదస్సు ప్రారంభమైంది. ఈ సదస్సులోముఖ్యఅతిథిగా హాజరైన ఆర్థిక శాస్త్రాల అధ్యయన కేంద్రం డైరెక్టర్ ఎస్. గాలబ్ హాజరైనారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోవ్యవసాయ ఆధారిత అభివృద్ధి ఒక నమూనాగా జరుగాలన్నారు. మానవ అభివృద్ధిలో కీలకమైన ఆర్థికాభివృద్ధికి మూలం వ్యవసాయం కాబట్టి వ్యవసాయానికి సంబంధమైన పరిశ్రమలను నెలకొల్పాలన్నారు. అప్పుడు మాత్రమే గ్రామాల్లో నివశిస్తున్న వ్యవసాయ రైతులు, కూలీల పిల్లలందరూ సులువుగా ఆ పరిశ్రమలో పనిచేస్తారన్నారు. ప్రజలకు అతిముఖ్యమైనన విద్యా, వైద్యం అందుబాటులో ఉండాలన్నారు. వ్యవసాయంలో వచ్చే ఆదాయమే ముఖ్యావనరు అన్నారు. వ్యవసాయానికి సాగునీరు చాలా అవసరం అని, అందుకు కాకతీయులు నిర్మించిన గొలుసు కట్టు చెరువులను పునరుద్ధరించాలన్నారు. అలాగే తాగు నీరు కోసం ప్రభుత్వం చేపట్టే కార్యక్రమాలు ముఖ్యమైనవన్నారు. వ్యవసాయంపై తగిన అవగాహన ఆధునిక వ్యవసాయదారులకు లేకుండా ఐటీని అభివృద్ధి చేస్తే హైదరాబాద్‌లోని పిల్లలకు ఉపయోగపడుతుందని, గ్రామాల్లోని పిల్లలకు ఉపయోగపడదన్నారు. పౌరుల ఆర్థికాభివృద్దే దేశ అభివృద్ధి అన్నారు.

కేయూ మాజీ ఉపకులపతి ఆచార్య ఎన్. లింగమూర్తి మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో ప్రజలు ఏం ఆశించి పాల్గొన్నారో... అది జరిగితేనే...అభివృద్ధి జరిగినట్లు చెప్పారు. నీళ్లు, నిధులు, నియామకాలు ప్రధానమైన అంశాలు, నియామకాలు ప్రభుత్వం ఎన్నింటిని చేపట్టిందనే అంశంపైన తెలంగాణ అభివృద్ధి ఆధాపడుతుందన్నారు. ప్రభుత్వం ఎంత త్వరగా నియామకాలు చేపడితే అంత మంచిందన్నారు. కేయూ ఉపకులపతి ఆచార్య ఆర్. సాయన్న మాట్లాడుతూ ఈసదస్సుకు నిర్వహణకు కృషిచేసిన అందర్ని ఆయన అభినందించారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన పరిశోధకులు పలు అంశాలపై పరిశోదన పత్రాలను సమర్పించారు. ఈ కార్యక్రమంలో డా. ఎం. రమేష్‌రెడ్డి, డా. శ్రీధర్‌కుమార్‌లోథ్, డా. కె. లక్ష్మినారాయణ, డా. తిరుణహరిశేషు, డా. కుమారస్వామి, ఆచార్య మనోహర్‌రావు, శాస్త్రీ, డా. లక్ష్మినారాయణ,రేణుక, డా. యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

కిడ్నీ మార్పిడుల్లో గాంధీ ఆస్పత్రికి గుర్తింపు



హైదరాబాద్, ఆంధ్రప్రభ : కిడ్నీ మార్పిడుల విషయంలో గాంధీ దవాఖానది ప్రత్యేక చరిత్ర అని వైద్య ఆరోగ్య శాఖ మంత్రి డాక్టర్ లక్ష్మారెడ్డి తెలిపారు. గాంధీ దవాఖానలో కిడ్నీ విభాగం ఆవిర్భవించి 25 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఆ విభాగం ఆధ్వర్యంలో సిల్వర్‌జూబ్లీ ఉత్సవాలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి మంత్రి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ప్రభుత్వ దవాఖానల్లో 40 సింగిల్ యూజ్డ్ డయాలసిస్ కేంద్రాలను నెలకొల్పామని, గాంధీ దవాఖానలో 20 మిషన్ల పనిచేస్తున్నా యన్నారు. అలాగే గాంధీ పరిధిలో 12 దవాఖానలను హబ్ అండ్ స్పోక్ మోడల్‌లో ఉన్నాయన్నారు. కిడ్నీ మార్పిడులను విజయవంతంగా చేసిన ఘనత గాంధీ దవాఖానకే చెందుతున్నారు. ఇక్కడ ఇతర స్పెషాలిటీ సేవలను కూడా అభివృద్ధి చేస్తున్నామన్నారు. గాంధీలో కిడ్నీతో పాటు గుండె, కాలేయం, లివర్ వంటి అవయవ మార్పిడుల కోసం ఓ ప్రత్యేక ఆపరేషన్ థియేటర్లను అభివృద్ధి చేస్తున్నామన్నారు. ప్రసూతి విభాగాన్ని కూడా అప్‌గ్రేడ్ చేస్తున్నామన్నారు. గాంధీలో కిడ్నీ విభాగం పనితీరు బాగుందని ఈ విభాగం అధిపతి డాక్టర్ మంజూష ఆమె టీమ్‌ను ఆయన అభినందించారు.

ఢిల్లీకి కొత్త అందం సుందర్ నర్సరీ ప్రాజెక్టు

● ఉప రాష్ట్రపతి వెంకయ్యానాయుడు



న్యూఢిల్లీ / హైదరాబాద్, ఆంధ్రప్రభ : ప్రభుత్వ, ప్రైవేట్ భాగస్వామ్యంతో చేపట్టిన సుందర్ నర్సరీ ప్రాజెక్టు దేశ రాజధానికి కొత్త అందాన్ని ఇస్తుందని ఉపరాష్ట్రపతి వెంకయ్యానాయుడు అన్నారు. ఢిల్లీలోని 90 ఎకరాల భూమిలో ఆగాఖాన్ సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 'సుందర్ నర్సరీ'ని ఉపరాష్ట్రపతి వెంకయ్యానాయుడు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆగాఖాన్ సంస్థ చైర్మన్ ఆగాఖాన్‌ను ఉపరాష్ట్రపతి అభినందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రపంచ పార్కుల్లో సుందరీ నర్సరీ ఒకటిగా ఉండి వినోదం, ధ్యానం, విద్య, ప్రేరణ అందించే విధంగా ఉండాలన్నారు. గతంలో బ్రిటిష్ వారు సుందర్ నర్సరీని మొక్కల పెంపకం కేంద్రంగా ఉపయోగించారని తెలిపారు. మొక్కల పెంపకంలో వందేళ్ల చరిత్ర ఉన్న ఈ నర్సరీ ఇప్పుడు ఉద్యానవంగా మారిందన్నారు. దాదాపు 300 వృక్ష జాతులు ఇందులో ఉండటం ప్రత్యేకమైన విశేషమన్నారు. సాంస్కృతిక ఉత్సవాలు, పండుగలు నిర్వహించుకునేందుకు కూడా ఇందులో అవకాశాలు ఉన్నాయని ఆగఖాన్ సంస్థచైర్మన్ ఆగాఖాన్ తెలిపారు. సినిమా ప్రదర్శనలు, ఆహార కేంద్రాలు, సావనీర్ షాప్‌తో పాటు శిక్షణా కార్యక్రమాల కోసం మల్టీపర్పస్ హాల్స్ కూడా ఉన్నాయన్నారు. సాధారణ తోటలు, కుటుంబ సభ్యులతో కలిసి ఉల్లాసంగా గడిపేందుకు జలక్రీడలు, సరస్సులు, చెరువులు, నర్సరీ బెడ్లు, పల్లపు తోటలు, పుష్పప్రదర్శన, గులాబీ తోటలుకూడా ఏర్పాటు చేయనున్నట్లు ఆయన తెలిపారు.

రష్యా కళాకారిణుల నాట్యార్చన



న్యూఢిల్లీ, ఆంధ్రప్రభ: రష్యా కళాకారిణుల నాట్యార్చనతో ఢిల్లీలోని ఆంధ్రప్రదేశ్ భవన్ ప్రాంగణం మార్మోగిపోయింది. ఏపీ భవన్ ప్రత్యేక కమిషనర్ ఆర్జా శ్రీకాంత్ జ్యోతి ప్రజ్వలన చేసి శుక్రవారం సాయంత్రం 5 గంటలకు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఏపీ భవన్ - ఐటీఆర్‌టీసీ సంయుక్తంగా కూచిపూడి నాట్య విభావరిని నిర్వహించాయి. ప్రముఖ నాట్యకారిణి పద్మ రాగిణి, రష్యా, మాస్కో నుంచి విచ్చేసిన కళాకారిణుల బృందం తమ అద్భుతమైన నృత్యాలతో ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేశారు. కూచిపూడి నాట్య పుట్టినిల్లైన కృష్ణా జిల్లా, కూచిపూడి గ్రామంలో శిక్షణ పొందిన ఈ విదేశీ వనితల బృందం దేశంలోని వివిధ ప్రాంతాల్లో ప్రదర్శనలిస్తూ ఏపీ భవన్ అధికారుల ఆహ్వానం మేరకు ఢిల్లీ చేరుకుంది. అద్భుతమైన నాట్యరీతులతో తెలుగు వారినేకాక ఉత్తరాది వారినీ మరో లోకంలో ఓలలాడించారు. కనులపంటగా, వీనుల విందుగా సాగిన నాట్యార్చన అనంతరం భవన్‌స్పెషల్ కమిషనర్ ఆర్జ శ్రీకాంత్, సాహిత్య అకాడమీ కార్యదర్శి శ్రీనివాస్ కళాకారిణులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో కూచిపూడి నాట్య గురువు సీతా నాగజ్యోతితో పాటు భవన్ డిప్యూటీ కమిషనర్ సూర్యనారాయణ, స్పెషల్ ఆఫీసర్ జయరావు పాల్గొన్నారు.

ఏసీబీ వలలో పంచాయతీరాజ్ డీఈ



భీమవరం, ప్రభన్యూస్: ఏసీబీ వలలో మరో అవినీతి చేప ఇరుక్కుంది. పశ్చిమ గోదావరి జిల్లా పెనుమంట్ర డివిజన్ పంచాయతీరాజ్ డీఈ కె. రామకృష్ణ పెనుగొండ గ్రామ సర్పంచ్ యాదాల ఆశాజ్యోతి భర్త రవిచంద్ర నుండి శుక్రవారం పెనుమంట్ర పంచాయతీరాజ్ శాఖకార్యాలయంలో రూ 25 వేలు లంచం తీసుకుంటుండగా ఏసీబీ డీఎస్పీ గోపాలకృష్ణఆధ్వర్యంలో పట్టుకున్నారు. డీఎస్పీ గోపాలకృష్ణమాట్లాడుతూ పెనుగొండ గ్రామాభివృద్ధికి పంచాయతీ తీర్మానం ప్రకారం 8 నెలల క్రిందట జిల్లా కలెక్టర్ రూ 20 లక్షల పనులకు ఆమోదం తెలపగా డీఈ తన మాముళ్లు ఇవ్వలేదని ఆ పనులను చేపట్టలేదని, అంతేకాకుండా గతంలో గ్రామంలో జరిగిన అభివృద్ధి పనులకు సంబంధించి కూడా బిల్లులు చెల్లింపులో మాముళ్లు ఇవ్వకపోవడంతో డీఈ బిల్లులు కూడా చెల్లింపులు చేయడం లేదని బాధితుడు ఫిర్యాదు చేసారన్నారు. రామకృష్ణను అరెస్టు చేశామని, అతని అక్రమ ఆస్తులపై కూడా విచారణ చేస్తామని తెలిపారు.



ఎల్‌ఓయూల్లో కోత

• దిగుమతిదారులు లబోదిబో

న్యూఢిల్లీ: పంజాబ్ నేషనల్ బ్యాంకు (పీఎన్‌బీ)లో చోటుచేసుకొన్న అతి పెద్ద స్కాంకు మూలకారణం లెటర్ ఆఫ్ అండర్‌స్టాండింగ్ (ఎల్‌ఓయు). పీఎన్‌బీ స్కాం వెలుగు చూసిన తర్వాత బ్యాంకులు ఎల్‌ఓయులు జారీ చేయడంలో కోత విధించడమో లేదా పూర్తిగా నిలిపివేయడంతో దిగుమతి దారులు లబోదిబోమంటున్నారు. ఇదిలా ఉండగా యాక్సిస్ బ్యాంకు, కెనెరా బ్యాంకు, ఐడిబిఐ బ్యాంకు ఎల్‌ఓయులను జారీచేయడంతో కోత విధించడమో లేదా పూర్తి నిలిపి వేయడం చేశాయి. పీఎన్‌బీలో భారీ స్కాం వెలుగచూసిన తర్వాత కొన్ని రకాల రుణాలపై ఎల్‌ఓయును జారీ చేయడం నిలిపివేశామని తెలిపాయి. ఎల్‌ఓయు నిలిపివేయడంతో దిగుమతిదారులు తీవ్ర ఇబ్బందులు పడతారు. ప్రధానంగా భారత్‌కు కావాల్సిన పారిశ్రామిక, కన్స్యూమర్ అవసరాలకు ఇవి అత్యంత కీలకమని వ్యాపారవర్గాలు తెలియజేశాయి. ఎల్‌ఓయు కావాలనుకుంటే మరిన్ని డాక్యుమెంట్లు సమర్పించాలని మరికొన్ని బ్యాంకులు డిమాండ్ చేస్తున్నాయి. ఎల్‌ఓయు జారీ చేయాలంటే రెండు రోజుల ముందు పత్రాలను సమర్పించాలని కోరుతున్నాయి. గతంలో బ్యాంకులు ఒక్క రోజులోనే ఎల్‌ఓయులు మంజూరు చేసేవి. ఎల్‌ఓయులు బ్యాంకు జారీ చేయకపోవడంతో దిగుమతి దారులు దేశీయ స్పాట్ లేదా ఫార్వర్డ్ మార్కెట్లో తప్పనిసరి పరిస్థితుల్లో డాలర్లు కొనుగోలు చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. దీంతో డాలర్ బలపడుతోంది రూపాయి బలహీనపడుతోంది. రూపాయి బలహీన పడితే ఇటీవల కాలంలో ఆర్‌బీఐ జోక్యం చేసుకొన్న విషయం తెలిసిందే. దిగుమతి చేసుకునే కంపెనీలు జెమ్స్ అండ్ జ్యూవెలరీ రంగాలే కాకుండా అన్నీ రంగాలు ఇబ్బందులు పడుతున్నాయి.

మోడీ-ట్రంప్ సంబంధాలకు

సుంకం చిచ్చు!

•దిగుమతి సుంకంపై యూఎస్ కంపెనీలు గరం గరం

•డబ్ల్యుటీఓని ఆశ్రయిస్తాం



న్యూఢిల్లీ : ప్రధానమంత్రి నరేంద్రమోడీ - అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌ల మధ్య ఇటీవల కాలంలో వ్యక్తిగతంగా మైత్రీబంధం మరింత బలపడింది. ఈ బంధానికి ప్రస్తుతం బీటలు వారే పరిస్థితి ఏర్పడింది. ఎందుకంటే ఫిబ్రవరి 1వ తేదీన ఆర్థికమంత్రి అరుణ్‌జైట్లీ పార్లమెంటులో ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో మేకిన్ ఇండియాను బలోపేతం చేయడానికి విదేశాల నుంచి దిగుమతి చేసుకొనే డజను వస్తువులపై భారీగా కస్టమ్స్ సుంకం పెంచేశారు. దీంతో అమెరికా చెందిన అతి పెద్ద వ్యాపారవేత్తలు, రాయబారులు కూడా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొచ్చి సుంకాన్ని తగ్గించాలని కోరుతున్నారని ప్రభుత్వవర్గాలతో పాటు పారిశ్రామిక వర్గాలు చెబుతున్నాయి. దీంతో ఇరు దేశాల మధ్య వాణిజ్య సంబంధాలు దెబ్బతినే అవకాశాలున్నాయని వారు అంటున్నారు. వివరాల్లోకి వెళితే ఫోర్డ్‌కు మన దేశంలో రెండు ప్లాంట్‌లున్నాయి. వీరి డిమాండ్ ఏమిటంటే దిగుమతి చేసుకొనే ఆటో విడిభాగాలపై సుంకాన్ని సవరించాలని కోరుతోంది. అదే విధంగా స్మార్ట్‌ఫోన్ దిగ్గజం ఆపిల్ ఐఎన్‌సీ కూడా దిగుమతి సుంకం పెంచితే ఆపిల్ ఐఫోన్ ఖరీదైన వ్యవహారంగా మారిపోతాయి... 1000 కోట్ల డాలర్ల భారత్‌స్మార్ట్‌మార్కెట్లో కస్టమర్లు ముందుగా ధరను చూసి హ్యాండ్ కొనుగోలు చేస్తారని, సుంకాన్ని తగ్గించాల్సిందేనని డిమాండ్ చేస్తోంది. గత వేసవి నుంచి భారత్ -అమెరికాల మధ్య రాజకీయ సంబంధాలు మరింత బలపడ్డాయి. ప్రధాని మోడీ అమెరికా అధ్యక్షుడు మోడీని ఆలింగనం చేసుకొని వ్యక్తిగతంగా స్నేహబంధాన్ని మరింత పటిష్టం చేసుకున్నారు. అమెరికా విదేశీ వ్యవహారాల అధికార ప్రతినిధి సుంకాల గురించి ప్రస్తావిస్తూ పెంచిన సుంకాలను తగ్గించాల్సిందేనని లేదంటే సంబంధాలు దెబ్బతింటాయని హెచ్చరిస్తున్నారు. ఇదిలా ఉండగా ట్రంప్ ఇప్పటికే భారత్‌లో దిగుమతి సుంకాలు ఎక్కువగా ఉన్నా యని తన అభిప్రాయాలను కుండబద్దలు కొట్టినట్లు చెప్పారు. దీంతో హార్లే డెవిడ్‌సన్ బైక్‌లు ఖరీదైన వ్యవహారంగా మారిపోతాయని చెప్పడం.. దీంతో మోడీ సర్కార్ తక్షణమే హైఎండ్ బైక్‌లపై సుంకాన్ని 75 శాతం నుంచి 50 శాతానికి సవరించేశారు. అయినా ట్రంప్ మాత్రం సంతృప్తి చెందలేదు. దీనిపై ట్రంప్ వాదన ఏమిటంటే భారత్ నుంచి దిగుమతి చేసుకొనే బైక్‌లపై తాము సున్నా శాతం సుంకం విధిస్తున్నామని గుర్తు చేశారు. దీని వల్ల ఇరు దేశాల మధ్య పన్ను ఒప్పందంగురించి ప్రస్తావించాల్సి ఉంటుంది. భారత్‌తో కానే అమెరికా మిత్రదేశాలతో కూడా మళ్లీ ఒప్పందాలు చేసుకోవాల్సి ఉంటుందని పేర్కొంది. మోటార్‌బైక్‌ల సుంకం గురించి ట్రంప్ చేసిన వ్యాఖ్యలకు గాను భారత ప్రభుత్వం స్పందించినందుకు విదేశీ అధికార ప్రతినిధి స్వాగతించారు. దీంతో అమెరికా ప్రొడక్టులు భారత్‌లో తక్కువ ధరకు లభిస్తాయని అన్నారు. అమెరికా కాంగ్రెస్‌కూడా గత ఏడాది నుంచి భారత్‌పై ఒత్తిడి తీసుకొచ్చి ఇప్పటి వరకు వాణిజ్య సంబంధాలకు ఆటంకంగా ఉన్న వాటిని ఎత్తివేయాలనికోరుతోంది. ప్రస్తుతం రిపబ్లికన్లు కూడా ఇదే అంశాన్ని లెవనెత్తుతున్నారు. న్యూఢిల్లీతో సంప్రదింపులు జరిపి సుంకాలను తగ్గించాలని పట్టుబడు తున్నాయి. డబ్ల్యూటీఓ రేట్ల కంటే టారిఫ్‌లను పెంచారని గత వారం భారతప్రభుత్వానికి గుర్తు చేశామని రిపబ్లికన్ సభ్యుడు రాయిటర్స్‌తో చెప్పారు. భారతప్రభుత్వం వాదన ఏమిటంటే .. దిగుమతి సుంకం పెంచితే స్థానిక పరిశ్రమలు అభివృద్ధి చెందుతాయి. జీడీపీలో తయారీరంగం వాటాను ప్రస్తుతం 15 శాతం నుంచి 25 శాతానికి పెంచుకోవాలనుకుంటున్నామని.. దేశంలోని వేలాది మంది యవతకు ఉపాధి లభిస్తుందని చెబుతోంది. తాజాగా పరిణమాలపై అమెరికా వాణిజ్య ప్రతినిధుల కార్యాలయం అధికార ప్రతినిధితో పాటు.. భారత వాణిజ్యమంత్రిత్వశాఖ కూడా అమెరికా దిగుమతి పన్నులపై చేస్తున్న విమర్శలకు స్పందించడానికి నిరాకరించింది. అయితే సీనియర్ ఆర్థిక మంత్రిత్వశాఖ అధికారులు మాత్రం సుంకాలను పెంపును సమర్థించుకుంది. ప్రపంచంలోని వివిధ దేశాల్లో కూడా ఇదే తంతు కొనసాగుతుందని చెబుతున్నారు. ప్రపంచంలోని ధనిక దేశాలు అమెరికా, చైనాలు కూడా రక్షణాత్మక విధానాలను అమలు చేస్తున్నాయి. అదే పని భారత్ చేస్తే మమ్మల్ని ప్రశ్నించడం ఏమిటని అధికారులు అంటున్నారు.



దిగుమతి సుంకాలు

భారత ప్రభుత్వం గతేడాది డిసెంబర్‌లో ఎలక్ట్రానిక్ ప్రొడక్టులు ఉదాహరణకు మొబైల్‌ఫోన్లు, టెలివిజన్ సెట్‌లపై దిగుమతి సుంకాన్ని పెంచేసింది. ఈ నెల ప్రారంభంలో జరిగిన బడ్జెట్‌లో మరో 40 వస్తువులను పెంచింది. వీటిలో వివిధ రకాల వస్తువులు సన్‌గ్లాసెస్, జ్యూస్‌లు, ఆటో భాగాలున్నాయి.



ఆపిల్ కష్టాలు

ఆపిల్ ఐ-ఫోన్‌కు ఉన్న క్రేజ్ ఎంతో యువతను అడిగితే ఠక్కున చెప్పేస్తారు. టాప్ ఎండ్ ఐఫోన్ ధరను ఇటీవల కాలంలో సుంకం పెంచినందుకు రెండు సార్లు పెంచి 1,700 డాలర్లకు విక్రయిస్తోంది. ఇతర కంపెనీల చర్చలు జరిపి ఈ అంశాన్ని డబ్ల్యుటీఓ ముందు పెట్టాలని ఆలోచిస్తోంది. దీనిపై ఆపిల్ వ్యాఖ్యానించడానికి నిరాకరించింది. ఫోర్డ్, ఫోక్స్‌వ్యాగెన్‌లు అరుణ్‌జైట్లీకి లేఖలు కొత్త టారిఫ్‌తో ఆటోరంగం దెబ్బతింటుదని, దీనిపై సమీక్ష జరపాలని కోరాయి. ఫోర్డ్ భారత్ మార్కెట్లో 200 కోట్ల డాలర్లు పెట్టు బడులు పెట్టింది. సుంకాలు పెంచినందుకు కార్ల ధరలను నాలుగు శాతం వరకు పెంచాల్సి వస్తుందని అధికార ప్రతినిధి చెబితే.. ఫోర్స్ వ్యాగెన్ ఇండియా హెడ్ సుంకాలు పెంచినందుకు పెట్టుబడులపై ఆలోచించాల్సి వస్తుందన్నారు.

వాణిజ్య సంబంధాలు

ఇరు దేశాల మధ్య ద్వైపాక్షిక వాణిజ్య సంబంధాలు క్రమంగా పెరుగుతూ పోతున్నాయి. 2001లో 200 కోట్ల డాలర్ల వాణిజ్యం కాస్తా 2016 నాటికి 11,500 కోట్ల డాలర్లకు చేరింది. అమెరికా దిగుమతి చేసుకొనే వస్తువులు సేవల్లో భారత్ ఐదవ స్థానంలో ఉంది. ఇరు దేశాల మధ్య వాణిజ్యలోటు 2006లో 1,300 కోట్ల డాలర్ల నుంచి 2016 నాటికి 3,100 కోట్లడాలర్లకు చేరింది. యూఎస్‌టిఆర్ కార్యాలయం మాత్రం భారత్ దిగుమతి సుంకం పెంచడంతో అమెరికాకు చెందిన కంపెనీలు ఎంత మేరకు దెబ్బతింటాయనే దానిపై అధ్యయనం చేస్తున్నాయి. ఇటీవల కాలంలో భారత్ కూడా రక్షణాత్మక ధోరణికి పాల్పడుతోంది. కాగా అమెరికా దిగుమతి చేసుకొనే వస్తువులపై 2016లో సరాసరి టారిఫ్‌రేటును 3.4 శాతం పెంచితే అదే భారత్ 13.5 శాతం పెంచిందని ప్రపంచ వాణిజ్య సంస్థ పేర్కొంది. అదే చైనా విషయానికి వస్తే దిగుమతి చేసుకొనే వస్తువులపై 2016లో 9.9 శాతం సుంకం విధించింది.

ఎయిర్‌టెల్, హువెయ్‌లు కలిసి

5జీ నెట్‌వర్క్ టెస్ట్ ట్రయల్స్

న్యూఢిల్లీ : భారతి ఎయిర్‌టెల్, చైనాకు చెందిన టెలికం పరికరాల కంపెనీ హువెయ్‌లు సంయుక్తంగా దేశంలో మొట్టమొదటిసారి 5జీ నెట్‌వర్కు ట్రయల్ రన్ విజయవంతంగా నిర్వహించాయి. మనేసర్ గురుగావ్‌లోని భారతి ఎయిర్‌టెల్‌కు చెందిన నెట్‌వర్కు ఎక్స్‌పీరియన్స్ సెంటర్‌లో ఈ ట్రయల్‌రన్ నిర్వహించింది. భారతి ఎయిర్‌టెల్ నెట్ వర్కు డైరెక్టర్ అభయ్ సావర్‌గావ్‌కర్ మాట్లాడుతూ.. ఈ టెస్ట్‌రన్ చిన్నస్థాయిలో జరిగినా.. 5జీ నెట్‌వర్కుకు సరైన దారిలో అడగులేస్తున్నట్లు చెప్పారు. 5జీ ఎంట్రీతో టెలికం రంగంలో సమూలమైన మార్పులు వస్తాయని, మన జీవితాల తో పాటు పనితీరు కూడా మారిపోతుందన్నారు. 5జీ ఇంటర్‌ఆపరేటబిలిటీ అండ్ డెవలెప్‌మెంట్ టెస్టింగ్(ఐఓడిటీ) ఆధారిత 3జీపీపీఆర్15 స్టాండర్డ్స్ ఒప్పందాలు వీలైనంత త్వరగా కుదుర్చుకుంటామని, దేశీయ మార్కెట్లో 5జీ ఈకోసిస్టమును బలోపేతం చేసేందుకు భాగస్వాములతో కలిసి పనిచేయడానికి సిద్ధంగా ఉన్నామని ఆయన అన్నారు. 5జీ అందుబాటులోకి వచ్చిందంటే ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, వర్చువల్ రియాల్టీకి మారిపోతామని సావర్‌గావ్‌కర్ ఇటీవల ఇంటర్వ్యూలో చెప్పారు. కాగా భారత ప్రభుత్వం కూడా 5జీ సర్వీసస్‌ను 2020 నాటికి అందుబాటులోకి తేవాలని లక్ష్యంగా పెట్టుకుంది. కేంద్రప్రభుత్వం కూడా గత ఏడాది సెప్టెంబర్‌తో కొత్త టెక్నాలజీకి రోడ్‌మ్యాప్‌ను రూపుదిద్దుతున్నామని టెలికం కార్యదర్శి అరుణా సుందర్‌రాజన్ ఇటీవల జరిగిన సమావేశంలో పేర్కొన్నారు. ఇదిలా ఉండగా భారతి ఎయిర్‌టెల్ మాత్రం 5జీలోకి ఎంట్రీ ఇవ్వడానికి ఇప్పటి నుంచే ముమ్మర ప్రయత్నాలు మొదలుపెట్టింది. 5జీ హ్యాండ్‌సెట్‌ల కోసం ఎరిక్‌సన్, నోకియాతో చేతులు కలిపింది.

పెరిగిన విదేశీ మారకద్రవ్యం నిల్వలు

• జనవరి 16 నాటికి 421.720 బి.డాలర్లు




ముంబై: విదేశీ మారకద్రవ్యం నిల్వలు జనవరి 16 నాటికి 1.960 బిలియన్ డాలర్లు పెరిగి 421.720 బిలియన్ డాలర్లకు చేరాయని రిజర్వుబ్యాంకు ఆఫ్ ఇండియా శుక్రవారం నాడు ఒక ప్రకటనలో వెల్లడించింది. ఆర్‌బీఐ వద్ద ఉన్న విదేశీ మారకద్రవ్యం ఆస్తులు పెరగడమే దీనికి ప్రధాన కారణం. అంతకు ముందు వారం నిల్వలు 2.154 బిలియన్ డాలర్లు తగ్గి 419.760 బిలియన్ డాలర్లకు దిగివచ్చాయి. కాగా నిల్వలు గతంలో ఎన్నడూలేని విధంగా ఫిబ్రవరి 9న 421.914 బిలియన్ డాలర్లకు ఎగబాకాయి. కాగా సెప్టెంబర్ 8న మొట్టమొదటిసారి 400 బిలియన్ డాలర్ల మార్కును దాటిపోయింది. కాగా ఆర్‌బీఐ వద్ద ఉన్న విదేశీమారకద్రవ్యం నిల్వల ఆస్తులు ఏకంగా 1.925 బిలియన్ డాలర్ల పెరగి 396.572 బిలియన్ డాలర్లకు చేరాయి. ఆర్‌బీఐ వద్ద ఉన్న డాలర్ల నిల్వల విషయానికి వస్తే విదేశీ కరెన్సీ విలువ పెరగనూ వచ్చు... లేదా తరగనూ వచ్చు. ఆర్‌బీఐ వద్ద డాలర్‌తో పాటు యూరో, పౌండ్, యెన్‌లు కరెన్సీలు కూడా నిల్వలుగా ఉంటాయి. కాగా బంగారం విలువ విషయానికొస్తే 21.514 బిలియన్ డాలర్లలో ఎలాంటి మార్పులేదని ఆర్‌బీఐ తెలిపింది. అంతర్జాతీయ ద్రవ్యనిధి వద్ద ప్రత్యేక డ్రాయింగ్ రైట్స్ 13 మిలియన్ డాలర్లు పెరిగి 1.546 బిలియన్ డాలర్లకు చేరాయి.

హమ్మయ్య!..లాభాలతో ముగిసింది!

• మూడు వారాల నష్టాలకు బ్రేక్

• ఫార్మా, లోహ షేర్ల హవా

ముంబై : ఈ వారానికి చివరి ట్రేడింగ్ రోజైన శుక్రవారం ట్రేడింగ్ ఇన్వెస్టర్లకు కాస్తా ఊరట నిచ్చింది. మూడు వారాల నుంచి నష్టాలను చవిచూసిన మార్కెట్లు ఈ వారం లాభాలతో ముగిశాయి. దీనికి పలు కారణాలు కనిపిస్తున్నాయి. ఒకటి అమెరికాలో ఫెడ్‌రిజర్వు వడ్డీరేట్లను ప్రస్తుతానికి పెంచడం లేదు. దీంతో విదేశీ ఇన్వెస్టర్లు భారత్ మార్కెట్ల నుంచి పెట్టుబడులు తరలించుకుపోయే అవకాశాలు తగ్గముఖం పట్టాయి. దీంతో దేశీయ మార్కెట్లో జోష్ కనిపించింది. బీఎస్ఈలో 322.65 పాయింట్ల లాభంతో 31,142.15 వద్ద, నిఫ్టీ 108.35 పాయింట్లతో 10,491.05 వద్ద ముగిశాయి. లోహ, ఫార్మా రంగానికి చెందిన షేర్లలో భారీ కొనుగోళ్లు కనిపించాయి. మొత్తానికి చూస్తే అన్నీ రంగాలకు చెందిన షేర్లలో కదలిక కనిపించింది. లోహ రంగానికి వస్తే టాటా స్టీల్ ఏకంగా ఆరు శాతం పెరిగింది. ఫార్మా విషయానికి వస్త సన్‌ఫార్మా 5 శాతం పెరిగింది. దీంతో పాటు మిగిలిన ఫార్మా కంపెనీల షేర్లు కూడా లాభాల బాటపట్టాయి. జుబి లెంట్‌లైఫ్ 11 శాతం వరకు క్షీణించింది. ప్రమోటర్లు కంపెనీ నుంచి 75 మిలియన్ డాలర్ల వరకు పెట్టుబడులు ఉపసంహరించుకున్నారని తెలిపింది. హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకు, రిలయన్స్ ఇండస్ట్రీస్ అత్యధికంగా లాభపడి సెన్సెక్స్ మరింత దూసుకుపోవానికి కారణమయ్యాయి. అత్యధికంగా అమ్ముడుపోయిన షేర్ల విషయానికి వస్తే ఎన్‌టీపీసీ, ఐసీఐసీఐ బ్యాంకు షేర్లు ఎక్కువగా అమ్ముడుపోయాయి. వివరాల్లోకి వెళితే టాటాస్టీల్ 6 శాతం, సన్‌ఫార్మా 6 శాతం, యూపీఎల్ 3 శాతం, టెక్ మహీంద్రా 3.5 శాతం, వేదాంత 3 శాతం అత్యధికంగా లాభపడిన వాటిలో ఉన్నాయి. నష్టపోయిన షేర్ల విషయానికి వస్తే ఏషియన్ పెయింట్స్ 1.5 శాతం, గెయిల్ 1.4 శాతం, ఇన్ఫోసిస్ 0.5 శాతం, ఐచర్‌మోటార్స్ 0.5 శాతం, హిందుస్తాన్ యూనీలీవర్ 0.4శాతం అత్యధికంగా నష్టపోయిన ఉన్నాయి.



ప్రీమియం బైక్‌లకు

భారత్ మార్కెట్ భేష్!

కోలకతా : ప్రీమియం బైక్ మార్కెట్లో కావాసాకీ మోటార్ ఎంట్రీ ఇవ్వబోతోంది. కాగా గతంలో బజాజ్‌ఆటోతో భాగస్వామ్యం నెరపి ఏప్రిల్ 2017లో తెగతెంపులు చేసుకొని సొంతంగా ప్రీమియం బైక్‌లను మార్కెట్లో విడుదల చేసి అదృష్టాన్ని పరీక్షించుకోవాలనుకుంటోంది. కంపెనీ ఉన్నతాధికారి ఒకరు మాట్లాడుతూ.. ప్రీమియం బైక్‌ల అమ్మకాలు జోరందుకుంటాయని భావిస్తున్నామని ఆయన అన్నారు. పెద్దనోట్ల రద్దు, జీఎస్టి అమల్లోకి వచ్చిన తర్వాత కూడా ప్రీమియం బైక్‌ల అమ్మకాలు పుంజుకున్నాయంటే పరిస్థితిని అర్థం చేసుకోవచ్చునని, దీన్ని బట్టి చూస్తే ప్రజల ఆదాయం రోజు రోజుకు పెరుగుతోందని కావాసాకి ఇండియా మోటార్స్ ఎండీ యకుటాయమషిటా చెప్పారు. ప్రతి ఏడాది ప్రీమియం బైక్‌ల మార్కెట్ 30 శాతం వృద్ధి చెందుతుందని ఆయన అంచనా వేశారు. కాగా తమ కంపెనీ ప్రస్తుతం పూనే లో 300 సీసీ నుంచి 1400 సీసీ సామర్థ్యం గల బైక్‌ను అసెంబ్లింగ్ చేస్తుందని చెప్పారు.



టెలికం రంగంలో

రిల్ జియో నెంబర్.3

న్యూఢిల్లీ : దేశంలోని అతి పెద్ద టెలికం ఆపరేటర్లలో ముఖేష్ అంబానీకి చెందిన రిలయన్స్ జియో మూడో స్థానాన్ని ఆక్రమించింది. ఈ ఆర్థిక సంవత్సరం మూడవ త్రైమాసానికి దీని వాటా 19.7 శాతంగా నిలిచింది. ఐడియా సెల్యూలార్ కంటే దీని సబ్‌స్క్రైబర్లు ఎక్కువే. మరో 90 బేసిస్ పాయింట్లు సాధిస్తే జియో రెండవ స్థానానికి ఎగబాకుతుంది. రెవెన్యూ మార్కెట్ షేరును మార్కెట్ నియంత్రణా సంస్థ అడ్జెస్టడ్ గ్రాస్ రెవెన్యూ (ఏజీఆర్).. ఏజీఆర్ అంటే ఇంటర్నెట్ కనెక్షన్ యూసేజీ చార్జీలతో పాటు ఇతర చార్జీలను తీసేసిన తర్వాత నికరంగా మిగిలిందని చెప్పుకోవచ్చు. డిసెంబర్ చివరి నాటికి దేశంలోని అతి పెద్ద టెలికం ఆపరేటర్ భారతి ఎయిర్‌టెల్ కొంత వాటాను రిలయన్స్ జియోకు అప్పగించుకోవాల్సి వచ్చింది. అయితే దీనికి వ్యతిరేకంగా వోడాఫోన్ ఇండియా, ఐడియా సెల్యూలార్ మార్కెట్ వాటా మాత్రం కొంత మెరుగైనట్లు కనిపిస్తోంది. చిన్న ఆపరేటర్ల విషయానికి వస్తే ప్రభుత్వరంగానికి చెందిన బీఎస్ఎన్ఎల్ మార్కెట్ రెవెన్యూ గణనీయంగా పడిపోయింది. అటు తర్వాత అనిల్ అంబానీకి చెందిన రియలన్స్ కమ్యూనికేషన్స్ లిమిటెడ్, టాటా టెలిసర్వీసెస్ రెవెన్యూ మార్కెట్ వాటా 100 బేసిస్ పాయింట్లు తగ్గి 4.39 శాతానికి దిగివచ్చింది. రిలయన్స్ కమ్యూనికేషన్స్, టాటా టెలిసర్వీసెస్ రెండు తమ ఆస్తులను రిలయన్స్ జియోతో పాటు భారతీ ఎయిర్‌టెల్‌కు విక్రయించుకున్నాయి.

సైబర్ సెక్యూరిటీలో నిపుణుల కొరత

• తాజా నివేదికలో వెల్లడి



న్యూఢిల్లీ : పెరిగిపోతున్న సైబర్‌రిస్క్‌పై కంపెనీలు ఫోకస్ పెడుతున్నాయి. అయితే సైబర్‌రిస్కుకు సంబంధించిన నిపుణుల కొరత చాలా ఎక్కువగా ఉందని కెప్‌జెమిని డిజిటల్ ట్రాన్స్‌ఫార్మేషన్ ఇన్సిస్టిట్యూట్ విడుదల చేసిన నివేదికలో పేర్కొంది. సైబర్ సెక్యూరిటీలో డిమాండ్ సప్లయి మధ్య విపరీతమైన వ్యత్యాసం ఉందని తెలిపింది. 68సంస్థలు సైబర్‌సెక్యూరిటి నిపుణులకు డిమాండ్ ఉందని పేర్కొంటే, 61 శాతం మంది వినూత్నమైన నైపుణ్యం కావాలని కోరితే 64 శాతం మంది ఎనలిటిక్స్ స్కిల్స్ కావాల్సి ఉందని తెలిపారని నివేదికలో పేర్కొంది. సైబర్‌సెక్యూరిటీ టాలెంట్' పేరుతో నివేదికను విడుదల చేశారు. సైబర్ ప్రొటెక్షన్‌లో నిపుణుల కొరత చాలా ఉందని సర్వేలో పాల్గొన్న 1,200 మంది ఎగ్జిక్యూటివ్‌లు పేర్కొన్నారు. వీరిలోనే ఐటి రంగానికి చెందిన ఉద్యోగులు సైబర్ సెక్యూరిటీ ఉద్యోగులు 8,000 మంది కూడా ఇదే అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ప్రతి రంగంలోనూ సైబర్‌సెక్యూరిటి కొరత ఉందని కెప్ జెమిని సెక్యూరిటీ గ్లోబల్ సర్వీస్ లైన్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ మైక్ టర్నర్ చెప్పారు. సరైన నైపుణ్యం గల వ్యక్తి కోసం కొన్ని వారాల పాటు వేచి చూడాల్సిన అవసరం ఏర్పడుతోందని.. దీంతో సైబర్ నేరాలు పెరిగిపోతున్నాయన్నారు. బిజినెస్ లీడర్లు తక్షణమే దీనిపై దృష్టి పెట్టి సైబర్‌సెక్యూరిటీలో నిపుణలను రిక్రూట్ చేసుకోవాలని టర్నర్ కోరారు. కంపెనీలు డిజిటల్ రంగంలో పెద్దమొత్తంలో పెట్టుబడులు పెట్టి లాభాలను మూటగట్టుకోవాలనుకునే వారు మాత్రం తక్షణమే ఈ దిశగా ఆలోచించాలన్నారు. వచ్చే రెండు మూడు సంవత్సరాల్లో సైబర్ సెక్యూరిటి నిపుణుల కొరత మరింత పెరుగుతుందని అంచనా వేశారు. ప్రస్తుతం ఉన్న సిబ్బందికే సైబర్‌సెక్యూరిటీపై శిక్షణ ఇప్పించుకోవడానికి బిజినెస్ లీడర్లు నిబంధనలు మార్చుకోవాలని ఆయన సూచించారు.

డీసీఎం శ్రీరామ్ డివిడెండ్ రూ.3.40

హైదరాబాద్ : డీసీఎం శ్రీరామ్ బోర్డు శుక్రవారం నాడు సమావేశమై 2017-18 ఆర్థికసంవత్సరానికి రూ.2 ముఖ విలువ కలిగిన షేరుపై రెండవ మధ్యంతర డివిడెండ్ 170 శాతం లేదా షేరుకు రూ.3.40 ప్రకటించింది. రసాయనాల వ్యాపారం చేసే డీసీఎం రాబోయే సంవత్సరాల్లో కూడా ఇదేజోరును కొనసాగిస్తామని ప్రకటించింది. రోజుకు 500 టన్నుల ఫ్లస్ టన్నుల క్లోర్ అల్కలీ విస్తరణ జరిపామని కంపెనీ ఒక ప్రకటనలో తెలిపింది. ఏప్రిల్ 2019 నాటికి దశలవారీగా ఉత్పత్తి సామర్థ్యాన్ని రోజుకు 1850 టన్నులకు పెంచుతామని పేర్కొంది.

983 మిలియన్ డాలర్ల పీఈ డీల్స్

• గతేడాదితో పోలిస్తే 23శాతం వృద్ధి



న్యూఢిల్లీ: గత నెలలో ప్రైవేట్ ఈక్విటీ డీల్స్ 983 మిలియన్ డాలర్ల వరకు జరిగాయి. క్రితం ఏడాది ఇదే నెలతో పోల్చుకుంటే 23శాతం పెరిగింది. వీటిలోనే అతి పెద్ద డీల్స్‌కూడా జరిగాయని గ్రాంట్ థ్రోటన్ నివేదికలో పేర్కొంది. టాక్స్ అడ్వయిజరీ సంస్థ అయిన గ్రాంట్‌థ్రోటన్ నివేదిక ప్రకారం మొత్తం 84 పీఈ డీల్స్ జరిగాయి. వాటి విలువ 983 డాలర్లని పేర్కొంది. గతేడాది ఇదే జనవరి 2017లో 796 మిలియన్ డాలర్ల వరకు లావాదేవీలు జరిగాయని నివేదికలో వివరించింది. క్రితం ఏడాదితో పోల్చుకుంటే పీఈ డీల్స్ 23 శాతం పెరిగాయని గ్రాంట్‌థ్రోటన్ ఇండియా ఎల్ఎల్‌పీ డైరెక్టర్ పంకజ్ చోప్డా చెప్పారు. మొత్తం లావాదేవీల్లో ఎక్కువగా అంటే 52 శాతం స్టార్టప్ కంపెనీల్లో జరిగాయని చోప్డా వివరించారు. దీంతో పాటు ఇంధన, సహజవాయువు, రియల్ ఎస్టేట్ రంగాల్లో పెద్దమొత్తంలో ప్రైవేట్ ఈక్విటీ పెట్టుబడులువచ్చాయని, సుమారు 100 మిలియన్ డాలర్ల వరకు ఈ పెట్టుబడులు ఉంటాయని తెలిపింది. రాబోయే రోజుల్లో కూడా ప్రత్యేకంగా స్టార్టప్ కంపెనీల్లో పెద్దమొత్తంలో పెట్టుబడులు వచ్చే అవకాశాలున్నాయని పేర్కొంది. స్టార్టప్ కెంపెనీలు ఆన్‌లైన్ లావాదేవీలపై మొగ్గుచూపడం, దీంతో పాటు వీరు రిటైల్, ఫిన్‌టెక్, ఫెడ్‌టెక్ ఆన్ డిమాండ్ సర్వీసెస్‌తో పాటు ట్రావెల్ లాజిస్టిక్ రంగాల్లో కూడా ప్రవేశిస్తున్నందు వల్ల ప్రైవేట్ ఈక్విటీ మరింత పెరిగే అవకాశాలున్నాయని చోప్డా వివరించారు.


సర్వేతోనే సమగ్ర ఫలాలు



హైదరాబాద్, ఆంధ్రప్రభ : కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలోని ఇండియన్ స్టాటిస్టికల్ సర్వీస్‌కు చెందిన అధికారుల శిక్షణ విజయవంతంగా ముగిసింది. శుక్రవారం డాక్టర్ మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థలో నేషనల్ స్టాటిస్టికల్ సిస్టం ట్రైనింగ్ అకాడమీ ఆధ్వర్యంలో శిక్షణకు దేశంలోని వివిధ రాష్ట్రాలకు చెందిన స్టాటిస్టికల్ సర్వీసెస్ అధికారులు హాజరయ్యారు. ఈ ముగింపు కార్యక్రమానికి సంస్థ డైరెక్టర్ జనరల్, ప్రభుత్వ స్పెషల్ సీఎస్ బిపి ఆచార్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు. శిక్షణ పూర్తిచేసుకున్న అధికారుల ధృవ పత్రాలను అందజేశారు. అనేక సంస్కరణలు, పథకాలు, వ్యూహాల అమలుకు, రూపకల్పనకు, పర్యవేక్షణకు డేటా సేకరణ ముఖ్యమైందన్నారు. సమగ్ర కుటుంబసర్వేలో తెలంగాణ ప్రభుత్వం 94 అంశాల ఆధారంగా కోటీ నాలుగు లక్షల కుటుంబాల వివరాలను ఒక్క రోజులో సేకరించిందని చెప్పారు.

బాలికా విద్యను ప్రోత్సహిస్తున్నాం

● వనితా మహావిద్యాలయకు న్యాక్ ఏ గ్రేడ్ వచ్చినందుకు అభినందనలు ● ఉపముఖ్యమంత్రి కడియం శ్రీహరి



హైదరాబాద్,ఆంధ్రప్రభ: తెలంగాణ రాష్ట్రంలో బాలికా విద్యను ప్రోత్సహిస్తున్నట్టు ఉపముఖ్యమంత్రి, విద్యా శాఖ మంత్రి కడియం శ్రీహరి తెలిపారు. బాలికల విద్యను ప్రోత్సహించే వనితా మహావిద్యాలయ వంటి కాలేజీలను ప్రోత్సహిస్తామని తెలిపారు. శుక్రవారం జరిగిన కాలేజీ వార్షికోత్సవంలో కడియం శ్రీహరి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కాలేజీలో 7 బంగారు పతకాలను సాధించిన స్వప్న అనే విద్యార్థినికి రూ. 10వేల నగదు బహుమతిని అంద జేశారు. వనితా మహావిద్యాలయ సమస్యలను ముఖ్యమంత్రి కె చంద్రశేఖరరావు దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించే ప్రయత్నం చేస్తామన్నారు. కష్టపడి సాధించుకున్న తెలంగాణను ఇష్టపడి అభివృద్ధి చేసుకోవాలని సీఎం ఎప్పుడు చెబుతుంటారని, బంగారు తెలంగాణ సాధన దిశలో ప్రభుత్వం అడుగులు వేస్తోందన్నారు. తెలంగాణ రాష్ట్రం వచ్చాక 470 గురుకులాలను కొత్తగా ఏర్పాటు చేశామన్నారు. రాష్ట్రంలో ప్రస్తుతం 840 గురుకులాలు ఉన్నాయని తెలిపారు. ఎస్సీ, ఎస్టీ బాలికల కొరకు ప్రత్యేకంగా 53 డిగ్రీ రెసిడెన్షియల్ కాలేజీలను ఏర్పాటు చేస్తున్నట్టు చెప్పారు. త్వరలో సీఎం మహిళా యూనివర్సిటీని ఏర్పాటు చేయనున్నారని తెలిపారు.గతంలో మెడిసిన్ కోర్సులో అబ్బాయిలు 80 శాతం... అమ్మాయిలు 20 శాతం ఉండేవారని ప్రస్తుతం అదికాస్త రివర్స్ అయిందని అన్నారు. ఇంజనీరింగ్‌లో 60 మంది బాలికలు ఉండగా, బాలురు 40 శాతం మంది ఉంటున్నారని అన్నారు. ఎగ్జిబిషన్ సొసైటీ చైర్మన్ వసంతరావు, కార్యదర్శి సరోత్తం రెడ్డి, కాలేజీ ప్రిన్సిపాల్ విజయశ్రీ తదితరులు పాల్గొన్నారు.

మహిళా దిగ్గజాలకు పురస్కారాలు

రాజారత్న హెల్త్‌కేర్ ట్రస్టు అధిపతి సత్య ఎర్రా



హైదరాబాద్, ఆంధ్రప్రభ : దేశంలోనే మొట్టమొదటిసారిగా జాతీయ స్థాయిలో ఉన్న మహిళా దిగ్గజాలకు పురస్కారాలు అందించనున్నట్లు లాభాపేక్షలేని స్వచ్ఛంద సంస్థ రాజారత్న హెల్త్‌కేర్ అండ్ ఎడ్యుకేషనల్ ట్రస్టు అధిపతి సత్య ఎర్రా తెలిపారు. ఇప్పటి వరకు దేశంలో ప్రఖ్యాతిగాంచిన 112 మంది మహిళామణులను గుర్తించామని పేర్కొన్నారు. దేశ ప్రతిష్టను ఇనుమడింపజేసేలా తమ ప్రతిభా పాటవాలతో రాణించిన మహిళా దిగ్గజాలు మార్చి 3 వరకు తమ ట్రస్టుకు దరఖాస్తు చేసుకోవచ్చునని వెల్లడించారు. ఈ సందర్భంగా శుక్రవారం ఏర్పాటు చేసిన మీడియా ప్రతినిధుల సమావేశంలో ఆయన మాట్లాడారు.రాష్ట్రపతి చేతుల మీదుగా మహిళామూర్తులను సన్మానించడం జరుగుతుందని పేర్కొన్నారు. బచేంద్రిపాల్ దీపామల్లిక్, పీవీ సింధు, కరణం మల్లేశ్వరి, కిరణ్ మజుందార్ షా, సైనా నెహ్వాల్, అరుణిమ సిన్హా, మిథాలీ రాజ్, సానియా మీర్జా, ప్రీతి ఉషా, గీత పోఘాట్ తదితరులతో పాటు దేశం గర్వించదగిన 112 మంది మహిళలను తమ ట్రస్టు గుర్తించిందన్నారు. అలాగే సమాజంలో మరెంతో మంది మహిళా దిగ్గజాలు వెలుగులోకి రానివారు ఉన్నారని తెలిపారు.

మార్కెట్‌లోకి మైక్రోపోర్ట్ కృత్రిమ కీలు



హైదరాబాద్, ఆంధ్రప్రభ : గత ఏ డాది కాలంగా భారతీయ మా ర్కె ట్‌లో కార్డియోవాస్కులర్‌ను ప్ర వేశపెట్టి ప్రత్యేకతను చాటుకున్న మై క్రోపోర్ట్ సంస్థ కొత్తగా అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన మోకాలు కృత్రిమ కీలును ఆవిష్క రించిం ది. వైద్య పరికరాల తయారీలో దేశంలో ప్రత్యేకతను చాటుకున్న ఈ సంస్థ కొత్తగా రూపొందించిన మోకాలు కీలుపై వైద్యరంగ నిపుణులకు అవగాహన కల్పించాలన్న ఉద్దేశంతో ఈనెల 24, 25 తేదీల్లో హైదరాబాద్ ఇంటర్నేషనల్ కన్వెన్షన్ సెంటర్ (హెచ్ఐసిసి) కేంద్రంగా 'ఆర్థోప్లెస్టీ కాన్ఫరెన్స్'ను ఏర్పాటు చేసింది. ఈ సందర్భంగా మైక్రోపోర్ట్ సైంటిఫిక్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ రియాజ్ దేశాయ్ శుక్రవారం ఇక్కడ ఏర్పాటు చేసిన మీడియా ప్రతినిధుల సమావేశంలో వివరాలను వెల్లడించారు. తెలుగు రాష్ట్రాల్లోని యశోదా, అపోలో, కేర్, సన్‌షైన్, కిమ్స్ లాంటి అనేక హాస్పిటల్ గ్రూపులు తమ జాబితాలో ఉన్నాయని వెల్లడించారు.

మెడికల్ ఎక్స్‌పోతో ఆస్పత్రులకు మేలు

రాష్ట్ర ఐఎంఎ అధ్యక్షుడు డాక్టర్ టి.నరసింగరెడ్డి



హైదరాబాద్ ,ఆంధ్రప్రభ : మెడి కా ల్ ఎక్స్‌ఫోతో కొత్తగా ఆస్పత్రులు నెల కొల్పానుకునే వారికి చాలా ఉప యో గకరంగా ఉం టుందని తెలంగాణ రాష్ట్ర ఐఎంఎ అధ్యక్షుడు డాక్టర్ టి.న రసింగరెడ్డి అన్నారు. ఇండియాలో అతి పెద్దదైన మెడికల్‌కు సంబంధించి పరి కరాల ఎగ్జిబిషన్‌ను హైటెక్ ఎగ్జిబిషన్ సెంటర్‌లో శుక్రవారం ఆయన ప్రారం భిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆస్పత్రి ప్రారంభించాలనుకునే వారు మొదటగా ఆధునిక సౌకర్యాలను సమకూర్చుకోవాలని ఆయన సూచిం చారు. ఇలాంటి ఎగ్జిబిషన్‌ల వలన అవగాహన పెరుగు తుందని, ఇందులో అన్నిరకాలను పరికరాలు కొలువుతీరాయన్నారు. మెడికాల్ ఎక్స్‌ఫోను ఏర్పాటు చేసింది ఇంటర్నేషనల్ కంపెనీ అని ఆయన పేర్కొన్నారు.

ఆ ఆస్తులు నావి కావు

● బినామీలెవరూ లేరు ● విధి నిర్వహణలో నిక్కచ్చిగా ఉన్నందుకే ఫిర్యాదులు ● ఏసీబీ అధికారులకు సహకరించని పురుషోత్తం రెడ్డి

హైదరాబాద్, ఆంధ్రప్రభ: అందరూ ఊహించినట్లుగానే ఎసిబి అధికారుల విచారణలో హెచ్ఎండిఎ అధికారి పురుషోత్తంరెడ్డి ఏ మాత్రం సహకరించలేదు. అధికారులు అడి గిన ప్రశ్నలకు ముక్తసరిగా సమా ధా నాలివ్వడంతో సరిపుచ్చారు. కోర్టు అను మతితో ఎసిబి అధికారులు పురు షోత్తంరెడ్డిని గురువారం ఉదయం చంచల్‌గూడ జైలు నుంచి తన కార్యాలయానికి తరలించి ప్రశ్నించారు. విచారణ తొలిరోజు కేవలం బినామీలు, ఆస్తులపైనే అధికారులు ప్రశ్నించారు. డిఎస్‌పి ఆధ్వర్యంలో ఏర్పాటైన ప్రత్యేక బృందం పురుషోత్తంరెడ్డిని విచారించింది. విధి నిర్వహణలో కొన్ని సందర్భాలలో నిక్క చ్చిగా వ్యవహరించానని, ఎవరి నుంచి అక్రమంగా డబ్బులు తీసుకోలేదని పురుషోత్తంరెడ్డి చెప్పినట్లు సమాచారం. మీరనుకుంటున్నట్లుగా నాకెవరూ బినామీలు లేరు, నేనెవరికీ బినామీగా లేను అని స్పష్టం చేశారు. ఇంట్లో నుంచి స్వాధీనం చేసుకున్న ఆస్తులన్నీ తనవేనని చెప్పిన అధికారి ఎలా సంపాదించారనే విషయానికి మౌనంగా ఉండిపోయారు. కూతురు వివాహాన్ని ఘనంగా చేయాలన్న తన కోరికతో బంధువులు, మిత్రులు సహకరించారని పేర్కొన్నారు. సాదాసీదాగానే కూతురు వివాహం చేశానని, నగల కొనుగోలు తదితర ఖర్చులకు అప్పులు చేశానని చెప్పారు.ఎంత మేర అప్పులు చేశారు, ఎవరి నుంచి తీసుకున్నారన్న అధికారుల ప్రశ్నలకు సమాధానం ఇవ్వలేదు. నిబం ధనల మేరకే విధులను నిర్వహించానని, ఎవరిని వేధింపులకు గురి చేయ లేదన్నారు. అయితే కొన్ని ఫైళ్ళను తిరస్కరించానని, నిబంధనలకు విరు ద్ధంగా ఉండటం వల్లే అనుమతులివ్వని విషయం వాస్తవమని, అనుమతులు పొందని వారిలో కొంత మంది తనపై కక్ష కట్టి ఫిర్యాదులు చేశారన్నారు. ఎన్ని ఫైళ్ళకు క్లియరెన్స్ ఇవ్వ లేదు, అందుకు అభ్యంతరాలేమిటని అడుగగా చెప్పలేదు. నిషాంత్‌రెడ్డి, యాదవరెడ్డిలతో పాటు పలువురి పేర్లతో ఆస్తులను కూడబెట్టిన విషయంపై ప్రశ్నించగా అలాంటి అవసరం తనకు లేదని, ఆ ఆస్తులు తనవి కావని పురుషోత్తంరెడ్డి స్పష్టం చేశారు.

వారు వ్యాపార వేత్తలు, భూములను అమ్మడం, కొవడం వారి వ్యాపారం వారి వద్ద ఆస్తులుంటే తనవే అని అనడం సరైంది కాదన్నారు. నిషాం త్‌రెడ్డి, యాదవరెడ్డిలే స్వయంగా మీవని రాసిచ్చారని అడు గగా, ఆ విషయం తనకు తెలియదన్నారు. ఎసిబి దాడులు జరిగిన తర్వాత ఎందుకు తప్పించుకు తిరిగారని అడిగితే నా జాగ్రత్తలు నేను తీసుకున్నాను, చట్టం పరిధిలోనే వ్య వహరించానని భావిస్తున్నా అని సమాధానం ఇచ్చినట్లు సమాచారం.

శ్రీనివాస్‌రెడ్డిని కస్టడీకి కోరిన ఏసిబి

పురుషోత్తంరెడ్డిని ఒక పక్క విచారిస్తూనే మరో పక్క ఎసిబి అధికారులు ఆయన బావమరిది శ్రీనివాస్‌రెడ్డిని కస్టడీకి ఇవ్వాలంటూ ప్రత్యేక కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. నాలుగు రోజుల కస్టడీకి ఇవ్వాలని పిటిషన్‌లో కోరారు. పురుషోత్తంరెడ్డితో పాటు శ్రీనివాస్‌రెడ్డి కూడా ఎసిబి అధికారుల నుంచి తప్పించుకుని ఆ తర్వాత కోర్టు ఆదేశాల మేరకు లొంగిపోయిన విషయం తెలిసిందే. శ్రీనివాస్‌రెడ్డి కూడా పురుషోత్తంరెడ్డికి బినామీ అని అనుమానించిన అధికారులు ఆయన ఇంట్లో సోదాలను నిర్వహించగా ఎలాంటి విలువైన వస్తువులు, డాక్యుమెంట్లు లభ్యం కాలేదు. శ్రీనివాస్‌రెడ్డిని లోతుగా విచారిస్తే పురుషోత్తంరెడ్డికి సంబంధించిన మరిన్ని ఆస్తులు బయపడుతాయని అధికారులు విశ్వసిస్తున్నారు.



యూపీ : మధురలో హోలీ సంబరాల్లో ఉత్సాహంగా రంగులు చల్లుకుంటున్న మహిళలు

గీత కార్మికులను ఆదుకోవాలి



హైదరాబాద్ ఆంధ్రప్రభ: గీత కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు తక్షణం పరిష్కరించాలని కోరుతూ తెలంగాణ గౌడ సంఘాల సమన్వయ సమితి శుక్రవారం రెవెన్యూ ముఖ్య కార్యదర్శి సోమేష్ కుమార్‌ను కలిసింది. ఇందుకుగానూ రాష్ట్ర బడ్జెట్‌లో గీత కార్మికుల సంక్షేమానికి రూ.5వేల కోట్లు కేటాయించాలని ఆయనకు విజ్ఞప్తి చేశారు. గీత కార్మికులు రాష్ట్ర ప్రభుత్వానికి చెల్లిస్తున్న రూ.15కోట్ల పన్నును రద్దు చేస్తామని, ఆబ్కారీ శాఖ మంత్రి హామీ ఇచ్చారని, ఈ మేరకు గతేడాది డిసెంబర్ 29న ప్రకటించారని వారు ఆయన దృష్టికి తెచ్చారు. పన్ను చెల్లించవద్దని పత్రిక ముఖంగా చెప్పారని, అయినా ఎక్సైజ్ అధికారులు బలవంతంగా పన్నులు వసూలు చేస్తున్నారని ముఖ్య కార్యదర్శికి వివరించారు. పన్నులు చెల్లించకపోతే దాడులు చేస్తున్నారని ఆయనకు ఫిర్యాదు చేశారు. వెంటనే ప్రభుత్వం జోక్యం చేసుకోవాలని ఆయనకు విన్నవించారు. ఈటీవలే కాలంలో వృత్తిలో వందలాది మంది ప్రమాదాల భారీన పడి చనిపోతున్నారని, వికలాంగులవుతున్నారని వారు ఆయనకు తమ ఆవేదనను వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఇచ్చే ఎక్స్‌గ్రేషియో వృత్తి పెన్షన్ తీసకునే వారికి వర్తించదని జీవో నెం164 విడుదల చేయడం వల్ల ప్రమాదం జరిగిన వారికి ఎక్స్‌గ్రేషియో వచ్చే అవకాశం లేదనిఆయనకు వెల్లడించారు. సభ్యుడై ఉండి ప్రమాదం జరిగిన వారందరికీ ఎలాంటి షరతులు లేకుండా ఎక్స్‌గ్రేషియో చెల్లించాలని, సకాలంలో వైద్యం అందించాలని వారు డిమాండ్ చేశారు. గీత కార్మికుల సంక్షేమానికి కార్పొరేషన్ ఉన్నప్పటికీ గగేడాది బడ్జెట్ కేటాయించలేదని, 2018-19లో రూ.5వేల కోట్లు కేటాయించాలని వారు కోరారు. చెట్ల పెంపకానికి భూమి, తాటి ఉత్పత్తుల పరిశ్రమలు, వ్యక్తిగత రుణాలు, పిల్లలకు విద్య,యువకులకు ఉపాధి అవకాశం కల్పించే అవకాశం ఉందని తెలిపారు. ముఖ్య కార్యదర్శిని కలిసిన వారిలో కన్వీనర్ అయిలి వెంకన్నగౌడ్, చైర్మన్ బాలగోని బాల్‌రాజ్‌గౌడ్, వర్కింగ్ చైర్మన్ అంబాల నారాయణగౌడ్, ఎలికట్టె విజయ్‌కుమార్‌గౌడ్ తదితరులు ఉన్నారు.

ఆర్మీ అభ్యర్థులకు కొత్త నిబంధన

హైదరాబాద్, ఆంధ్రప్రభ : ఆర్మీలో చేరేందుకు ఉత్సాహం చూపే వారు ఏప్రిల్ 1 నుంచి కొత్త నిబంధనను అమలులోకి తీసుకు వచ్చారు. యువకులను ఆర్మీలో చేర్చుకునేందుకు గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో అధికారులు మేళాలను నిర్వహిస్తుంటారు. ఈ మేళాలలో పాల్గొనే యువతీ, యువకులు ఇక నుంచి

ఒరిజినల్ మార్కుల జాబితా తప్పనిసరి

ఎం పిక ప్రక్రియ కోసం నిర్వహించే ర్యాలీలకు వెళ్ళే సమయంలోనే తోడుగా 10 వ తరగతి, ఇంటర్ మార్కుల మెమోలను వెంట తీసుకు వెళ్ళాల్సి ఉంటుంది. మార్కుల జాబితాను ముందుగానే పరిశీలించి సరాసరి గ్రేడ్ పాయింట్‌లను ఖరారు చేసేందుకు వీలవుతుందన్న ఉద్దేశ్యంతో ఈ నిర్ణయం తీసుకున్నారని ఈ ప్రకటనలో తెలిపారు.



ఉద్యోగాల మాటేంటీ?

నిరుద్యోగ సభలో ఆర్ కృష్ణయ్య

హైదరాబాద్,ఆంధ్రప్రభ: తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ ఆఫీసులు ఉద్యోగులు లేక ఖాళీ కుర్చీలు దర్శనమిస్తున్నాయని, వెంటనే ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్లు జారీ చేయాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు, ఎమ్మెల్యే ఆర్ కృష్ణయ్య డిమాండ్ చేశారు. శుక్రవారం హైదరాబాద్‌లో నిరుద్యోగజేఏసీ నిర్వహించిన బహిరంగ సభలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. తెలంగాణ నిరుద్యోగ జేఏసీ చైర్మన్ నీల వెంకటేష్, జాతీయ ఉపాధ్యక్షులు గుజ్జ కృష్ణ అధ్యక్షతన సభ జరుగగా కోట్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. రాష్ట్రంలో 1200 గ్రూప్-1 పోస్టులు ఖాళీగా ఉన్నాయని, వాటితోపాటు గ్రూప్-3, 4 పోస్టులు కూడా వేలాది పోస్టులు ఖాళీగా ఉన్నాయని ఆర్ కృష్ణయ్య గుర్తు చేశారు. వీటికి తోడు ఇప్పుడు కొత్తగా ఏర్పడిన జిల్లాల మూలంగా మరికొన్ని పోస్టులు అదనంగా భర్తీ చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. కొత్తగా ఏర్పడిన జిల్లాల్లో ఉద్యోగులు లేకపోవడంతో ప్రభుత్వ ఆఫీసులు ఖాళీ కుర్చీలతో దర్శనమిస్తున్నాయని అన్నారు. టిఆర్ఎస్ ఎన్నికల్లో ఇంటికో ఉద్యోగం ఇస్తామని హామిఇచ్చిందని గుర్తు చేశారు. ఇప్పుడు ఆ హామి ఏమైందని ప్రశ్నించారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయులు లేకపోవడంతో కేజీ టు పీజీ ఉచిత విద్య ఎలా సాధ్యం అవుతుందని ప్రశ్నించారు. ఉద్యోగాలను భర్తీ చేయాల్సిన రాజ్యాంగబద్ధ సంస్థ అయిన తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ కాస్త రబ్బర్ స్టాంప్‌లాగా మారిందని విమర్శించారు.

వర్గీకరణకు మద్దతు

సీపీఐ రాష్ట్ర కార్యదర్శి చాడా వెంకట్‌రెడ్డి



హైదరాబాద్,ఆంధ్రప్రభ : ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ సాధన కోసం మార్చి 13న ఎమ్మార్పీఎస్ చేపట్టే 24 గంటల రాష్ట్ర బంద్‌కు సీపీఐ సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నదని ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి చాడా వెంకట్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం ముఖ్దూమ్‌భవన్‌లో చాడా వెంకట్‌రెడ్డిని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణమాదిగ కలిశారు. రాష్ట్ర బంద్‌తో పాటు వర్గీకరణ బిల్లుపై అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకెళ్లేలా రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి పెంచాలని కృష్ణమాదిగ వినతి పత్రం అందజేశారు. అంతకు ముందు రాష్ట్ర మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్‌ను కృష్ణమాదిగ భేటీ అయ్యారు. సీఎం చంద్రశేఖర్‌రావు అపాయింట్‌మెంట్ ఇచ్చేలా చూడాలని, తాము చేపట్టే బంద్‌కు టీఆర్ఎస్ మద్దతివ్వాలని కోరారు.

ఈ సందర్భంగా చాడా వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ 24 ఏళ్లుగా జరుగుతున్న వర్గీకరణ న్యాయమైన పోరాటానికి తమ పార్టీ మొదటి నుంచి మద్దతు ఇస్తున్న విషయాన్ని ఆయన గుర్తు చేశారు. పార్లమెంట్‌లో వర్గీకరణ బిల్లు పెడితే సీపీఐ మద్దతిస్తామని తమ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి సురవరం సుధా కర్‌రెడ్డి ప్రధాన మంత్రి నరేం ద్రమోడికి లేఖ రాశారని ఆయన తెలిపారు. అధి కారంలోకి వచ్చిన వంద రోజుల్లోనే వర్గీకరణ చేస్తా మన్న హామీని బీజేపీ నిల బెట్టుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఎమ్మార్పీఎస్ చేపట్టే భవిష్యత్ ఉద్యమాల్లోనూ కలిసి పని చేస్తామని ఆయన వివరించారు.

హెల్త్ కార్డులు ఉంటే ఉచిత డయాలసిస్

హైదరాబాద్ , ఆంధ్రప్రభ : ఆరోగ్యశ్రీ కార్డుతో పాటు హెల్త్‌కార్డులు ఉన్న వారికి ఉచితంగా డయాలసిస్ అందించే ఏర్పాట్లను ప్రభుత్వం చేస్తోంది. ఈ మేరకు అన్ని ప్రభుత్వ ఆస్పత్రులకు ఉత్తర్వులను జారీ చేసింది. శుక్రవారం నుంచి ఈ సేవలు అందుబాటులోకి రానున్నాయని అధికారులు వెల్లడించారు. ప్రభుత్వ ఉద్యోగులకు, పింఛన్‌దారులకు, జర్నలిస్టులకు ఈ సేవలు అందుతాయి. కామారెడ్డి, సంగారెడ్డి, గద్వాల్, సిద్దిపేట, వనస్థలిపురంలోని డయా లసిస్ కేంద్రాల్లో ఉచితంగా ఈ సేవలను వినియో గించుకోవచ్చు.

నాటిన ప్రతిమొక్కా బతకాలి

● అన్నీ శాఖలతో సమన్వయం చేసుకోవాలి ● వీడియో కాన్ఫరెన్స్‌లో అధికారులను ఆదేశించిన సీఎం ఓఎస్డీ ప్రియాంక వర్గీస్



హైదరాబాద్ ,ఆంధ్రప్రభ : హరితహారంలో భాగంగా స్కూళ్లు, కాలేజీలు, వివిధ సంస్థల ప్రాంగణాల్లో నాటిన ప్రతి మొక్కా బతకాలని దీనికోసం మిగతా శాఖలతో సమన్వయం చేసుకోవా ల్సిన బాధ్యత ఆయా జిల్లా అటవీ అధికారులదేనని సీఎం ఓఎస్డీ (హరితహారం) ప్రియాంక వర్గీస్ ఆదేశిం చారు. సచివాలయం నుంచి అన్ని జిల్లాల అటవీ అధికా రులతో వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వివిధ సంస్థల ఆవరణల్లో నాటిన మొక్కలు ఎన్ని, అందులో బతికినవి ఎన్ని అన్న దానిపై నివేదిక తెప్పించుకున్నానని, అది అసంతృప్తిగా ఉందని ఆమె అధికారులతో పేర్కొన్నారు. వారం రోజుల్లో అన్ని జిల్లాల కలెక్టర్లు వారి పరిధిలోని ఎంపీ డీఓలు, ఎంఈఓలతో ప్రత్యేకంగా సమావేశం నిర్వహిం చడంతో పాటు బతికిన మొక్కల శాతం నమోదు చేయాలని ఆమె సూచించారు. ప్రతి సంస్థ ఆవరణలో ఉన్న మొక్కలకు తగిన రక్షణ కల్పించడంతో పాటు వేసవిలో నీటి సౌకర్యం ఏర్పాటు చేయాలని విద్యార్థులు గ్రీన్‌బ్రిగేడ్ ప్రతినిధులకు ప్రత్యేకంగా దీనిపై అవగాహన కల్పించాలన్నారు. మార్చి నుంచి రాష్ట్ర స్థాయిలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన బృందాల ద్వారా ఆకస్మిక తనిఖీలు ఉంటాయని పంపిన నివేదికలు, క్షేత్రస్థాయిలో మొక్కల పరిస్థితిని ఈ బృందాలు పరిశీలిస్తాయన్నారు. మొక్కలు నాటడంతోనే అటవీ శాఖ అధికారుల పని పూర్తికాదని వాటిని నిరంతరం పర్యవేక్షించడం, ఇతర శాఖల ఆధ్వర్యంలో నాటిన మొక్కలను కూడా అటవీ శాఖే పర్యవేక్షించాలని ఆమె ఆదేశించారు. వచ్చే హరితహారం కోసం నర్సరీల సంసిద్ధతపై కూడా సమావేశంలో చర్చించారు. హైదరాబాద్‌తో సహా రాష్ట్రంలోని అన్ని పట్టణ ప్రాంతాలకు సమీపంలో ఉన్న అటవీ బ్లాక్‌లో తప్పనిసరిగా అర్బన్‌పార్క్‌ల అభివృద్ధి ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆమె ఆదేశించారు. ఈనెల 24,25 తేదీల్లో అటవీ ప్రాంతంలో నీటి వసతిపై వలంటీర్ల సహకారంతో సర్వే నిర్వహిస్తున్నామని వాటి ఆధారంగా వేసవిలో వన్యప్రాణులకు నీటి సౌకర్యం ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకోవాలని ఆమె సూచించారు. పులులు సంరక్షిత ప్రాంతాలు అభయా రణ్యాల్లో వాటర్ పిట్‌లు, చెక్‌డ్యాం, వాచ్‌టవర్‌ల నిర్మాణం మార్చిలో పూర్తిచేయాలన్నారు. వీడియో కాన్ఫరెన్స్‌లో అటవీ సంరక్షణ ప్రధాన అధికారి పీ.కె.ఝా, అదనపు అటవీ సంరక్షణ అధికారులు మునీంద్ర, లోకేష్ జైస్వాల్, ఆర్.ఎం.డోబ్రియల్, సునీల్‌కుమార్ గుప్తా, స్వర్గం శ్రీనివాస్, తిరుపతయ్య అన్ని జిల్లాల అటవీ అధికారులు పాల్గొన్నారు.

అడవి దున్న సేఫ్



హైదరాబాద్ , ఆంధ్రప్రభ : వరంగల్ జిల్లాల్లోని వ్యవసాయ బావిలో పడ్డ అడవి దున్నను అటవీశాఖ అధికారులు రక్షించారు. ఆత్మకూరు మండలం పెంచికల్ పేట సమీపంలోని వ్యవసాయ బావిలో అడవి దున్న పడి ఉండడాన్ని గమనించిన రైతులు అధికారులకు సమాచారం అందించారు. దీంతో అధికారులు, జూపార్క్ డాక్టర్లు, సిబ్బందితో సమన్వ యం చేసుకొని బావిలో నుంచి అడవి దున్నను క్రేన్ సాయంతో సురక్షితంగా బయటకు తీశారు. సుమారు 25 ఫీట్ల లోతున ఉన్న బావిలో పడిపోయిన ఈ దున్నకు దవడ దగ్గర ఎముక చిట్లీఉందని డాక్టర్లు గుర్తించారు. ప్రాథమిక చికిత్స అనంతరం హైదరా బాద్‌లోని జూపార్క్‌కు తరలించారు. గీసుకొండలో మూడురోజుల క్రితం ఇద్దరు రైతులను గాయపరిచింది ఈ దున్నేనని అధికారులు స్పష్టం చేశారు. చీఫ్ వైల్డ్‌లైఫ్ వార్డెన్ పీసీసీఎఫ్ పీకె ఝా, వరంగల్ చీఫ్ కన్జర్వే టర్ అక్బర్, వరంగల్ రూరల్ డీఎఫ్ఓ పురుషోత్తం తది తర అధికారులు సహాయక చర్యలను పర్యవేక్షించారు. ఏటూరునాగారం, పాకాల రిజర్వాయర్ అటవీ ప్రాం తంలో మాత్రమే ఈ రకమైన అడవి దున్నలు కనిపిస్తాయని, సాధారణంగా దట్టమైన అడవిలో గుంపులుగా ఉంటాయని వారు పేర్కొన్నారు.

తెలంగాణ ప్రభుత్వము
రెవిన్యూ (భూసేకరణ) శాఖ - ఖమ్మం జిల్లా
ఫారం-సి
నోటిఫికేషన్

(భూసేకరణ పునరుపాధి, పునరావాస కల్పనకు పారదర్శకత మరియు హేతుబద్ధమైన పరిహారాన్ని పొందే హక్కు (తెలంగాణ సవరణ) చట్టం 2016 (చట్టం నెం.21/2017) ద్వారా సవరించబడిన భూసేకరణ పునరుపాధి, పునరావాస కల్పనకు పారదర్శకత మరియు హేతుబద్ధమైన పరిహారాన్ని పొందే హక్కు చట్టం 2013 (కేంద్ర చట్టం 30/2013), సెక్షన్ 11(1) మరియు 10ఎ మినహాయింపు అనుసరించి)

(రూల్ 6/12 చూడుము)

కలెక్టర్ ఫైల్ నెం జి1/803/2018 **తేది : 23.02.2018**
ఆర్‌డిఓ ఫైల్ నెం. సి1/237/2018 **తేది : 23.02.2018**

తెలంగాణ ప్రభుత్వం / జిల్లా కలెక్టర్, ఖమ్మం గారు దిగువ నిర్దిష్టపరచిన ఖమ్మం జిల్లాలోని ఖమ్మం రూరల్ మండలములోని తల్లంపాడు గ్రామములో ఉన్న భూమి సుమారు విస్తీర్ణము **ఎ.56.25 గుం.** భూమిని 365-బిబి సూర్యాపేట నుండి ఖమ్మం వరకు నాలుగు వరుసల జాతీయ రహదారుల విస్తరణ కొరకు ఈ దిగువ చూపిన భూమి అవసరము అయిఉన్నందున భావించనైనది.

కావున ఖమ్మం జిల్లాలోని ఖమ్మం రూరల్ మండలములోని తల్లంపాడు గ్రామములో ఉన్న భూమి సుమారు విస్తీర్ణము **ఎ.56.25 గుం.** గల భూమి యొక్క వివరములు, ఈ క్రింద చూపిన వారి నుండి భూసేకరణ నిమిత్తం, ఫారం-సి నోటిఫికేషన్ జారీ చేయనైనది.

షెడ్యూల్

గ్రామము : తల్లంపాడు **మండలం : ఖమ్మం రూరల్** **జిల్లా : ఖమ్మం**

వరుస సంఖ్య	సర్వే నెంబర్	టైటిల్ రకము	భూమి రకము	భూ సేకరణ చేయు విస్తీర్ణం	భూమి పట్టాదారు, అనుభవదారు, ఆసక్తిదారు / తండ్రి పేరు లేదా భర్త పేరు	హద్దులు	ప్రదేశంపై ఉన్న చెట్లు, కట్టడములు, ఇతరములు
1	738	పట్టా	మెట్ట	00-20	కేతినేని రవీందర్ తండ్రి సత్యనారాయణ		
2	738	పట్టా	మెట్ట	00-20	కేతినేని రమేష్ తండ్రి వెంకటేశ్వర్లు		
3	738	పట్టా	మెట్ట	00-20	కాంపాటి స్వరుపారాణి భర్త నాగేశ్వర్ రావు		
4	738	పట్టా	మెట్ట	00-20	కేతినేని మాధవి తండ్రి రాములు		
5	738	పట్టా	మెట్ట	00-20	కేతినేని రాజశేఖర్ తండ్రి వెంకటేశ్వర్లు		
6	738	పట్టా	మెట్ట	01-00	కేతినేని చంద్ర మౌళి తండ్రి లక్ష్మి నారాయణ		
7	739	పట్టా	మెట్ట	01-20	గోడ్లపాటి నరసింహారావు తండ్రి వీరయ్య		
8	739	పట్టా	మెట్ట	00-37	గోడ్లపాటి వీరయ్య తండ్రి సీతయ్య		
9	740	పట్టా	మెట్ట	00-00 1/2	బండి భవాని భర్త అనిల్ కుమార్		
10	737	పట్టా	మెట్ట	01-22	కేతినేని కోటయ్య తండ్రి వెంకటప్పయ్య		
11	726	పట్టా	మెట్ట	00-30	కేతినేని రవీందర్ తండ్రి సత్యనారాయణ		
12	726	పట్టా	మెట్ట	00-30	కేతినేని రమేష్ తండ్రి వెంకటేశ్వర్లు		
13	726	పట్టా	మెట్ట	00-28	కేతినేని శ్రీనివాస రావు తండ్రి కోటయ్య		
14	726	పట్టా	మెట్ట	01-20	కేతినేని రాజశేఖర్ తండ్రి వెంకటేశ్వర్లు		
15	736	పట్టా	మెట్ట	00-05	కాంపాటి స్వరుపారాణి భర్త నాగేశ్వర్ రావు		
16	729	పట్టా	మెట్ట	01-10	కేతినేని కోటయ్య తండ్రి వెంకటప్పయ్య		
17	729	పట్టా	మెట్ట	00-17	కేతినేని మాధవి తండ్రి రాములు		
18	727	పట్టా	మెట్ట	01-14	కేతినేని రమేష్ తండ్రి వెంకటేశ్వర్లు		
19	728	పట్టా	మెట్ట	02-00	నల్లపునేని సుజాత భర్త భాస్కర్ రావు		
20	728	పట్టా	మెట్ట	00-36	కేతినేని కృష్ణవేణి భర్త రవీంద్ర		
21	718	పట్టా	మెట్ట	00-01	గోడ్లపాటి భాస్కర్ రావు తండ్రి పెద్ద నారాయణ		
22	710	పట్టా	మెట్ట	00-04	ఏటుకూరి రజని భర్త క్రిష్ణయ్య		
23	714	పట్టా	మెట్ట	00-30	నల్లపునేని భాస్కర్ రావు తండ్రి కాశయ్య		
24	713	పట్టా	మెట్ట	02-00	అంతోటి శ్రీను తండ్రి సంగయ్య		కోర్ట్ కేసులో వున్నది
25	713	పట్టా	మెట్ట	01-36	సయద్ నదీం షరీఫ్ తండ్రి వజీర్ షరీఫ్		
26	712	పట్టా	మెట్ట	00-02	గోడ్లపాటి భాస్కర్ రావు తండ్రి పెద్ద నారాయణ		
27	745	ప్రభుత్వ భూమి	మెట్ట	00-05	స్మశాన వాటిక		
28	745	ప్రభుత్వ భూమి	మెట్ట	01-01	రోడ్డు		
29	805	పట్టా	మెట్ట	00-26	తూము శ్రీనివాస్ తండ్రి వెంకటయ్య		
30	805	పట్టా	మెట్ట	00-10	యరసాని పద్మిని దేవి తండ్రి వరదా రెడ్డి		
31	815	పట్టా	మెట్ట	00-02	యరసాని శివ శంకర్ రెడ్డి తండ్రి సురేంద్ర నాథ్		
32	770	పట్టా	మెట్ట	00-01	యరసాని శివ శంకర్‌రెడ్డి తండ్రి సురేంద్ర నాథ్		
33	26	ప్రభుత్వ అసైన్మెంట్ భూమి	మెట్ట	00-16	మునేగంటి రాజయ్య తండ్రి పుల్లయ్య		
34	26	ప్రభుత్వ అసైన్మెంట్ భూమి	మెట్ట	00-17	మునేగంటి సత్యనారాయణ తండ్రి పుల్లయ్య		
35	26	ప్రభుత్వ అసైన్మెంట్ భూమి	మెట్ట	00-07	మద్దినాల వెంకటేశ్వర్లు తండ్రి కోటయ్య		
36	34	పట్టా	మాగాణి	00-01	సంకబుడ్డి నాగులు తండ్రి వెంకట నర్సు		
37	21	పట్టా	మాగాణి	00-10	బొడ్డు హరినాద్ బాబు తండ్రి నర్సయ్య		
38	21	పట్టా	మాగాణి	00-10	బొడ్డు వీరయ్య తండ్రి నర్సయ్య		
39	21	పట్టా	మాగాణి	00-05	గూడా బాల క్రిష్ణ తండ్రి మల్లయ్య		
40	22	పట్టా	మాగాణి	00-34	ఏటుకూరి అనసూర్య భర్త రామారావు		
41	394	పట్టా	మెట్ట	00-01	పొన్నం నరసింహారావు తండ్రి చంద్రయ్య		
42	400	పట్టా	మెట్ట	00-16	గుడవర్తి జయశ్రీ భర్త శ్రీనివాసరావు		
43	401	పట్టా	మెట్ట	00-28	జొన్నలగడ్డ హనుమంతరావు తండ్రి పుల్లయ్య		
44	402	పట్టా	మెట్ట	00-18	జొన్నలగడ్డ హనుమంతరావు తండ్రి పుల్లయ్య		
45	403	పట్టా	మెట్ట	00-25	ఇరుకులపాటి సుధాకర్ తండ్రి మన్మధ రావు		
46	404	ప్రభుత్వ భూమి	మెట్ట	00-01 1/4	జిల్లపల్లి తిరపమ్మ భర్త హుస్సేన్		
47	404	ప్రభుత్వ భూమి	మెట్ట	00-01 1/4	జిల్లపల్లి రాములమ్మ భర్త పెద్ద నాసరు		
48	405	పట్టా	మెట్ట	00-12	సంజయ్ ప్రకాష్ తండ్రి ఆర్ బీ సేన్		
49	405	పట్టా	మెట్ట	00-12	అజయ్ శ్రీ వత్సవ తండ్రి జేపి వాత్సవ		
50	405	పట్టా	మెట్ట	00-06	కొత్త వెంకయ్య తండ్రి గురవయ్య		
51	406	ప్రభుత్వ భూమి	మెట్ట	00-01	రోడ్డు		
52	386	పట్టా	మెట్ట	00-00 1/2	కోటి అమరయ్య తండ్రి సీతయ్య		
53	360	పట్టా	మెట్ట	00-00 1/2	కందుల రామయ్య తండ్రి నారాయణ		
54	797	పట్టా	మాగాణి	00-27 1/4	జిల్లెపల్లి వెంకన్న తండ్రి వీరయ్య		
55	797	పట్టా	మాగాణి	00-11 1/4	చింతేటి మల్లమ్మ భర్త నర్సయ్య		
56	799	ప్రభుత్వ భూమి	మెట్ట	00-04	గోరీలు/స్మశాన వాటిక		
57	800	పట్టా	మెట్ట	00-04	తామస్ కురియన్ తండ్రి కురియన్		
58	800	ప్రభుత్వ భూమి	మెట్ట	00-02	గోరీలు/స్మశాన వాటిక		
59	801	పట్టా	మెట్ట	00-01 1/2	సోమనబోయిన రాంబాబు తండ్రి భద్రయ్య		
60	801	పట్టా	మెట్ట	00-26 3/4	తామస్ కురియన్ తండ్రి కురియన్		
61	802	పట్టా	మెట్ట	00-23	పెనుగొండ బిక్షం తండ్రి రంగయ్య		కోర్ట్ కేసు పెండింగులో వున్నది
62	802	ప్రభుత్వ భూమి	మెట్ట	00-17 1/2	జెడ్.పి.యస్.యస్.స్కూల్		
63	802	ప్రభుత్వ భూమి	మెట్ట	00-06 1/2	డొంక		
64	803	ప్రభుత్వ భూమి	మెట్ట	00-00 1/2	జెడ్.పి.యస్.యస్.స్కూల్		
65	803	ప్రభుత్వ భూమి	మెట్ట	00-00 1/2	డొంక		
66	804	పట్టా	మెట్ట	00-01 3/4	రామిశెట్టి విజేత తండ్రి పురుషోత్తం రావు		
67	798	పట్టా	మెట్ట	00-04 1/2	ఆర్.అపర్ణా రెడ్డి భర్త వినయ్ కుమార్ రెడ్డి		
68	809	పట్టా	మెట్ట	00-27 1/2	యస్.సుభద్రా రెడ్డి భర్త శ్రీకాంత్ రెడ్డి మరియు ఆర్.అపర్ణారెడ్డి భర్త వినయ్ కుమార్ రెడ్డి		
69	796	పట్టా	మెట్ట	00-01	పిడియాల చిన్ననర్సయ్య తండ్రి బాలయ్య		
70	796	పట్టా	మెట్ట	00-00 1/2	బొడ్డు పాపయ్య తండ్రి అచ్చయ్య		
71	810	పట్టా	మెట్ట	01-18	దండ్యాల వెంకటేశ్వర్లు తండ్రి నర్సయ్య		
72	811	పట్టా	మెట్ట	00-02 1/4	దండ్యాల వెంకటేశ్వర్లు తండ్రి నర్సయ్య		
73	812	పట్టా	మెట్ట	01-14 1/2	యరసాని వరదా రెడ్డి తండ్రి సురేందర్ నాథ్		
74	813	పట్టా	మెట్ట	00-15 1/2	యరసాని వరదా రెడ్డి తండ్రి సురేందర్ నాథ్		
75	769	పట్టా	మెట్ట	00-32 1/4	సోమనబోయిన లింగయ్య తండ్రి భద్రయ్య		బావి కలదు
76	2	ప్రభుత్వ భూమి	మెట్ట	00-04	రోడ్డు		
77	2	పట్టా	మెట్ట	00-03	యరసాని అమరేందర్‌నాథ్ తండ్రి వరదా రెడ్డి		
78	2	పట్టా	మెట్ట	00-37 1/2	యరసాని శివ శంకర్‌రెడ్డి తండ్రి సురేంద్ర నాథ్		
79	3	పట్టా	మెట్ట	00-07 1/4	స్వామి చిత్ ప్రియనంద సరస్వతి తండ్రి వరదా రెడ్డి		
80	4	పట్టా	మెట్ట	00-35 1/2	యరసాని అమరేందర్ రెడ్డి తండ్రి వర్ధన్ రెడ్డి		
81	768	పట్టా	మెట్ట	00-02 1/2	పిడియాల తిరుపతయ్య తండ్రి పెద్ద వీరయ్య		
82	768	పట్టా	మెట్ట	00-03 1/2	పిడియాల బూషయ్య తండ్రి చిన్న వీరయ్య		
83	768	పట్టా	మెట్ట	00-01 1/2	బూరుగడ్డ నర్సయ్య తండ్రి గురవయ్య		
84	768	పట్టా	మెట్ట	00-02	పిడియాల బూషయ్య తండ్రి చిన్న వీరయ్య		
85	768	పట్టా	మెట్ట	00-04 1/2	పిడియాల చంద్రయ్య తండ్రి సంగయ్య		
86	768	ప్రభుత్వ భూమి	మాగాణి	00-03 1/2	రోడ్డు		
87	15	పట్టా	మాగాణి	00-00 1/4	పిడియాల తిరుపతయ్య తండ్రి పెద్ద వీరయ్య		
88	15	పట్టా	మాగాణి	00-02 3/4	పిడియాల బూషయ్య తండ్రి వీరయ్య		
89	15	పట్టా	మాగాణి	00-17	జిల్లపల్లి బుచ్చయ్య తండ్రి తిరపతయ్య		
90	15	పట్టా	మాగాణి		జిల్లపల్లి బూషమ్మ భర్త రాములు		
91	15	పట్టా	మాగాణి		జిల్లపల్లి ముతమ్మ భర్త ముత్తయ్య		
92	15	పట్టా	మాగాణి		జిల్లపల్లి సంగయ్య తండ్రి రామయ్య		
93	15	పట్టా	మాగాణి		జిల్లపల్లి తిరపమ్మ భర్త హుస్సేన్		
94	15	పట్టా	మాగాణి		జిల్లపల్లి రేణుక భర్త రాంబాబు		
95	15	పట్టా	మాగాణి	00-11 1/4	జిల్లపల్లి రాములు, మధుసూదన్ రావు మరియు సైదులు తండ్రి అప్పయ్య		
96	15	పట్టా	మాగాణి		జిల్లపల్లి వెంకటేశ్వర్లు తండ్రి బిక్షమయ్య		
97	15	పట్టా	మాగాణి		జిల్లపల్లి వెంకమ్మ భర్త వీరయ్య		
98	15	పట్టా	మాగాణి	00-02	కొమ్ము ధనమ్మ భర్త తిరపయ్య		
99	15	పట్టా	మాగాణి	00-01	కొమ్ము గురవయ్య తండ్రి రామయ్య		
100	15	పట్టా	మాగాణి	00-00 1/2	కొమ్ము గోపయ్య తండ్రి రామయ్య		
101	15	పట్టా	మాగాణి	00-00 1/4	కొమ్ము పాపయ్య తండ్రి వీరస్వామి		
102	20	పట్టా	మాగాణి	00-05 1/2	బొడ్డు హరినాద్ బాబు తండ్రి నర్సయ్య		
103	20	పట్టా	మాగాణి		బొడ్డు వీరయ్య తండ్రి నర్సయ్య		
104	19	పట్టా	మాగాణి	00-08	మునిగంటి సత్యనారాయణ తండ్రి పుల్లయ్య		
105	19	పట్టా	మాగాణి	00-07 1/2	మునిగంటి రాజయ్య తండ్రి పుల్లయ్య		
106	19	పట్టా	మాగాణి	00-29 1/2	మునగంటి రాఘవ చారి తండ్రి కనకయ్య		
107	19	పట్టా	మాగాణి	00-07 1/4	కుంట రాములమ్మ భర్త వీరస్వామి		
108	17	పట్టా	మాగాణి	00-06	మునిగంటి సత్యనారాయణ తండ్రి పుల్లయ్య		
109	17	పట్టా	మాగాణి	00-01 1/2	మునిగంటి రాజయ్య తండ్రి పుల్లయ్య		
110	18	పట్టా	మాగాణి	00-00 3/4	మునిగంటి రాజయ్య తండ్రి పుల్లయ్య		
111	18	పట్టా	మాగాణి	00-10 1/4	తడికమళ్ళ నారాయణమ్మ భర్త లక్ష్మి నర్సయ్య		
112	18	పట్టా	మాగాణి	00-19 1/4	మద్దినాల వెంకటేశ్వర్లు తండ్రి కోటయ్య		
113	16	పట్టా	మాగాణి	00-15 1/2	మద్దినాల వెంకటేశ్వర్లు తండ్రి కోటయ్య		
114	16	ప్రభుత్వ భూమి	మాగాణి	00-06 1/2	వాగు		
115	16	పట్టా	మాగాణి	00-11 1/2	రెంటాల మల్సూరు తండ్రి యేసు రత్నం		
116	16	పట్టా	మాగాణి	00-05 1/2	చింతమల్ల సుగుణమ్మ భర్త జయరాజు		
117	33	పట్టా	మాగాణి	00-09	దండ్యాల గురవయ్య తండ్రి పెద్ద రంగయ్య		
118	33	పట్టా	మాగాణి	00-37 1/4	దండ్యాల ఉపేందర్ తండ్రి వెంకటేశ్వర్లు		బోరు బావి కలదు
119	29	పట్టా	మాగాణి	00-11 1/2	ఇరుకులపాటి మన్మధరావు తండ్రి రామయ్య		
120	30	పట్టా	మాగాణి	00-01 1/2	ఇరుకులపాటి సుగుణమ్మ భర్త నాగేశ్వర్ రావు		
121	32	పట్టా	మాగాణి	00-15 1/2	పువ్వాడ లక్ష్మి భర్త నర్సయ్య		బావి కలదు
122	31	పట్టా	మాగాణి	00-18	తుమ్మల నరసింహారావు తండ్రి రామయ్య		
123	63	పట్టా	మాగాణి	00-00 1/4	పువ్వాడ లక్ష్మి భర్త నర్సయ్య		
124	63	పట్టా	మాగాణి	00-04	కొత్త లలితమ్మ భర్త ఆనంద రావు		
125	63	పట్టా	మాగాణి	00-03	పొన్నం నరసింహారావు		
126	63	ప్రభుత్వ భూమి	మాగాణి	00-04 1/4	డొంక		
127	393	పట్టా	మెట్ట	00-22 1/4	పుచ్చకాయల రామనాధం తండ్రి పుల్లయ్య		
128	393	పట్టా	మెట్ట	01-15 1/4	జొన్నలగడ్డ వెంకట రమణ తండ్రి రామనాధం		బోరు బావి కలదు మరియు బావి కలదు
129	393	పట్టా	మెట్ట		జొన్నలగడ్డ కన్నయ్య తండ్రి రామనాధం		
130	393	పట్టా	మెట్ట	00-07 1/4	జొన్నలగడ్డ చలపతిరావు తండ్రి రాజ		
131	393	పట్టా	మెట్ట	00-01 1/2	జొన్నలగడ్డ వెంకటేశ్వర్‌రావు తండ్రి రాజయ్య		
132	398	పట్టా	మెట్ట	00-01 1/2	నువ్వుల అరుణ కుమారి తండ్రి వెంకటేశ్వర్లు		
133	398	పట్టా	మెట్ట	00-07 1/2	ముప్పల సరస్వతి భర్త శ్రీను		
134	398	పట్టా	మెట్ట	00-16	కొండా యాదగిరి		
135	398	పట్టా	మెట్ట	00-06 1/2	జొన్నలగడ్డ వెంకటేశ్వర్‌రావు తండ్రి రాజయ్య		
136	398	పట్టా	మెట్ట		జొన్నలగడ్డ వెంకట రమణ తండ్రి రామనాధం		
137	398	పట్టా	మెట్ట	00-22	తూములురి రంగా రావు తండ్రి పిచ్చయ్య		
138	398	పట్టా	మెట్ట	00-38 1/2	కాళ్ళ శ్రీనివాస రావు		
139	398	పట్టా	మెట్ట	00-10 1/2	కోట అప్పి రెడ్డి తండ్రి అమృత రెడ్డి		
140	398	పట్టా	మెట్ట	01-00	కిలారి కోటయ్య తండ్రి నారాయణ		జాయింట్ బావి కలదు
141	399	పట్టా	మెట్ట	01-03	పుచ్చకాయల రామనాధం తండ్రి పుల్లయ్య		
142	399	పట్టా	మెట్ట	00-26 1/4	పుచ్చకాయల శ్రీనివాసరావు తండ్రి బూషయ్య		
143	399	పట్టా	మెట్ట		పుచ్చకాయల వెంకటేశ్వర్‌రావు తండ్రి బూషయ్య		
144	399	పట్టా	మెట్ట	00-10 1/4	పుచ్చకాయల పిచ్చయ్య తండ్రి పుల్లయ్య		
145	387	పట్టా	మెట్ట	00-00 1/4	పుచ్చకాయల రామనాధం తండ్రి పుల్లయ్య		
146	387	పట్టా	మెట్ట	00-07 1/2	పుచ్చకాయల శ్రీనివాసరావు తండ్రి బూషయ్య		
147	387	పట్టా	మెట్ట		పుచ్చకాయల వెంకటేశ్వర్ రావు తండ్రి బూషయ్య		
148	387	పట్టా	మెట్ట	00-08	పుచ్చకాయల పిచ్చయ్య తండ్రి పుల్లయ్య		
149	387	పట్టా	మెట్ట	00-01	జొన్నలగడ్డ రోశమ్మ భర్త రామనాధం		
150	387	పట్టా	మెట్ట	01-09 1/2	చైతన్య స్టోన్వేర్ పైప్స్ ఇండస్ట్రీ ప్రై.లిమిటెడ్.,		
			మొత్తం	ఎ 56-25 గుం			

ఇట్టి ప్రాథమిక ప్రకటన భూసేకరణలోని సముచిత పరిహారం మరియు పారదర్శకత, పునరావాస పునరావాస్రయ హక్కు చట్టం 2013 (నెం.30/2013) లోని సెక్షన్ 11(1) ప్రకారం సంబంధిత భూ యజమానులకు సరియైన భూ నష్టపరిహారం చెల్లించుటకు గాను నోటిఫికేషన్ జారీ చేయనైనది.

భూమి యొక్క ప్లాన్ మరియు వివరములు జిల్లా కలెక్టర్, ఖమ్మం మరియు భూసేకరణ అధికారి మరియు రెవిన్యూ డివిజనల్ అధికారి,ఖమ్మం వారి కార్యాలయములో ఉంచనైనది. సంబంధిత వ్యక్తులు ఏదైనా పని దినములలో కార్యాలయ వేళలో తనిఖీ చేసుకొనవచ్చును. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము/ జిల్లా కలెక్టర్, ఖమ్మం వారు, భూసేకరణ అధికారి మరియు రెవిన్యూ డివిజనల్ అధికారి ఖమ్మం వారిని మరియు వారి సిబ్బందిని ఇట్టి భూ సేకరణకు సంబంధించిన సెక్షన్ -12 ప్రకారం పైన తెలిపిన భూములలో ఏదైన ప్రదేశములో ప్రవేశించి సర్వే భూమి కొలతలు తీసుకొనుటకు మరియు ఇత్యాది పనులు చేపట్టడానికి అనుమతించనైనది.

సెక్షన్ 11(4) ప్రకారం భూసేకరణకు ప్రతిపాదించబడిన భూమి విషయములో జిల్లా కలెక్టర్, ఖమ్మం గారి అనుమతి లేకుండా ప్రాథమిక ప్రకటన జారీ చేసిన తేది నుండి ఆ ప్రకటనలో ఉదహరించబడిన భూములకు సంబంధించి ఎవరు ఎటువంటి కొనుగోలు/ అమ్మకాలు / తాకట్లకు మొదలగు చర్యలు చేపట్టరాదు.

భూసేకరణ విషయములో సంబంధించిన భూ యజమానులు ఏదైనా అభ్యంతరములున్న యెడల చట్టంలోని సెక్షన్ -(15) ప్రకారం, జిల్లా కలెక్టర్, ఖమ్మం/ భూసేకరణ అధికారి రెవిన్యూ డివిజనల్ అధికారి, ఖమ్మం గార్లకు ఇట్టి ప్రకటన జారీ చేసిన (60) దినములలోపల వారి అభ్యంతరములు లిఖిత పూర్వకముగా తెలియజేయవలసి యున్నది

సం/-	సం/-	సం/-
భూసేకరణ అధికారి / రెవిన్యూ డివిజనల్ అధికారి, ఖమ్మం	**జాయింట్ కలెక్టర్, ఖమ్మం**	**కలెక్టర్, ఖమ్మం**

జీడిమెట్లలో భారీ అగ్నిప్రమాదం

- కెమికల్ కంపెనీల్లో ఎగిసి పడిన మంటలు
- తీవ్రగాయాలతో చికిత్స పొందుతున్న కార్మికులు
- పరామర్శించిన కలెక్టర్ ఎంవీ.రెడ్డి, ఎమ్మెల్యే వివేక్
- మంటలార్పేందుకు 6 ఫైర్ఇంజిన్ల కృషి



కుత్బుల్లాపూర్, ప్రభన్యూస్: జీడిమెట్లలోని రాంరెడ్డి నగర్‌లోని రెండు కెమికల్ కంపెనీల్లో ప్రమాదవశాత్తు అగ్నిప్రమాదం సంభవించింది. రాంరెడ్డి నగర్‌లోని విజయశ్రీ కెమికల్స్, స్యూటిక్స్ కెమికల్స్ పక్కనే ఉన్న గోదాములో కెమికల్ డ్రమ్ములు లారీలో లోడ్ చేస్తుండగా అగ్ని ప్రమాదం సంభవించిందని, ఆ తరువాత పక్కనే ఉన్న విజయశ్రీ, స్యూటిక్స్ కంపెనీలకు మంటలకు తాకడం, రెండు కూడా కెమికల్ కంపెనీలే కావడంతో అగ్నికీలలు త్వరగా అంటుకుని కంపెనీలను దహనం చేశాయి. ఈ ఘటన శుక్రవారం ఉదయం 6.40 నిమిషాలకు సంభవించినట్లు తెలుస్తుంది. రాత్రి షిఫ్ట్‌లో పని చేసే కార్మికులు ఇరు కంపెనీల్లో మొత్తం ఏడుగురు గాయపడ్డారు. వీరిలో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉంది. ప్రస్తుతం వీరంతా ప్రైవేట్ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.



క్షతగాత్రులను పరామర్శించిన కలెక్టర్, ఎమ్మెల్యే

జీడిమెట్ల రాంరెడ్డినగర్‌లోని రసాయన కంపెనీల్లో గాయపడ్డ క్షతగాత్రులైన బీ.శ్రీనివాస్, కమారస్వామి, సింహాచలం, సన్‌జిత్, హార్వెన్, నరహరి, శ్యామలను ఆసుపత్రిలో కలెక్టర్ ఎంవీ.రెడ్డి, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్‌గౌడ్‌లు పరామర్శించారు. క్షతగాత్రుల కు మెరుగైన వైద్య సహాయం అందించాలని కలెక్టర్ వైద్యు లకు సూచించారు. ప్రమాదానికి గల కారణాలను విచారణ చేయాలని ఫ్యాక్టరీస్ ఆఫ్ ఇండస్ట్రీస్, పీసీబీ, పోలీసు అధికారులను కలెక్టర్ ఆదేశించారు.

ఇంటర్ పరీక్షల కమిటీల్లో అక్రమాలు

- హైపవర్‌కమిటీ, ఫ్లయింగ్‌స్క్వాడ్‌లో పాటించని సీనియారిటీ

హైదరాబాద్,ఆంధ్రప్రభ: 28 నుంచి జరగనున్న ఇంటర్ వార్షిక పరీక్షల నిర్వహణ కోసం నియమించిన కమిటీల్లో సీనియారిటీకి ప్రాధాన్యం ఇవ్వకుండా... జూనియర్లతో కమిటీలను ఏర్పాటు చేశారనే విమర్శలు వస్తున్నాయి. కమిటీల్లో ఒక గుర్తింపు పొందిన అసోసియేషన్ వారికే ప్రాధాన్యం ఇచ్చారని కొన్ని సంఘాలు ఆరోపిస్తున్నాయి. జిల్లా పరీక్షల కమిటీ దగ్గర నుంచి పరీక్షల నిర్వహణ కోసం నియమించే డిపార్ట్‌మెంటల్ ఆఫీసర్ల నియామకం వరకు సీనియారిటీని పాటించలేదనే సంఘాల నేతలు ఆరోపిస్తున్నారు. జిల్లా పరీక్షల కమిటీ(డీఈసీ)లో కమిటీ సభ్యులుగా ఆ జిల్లాలోని సీనియర్ ప్రభుత్వ జూనియర్ కాలేజీ ప్రిన్సిపాల్, సీనియర్ ఎయిడెడ్ కాలేజ్ ప్రిన్సిపాల్, సీనియర్ లెక్చరర్‌తోపాటు గుర్తింపు పొందిన లెక్చరర్ అసోసియేషన్ ప్రతినిధిని కమిటీ సభ్యులుగా నియమించాలి. కానీ డీఈసీల్లో జిల్లాలోని సీనియర్ ప్రభుత్వ జూనియర్ కాలేజీ ప్రిన్సిపాల్‌తోపాటు, ప్రిన్సిపాల్స్ అసోసియేషన్ నేత ఒకరిని, లెక్చరర్ల అసోసియేషన్ నేత ఒకరిని సభ్యులుగా నియమించారు. హైదరాబాద్ డీఈసీతోపాటు మరికొన్ని డీఈసీల్లో అయితే ప్రభుత్వ జూనియర్ కాలేజీ ప్రిన్సిపాల్స్ ఇద్దరు ఉన్నారు. అందులో ఒకరు సీనియర్ ప్రిన్సిపాల్ కాగా మరొకరు ప్రిన్సిపాల్స్ అసోసియేషన్ నేత ఉంటున్నారు. హైదరాబాద్‌లో ఇద్దరు ప్రభుత్వ కాలేజ్ ప్రిన్సిపాల్స్ ఉండగా, మరొకరు ఎయిడెడ్ కాలేజీ ప్రిన్సిపల్ సభ్యురాలుగా ఉన్నారు. కమిటీలో సీనియర్ లెక్చరర్ తరపున ఎవరు లేరు. లెక్చరర్ అసోసియేషన్ తరపున మేడ్చల్ జిల్లా కూకట్‌పల్లిలోని ప్రభుత్వ జూనియర్ కాలేజీలో పనిచేసే లెక్చరర్‌ను అసోసియేషన్ ప్రతినిధిగా కమిటీలో నియమించారు. అతను కూడా సీనియర్ లెక్చరర్ కాదని సంఘాల నేతలు మండి పడుతున్నారు.

కమిటీల్లోనూ పాటించని సీనియారిటీ

జిల్లాల్లో పరీక్షలను నిర్వహించడం కోసం హైపవర్ కమిటీ, ఫ్లయింగ్ స్క్వాడ్స్‌ను, పరీక్షా కేంద్రానికి చీఫ్ సూపరింటెండెంట్ ఆఫీసర్(సీఎస్‌వో), డిపార్ట్‌మెంటల్ ఆఫీసర్(డీవో)లను నియమిస్తారు. వీటిలోనూ సీనియారిటీని పరిగణనలోకి తీసుకోవాలి. కానీ ఏ జిల్లాలో కూడా సీనియారిటీని పరిగణనలోకి తీసుకోలేదని సంఘాలు ఆరోపిస్తున్నాయి. నల్గొండ జిల్లాలో హైపవర్ కమిటీలో ప్రభుత్వ జూనియర్ కాలేజీ ప్రిన్సిపల్‌ను నియమించకుండా ఒక ఎయిడెడ్ కాలేజీ ప్రిన్సిపల్‌ను నియమించారు.

పేరుకే జంబ్లింగ్

పరీక్షల్లో ఎటువంటి అక్రమాలు, అవకతవకలు జరగకుండా ఉండాలనే ఉద్దేశంతో జంబ్లింగ్ విధానాన్ని అవలంబించాలని ప్రభుత్వం నిర్ణయించింది. జంబ్లింగ్ విధానం మంచిదైనప్పటికీ దానిని సక్రమంగా అమలు జరపడం లేదు. వాస్తవంగా ఒక కాలేజీకి చెందిన విద్యార్థులకు అదే కాలేజీలో పరీక్షా కేంద్రంగా రాకూడదు. కానీ హైదరాబాద్‌తోపాటు, రంగారెడ్డి, మేడ్చల్, వరంగల్, ఖమ్మం, కరీంనగర్ జిల్లాల్లో జంబ్లింగ్ విధానాన్ని సక్రమంగా అమలు జరపడం లేదు. అందుకు ఉదాహరణకు హైదరాబాద్‌కు చెందిన ఒకకాలేజీకి చెందిన ముగ్గురు ఎంపీసీ విద్యార్థులు, ఇద్దరు ఎంఈసీ విద్యార్థులకు అదే కాలేజీలో సెంటర్ వేశారు.

ప్రజలకు చేరువగా గ్రామీణాభివృద్ధి

- టీ-శాట్‌లో ప్రసారాలు ప్రారంభం: మంత్రి జూపల్లి



హైదరాబాద్, ఆంధ్రప్రభ : రాష్ట్రంలో మారుమూల ప్రజలకు సైతం గ్రామీణాభివృద్ధి కార్యక్రమాలను చేరువ చేసేందుకు టీ-శాట్‌ను పూర్తిస్థాయిలో ఉపయోగించుకుంటామని రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు వెల్లడించారు. రాష్ట్ర గ్రామీణాభివృద్ధి సంస్థ రూపొందించిన కార్యక్రమాల ప్రసారాన్ని శుక్రవారం టీ-శాట్‌లో మంత్రి జూపల్లి కృష్ణారావు ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ టెక్నాలజీ పెరగటంతో ప్రపంచమే కుగ్రామంగా మారిందన్నారు. టీ-శాట్ ద్వారా ఎలాంటి ఖర్చు లేకుండా గ్రామీణాభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకువెళ్లేందుకు ప్రణాళిక సిద్ధం చేస్తున్నట్టు తెలిపారు. ప్రతివారం ఒక ప్రత్యేక అంశంపై ప్రజలను భాగస్వామ్యం చేస్తూ కార్యక్రమాలను ప్రసారం చేస్తామన్నారు. స్వాతంత్ర్యం వచ్చి 70ఏళ్లయినా ఇంకా గ్రామాల అభివృద్ధి ఆశించిన రీతిలో జరగకపోవటం బాధాకరం అన్నారు. గత మూడున్నరేళ్లుగా టీఆర్ఎస్ ప్రభుత్వం గ్రామీణ ప్రజల జీవన స్థితిగతులను మార్చేందుకు ఎన్నో కార్యక్రమాలను ప్రవేశపెట్టిందన్నారు. పంచాయతీలకు కూడా నిధులు పెంచామన్నారు. ప్రజలందరికీ ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పిస్తూ సంఘటితంగా గ్రామాలను అభివృద్ధి చేసుకోవాల్సిన అవసరం ఉందని మంత్రి జూపల్లి పేర్కొన్నారు. సెర్ప్ సీఈవో పౌసమిబసు మాట్లాడుతూ స్వచ్ భారత్ , పారిశుద్ధ్యం, మంచినీటి సరఫరా, పేదరికం నిర్మూలన, సేంద్రీయ వ్యవసాయం , మహిళాసంఘాలకు ప్రభుత్వ చేయూత వంటి అనేక కార్యక్రమాలను టీ-శాట్ ద్వారా ప్రసారం చేసేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో టీ-శాట్ సీఈవో శైలేష్ రెడ్డి, స్త్రీనిధి ఎండి విద్యాసాగర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ప్రత్యేక ఉద్యమానికి బాబు వెన్నుపోటు

- వైకాపా అధికార ప్రతినిధి వాసిరెడ్డి పద్మ

హైదరాబాద్, ఆంధ్రప్రభ : ఏపీకి ప్రత్యేక హోదా అంటూ వైఎస్ జగన్ పిల్లలను చెడగొడుతున్నాని ,హోదా అంటే జైలుకు పంపిస్తానని హెచ్చరించిన సీఎం చంద్రబాబు నాయుడు హోదా ఉద్యమానికి వెన్నుపోడవటాన్ని ప్రజలు మర్చిపోలేదని వైఎస్ఆర్ కాంగ్రెస్‌పార్టీ అధికార ప్రతినిధి వాసిరెడ్డి పద్మ అన్నారు. శుక్రవారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో పద్మ మాట్లాడుతూ నాలుగేళ్ల ప్రత్యేక హోదా , విభజన చట్టంలోని అంశాలపై ప్రజలను మోసం చేసినందుకు చంద్రబాబుకు ఏశిక్ష వేయాలని ప్రశ్నించారు. తమ పార్టీ అధినేత జగన్మోహన్ రెడ్డిని రాజకీయంగా ఎదుర్కోలేక చంద్రబాబు , అయన మంత్రులు తప్పుడు ఆరోపణలు చేస్తూ పైశాచిక అనందం పొందుతున్నారన్నారు. మారిషస్ కంపెనీ వైఎస్ జగన్‌పై ప్రధానికి ,కేంద్రమంత్రులకు ఫిర్యాదు చేసిందని టీడీపీ నేతలు తప్పుడు ప్రచారం చేస్తున్నారన్నారు. అంతర్జాతీయంగా ఏపీ పరువు తీసిన ఘనత చంద్రబాబుకే దక్కుతుందన్నారు. చంద్రబాబు , ఆయన కొడుక ు ,టీడీపీ మంత్రులఅవినీతిని తట్టుకోలేక పోతున్నామని జపాన్‌కు చెందిన సూకీసంస్థ ప్రధానికి లేఖ ద్వారా ఫిర్యాదు చేసిందన్నారు. చంద్రబాబు వికృత చేష్టలు చూసిన దేశాలు ఏపీలో పెట్టుబడులు పెట్టేందుకు భయపడుతున్నారని పద్మ పేర్కొన్నారు.



జగన్మోహినిగా యాదాద్రీశుడు

యాదగిరికొండ, ప్రభ న్యూస్ : యాదాద్రి క్షేత్రంలో జరుగుతున్న శ్రీ లక్ష్మీనరసింహస్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు శుక్రవారం ఏడవ రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా శ్రీ స్వామి వారిని జగన్మోహినిగా అలంకరించి అలంకార సేవను మంగళ వాయిద్యాలు, సన్నాయి మేళాలు, వేద మంత్రాల మధ్య బాలాలయంలో ఊరేగించారు. శ్రీ స్వామి వారి అలంకార సేవను భక్తులు దర్శించి తరించారు. రాత్రి ఎదుర్కోలు మహోత్సవాన్ని నేత్రపర్వంగా నిర్వహించారు. యాజ్ఞికులు సముద్రాల శ్రీనివాసాచార్యులు, ఆలయ ప్రధానార్చకులు నల్లం థీగల్ లక్ష్మీనర్సింహాచార్యులు, కాంచనపల్లి నర్సింహాచార్యులు, అర్చక బృందం ఉత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఉత్సవ పెద్దలుగా ఆలయ ఈవో ఎన్.గీత, అనువంశిక ధర్మకర్త బి.నర్సింహ మూర్తి, ఏఈవోలు దోర్బల భాస్కర శర్మ, ఆకునూరి చంద్రశేఖర్, రాంమోహన్ రావు, తెలుగు అధికార, ఉద్యోగ సిబ్బంది పాల్గొన్నారు.

రాజ్యసభ ఎన్నికల షెడ్యూల్ విడుదల

(మొదటిపేజీ తరువాయి)

పదవీకాలం ముగియడాని కంటే ముందే చనిపోయారు. పదవీకాలం ముగుస్తున్న రాజ్యసభ సభ్యుల్లో కేంద్ర మంత్రులు రవిశంకర్ ప్రసాద్, ధర్మేంద్ర ప్రధాన్, జేపీ నడ్డా, తవార్ చంద్ గెహ్లాట్, రాందాస్ అత్వాలే ఉన్నారు. ఈ ఖాళీలు భర్తీ చేయడంతో పాటు కేరళ ఎంపీ వీరేంద్ర కుమార్ రాజీనామాతో ఏర్పడ్డ ఖాళీని సైతం ఈ ఎన్నికలతో పాటు ఉపఎన్నిక నిర్వహించి భర్తీ చేయనున్నట్లు కేంద్ర ఎన్నికల సంఘం ప్రకటించింది. ఎన్నికల సంఘం ప్రకటించిన మేరకు షెడ్యూల్ ఈ కింది విధంగా ఉంది.

ఇందులో ఒడిశా, రాజస్థాన్, జార్ఖండ్ రాష్ట్రాలకు చెందిన 10 మంది రాజ్యసభ సభ్యుల పదవీకాలం ఏప్రిల్ 3తో ముగుస్తుండగా, మిగతా 48 మంది సభ్యుల పదవీకాలం ఏప్రిల్ 2నాటికే ముగియనుంది. మార్చి 26 లోపు ఎన్నికల ప్రక్రియ పూర్తిచేయాల్సి ఉన్నందున ఎన్నికల కమిషన్ ఈ మేరకు కసరత్తు చేసి షెడ్యూల్ ఖరారు చేసింది. ఈసారి జరిగే ఎన్నికలతో రాజ్యసభలో బీజేపీ బలం మరింత పెరగనుంది. 2017 ఆగస్టులో జరిగిన ఎన్నికలతోనే బీజేపీ రాజ్యసభలో అతిపెద్ద పార్టీగా అవతరించింది. అప్పటి వరకు కాంగ్రెస్ పార్టీ 57 మంది సభ్యులతో మొదటి స్థానంలో ఉండగా, 58 మంది సభ్యులతో బీజేపీ కాంగ్రెస్‌ను వెనక్కి నెట్టింది. ఇప్పుడు ఉత్తర్‌ప్రదేశ్ రాష్ట్రం నుంచి ఏకంగా 10 సీట్లకు ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ఆ రాష్ట్రంలో భారీ మెజారిటీతో గెలుపొందిన బీజేపీకి ఎక్కువ మంది సభ్యులను గెలిపించుకునే అవకాశం ఉంది. గత ఏడాది రాజీనామా చేసిన బహుజన్ సమాజ్ పార్టీ అధినేత్రి మాయావతి స్థానానికి కూడా ఇప్పుడు ఎన్నికలు జరుగనున్నాయి.



రాజ్యసభ ఎన్నికల నోటిఫికేషన్:	మార్చి 5
నామినేషన్ల దాఖలుకు చివరి తేదీ:	మార్చి 12
నామినేషన్ల పరిశీలన:	మార్చి 13
నామినేషన్ల ఉపసంహరణకు చివరి తేదీ:	మార్చి 15
పోలింగ్ తేదీ:	మార్చి 23
పోలింగ్ సమయం:	ఉదయం గం. 9.00 నుంచి సాయంత్రం గం. 4.00 వరకు
ఓట్ల లెక్కింపు తేదీ:	మార్చి 23 సాయంత్రం గం. 5.00 నుంచి

తెలుగు రాష్ట్రాల్లో కాంగ్రెస్ మైనస్ 4

టీఆర్ఎస్‌కు ప్లస్ 3

రాష్ట్రాలవారీగా ఖాళీ అవుతున్న స్థానాలు...

ఆంధ్రప్రదేశ్	3
బిహార్	6
చత్తీస్‌ఘడ్	1
గుజరాత్	4
హర్యాణా	1
హిమాచల్ ప్రదేశ్	1
కర్ణాటక	4
మధ్యప్రదేశ్	5
మహారాష్ట్ర	6
తెలంగాణ	3
ఉత్తర్‌ప్రదేశ్	10
ఉత్తరాఖండ్	1
వెస్ట్ బెంగాల్	5
ఒడిశా	3
రాజస్థాన్	3
జార్ఖండ్	2

రాయలసీమ డిక్లరేషన్!

• మాకు హైకోర్టు కావాలి • సీమను రెండో రాజధాని చేయండి • అసెంబ్లీ భవనం కట్టండి • వచ్చే బడ్జెట్‌లో రూ.20 వేల కోట్లు కేటాయించండి • మేం ద్వితీయ శ్రేణి పౌరులం కాదు • రాయలసీమ బీజేపీ నేతల తీర్మానం

కర్నూలు బ్యూరో, ప్రభ న్యూస్: రాయలసీమ ప్రాంతంలోనే హైకోర్టు ఏర్పాటుచేయాలని రాయలసీమ బీజేపీ నేతలు తీర్మానం చేశారు. శుక్రవారం కర్నూలులో ప్రైవేటు ఫంక్షన్‌హాలులో రాయలసీమ ముఖ్య నేతల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి మాజీ ఎమ్మెల్యే పార్థసారథి, బీజేపీ సీనియర్ నేతలు, రాష్ట్రకార్యవర్గ సభ్యులు కపిలేశ్వరయ్య, రాష్ట్రయువమోర్చ అధ్యక్షుడు విష్ణువర్ధన్‌రెడ్డి, శాంతారెడ్డి, హేమలతారెడ్డి, జిల్లా అధ్యక్షుడు హరీష్ బాబు, మూడు జిల్లాల బీజేపీ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బీజేపీ నేతలు రాయలసీమ వెనుకబాటుతనం, జరిగిన అన్యాయంపై మాట్లాడారు. ఈసందర్భంగా 16 అంశాలతో కూడిన రాయలసీమ డిక్లరేషన్‌ను విడుదల చేశారు. అన్ని రంగాలలో వెనుకబడిన రాయలసీమ ప్రాంతానికి హైకోర్టును వెంటనే కేటాయించాలని డిమాండ్ చేశారు. ఆంధ్రప్రదేశ్ రెండవ రాజధానిని రాయలసీమలో ఏర్పాటుచేసి, వెంటనే భూసేకరణ చేపట్టాలన్నారు. రాయలసీమలో అసెంబ్లీ భవనం నిర్మించి ప్రతి ఆరు నెలలకోసారి కర్ణాటక, మహారాష్ట్రతరహాలో అసెంబ్లీ సమావేశాలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. సెక్రటరియేట్, ముఖ్యమంత్రి నివాస భవనం, గవర్నర్ తాత్కాలిక నివాసం వంటి భవనాలను రాయలసీమలో ఏర్పాటుచేయాలన్నారు. రాయలసీమకు ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు 2018..19 బడ్జెట్‌లో జనాభా ప్రాతిపదికన నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. గత బడ్జెట్‌లోజరిగిన నష్టాన్ని పూడ్చేందుకు ప్రత్యేక నిధులను కేటాయించి రైతుల ఆత్మహత్యలను, వలసల నివారణలను నివారించాలని కోరారు. పరిపాలన సౌలభ్యం కొరకు రాయలసీమను ప్రస్తుతం ఉన్న నాలుగు జిల్లాలను 8 జిల్లాలుగా పెంచుతూ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే తీర్మానం చేయాలని డిమాండ్ చేశారు. జనాభా ప్రాతిపదికన గత మూడున్నర సంవత్సరాలుగా రాష్ట్రంలో పెట్టిన అభివృద్ధి ఖర్చుకు శ్వేతపత్రం విడుదల చేయాలని, జనాభా ప్రాతిపదికన నిధులు ఖర్చుచేయాలని కోరారు. పోలవరం, పట్టిసీమ, పురుషోత్తమపట్నంకు సమానంగా రాయలసీమలో సాగునీటి ప్రాజెక్టులు నిర్మించాలన్నారు. రాయలసీమకు రూ.20వేల కోట్లను ఇరిగేషన్ ప్రాజెక్టులకు 2018..19 బడ్జెట్‌లో కేటాయింపులు జరగాలని కోరారు. రాయలసీమ ప్రజలు ద్వితీయశ్రేణి పౌరులు కాదన్న విషయాన్ని ప్రభుత్వం గుర్తుంచుకోవాలని చెప్పారు. రాయలసీమలో అప్పటి ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు ప్రారంభించిన గాలేరునగరి, హంద్రీ-నీవా, గురు రాఘవేంద్రస్వామి కాల్వలను 2018..19 నాటికి పూర్తిచేయాలన్నారు. వాటితో పాటుగా గుండ్రేవుల జలాశయాన్ని వెంటనే నిర్మాణం చేపట్టాలని ఆర్‌డిఎస్(రాజోలిబండ) సమాంతర కాల్వలను మెలగనూరు, కౌతాళం మండలం నుండి ప్రారంభించి వేదవతి నదిపై 5 టీఎంసీల జలాశయం నిర్మాణం చేపట్టాలని తీర్మానం చేశారు. సిద్దేశ్వరం అలుగు నిర్మాణం చేపట్టి అందులో కడప, అనంతపురం, చిత్తూరును కూడా చేర్చాలని డిమాండ్ చేశారు. రాయలసీమలో సాగునీటి ప్రాజెక్టులలో జరిగిన అవినీతిపై ఉన్నతస్థాయి విచారణకు రిటైర్డు జడ్జిని నియమించి కాంట్రాక్టర్లపై చర్యలు తీసుకోవాలని కోరారు. రాయలసీమ అభివృద్ధి కొరకు గతంలో ఉన్న రాయలసీమ అభివృద్ధి బోర్డును పునః ప్రారంభించాలన్నారు. ఈ బోర్డుకు రూ.10వేల కోట్ల నిధులు కేటాయించి రాజ్యాంగ బద్ధ చట్టబద్ధత కల్పించాలన్నారు. వచ్చే బడ్జెట్‌లో రాయలసీమకు ఎంత బడ్జెట్ కేటాయిస్తారో ముందస్తుగానే ప్రకటించాలని డిమాండ్ చేశారు. తెలుగుదేశం ఇచ్చిన ఎన్నికల మేనిఫెస్టోలో ఉన్న 600 అంశాలలో 200 హామీలు రాయలసీమకు ఉన్నాయని, రాయలసీమకు టీడీపీ ఇచ్చిన మేనిఫెస్టోలోనే హామీలను పూర్తిచేయాలన్నారు.

మూడు రాజ్యసభ స్థానాలు ఏకగ్రీవం

• బలంలేని కాంగ్రెస్ • మార్చిలో అభ్యర్థుల ఎంపికపై కేసీఆర్ దృష్టి

హైదరాబాద్, ఆంధ్రప్రభ : రాష్ట్రంలో ఖాళీ అవుతున్న మూడు రాజ్యసభ స్థానాలు అధికార పార్టీ తెలంగాణ రాష్ట్ర సమితికే దక్కనున్నాయి. ఈ మూడు స్థానాల్లో ఒక స్థానాన్ని యాదవ సామాజికవర్గానికి చెందిన వారికి కేటాయిస్తానని ముఖ్యమంత్రి చంద్రశేఖరరావు ఇప్పటికే హామీనిచ్చారు. మిగిలిన రెండు స్థానాల్లో ఒక స్థానాన్ని రెడ్డి లేదా ముస్లిం మైనారిటీల నుంచి ఎంపికచేసే అవకాశం ఉందని ప్రచారం జరుగుతోంది. మూడో రాజ్యసభ స్థానాన్ని తెరాస ప్రధాన కార్యదర్శి సీఎం కేసీఆర్‌కు అత్యంత సన్నిహితుడు, సమీప బంధువు జోగినపల్లి సంతోష్‌కు దక్కే అవకాశాలు మెండుగా ఉన్నాయి. ఇప్పటికే రాష్ట్రం నుంచి తెరాస తరఫున రాజ్యసభకు కె.కేశవరావు, ధర్మపురి శ్రీనివాస్, కెప్టెన్ లక్ష్మీకాంతరావు ప్రాతినిధ్యం వహిస్తున్నారు. కేశవరావు, శ్రీనివాసులు మున్నూరుకాపు సామాజికవర్గానికి చెందినవారు కాగా, లక్ష్మీకాంతారావు బ్రాహ్మణ సామాజిక వర్గానికి చెందినవారు.

రాజ్యసభ ఎన్నికల నోటిఫికేషన్ వెలువడడంతో సీఎం కేసీఆర్ ఇక అభ్యర్థుల ఎంపికపై దృష్టి సారించే అవకాశం ఉంది. తప్పని సరైతేనే వచ్చేనెల 23న ఎన్నికలు జరుగుతాయని కేంద్ర ఎన్నికల సంఘం పేర్కొంది. మార్చి 5వ తేదీన రాజ్యసభ ఎన్నికల నోటిఫికేషన్ వెలువడనుంది. 12వ తేదీవరకు నామినేషన్లు దాఖలు చేయవచ్చునని నోటిఫికేషన్‌లో పేర్కొంది. 13న నామినేషన్ పరిశీలన జరగనుంది. 15న నామినేషన్ల ఉపసంహరణకు ఎన్నికల సంఘం గడువు ఖరారు చేసింది. ఎన్నికలు తప్పని సరైతే మార్చి 23న నిర్వహిస్తామని, అదే రోజున ఓట్ల లెక్కింపు కూడా జరుగుతుందని పేర్కొంది. మార్చి 26వ తేదీలోపు రాజ్యసభ ఎన్నికల ప్రక్రియను ముగించాలని ఆదేశించింది.

రాజ్యసభకు తెలంగాణ నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న రేణుకా చౌదరి, సీఎం రమేష్, రాపోలు ఆనందభాస్కర్ పదవీకాలం ముగియనుంది. తెరాస మినహా ఇతర పార్టీలకు శాసనసభలో బలం లేకపోవడంతో మూడు రాజ్యసభ స్థానాలు ఆ పార్టీకే దక్కనున్నాయి. ఇతర పార్టీలకు నామినేషన్ దాఖలుచేసే అవకాశం కూడా లేకపోవడంతో మూడు రాజ్యసభ స్థానాలు ఏకగ్రీవమవుతాయని అధికారులు చెబుతున్నారు.

గత ఎన్నికల్లో వనపర్తి శాసనసభ నుంచి పోటీచేసి ఓటమి పాలైన ప్రణాళికాబోర్డు ఉపాధ్యక్షుడు నిరంజన్‌రెడ్డితో పాటు మంత్రివర్గంలో కీలకపాత్ర పోషిస్తున్న మరో సీనియర్ నేత పేరును కూడా సీఎం కేసీఆర్ పరిశీలిస్తున్నట్లు సమాచారం. ముస్లిం మైనారిటీల నుంచి రాజ్యసభకు ఎవరిని ఎంపిక చేయాలన్న అంశంపై ఇంతవరకు పార్టీలో చర్చ జరగలేదని అయితే మేధావి వర్గం నుంచి రెడ్డి లేదా ముస్లిం మైనారిటీల తరఫున ఒకరిని రాజ్యసభకు పంపించాలన్న కృతనిశ్చయంతో సీఎం కేసీఆర్ ఉన్నట్టు పార్టీ వర్గాలు చెబుతున్నాయి. మార్చి 12 నుంచి శాసనసభ బడ్జెట్ సమావేశాలు ప్రారంభమవుతున్న నేపథ్యంలో ఈలోపే తెరాస శాసనసభాపక్షాన్ని సమావేశపరిచి రాజ్యసభ అభ్యర్థుల ఎంపికపై చర్చించి తుదినిర్ణయానికి వచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి. శాసనసభాపక్ష భేటీతో పాటు అదే రోజున పార్లమెంటరీ పార్టీ భేటీని కూడా జరపాలన్నది సీఎం కేసీఆర్ ఆలోచనగా తెలుస్తోంది.

ఏపీలో 'రాజ్యసభ' సందడి

• అభ్యర్థుల ఎంపిక పార్టీలకు అగ్నిపరీక్షే

• అధికార పక్షానికి 2, విపక్షానికి ఒకటి దక్కే చాన్స్

అమరావతి,ఆంధ్రప్రభ: రాజ్యసభ ఎన్నికల నోటిఫికేషన్ విడుదలకు తేదీ ఖరారు కావడంతో ఆంధ్రప్రదేశ్‌లో మరోసారి రాజకీయ వాతావరణం వేడెక్కనుంది. ఏపీ నుంచి మూడు సీట్లు కానుండడం, అధికార, ప్రతిపక్ష పార్టీల నుంచి ఆశావాహుల సంఖ్య ఎక్కువగా ఉన్న నేపథ్యంలో ఎన్నికలు ఆసక్తికరంగా మారనున్నాయి. మార్చి 23వ తేదీన ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో తాజా బలాబలాల ప్రకారం తెలుగుదేశం పార్టీకి రెండు, విపక్షవైఎస్సార్‌సీపీకి ఒక స్థానం దక్కనున్నాయి. ఇరు పార్టీల నుంచి కూడా డజను మందికి పైగా పోటీ చేసే రేసులో ఉన్నారు. ఫలితంగా అభ్యర్థుల ఎంపిక ఇరు పార్టీలకు అగ్ని పరీక్షగా మారనుంది. మార్చి నాటికి కాంగ్రెస్ పార్టీకి చెందిన సినీ నటుడు కె.చిరంజీవి, తెలుగుదేశంకు చెందిన సీఎం రమేష్, పి.దేవేందర్ గౌడ్‌లు రాజ్యసభనుంచి రిటైర్డ్ కాబోతున్నారు. అయితే తెలంగాణకు చెందిన దేవేందర్ గౌడ్, కాంగ్రెస్ పార్టీకి చెందిన చిరంజీవిలు మళ్ళీ రాజ్యసభ ఎన్నికయ్యే అవకాశాలు లేవు. కానీ టిడిపికే చెందిన సీఎం రమేష్ రిటైర్డ్ అవుతున్నప్పటికి మళ్లీ రెండోసారి అవకాశం ఇవ్వాలా వద్దా అనే విషయమై టిడిపి అధిష్టానవర్గం తర్జన భర్జన పడుతుంది. మొత్తం మూడు సీట్లను దక్కించుకునే దిశగా వ్యూహారచన చేసినప్పటికి తాజా పరిస్థితులను రెండు స్థానాలకే పరిమితం కావాలనే యోచనలో టిడిపి ఉన్నట్లు సమాచారం. కానీ రాష్ట్రంలో మారిన తాజా రాజకీయ పరిణామాల నేపథ్యంలో మరో సీటు కోసం ప్రయత్నించడం సాహసమే అవుతుందనే అంచనాకు పాలకపక్షం వచ్చినట్లు తెలుస్తోంది. పైగా మిత్రపక్షమైన భారతీయ జనతా పార్టీతో కూడా క్రమేపీ సంబంధాలు తగ్గుతూ ఉండడంతో టిడిపి పునరాలోచనలో పడింది. మూడు సీట్లకు పోటీ పడిన పక్షంలో ఒక ఎమ్మెల్యే తగ్గడంతో పాటు మిత్రపక్షమైన బిజెపి నుంచి సహకారంపై స్పష్టత లేకపోవడం కూడా కారణంగా భావిస్తున్నారు.

పోటీలో ఎందరో ..

కాగా తెలుగుదేశం పార్టీ తరుపున రాజ్యసభ సీటు కోసం పలువురు పోటీలో ఉన్నారు. గత కొన్ని రోజులుగా ముఖ్య మంత్రి లాబీయింగ్ చేస్తున్నప్పటికి, సీఎం మాత్రం సరైన సమయంలో నిర్ణయం తీసుకోవచ్చని చెబుతూ వస్తున్నారు.

సామాజిక వర్గాలపై ప్రతిష్టంభన ..

తెలుగుదేశం పార్టీ నుంచి ఏయే సామాజిక వర్గాలకు ప్రాధాన్యత ఇవ్వాలనే విషయమై తెలుగుదేశం తీవ్ర స్థాయిలో కసరత్తు చేస్తోంది. అయితే ఓసీ, బీసీ, ఎస్సీ సామాజిక వర్గాలకు అవకాశం కల్పించాలనే విషయమై విధానపరమైన నిర్ణయాలు తీసుకోవాల్సి ఉంది.

వైస్సార్ సీపీ నుంచి ప్రభాకర్ రెడ్డి

కాగా వైఎస్సార్‌సీపీలో ఒక్క సీటు కోసం నెల్లూరు జిల్లాకు చెందిన వేమిరెడ్డిప్రభాకర్ రెడ్డి ఎంపికయ్యే అవకాశాలున్నాయి. ఇటీవల ఇదే విషయమై సీనియర్ విజయసాయి రెడ్డి ఒక ప్రకటన చేశారు. అయితే ఇదే సీటు కోసం పలువురు ఆశావహులు రేసులో ఉన్నారని సమాచారం.

'ప్రజాచైతన్యయాత్ర'కు ముమ్మర ఏర్పాట్లు

• భారీ జనసమీకరణతో సభలను విజయ వంతం చేయాలని కాంగ్రెస్ నిర్ణయం • జిల్లా నేతలతో సమావేశాలు

• చేవెళ్ల సెంటిమెంట్ కలిసొస్తుందంటున్న నేతలు



హైదరాబాద్,ఆంధ్రప్రభ : టీ పీసీసీ అధ్యక్షుడు ఉత్తమ్ కుమార్‌రెడ్డి ఈ నెల 26 నుంచి మార్చి 11 వరకు రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టే ప్రజా చైతన్య (బస్సు) యాత్రకు సంబం దించిన చురుగ్గా ఏర్పాట్లు జరుగుతున్నాయి. మొదటి విడతగా బస్సుయాత్ర వెళ్లే రూట్‌లో పార్టీకి చెందిన ముఖ్య నేతలతోనూ టీ పీసీసీ చీఫ్ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సమావేశాలు నిర్వహిస్తు న్నారు. కాంగ్రెస్ పార్టీకిసెంటిమెంట్‌గా భావించే చేవెళ్లఅసెంబ్లీ నియోజక వర్గం నుంచి ప్రారంభ మయ్యే ఈ బస్సు యాత్ర సభకు పెద్ద ఎత్తున పార్టీ కేడర్‌ను, ప్రజలను తీసుకొచ్చి విజయవంతం చేయాలనే పట్టు దలతో కాంగ్రెస్ నేతలు ఉన్నారు. పదేళ్ల క్రితం సీఎల్పీ నేతగా, మాజీ ముఖ్య మంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి చేవెళ్ల నుంచి శ్రీకాళం జిల్లా ఇచ్ఛాపురం వరకు పాదయాత్ర చేశారు. ఆ తర్వాత జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ భారీ విజయాన్ని సొంతం చేసుకుని అధికారం లోకి వచ్చిన విషయం విధితమే. అదే సెంటి మెంట్ ఇప్పుడు కూడా కాంగ్రెస్ పార్టీకి కలిసొస్తుం దనే భావనతో కాంగ్రెస్ నేతలు ఉన్నారు. ఈ యాత్రలను టీ పీసీసీ చీఫ్ ఉత్తమ్ కూడా ప్రతిష్టాత్మ కంగానే తీసుకుంటు న్నారని ఆయన సన్నిహిత వర్గాలు చెబుతున్నాయి. కాగా చేవెళ్లలో మధ్యాహ్నం నిర్వహించే భారీ సభను విజయ వంతం చేయాలనే యోచనలో మాజీ హోం శాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డితో పాటు రంగారెడ్డి జిల్లా నేతలు పెద్ద కసరత్తే చేస్తున్నారు. ఇక సాయంత్రం నాలుగు గంటలకు వికారా బాద్‌లో రెండో సభ నిర్వహించ నున్నారు. మరుసటి రోజు తాండూరు సభ అనంతరం సాయంత్రం ఉమ్మడి మెదక్ జిల్లాలోకి బస్సుయాత్ర ప్రవేశిస్తుంది. మెదక్ సీఎం కేసీఆర్‌కు సొంత జిల్లా కావడంతో కాంగ్రెస్ శ్రేణులు ప్రతిష్టాత్మకంగా తీసుకునే ఆలోచనలో ఉన్నారు. మంత్రి హరీశ్‌రావు కూడా బలమైన నాయకుడుగానే ఉన్నారు. రెండో రోజు సాయంత్రం నాలుగు గంటలకు సంగారెడ్డిలో భారీ బహిరంగ సభను నిర్వహించనున్నారు. ఇక్కడ ప్రభుత్వ మాజీ విప్ తూర్పు జయప్రకాశ్‌రెడ్డి బలమైన నాయకుడిగా ఉండటం వల్ల కాంగ్రెస్ పార్టీకి కలిసోచ్చే అవకాశం ఉందని అంటు న్నారు. గతంలోనే ఒక భారీ సభను ఏర్పాటు చేసి ఏఐసీసీ అధ్యక్షుడు రాహుల్ గాంధీచే మెప్పు పొందారు. ఇప్పుడు కూడా ఉత్తమ్ బస్సు చేపట్టే యాత్రను ప్రతిష్టాత్మకంగానే తీసుకుంటున్నారని ఆయన సన్నిహితులు చెబుతున్నారు. ఉత్తమ్ చేపట్టే యాత్రకు సంబంధించిన బస్సును ఆధునిక హంగులతో తయారు చేపిస్తున్నారు. తమిళనాడులోని ఒక కంపెనికి ఆర్డర్ ఇచ్చినప్పటికి యాత్ర ప్రారంభం రోజు వరకు అందుబాటులోకి వచ్చే అవకాశం లేదని కాంగ్రెస్ వర్గాలు చెబుతున్నాయి. కొత్త బస్సు అందుబాటులోకి వచ్చేవరకు తాత్కాలి కంగా ఒక ప్రయివేట్ బస్సుతో యాత్రను కొన సాగించనున్నారు.

రావుల వస్తే నా సీటు త్యాగం చేస్తా

• కాంగ్రెస్ మాజీ మంత్రి చిన్నారెడ్డి స్నేహ హస్తం



హైదరాబాద్,ఆంధ్రప్రభ : రాష్ట్రంలో పాలమూరు జిల్లా రాజకీయాలు రసవత్తంగా మారాయి. బీజేపీ, టీడీపీలకు చెందిన నాయ కులు కాంగ్రెస్‌లోకి రావ డాన్ని కొందరు వ్యతి రేకిస్తుంటే.. మరికొందరూ స్వాగతిస్తున్నారు. టీడీపీ సీనియర్ నేత, ఆ పార్టీ పొలిట్ బ్యూరో సభ్యుడు రావుల చంద్రశేఖర్‌రెడ్డికి మాజీ మంత్రి, కాంగ్రెస్ ఎమ్మెల్యే చిన్నారెడ్డి స్నేహ హస్తం అందించారు. రావుల కాంగ్రెస్ పార్టీలోకి వస్తే వనపర్తి నియోజక వర్గం నుంచి కాంగ్రెస్ పార్టీ టికెట్ త్యాగం చేయడానికి త్యాగం చేయడానికి సిద్ధంగా ఉన్నానని ఆయన ప్రకటించారు. శుక్రవారం ఆయన సీఎల్పీ కార్యాలయంలో మీడియాతో ఇష్టాగోష్టిగా మాట్లాడారు. తెలంగాణాలో టీడీపీ కనుమరుగైనందనే రావుల చంద్రశేఖర్‌రెడ్డిని కాంగ్రెస్‌లోకి ఆహ్వానిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. రావుల కాంగ్రెస్‌లోకి వస్తే దేవరద్ర అసెంబ్లీ నియోజక వర్గం నుంచి కూడా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటి చేయడానికి అవకాశం ఉందన్నారు. గతంలో కాంగ్రెస్ నుంచి పోటి చేసిన పవన్‌కుమార్‌రెడ్డి కంటే రావుల బలమైన అభ్యర్థి అవుతారని ఆయన చెప్పారు. బీజేపీకి చెందిన నాగం జనార్ధన్‌రెడ్డికి కాంగ్రెస్ పార్టీలోకి వస్తున్నారనే వార్తలను స్వాగతిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. పాలమూరు జిల్లాలో నాగం బలమైన నాయకుడని, రాష్ట్రస్థాయిలో కూడా ప్రభావం చూపుతారని చిన్నారెడ్డి కితాబిచ్చారు. కేంద్ర మాజీ మంత్రి జైపాల్‌రెడ్డి, నాగం జనార్ధన్‌రెడ్డిలపై కాంగ్రెస్ ఎమ్మెల్సీ దామోదర్‌రెడ్డి చేసిన విమర్శలను తీవ్రంగా ఖండిస్తున్నట్లు చిన్నారెడ్డి తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడమే లక్ష్యంగా ప్రతి కార్యకర్త పని చేయాల్సిన అవసరం ఉందన్నారు.

'చంద్రబాబు ముస్లిం ద్రోహి'

హైదరాబాద్, ఆంధ్రప్రభ : తెలుగుదేశం ప్రభుత్వ మంత్రివర్గంలో ఒక్కముస్లింకైనా మంత్రి పదవి ఇవ్వని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ముస్లింల ద్రోహి అని వైఎస్ఆర్‌కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే ముస్తఫా అన్నారు. శుక్రవారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడయా సమావేశంలో ముస్తఫా మాట్లాడుతూ వైసీపీ నుంచి గెలిచిన ఇద్దరు ఎమ్మెల్యేలు మంత్రిపదవులు వస్తాయని టీడీపీలో చేరితే వారిని కూడా చంద్రబాబు మోసం చేశారన్నారు. తన కొడుకు లోకేశ్‌కు ఎమ్మెల్సీ ఇచ్చి మంత్రి పదవి కూడా ఇచ్చి ముస్లిలకు మాత్రం మొండి చేయి చూపారన్నారు. నాలుగేళ్ల పాలనలో ముస్లింలను ఏమాత్రం పట్టించుకోని చంద్రబాబు ఇపుడు ఎన్నికలు వస్తున్నాయని కపటప్రేమ చూపుతున్నారన్నారు. బీజేపీ మోసం చేసిందని ఇపుడు ముస్లింలు గుర్తుకు వచ్చారా అని ప్రశ్నించారు. ముస్లింలకు న్యాయం జరిగిందంటే అది వైఎస్ రాజశేఖరరెడ్డి ప్రభుత్వంలోనే అని గుర్తు చేశారు. వైఎస్ ప్రభుత్వంలో వచ్చిన 4శాతం రిజర్వేషన్లతో ఎంతో మంది ముస్లింలు ఉన్నత ఉద్యోగాలు సాధించారన్నారు. రాష్ట్రంలో ముస్లింలంతా జగన్ వెంటే ఉన్నారని , ఎన్నికల్లో వైఎస్ఆర్‌కాంగ్రెస్ పార్టీకి మద్దతుగా నిలుస్తారని ముస్తాఫా పేర్కొన్నారు.

సరిహద్దుల్లో చైనా క్యూటీఎస్-11

• అత్యాధునిక ఆయుధాలతో పీఎల్‌ఏ విన్యాసాలు • సరిహద్దు భద్రత కోసమే అంటున్న చైనా

• క్యూటీఎస్ బరువు 7 కిలోలు • చైనా దూకుడుపై నిపుణుల ఆందోళన



బీజింగ్: డోక్లాం ప్రతిష్టంభన తర్వాత భారత్- చైనా సంబంధాలు మెరుగుపడుతున్నాయనుకుంటున్న తరు ణంలో డ్రాగన్(చైనా) మరోసారి రెచ్చగొట్టే కార్యక్రమాలకు పూనుకుంది. చైనాకు చెందిన పీపుల్స్ లిబరేషన్ ఆర్మీ భారత సరిహద్దుల్లో మోహరించి టెన్షన్ వాతావరణాన్ని సృష్టిస్తోంది. ఆర్మీకి నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిస్తున్న చైనా.. గతంలో అమెరికా ఉపయోగించిన అత్యాధునిక ఆయుధాలను వాడుతోంది. చైనా ఆర్మీలో అత్యంత ప్రాచుర్యంలో ఉన్న ఇన్ఫార్మటైజెడ్ వార్ఫేర్(క్యూటీఎస్ -11) ను సరిహద్దు బలగాలకు అందజేసింది.. ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, డిజిటల్ టెక్నాలజీ, కృత్రిమ మేధస్సు మొదలైన అప్లికేషన్‌లతో కూడిన క్యూటిస్ యుద్ధక్షేత్ర స్థితిని ఇన్ఫార్మటైజెడ్ వార్ఫేర్ గా పిలుస్తారు. ఆ ఇన్ఫార్మటైజెడ్ వార్ఫేర్ ఆయుధాలే భారత్ సరిహద్దుల్లోని చైనా ఆర్మీ చేతిలో ఉన్నాయి. అయితే చైనా మాత్రం భవిష్యత్ భద్రత కోసమే తాము ఈ ఏర్పాటు చేసుకుంటున్నామని చెప్పుకొస్తోంది. చైనా పీపుల్స్ లిబరేషన్ ఆర్మీలో కీలకమైన వోల్ఫ్ కమాండోలు ప్రత్యేక ఆపరేషన్లు నిర్వహించడంలో సిద్ధహస్తులు. వీరినే చైనా తన వెస్టర్న్ థియేటర్ కమాండ్ బలోపేతానికి వాడుకుంటోంది.

ఏంటీ క్యూటీఎస్ -11

అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం కలిగిన ఆయుధమే క్యూటిఎస్ -11. ఒక్కమాటలో చెప్పాలంటే క్షణాల్లో దాడులు చేయగల రైఫిల్. దీనికి 20 ఎం.ఎం ఎయిర్ బస్ట్‌గ్రనైడ్ లాంచర్ కూడా ఉంటుంది. బుల్లెట్ లోడ్ చేసిన సమయంలో దీనిబరువు 7 కిలోలు. 2015లో చైనా క్యూటీఎస్ -11ను ఆర్మీకి అందజేసింది. ప్రతీ రౌండ్ ను మ్యాన్యువల్ గా ఆపరేట్ చేసే ఈ గ్రనైడ్ లాంచర్..పేల్చిన ప్రతీసారి లోడ్ చేయాల్సి ఉంటుంది. భారత్ సరిహద్దుల్లో మోహరించిన చైనా ఆర్మీ ఈ క్యూటీఎస్ -11 ట్రైనింగ్ పొందిన వారేనని చైనా సెంట్రల్ టెలివిజన్ రిపోర్ట్ చేసింది.చైనా సరిహద్దు పొడుగునా ఉన్న 3వేల 488 కి.మీ నియంత్రణ రేఖ వెంబడి భద్రతను మరింత కట్టుదిట్టం చేయాలని భావిస్తున్నా చైనా అమెరికా తరహాలో సైనిక వ్యవస్థను అభివృద్ధి చెస్తున్నట్లు అధికారులు తెలిపారు. చైనా క్యూటీఎస్-11 ఆర్మీ వ్యవస్థలో దాడులు చేయగల రైఫిల్స్ తో పాటు నిర్దేశించిన లక్ష్యాన్ని క్షణాల్లో ధ్వంసం చేయగలదు. ఇలాంటి రైఫిల్ గ్రనైడ్లు ప్రతీ సైనికుడికి అందించారు. తక్కువ ఆర్మీ ఉన్న సమయంలోనూ శత్రువును నాశనం చేసేందుకు చైనా తన మిలిటరీలో టెక్నాలజీని వాడుతోంది. మిలిటరీని డిజిటలైజ్ చేయడమే వ్యక్తిగత సైనిక పోరు వ్యవస్థ ఉద్దేశం. ఈ విధానం ద్వారా భవిష్యత్ లో శత్రువుల ఎత్తులను సులువుగా తిప్పికొట్టొచ్చన్నది చైనా ఆర్మీ అభిమతంగా తెలుస్తోంది. అత్యంత ఖర్చుతో కూడిన వ్యవస్థ అయినప్పటికీ చైనా సైన్యాన్ని ఆధునీకరించడం లో భాగంగా క్యూటీఎస్ విధానాన్ని అమలులోకి తీసుకువచ్చింది. ఇప్పటికే జే-10,జే-11 యుద్ధ విమానాలను వాయుసేనకు అందించి ఎయిర్ ఫోర్స్ వ్యవస్థను మరింత పటిష్టం చేసిన చైనా ఉపరితలసైన్యానికికూడా టెక్నాలజీని అందిపుచ్చుతోంది. సమగ్ర యుద్ధ వ్యవస్థను మొదట అమెరికా సైన్యంలో అమలు పరిచినప్పటికీ.. ఆయుధాల బరువు ఎక్కువ ఉండటం వల్ల ఆ విధానాన్ని విరమించుకుంది.

'క్విట్ ఇండియా మూవ్‌మెంట్' లో చేరారా?

క్రిమినల్ కేసులో నిందితుడిని ప్రశ్నించిన సుప్రీం

న్యూఢిల్లీ: నీరవ్ మోడీ, మెహుల్ చౌక్సి వంటి వారు విదేశాలకు పారిపోతున్న వారి సంఖ్య పెరుగుతున్న నేపథ్యంలో సుప్రీంకోర్టు ఒక నిందితుడి విషయంలో చిత్రమైన వ్యాఖ్యలు చేసింది. ఒక క్రిమినల్ కేసులో నిందితుడైన ఒక వ్యక్తి ఫిన్‌ల్యాండ్‌లో నివాసం ఏర్పరచుకోవడంపై సుప్రీంకోర్టు స్పందిస్తూ 'మీరూ క్విట్ ఇండియా మూవ్‌మెంట్'లో చేరారా అని ప్రశ్నించింది. బెంగళూరుకు చెందిన ఒక సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ అత్యాచారం కేసులో నిందితుడిగా ఉన్నాడు. ఈ నిందితుడు దాఖలు చేసిన బెయిల్ పిటిషన్‌పై జస్టిస్ జె చలమేశ్వర్, జస్టిస్ సంజయ్ కె కౌల్‌లతో కూడిన సుప్రీంకోర్టు ధర్మాసనం విచారణ చేపట్టింది. 'ఇప్పుడు మీరెక్కడ ఉన్నార'ని ఆ నిందితుడి తరపు న్యాయవాదిని ధర్మాసనం ప్రశ్నించింది. తన క్లయింట్ ఫిన్‌ల్యాండ్‌లో ఉన్నాడని న్యాయవాది కోర్టుకు చెప్పారు. వెంటనే 'ఓహ్.. మీరు కూడా క్విట్ ఇండియా మూవ్‌మెంట్‌లో చేరారా' అంటూ ధర్మాసనం వ్యాఖ్యానించింది.

విపున్ అంబానీయే కుట్రదారుడు: దర్యాప్తు సంస్థల అనుమానం

దేశ వ్యాప్తంగా సంచలనం సృష్టించిన పీఎన్‌బీ స్కాంలో ప్రధాన కుట్రదారుడు విపున్ అంబానీయేనని దర్యాప్తు సంస్థలు అనుమానిస్తున్నాయి. ఫైర్‌స్టార్ ఇంటర్నేషనల్ సంస్థ ప్రెసిడెంట్ (ఫైనాన్స్) అయిన విపున్ అంబానీ స్టేట్‌మెంట్‌ను ఇప్పటికే సీబీఐ, ఈడీ రికార్డ్ చేశాయి. ఇప్పటి వరకూ సీజ్ చేసిన డాక్యుమెంట్ల ఆధారంగా సీబీఐ, ఈడీలు విపున్ అంబానీని రూ.11,400 కోట్ల కుంభకోణంలో ప్రమేయంపై ప్రశ్నల వర్షం కురిపించాయి.

'గ్రే' జాబితాలో పాకిస్థాన్

పారిస్: ఉగ్రవాదానికి ఆర్థిక దన్ను కల్పిస్తున్న పాకిస్థాన్‌కు మిత్రదేశాల నుంచి కూడా వ్యతిరేకత వ్యక్తమౌతున్నది. టర్కీ మినహా పాకిస్థాన్‌కు అన్ని దేశాలు వ్యతిరేకంగానే ఉన్నాయి. ఈ విషయం పారిస్‌లో జరిగిన ఫైనాన్షియల్ టాస్క్‌ఫోర్స్ సమావేశంలో వెల్లడైంది. ఈ సమావేశంలో పాక్‌ను గ్రే జాబితాలో ఉంచేందుకు ఓటింగ్ జరగగా పాల్గొన్న 37 దేశాలలో టర్కీ మినహా మిగిలిన 36 దేశాలూ పాక్‌ను గ్రే జాబితాలో పెట్టేందుకు మద్దతుగా ఓటు వేశాయి. అలా పాక్‌కు వ్యతిరేకంగా ఓటేసిన దేశాలలో భారత్, బ్రిటన్, ఫ్రాన్స్, చైనా తదితర దేశాలు ఉన్నాయి. పాకిస్థాన్‌ను గ్రేజాబితాలో ఉంచాలంటూ అమెరికా చేసిన ప్రతిపాదనకు అనుకూలంగా 36 దేశాలు, వ్యతిరేకంగా ఒక దేశం(టర్కీ) నిలిచాయి.



కాళేశ్వరానికి సుప్రీంలోనూ లైన్ క్లియర్

(మొదటిపేజీ తరువాయి)

రామచంద్రరావు, పాల్వాయి వెంకట్‌రెడ్డి తదితరులు కోర్టుకు హాజరయ్యారు.

కేసుల వెనుక కాంగ్రెస్ నేతలు.. సాక్ష్యాలతో బయటపెడతా : మంత్రి హరీష్‌రావు

కాళేశ్వరంపై దాఖలైన పిటీషన్‌ను కొట్టివేయడం తెలంగాణ రైతాంగ విజయమని నీటిపారుదల శాఖ మంత్రి హరీష్ రావు అన్నారు. ఈ తీర్పు కాంగ్రెస్ కుటిల యత్నాలకు చెంపపెట్టు వంటిదన్నారు. తొమ్మిది సంవత్సరాల తర్వాత కోర్టుకు రావడాన్ని కోర్టు తప్పిపట్టిందన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుకు అన్ని అనుమతులు వచ్చాయని చెప్పారు. పర్యావరణ, అటవీ, హైడ్రాలజీ, ఇంటర్‌స్టేట్, సిడబ్ల్యుసి అనుమతులు వచ్చాయని వివరించారు. అనుమతులన్నీ వచ్చాక కూడా కాంగ్రెస్ పార్టీ ఉద్దేశపూర్వకంగా కేసులను అడ్డుకునేందుకు ప్రయత్నం చేస్తోందన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుకు ఇక అడ్డంకులన్నీ తొలగిపోయినట్లేనని అన్నారు. ప్రాజెక్టు పనులు మరింత వేగవంతమవుతాయని చెప్పారు. కాంగ్రెస్ రైతుల పేరుతో మోసం చేస్తోందన్నారు. ప్రాజెక్టులను అడ్డుకునేందుకు కాంగ్రెస్ పార్టీ నాయకుడు డబ్బు ఖర్చుపెడుతున్నారని, ఆయనెవరనేది ఆధారాలతో సహా అసెంబ్లీలో బయటపెడతానని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ కుట్రలను సాక్ష్యాధారాలతో ఎండగడతామన్నారు. కాంగ్రెస్ నేతలు రాష్ట్ర అభివృద్ధిని అడ్డుకుంటున్నారని, వందకు పైగా కేసులు వేశారని అన్నారు. ఆకుపచ్చ తెలంగాణతో కోటి ఎకరాల మాగాణి కావాలన్నది ముఖ్యమంత్రి కేసీఆర్ కల అని తెలిపారు. 2018 చివరి నాటికల్లా కాళేశ్వరం తొలి ఫలితం అందిస్తామన్నారు. మూడు షిఫ్ట్‌ల్లో ప్రాజెక్టు నిర్మిస్తున్న రాష్ట్రం తెలంగాణ ఒక్కటే అన్నారు. కాంగ్రెస్‌కు రాజకీయ ప్రయోజనాల తప్ప రాష్ట్ర ప్రయోజనాలు పట్టదన్నారు. చేసిన తప్పులకు కాంగ్రెస్ చెంపలేసుకోవాలని అన్నారు. ప్రాజెక్టులు పూర్తయితే టిఆర్ఎస్‌కు ప్రయోజనం వస్తుందనే ఉద్దేశంతో కాంగ్రెస్ అడ్డుపడుతోందన్నారు. కాంగ్రెస్ వేసిన కేసుల వల్ల సైట్లలో ఉండాల్సిన ఇంజనీర్లు కోర్టుల చుట్టూ తిరగాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. పునరావాసం తదితర అంశాలపై చట్టం ప్రకారం నడుచుకుంటామని చెప్పారు.నెంబరు కూడా ఖచ్చితంగా అనుసంధానం చేయాలని చెప్పారు. మార్చి 11న పట్టాదారు పాస్‌పుస్తకాలన్నీ పంపిణీచేసి తీరాలనే తొందరలో పొరపాట్లు జరగడానికి ఏమాత్రం ఆస్కారం ఇవ్వొద్దని పేర్కొన్నారు.

అసైన్డ్ భూములు కలిగిఉన్న రైతులకు సంబంధించిన పట్టాదారు పాస్‌పుస్తకాల ముద్రణ కూడా పూర్తి చేయడంతో పాటు, పాస్ పుస్తకంలో నమోదయ్యే వివరాలను క్షుణ్ణంగా పరిశీలించడానికి



కొంత సమయం తీసుకున్నా అభ్యంతరం లేదని సీఎం స్పష్టంచేశారు. భూ రికార్డులకు ఆధార్‌కార్డు లింక చేయడానికి కొంతమంది ముందుకు రావడం లేదని, ఇప్పటికైనా వారు ఆధార్‌కార్డు నెంబర్ నమోదు చేయించుకోవాలన్నారు. లేనట్లయితే ఆ భూములను బినామీ ఆస్తులుగా గుర్తించాల్సి వస్తుందని కేసీఆర్ వెల్లడించారు. ''దేశంలో ఎక్కడా లేనివిధంగా తెలంగాణ రాష్ట్రంలో భూ రికార్డుల ప్రక్షాళన జరిగింది. ఈ అనేక పీఠముడులున్న ఈ క్లిష్టమైన పనిని రెవెన్యూ అధికార యంత్రాంగం రేయింబవళ్ళు ఎంతో కష్టపడి విజయవంతం చేశారు'' అని పేర్కొంటూ అధికార యంత్రాంగానికి ప్రత్యేక అభినందనలు తెలిపారు. ''రికార్డుల ప్రక్షాళన తర్వాత వచ్చిన వివరాలన్నీ ధరణి వెబ్‌సైట్‌లో నమోదుచేసి పని జరుగుతున్నది. ఆ వివరాల ఆధారంగా కొత్త పాస్‌పుస్తకాలు పంపిణీ చేయాలని నిర్ణయించాం. సొంత భూమి కలిగిన రైతులతో పాటు ప్రభుత్వం అసైన్డ్ చేసిన భూమిని సాగు చేసుకుంటున్న రైతుల వివరాలు కూడా సేకరించాలి. వారికి కూడా కొత్త పట్టాదారు పాస్ పుస్తకాలు ఇవ్వాలి. ఇందుకోసం కొంత సమయం పడుతుంది. అయినా ఫర్వాలేదు. తొందరపాటు ఏమాత్రం వద్దు'' అంటే సీఎం కేసీఆర్ మార్గనిర్దేశం చేశారు.''వ్యవసాయ భూములకు సంబంధించిన అంశంపై జిల్లా కలెక్టర్లతో మాట్లాడి ఖచ్చితమైన వివరాలు తెప్పించాలి. అసైన్డ్‌దారులకు కూడా భూమి యాజమాన్య హక్కులపై స్పష్టత ఇవ్వాల్సిన అవసరం ఉంది. పాస్‌పుస్తకాల్లో నమోదయ్యే వివరాలను ఒకటి, రెండుసార్లు క్షుణ్ణంగా పరిశీలించాలి. తొందరపాటుతో పొరపాట్లు దొర్లే అవకాశం ఉంది. మార్చి 11న పట్టాదారు పాస్‌పుస్తకాల పంపిణీ చేయాలని నిర్ణయించిన మాట నిజం. అయితే అసైన్డ్ భూముల యజమానులను గుర్తించడం, వివరాలను పరిశీలించడం, వ్యవసాయేతర భూముల వివరాలు కూడా నమోదు చేయడంలాంటి పనులన్నీ చేయడానికి కొంత సమయం పడుతుంది'' అని ముఖ్యమంత్రి వ్యాఖ్యానించారు. ఆ తేదీ నాటికి పాస్ పుస్తకాల ముద్రణ పూర్తికాకుంటే మరో తేదీని పెట్టుకుందామని అన్నారు. పాస్‌పుస్తకాల తయారీ పక్కాగా జరిగిన తర్వాతే పంపిణీ కార్యక్రమం చేపట్టాలని చెప్పారు.

''భూ రికార్డులను పక్కాగా నిర్వహించాలనే ఉద్దేశంతో ఆధార్ నెంబర్‌ను అనుసంధానం చేయాలని నిర్ణయించాం. మేడ్చల్, రంగారెడ్డితో పాటు కొన్ని జిల్లాల్లో కొందరు తమ ఆధార్ నెంబర్‌ను అనుసంధానం చేయించుకోలేదు. అలాంటి వారు ఇప్పటికైనా అధికారులకు ఆధార్ నెంబర్ ఇవ్వాలి. ఆధార్ నెంబరు ఇవ్వని వారి భూములను బినామీలుగా గుర్తిస్తామని గ్రామాల్లో ప్రచారం చేయండి'' అని సీఎం స్పష్టంచేశారు.ఈ సమావేశంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎస్‌కే జోషి, ప్రభుత్వ సలహాదారు అనురాగ్ శర్మ, ముఖ్య కార్యదర్శులు నర్సింగ్‌రావు, రాజేశ్వర్ తివారి, భూరికార్డుల ప్రక్షాళన కార్యక్రమం ప్రత్యేక అధికారి వాకాటి కరుణ, సీఎం కార్యదర్శి స్మితా సబర్వాల్ తదితరులు పాల్గొన్నారు.

చార్మినార్‌కు ఇస్తాంబుల్ సొగసులు

- అధ్యయనం చేసేందుకు త్వరలో ఉన్నతస్థాయి బృందం టర్కీ పర్యటన
- రూ. 35 కోట్లతో కొనసాగుతున్న పాదాచారుల ప్రాజెక్టును పరిశీలించిన మునిసిపల్ కార్యదర్శి అరవింద్



హైదరాబాద్, ఆంధ్రప్రభ: సుప్రసిద్ధ పర్యాటక, చారిత్రక స్థలమైన చార్మినార్, పరిసర ప్రాంతాలకు ఇస్తాం బుల్ సొగసులు కల్పించనున్నారు. సరికొత్త అందాలతో పాతబస్తీ రూపురేఖలను పూర్తిగా మార్చనున్నారు. ఇందు కోసం చేపట్టాల్సిన చర్యలను అధ్యయనం చేసేందుకుగానూ త్వరలోనే ఒక ఉన్నతస్థాయి అధికారులం బృందం టర్కీ రాజధాని అయిన ఇస్తాంబుల్లో పర్యటించనుంది. అక్కడ చేపట్టిన అభివృద్ధి పనులను పరిశీలించి....ఆ తరహాలో పాతబస్తీని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దనున్నామని రాష్ట్ర మున్సిపల్ శాఖ ముఖ్యకార్యదర్శి అరవింద్‌కుమార్ తెలిపారు.

శుక్రవారం పాతబస్తీలో రూ.35 కోట్ల వ్యవయంతో చేపడుతున్న చార్మినార్ పాదాచారుల ప్రాజెక్టు పనుల పురోగతిని ఆయన పరిశీలించారు. గత దశాబ్ధకాలంగా సాగుతున్న ఈ పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని మంత్రి కేటీఆర్ జారీ చేసిన ఆదేశాల నేపథ్యంలో సంబంధిత అధికారులతో కలిసి పర్యటించారు. అమృత్‌సర్ గోల్డన్ టెంపుల్‌ను పునరుద్దరించిన విధానంలో చేపట్టిన విధంగానే చార్మినార్ ప్రాజెక్టు పనులను పూర్తి చేయాలని ఆదేశించారు. చార్మినార్ బఫర్‌జోన్ చుట్టు చేపట్టిన గ్రానైట్ సిమెంట్ పనులు, లాడ్‌బజార్ నుంచి సర్దార్ మహల్ వరకు పూర్తి అయిన పనులను అరవింద్‌కుమార్ పరిశీలించారు. లాడ్‌బజార్‌లో ఎన్న దుకాలన్నింటిని ఒకే మాదిరిగా ఉండే విధంగా రూపుదిద్దాలని ఆయన సూచించారు. దీంతో ఇప్పటికే లాడ్‌బజార్ మార్గంలోని ఇరువైపులా ఉన్న దుకాణాల ముందు భాగాన్ని స్థానిక సంస్కృతిని తెలియజేసేలా ఒకే విధంగా ఎలివేషన్ నిర్మాణాన్ని చేపట్టనున్నట్లు జీహెచ్ఎంసీ అధికారులు అరవింద్‌కుమార్‌కు వివరించారు. ఇందుకుగానూ 39 కోట్ల రూపాయల వ్యవయంతో అంచనాలను రూపొందించి డిజైన్లను కన్సెల్టీన్సీ సంస్థ అందించిన ప్రతిపాదనలు పరిశీలన దశలో ఉన్నాయని వివరించారు. చార్మినార్ పరిసర ప్రాంతాల్లో వివిధ పార్టీలు, వ్యాపార సంస్థలకు చెందిన ఫ్లెక్సీ బ్యానర్లు, హోర్డింగ్‌లు ఉన్నాయని, వాటిని వెంటనే తొలగించాల్సిందిగా అరవింద్‌కుమార్ ఆదేశించారు. అదే మాదిరిగా చార్మినార్ చుట్టూ అలంకార యుతంగా ఉండే వీధీదీపాలను అమర్చాలన్నారు. స్వచ్ఛ ఐకానిక్ ప్రాజెక్టు కింద ఎన్‌టిపిసి 9 కోట్ల రూపాయలను స్వచ్ఛ కార్యక్రమాలను చేపట్టడానికి మంజూరు చేసిందని, అయితే లాడ్‌బజార్ అభివృద్ధికి కావాల్సిన నిధులను కూడా అందించాల్సిందిగా ఎన్‌టిపిసీని కోరనున్నట్లు అరవింద్ క ుమార్ తెలిపారు. పత్తర్‌గట్టి ప్రాంతంలోని రాతి కట్టడాలతో ఉన్న హెరిటేజ్ భవనాల్లో ఉన్న దుకాణాలకు ఒకే విధమైన నేమ్‌ప్లేట్లను అమర్చిన విధంగానే చార్మినార్‌కు దారితీసే హెరిటేజ్ భవనాల్లో ఉన్న దుకాణాలకు కూడా ఏర్పాటు చేయాలని సూచించారు. సర్దార్ మహల్‌తోపాటు పరిసర రహదారులపైనున్న మ్యాన్‌హోల్ పైకప్పులను వెంటనే మార్చి ఆకర్షణీయంగా ఉండే పైకప్పులను ఏర్పాటు చేయాలని జలమండలి అధికారులను ఆదేశించారు.

పోరుఖిల్లాలో..రైతు కన్నెర్ర

- మద్దతు ధరకోసం రోడ్డెక్కిన అన్నదాత.. నిరసన.. ర్యాలీ

జగిత్యాల, ప్రభన్యూస్ : ఆరుగాలం శ్రమించి ఏడాది పాటు అపో్ప సాపో్ప చేసి పండించిన పసుపు పంటకు మద్దతు ధర కల్పించాలన్న డిమాండ్ తో జగిత్యాల జిల్లా రైతాంగం రోడ్డెక్కింది. శుక్రవారం జిల్లా కేంద్రంలోని మినీ స్టేడియంనకు జిల్లాలోని వివిధ మండలాల నుంచి చేరుకున్న రైతాంగం సంఘటితంగా రాజకీయాలకు అతీతంగా కలెక్టరేట్ వరకు పాదయాత్ర, ట్రాక్టర్లతో ర్యాలీ నిర్వహించారు. చోటివ్వకుండా ఈ కార్యక్రమాన్ని రాజకీయాలకు అతీతంగా నిర్వహించారు. కాగా లక్ష్మీంపూర్ కేంద్రం నుంచి సుమారు 200 మందికి పైగా రైతులు శుక్రవారం ఉదయం 10 గంటలకల్లా తమ పాదయాత్రను ప్రారంభించారు. మినీ స్టేడియం నుంచి కలెక్టరేట్ వరకు చేపట్టిన ఈ నిరసన ర్యాలీలో 1500 మందికి పైగా రైతులు పాల్గొన్నారు. మధ్యాహ్నం ఒంటిగంట ప్రాంతంలో జిల్లా కలెక్టరేట్ కార్యాలయానికి చేరుకున్న రైతులు జగిత్యాల-కరీంనగర్ ప్రధాన రహదారిపై బైఠాయించారు. సుమారు గంటకు పైగా రైతులు రోడ్డుపై బైఠాయించడంతో సుమారు 5 కి.మీ మేర రహదారిపై రాకపోకలు నిలిచిపోయాయి. కలెక్టర్ కార్యాలయం అడ్మినిస్ట్రేటివ్ అధికారి రైతుల వద్దకు వచ్చి వినతిపత్రం తీసుకుంటానని చెప్పినప్పటికి కూడా రైతులు తమ వదలకుండా కలెక్టర్ రావాలిని అలాగే బైఠాయించారు. గంట పాటు జిల్లా రైతన్న ఆందోళన చేస్తున్న పట్టించుకోని కలెక్టర్ పోలీసులకు రైతులకు మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది.



ఇందులో మహిళా రైతులు సైతం పాల్గొన్నారు. అలాగే మద్దతు ధర డిమాండ్‌తో చేపట్టిన ఈ నిరసన ర్యాలీకి రైతులే నాయకత్వం వహించారు. ఏ రాజకీయ నాయకులకు



బెంగళూరు: అంతర్జాతీయ చలనచిత్ర వార్షికోత్సవాల్లో అలరించిన నృత్యాలు

కాళేశ్వరం ప్రాజెక్టు తెలంగాణకు మణిహారం

- కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా కోటి ఎకరాలకు సాగునీరు
- రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మహమూద్ అలీ, మండలి చైర్మన్ స్వామిగౌడ్



భూపాలపల్లి/ మహాదేవపూర్, ప్రభన్యూస్ : కాళేశ్వరం ఎత్తిపోతల పథకం తెలంగాణ రాష్ట్రానికి మణిహారమని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మహమూద్‌అలీ, శాసన మండలి చైర్మన్ స్వామి గౌడ్ అన్నారు. శుక్రవారం వివిధ పార్టీలకు సంబంధించిన 23 మంది ఎమ్మెల్సీల బృందంతో కాళేశ్వరం ప్రాజెక్టును సందర్శించారు. హైదరాబాద్ నుంచి రోడ్డు మార్గాన ఎమ్మెల్సీ బృందం మొదట జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో జయశంకర్, అంబేద్కర్ విగ్రహాలకు,పూలమాలలు వేసి నివాళ్ళు అర్పించారు. స్పీకర్ సిరికొండ మధుసూధనచారి తన క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విందులో పాల్గొన్నారు. అనంతరం నగర పురపాలక సంఘం పరిధిలోని వేశాలపల్లిలో నిర్మించిన డబుల్ బెడ్ రూం గృహాలను ఎమ్మెల్సీల బృందం పరిశీలించారు. అనంతరం మహాదేవపూర్ మండలంలోని మేడిగడ్డలో నిర్మాణం అవుతున్న కాళేశ్వరం ప్రాజెక్టుకు సంబంధించిన బ్యారేజీని చేరుకున్నారు. ఉప ముఖ్యమంత్రి మహమూద్ అలీతో పాటు శాసన మండలి చైర్మన్ స్వామి గౌడ్ ఆధ్వర్యంలోని ఎమ్మెల్సీ బృందానికి మంథని ఎమ్మెల్యే పుట్ట మధుకర్, ప్రాజెక్టు సీఈ వెంకటేశ్వర్లు పుష్పగుచ్చాలు ఇచ్చి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వారు స్వామి గౌడ్ మాట్లాడుతూ ప్రపంచంలోనే చైనా తర్వాత మన దేశంలో రివర్స్ పంపింగ్‌గా నిర్మించబోయే అధ్భుత ప్రాజెక్టు తెలంగాణలో నిర్మాణం జరుగుతున్నదని అది కాళేశ్వరం ప్రాజెక్టు అని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా కోటి ఎకరాలకు సాగునీరు, తాగునీరు అందుతుందన్నారు. ఈ ప్రాజెక్టు మూలంగా తెలంగాణ రాష్ట్రంలోని 14 జిల్లాలకు చెందిన ప్రజలకు, రైతాంగానికి రెండు పంటలు పసండించే విధంగ ఉపయోగం ఉంటుదని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు, రాష్ట్ర భారీ నీటిపారుదల శాఖ మంత్రి తన్నీరు హరీశ్ రావు ప్రాజెక్టు నిర్మాణం పై ప్రత్యేక శ్రద్ధ కనబర్చడంతో పనులు వేగవంతంగా కొనసాగుతున్నాయని వారన్నారు. తెలంగాణ ప్రాంతంలోని పంట పొలాలు



నీటి సౌకర్యం లేక బీడుగా ఉండే అవకాశం ఇక ఉండే అవకాశం లేదని ఉప ముఖ్యమంత్రి అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు పూర్తయితే ముఖ్యమంత్రి కన్న కలలు నెరవేరుతాయన్నారు. ఎమ్మెల్సీలందరు తన ఆహ్వానం మేరకు కాళేశ్వరం ప్రాజెక్టుకు రావడం నిర్మాణాలను తిలకించడం ఆనందంగా ఉందని వారన్నారు. ప్రతిపక్ష ఎమ్మెల్సీలు కూడా నిర్మాణాల పట్ల సంతృప్తిని వ్యక్తం చేశారని అన్నారు. అనంతరం కన్నెపల్లిపంప్ హౌజ్, మేడిగడ్డ ప్రాజెక్టును సందర్శించి పనులను పరిశీలించారు. మ్యాప్ ద్వారా సీఈ ప్రాజెక్టు వివరాలను తెలియజేశారు. ప్రాజెక్టు వలన తెలంగాణ కు జరిగే లాభం, పనులు ఎంత వరకు పూర్తయ్యాయో తెలియజేశారు. ఈ సందర్భంగా మండలి చైర్మన్ మాట్లాడుతూ సంకల్పంతో నిర్మాణం మొదలు పెడితే ఎన్ని ఆటంకాలు ఎదురైనా పూర్తి చేసే సత్తా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి ఉందని అన్నారు. ఇంజనీరింగ్ అధికారులు ప్రత్యేక శ్రద్ధ తో ప్రాజెక్టు కోసం అద్భుతమైన డిజైనింగ్ రూప కల్పన చేసి అత్యంత వేగంగా పనులు చేస్తున్నారని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దృఢమైన సంకల్పంతో కేంద్ర ప్రభుత్వం నిర్మించాల్సిన ప్రాజెక్టులను కూడా రాష్ట్ర ప్రభుత్వమే నిర్మిస్తుందని అన్నారు. ఈ ప్రాజెక్టు పూర్తైతే మత్స్య సంపద పెరిగి మత్స్యకారులకు ఎంతో లాభసాటిగా ఉంటుందని ప్రాజెక్టు పై వంతెనలు ఏర్పడటం ద్వారా ప్రయాణికులకు మహారాష్ట్ర, ఛత్తీష్‌గఢ్‌లకు మార్గం సుగుమవుతుందన్నారు. వివిధ పార్టీల నుండి ఎమ్మెల్సీలు పనులు చూడటానికి రావడం మొదటిసారి అన్నారు. తెలంగాణలో ప్రజా ప్రతినిధులు తమ బాధ్యతగా పని చేస్తున్నారని తెలియజేశారు. ప్రాజెక్టుకు 6,400 మెగావాట్ల విద్యుత్ అవసరమని ఆ విద్యుత్ ను రాష్ట్ర ప్రభుత్వం అందించనుందని మండలీ చైర్మన్ అడిగిన ప్రశ్నకు ప్రాజెక్టు సీఈ వెంకటేశ్వర్లు అన్నారు. రాష్ట్రం ఏర్పడ్డ నాలుగు సంవత్సరాల్లోనే గోదావరి నదిని వెనక్కి తీసుకువచ్చే భగీరథ ప్రయత్నం సాగుతుందన్నారు. ప్రాజెక్టును సందర్శించడానికి పార్టీలకు అతీంతంగా వచ్చిన ఎమ్మెల్సీలకు కృతజ్ఞతలు తెలిపారు. డీప్యూటీ సీఎం హోదాలో ఉన్న మహమూద్ అలీ తన కాన్వాయ్‌లో రాకుండా తాను ఒక ఎమ్మెల్సీనే నని తోటి వారితో కలిసి బస్సులో రావడం చాలా సంతోషకరమన్నారు. వారి వెంట పొంగులేటి సుధాకర్ రెడ్డి, భాను ప్రసాద్‌రావు, పూరాణం సతీష్ కుమార్,పాతూరి సుధాకర్ రెడ్డి,ఎం. శ్రీనివాస్ రెడ్డి, నారాదాసు లక్ష్మణ్‌రావు , బాలసాని లక్ష్మీనారాయణ,డాక్టర్ భూపతి రెడ్డి, రాంచందర్ రావు, కోటపల్లి జనార్ధన్ రెడ్డి, భూపాల్ రెడ్డి,పట్నం నరేందర్ రెడ్డి, ఎంఎస్ ప్రభాకర్ రావు, సయ్యద్ అనిముల్ హసన్ జాఫ్రి, కసిరెడ్డి నారాయణ రెడ్డి,ఉల్లోల్ల గంగాధర్ గౌడ్, మహ్మద్ ఫరీరుద్దిన్,కొంపెల్లి యాదవ రెడ్డి, బోడకుంటి వెంకటేశ్వర్లు, సభావత్ రాములు నాయక్ తదితరులున్నారు.

దేశంలో కేసీఆర్ నంబర్‌వన్

- హామీల అమలులో ఆదర్శప్రాయుడు
- రవాణాశాఖ మంత్రి మహేందర్‌రెడ్డి



యాదగిరిగుట్ట, ప్రభ న్యూస్ : అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలులో దేశంలోనే తెలంగాణ ముఖ్య మంత్రి కేసీఆర్ ఆదర్శప్రాయుడిగా ఉన్నారని, నంబర్‌వన్ ముఖ్యమంత్రి అని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పట్నం మహేందర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం యాదాద్రిలో మన ఊరు - మన ఇంటి పార్టీ ముగింపు విజయోత్సవ సభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ప్రభుత్వ విప్, ఆలేరు శాసన సభ్యురాలు గొంగిడి సునీతా మహేందర్‌రెడ్డి, భువనగిరి ఎంపీ బూర నర్సయ్యగౌడ్ తదితరులు పాల్గొన్న సభలో ఆయన మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలతో పాటు, ప్రభుత్వంలోకి వచ్చిన ఆ తర్వాత ఎవరు ఊహించని విధంగా సకల జనామోదంగా వివిధ సంక్షేమ పథకాలను రూపొందించి, పటిష్ఠవంతంగా అమలు చేయడం ద్వారా ఇతర రాష్ట్రాలకు తెలంగాణ సంక్షేమ కార్యక్రమాలు ఆదర్శప్రాయంగా నిలుస్తున్నాయన్నారు. తాగు, సాగు నీరుతో పాటు రైతాంగాన్ని ఆదుకుంటూ ముందుకు సాగుతున్నారన్నారు. యాదగిరిగుట్ట మండలంలో చేపట్టిన ఈ కార్యక్రమాన్ని రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేయాల్సిన ఆవశ్యకత ఘననీయంగా ఉందన్నారు. యాదాద్రి కొండ పైకి ప్రస్తుతం నడుస్తున్న నాలుగు మినీ ఆర్టీసీ బస్సులకు బదులు గతంలో ఇచ్చిన రెండు మినీ బస్సుల హామీని నిలబెట్టుకోవాలని యాదగిరిగుట్ట ఆటో కార్మికులు చేసిన విజ్ఞప్తి పై సభలో రవాణా మంత్రి మహేందర్‌రెడ్డి స్పందిస్తూ..వారంలోగా అధికారులు, ఇతర ప్రజాప్రతినిధులతో ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించి కార్మికులకు న్యాయం చేకూరుస్తామని సభికుల హర్షధ్వానాల మధ్య ఆయన ప్రకటించారు. మరో 20 యేళ్ళు రాష్ట్రంలో టిఆర్ఎస్‌దే అధికారమని మహేందర్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. ప్రభుత్వ విప్, ఆలేరు శాసన సభ్యురాలు గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి మాట్లాడుతూ అది పార్టీ కార్యక్రమం అయినా, ప్రభుత్వ కార్యక్రమం అయినా నూటికి నూరు శాతం అమలు పర్చడంలో ఆలేరు నియోజకవర్గం అగ్ర స్థానంలో నిలుస్తుందనిఅన్నారు. భువనగిరి పార్లమెంట్ సభ్యుడు డాక్టర్ బూర నర్సయ్యగౌడ్ మాట్లాడుతూ సింహాలు, పులులుగా ఫోజులు పెట్టి టిఆర్ఎస్ ప్రభుత్వం పై లేనిపోని విమర్శల గాండ్రిపులు చేస్తున్న కాంగ్రెస్ నాయకులు సింహాలు కాదు గండుపిల్లులు అనిఈ సందర్భంగా తన ప్రసంగంలో అభివర్ణించారు.



మధ్యప్రదేశ్ రాజధాని భోపాల్ సమీపంలోని సుకీసెవానియా రైల్వే స్టేషన్‌లో జాతీయ విపత్తుల నివారణ దళం, రైల్వే ఉద్యోగులు సంయుక్త ఆధ్వర్యంలో రైల్వే ప్రమాదాలపై మాక్‌డ్రిల్.



ఐక్యతను సవాల్ చేస్తే సహించం

• ఉగ్రవాదం, తీవ్రవాదంపై ఉమ్మడిపోరు • వేర్పాటువాదులకు స్థానం లేదు • కెనడా ప్రధాని సమక్షంలో మోడీ వ్యాఖ్యలు

న్యూఢిల్లీ: భారత ఐక్యతను సవాల్ చేస్తే సహించబోమని ప్రధాని నరేంద్ర మోడీ హెచ్చరించారు.కెనడా ఖలిస్తాన్‌కు అనుకూలంగా వ్యవహరిస్తున్న నేపథ్యంలో కెనడా ప్రధాని జస్టిన్ ట్రూడోతో భేటీ సమయంలోనే మోడీ ఈ వ్యాఖ్యలు చేయడం చర్చనీయాంశమైంది. కెనడాప్రధానితో భేటీ తర్వాత జరిగిన జాయింట్ ప్రెస్ మీట్ లో మోడీ మాట్లాడుతూ మతాన్ని రాజకీయ లబ్ది కోసం దుర్వినియోగం చేసేవారికి, వేర్పాటువాదులకు భారత్‌లో స్థానం లేదని తేల్చిచెప్పారు. రాజకీయ లబ్ది కోసం విశ్వాసాలను దుర్వినియోగం చేసే వారికి స్థానం లేదు. మన దేశాల సార్వభౌమత్వం, ఐక్యత, సమగ్రతలకు భంగం కలిగించే వారిని వదిలిపెట్టం అని ప్రధాని చెప్పుకొచ్చారు. కెనడా ప్రధానితో భేటీ సందర్భంగా మోడీ ఆరు కీలక ఒప్పందాలు కుదుర్చుకున్నారు. శక్తి, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, వాణిజ్యం, సైన్స్ అండ్ టెక్నాలజీ, క్రీడా రంగాల్లో ఇరు దేశాల మధ్య ఒప్పందాలు కుదిరాయి. ఉగ్రవాదంపై ఉమ్మడి పోరుకు కెనడా ప్రధాని జస్టిస్ ట్రూడీ సిద్ధమే అని ప్రకటించారన్న మోడీ.. ఉగ్రవాదంతో పాటు భారత్- కెనడా దేశాల్లోని అంతర్గత తీవ్రవాదాన్ని అంతమొందించేందుకు ఇరుదేశాల జాతీయ భద్రతా సలహాదారులు కృషి చేస్తున్నారని చెప్పారు.

రక్షణ రంగానికి మొదటి ప్రాధాన్యత

ఇరు దేశాల కీలక రంగాల్లో భాగస్వామ్యం, సమన్వయంపై చర్చించామన్న ప్రధాని..మొదట రెండు దేశాల రక్షణ రంగాన్ని మరింతగా బలోపేతం చేయాలని నిర్ణయించామన్నారు. ప్రజాస్వామ్య దేశాలకు ఉగ్రవాదం, తీవ్రవాదం వంటివి ముప్పుగా పరిణమిస్తున్న తరుణంలో ఇరు దేశాల ఆ శక్తులను కలిసికట్టుగా ఎదుర్కోవాల్సినఅవసరముందని స్పష్టం చేశారు. కెనడాలోని ట్రూడో ప్రభుత్వం ఖలిస్తాన్ అనుకూల వాదాన్ని సమర్థించడాన్ని పంజాబ్ ముఖ్యమంత్రి అమరీందర్ తో సహా చాలా మంది వ్యతిరేకిస్తున్నారు.. అమరీందర్ సింగ్ తో భేటీ సందర్భంగా తాము వేర్పాటువాదానికి మద్దతివ్వబోమని ట్రూడో స్పష్టం చేశారు. కెనడాతో భారత్ ముందస్తు వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని కోరుకుంటోందని తెలిపారు. రెండు దేశాల చర్చల ఫలితంగా సమగ్ర ఆర్థిక భాగస్వామ్యంపై ఒప్పందాలు కుదిరాయని మోడీ తెలిపారు. ప్రజలతో ప్రజలు అనే నినాదంతో రెండు దేశాల భాగస్వామ్యం ఉండాలన్నారు.అంతకు ముందు విదేశాంగ మంత్రి సుష్మాస్వరాజ్ కెనడా ప్రధాని ట్రూడీతో భేటీ అయి వివిధ అంశాలపై చర్చించారు.

కెనడా ప్రధాని జస్టిన్ ట్రూడోతో భారత ప్రధాని నరేంద్ర మోడీ చర్చల ఫలితంగా రెండు దేశాల మధ్య వ్యాపార సంబంధాలు మరింతగా బలపడ్డాయి. రాబోయే మూడేళ్లలో రెండు దేశాల మధ్య 65వేల కోట్ల వ్యాపారం జరగనుందని పీహెచ్‌డీ చాంబర్ ఆఫ్ కామర్స్ ఛైర్మన్ అనిల్ కేతాన్ అన్నారు.



న్యూఢిల్లీ: రాజ్‌ఘాట్ వద్ద శుక్రవారం కుటుంబ సమేతంగా మహాత్మాగాంధీకి పుష్పాంజలి ఘటిస్తున్న కెనడా ప్రధాని ట్రూడో



రాజ్‌ఘాట్‌లో కెనడా ప్రధాని ట్రూడో కుమారుని విన్యాసాలు

ఢిల్లీ సీఎం ఇంట్లో పోలీస్ యాక్షన్

• సీసీటీవీ హార్డ్‌డిస్క్ స్వాధీనం



న్యూఢిల్లీ: ఆప్ ఎమ్మెల్యేలు సీఎస్ అన్షుప్రకాశ్‌పై దాడి నేపథ్యంలో ఢిల్లీ పోలీసులు సీఎం కేజ్రీవాల్ నివాసంలో సీసీటీవీ హార్డ్ డిస్క్ స్వాధీనం చేసుకున్నారు. ముఖ్యమంత్రి నివాసం నుంచి సీసీటీవీ ఫుటేజీ కోసం అభ్యర్థన చేసిన తరువాత చర్యలు తీసుకున్నారని తెలిపారు. చాలామంది పోలీసులు శుక్రవారం సివిల్ లైన్స్‌లో ఉన్న ముఖ్యమంత్రి అధికారక నివాసం చేరుకున్నారు. ఈ నివాసంలోనే సీఎస్ ప్రకాశ్ తనపై సీఎం కేజ్రీవాల్ సమక్షంలో ఆప్ ఎమ్మెల్యేలు ఫిబ్రవరి 20న దాడిచేశారని ఫిర్యాదు చేశారు. సీఎం నివాసంలోని 21సీసీటీవీల కెమెరాలు, హార్డ్ డిస్క్‌లను పోలీసులు పరిశీలించారు. అనంతరం హార్డ్‌డిస్క్‌లను పోలీసులు సీజ్ చేశారు. సీసీటీవీ కెమెరాల హార్డ్ డిస్క్‌లను టాంపరింగ్ చేస్తే ఆ సంగతి ఫోరెన్సిక్ పరీక్షల్లో వెల్లడవుతుందని అడిషనల్ డీసీపీ హరేంద్రసింగ్ తెలిపారు. సీసీటీవీ కెమెరా ఫుటేజ్, హార్డ్‌డిస్క్‌ల గురించి ఫిబ్రవరి20న అడిగామని కానీ ఎటువంటి ప్రతిస్పందన లేకపోవటంతో చర్యలు తీసుకునేందుకు స్వయంగా నిర్ణయించుకున్నామన్నారు. సీఎం ఇంట్లో మెయింట్‌నెన్స్ ఇంఛార్జికి ముందుగానే సమాచారం ఇచ్చామని డీసీపీ తెలిపారు. కాగా 14సీసీటీవీ కెమెరాలు పనిచేస్తుండగా, ఏడు సీసీటీవీలు పనిచేయటం లేదన్నారు. వివాదాస్పద సంఘటన సమయం 40నిమిషాలు ఉంటుందన్నారు. అయితే దాడి జరిగిందని ఫిర్యాదులో పేర్కొన్న గదిలో సీసీటీవీ కెమెరా లేదన్నారు. అందుచేత దాడికి సంబంధించి ఫుటేజీ లభించలేదన్నారు. వివాదాస్పద ఘటన ఫిబ్రవరి 19 అర్ధరాత్రి దాటిన తరువాత 12.15 నిమిషాల మధ్య జరిగి ఉంటుందని భావిస్తున్నామన్నారు. దాడి విషయంపై సీఎం కేజ్రీవాల్, సంఘటన ప్రాంతంలో ఉన్న ఎమ్మెల్యేలను, సీఎస్‌పై దాడి చేసినట్టు ఆరోపణలు ఎదుర్కొంటున్న ఎమ్మెల్యే అమానతుల్లాఖాన్ తదితరులును ప్రశించే అవకాశం ఉందన్నారు. ఏదేమైనా ప్రస్తుతం అన్ని విషయాలు వెల్లడించలేమన్నారు. సైంటిఫిక్ ఆధారాలతో దర్యాప్తు చేస్తున్నామన్నారు. సీఎం నివాసంలో సీసీటీవీ సంబందిత సిబ్బందిని సైతం ప్రశ్నిస్తున్నామన్నారు.

ఢిల్లీ సీఎస్‌పై దాడికేసులో అరెస్టైన ఆప్ ఎమ్మెల్యేలు అమానాతుల్లాఖాన్, ప్రకాశ్ జర్వాల్ బెయిల్ పిటీషన్లను ఢిల్లీ కోర్టు తిరస్కరించింది. మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ షెఫాలీ బర్నాలా టాండన్ ఎమ్మెల్యేలను పోలీస్ కస్టడీకి అనుమతించాలిసిందిగా పోలీసులు చేసిన అభ్యర్థనను సైతం తిరస్కరించారు. కస్టోడియల్ ఇంటరాగేషన్ చేసేందుకు కొత్తగా ఆధారాలేమీ లభించలేదన్నారు. కోర్టు గురువారం ఇరువురి ఎమ్మెల్యేలకు 14రోజులు జ్యుడిషియల్ కస్టడీకి అనుమతించిన సంగతి విదితమే.

ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్‌ను కలిసివస్తున్న సీఎం కేజ్రీవాల్



ఐఏఎస్ అధికారుల నిరసన

ఢిల్లీ ప్రభుత్వ అధీనంలో పనిచేస్తున్న ఐఏఎస్ అధికారుల బృందం కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్‌ను కలిసి చీఫ్ సెక్రటరీ అన్షుప్రకాష్‌పై ఎమ్మెల్యేల దాడి చేసిన ఘటనపై నిరసన వ్యక్తం చేశారు. ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్, డిప్యూటీసీఎం మనీశ్ సిసోడియా సమక్షంలో జరిగిన సమావేశంలో తనపై కొంతమంది ఎమ్మెల్యేలు దాడి చేశారని సీఎస్ ఆరోపించగా ఆయన చేసినవి నిరాధార ఆరోపణలన్నీ సీఎం కార్యాలయం కొట్టిపారేసిన సంగతి విదితమే.ఈ నేపథ్యంలో తనను కలిసిన అధికారుల మనోవేదన అర్థం చేసుకున్నా అని వారి ఆరోపణలు పరిశీలించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని సింగ్ విలేఖరులకు తెలిపారు. తనను కలిసిన అధికారులు తమ డిమాండ్లను తెలియజేస్తూ మెమొరాండం సమర్పించారని మంత్రి తెలిపారు.

షాపై కేజ్రీవాల్ ట్వీట్

న్యూఢిల్లీ: ఢిల్లీ ముఖ్యమంత్రి కేజ్రీవాల్ తన నివాసంలో సోదాలపై స్పందించారు. తన నివాసానికి పోలీసులను పంపించి సోదాలు చేయిస్తున్నారు సరే.. మరి జస్టిస్ లోయా మృతి కేసులో బీజేపీ జాతీయ అధ్యక్షుడు అమిత్ షాను ఎప్పుడు ప్రశ్నిస్తారంటూ బీజేపీపై విమర్శలు గుప్పించారు. ఈ మేరకు కేజ్రీవాల్ కొద్ది సేపటి కిందట చేసిన ట్వీట్‌లో సీఎస్ అన్షు ప్రకాశ్ పై దాడి విషయాన్ని ఇసుమంతైనా ప్రస్తావించలేదు.

'ఔను నిజమే వాళ్లు కొట్టారు'

ఢిల్లీ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి అన్షు ప్రకాశ్‌ను ఆప్ ఎమ్మెల్యేలు కొట్టారని ఒక ప్రత్యక్ష సాక్షి చెప్పారు. ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ సలహాదారు వీకే జైన్ ఆ ప్రత్యక్ష సాక్షి ఢిల్లీ సీఎస్ అన్షు ప్రకాశ్‌ను ఎమ్మెల్యేలు అమానతుల్లాఖాన్, ప్రకాశ్ జార్వాల్ కొట్టడం తాను కళ్లారా చూశానని వీకేజైన్ సాక్ష్యం చెప్పారు.

యువతి సజీవ దహనం

ఉన్నావో(ఉత్తరప్రదేశ్): ఉన్నావో జిల్లాలోని ఓ గ్రామంలో 18 ఏళ్ల అమ్మాయిని గుర్తు తెలియని దుండగులు కిరాతకంగా కాల్చి చంపేశారు. కూరగాయలు తేవడానికి తన సైకిల్‌పై మార్కెట్‌కు వెళ్లగా, తర్వాత గ్రామం శివారులో కాలిపోయిన దుస్థితిలో యువతి మృతదేహం కనిపించింది. ఈ విషయం తెలిసిన ఆ అమ్మాయి కుటుంబ సభ్యులు ఘటనా స్థలానికి చేరుకుని సైకిల్, చెప్పుల ఆధారంగా ఆమెను గుర్తుపట్టారు. నిందితుల కోసం గాలిస్తున్నట్లు, కేసు దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు పేర్కొన్నారు.

కమల్‌కు రజనీ వెల్‌కం

చెన్నై: తన సహచర నటుడు కమల్‌హాసన్ పార్టీ ప్రారంభించడం ఆహ్వానించదగిన పరిణామమని ప్రముఖ నటుడు రజనీకాంత్ అన్నారు. శుక్రవారంనాడు రాఘవేంద్ర కళ్యాణ మండపంలో తన అభిమాన సంఘాల నిర్వాహకులతో రజనీకాంత్ సమావేశమయ్యారు. రాజకీయ రంగ ప్రవేశం చేస్తానని ప్రకటించిన రజనీకాంత్ ఇటీవల తరచుగా అభిమానులతో సమావేశమవుతున్నారు. పార్టీ పేరు, బహిరంగ సభ వివరాలు త్వరలో వెల్లడిస్తానని చెప్పారు.

లాలూకు నో బెయిల్

రాంచీ: జార్ఖండ్ హైకోర్టు శుక్రవారం పశుగ్రాసం కుంభకోణం కేసులో దాఖలు చేసిన లాలు బెయిల్ పిటీషన్‌ను తిరస్కరించింది. బీహార్ మాజీ ముఖ్యమంత్రి లాలు ప్రసాద్ యాదవ్ పశుగ్రాసం స్కాంలో డియోగర్ ఖజానా నుంచి అక్రమంగా 89.27 లక్షలు వసూలు చేశారని దాఖలైన కేసు విషయంలో బెయిల్ పిటీషన్‌ను న్యాయమూర్తి తిరస్కరించారు. జస్టిస్ అపరేశ్ కుమార్ సింగ్ లాలు బెయిలు తిరస్కరించిన సందర్భంగా మాట్లాడుతూ కుంభకోణం జరిగిన సమయంలో ఆయన ముఖ్యమంత్రిగా, ఆర్థికశాఖ మంత్రిగానూ ఉన్నారన్నారు. పబ్లిక్ అకౌంట్సు కమిటీ సంవత్సరాల తరబడి తన దగ్గరే ఉంచుకుని ఎటువంటి చర్యలు తీసుకోలేదన్నారు.

లాలు వాదన తిరస్కరించిన న్యాయమూర్తి కుంభకోణాలన్నీ ఆయనకు తెలిసే జరిగినట్టు భావిస్తున్నందన బెయిల్ ఇవ్వలేమన్నారు.

ఇదిలా ఉండగా గతేడాది డిసెంబర్లో సీబీఐ ప్రత్యేక న్యాయస్థానం పశుగ్రాస కుంభకోణం కేసులో మూడు సంవత్సరాల ఆరునెలలు శిక్ష విధించిన సంగతి విదితమే. ఆర్జేడీ అధ్యక్షుడిగా ఉన్న లాలూ ప్రసాద్ యాదవ్ డిసెంబరు 23 నుంచి రాంచీ బిర్సాముండా జైల్లో ఉన్నారు. ఆయనకు ఇప్పటివరకు మూడు కేసుల్లో శిక్ష ఎదుర్కొంటున్నారు.

లోక్‌పాల్‌పై పీఎం భేటీ

న్యూఢిల్లీ: లోక్‌పాల్ నియామకం కోసం ప్రధానమంత్రి అధ్యక్షతన జరిగే సెలక్షన్ కమిటీ సమావేశం మార్చి1న జరగనుందని కేంద్రం సుప్రీంకోర్టుకు తెలియజేసింది. అటార్నీ జనరల్ కేకే వేణుగోపాల్ సుప్రీం బెంచ్ న్యాయమూర్తులు రంజన్ గొగోయ్, ఆర్ భానుమతికి ఈ విషయం వెల్లడించారు. లోక్‌పాల్ నియామకం కోసం అవసరమైన చర్యలు తీసుకునేందుకు సెలక్షన్ కమిటీ సభ్యులు ప్రధానమంత్రి నరేంద్రమోదీ, చీఫ్ జస్టిస్ ఆఫ్ ఇండియా మిశ్రా, లోక్‌సభ స్పీకర్ సుమిత్రా మహాజన్, ప్రధాన ప్రతిపక్షనేత కలిసి మార్చి 1న లోక్‌పాల్ నియామకంపై చర్చించనున్నారని తెలిపారు.

అటార్నీ జనరల్ వివరణ పరిగణనలోకి తీసుకున్న బెంచ్ లోక్ పాల్ నియామకంలో తీసుకున్న చర్యలు, ప్రతిపాదనలపై అఫిడవిట్ దాఖలు చేయాలని కోరారు. అటార్నీ జనరల్ ఆఫ్ ఇండియా లోక్‌పాల్, లోకాయుక్త చట్టం 2013ను అనుసరించి మార్చి1న నిర్వహించిన సమావేశంలోని నిర్ణయాలపై అఫిడవిట్‌ను ప్రభుత్వ కార్యదర్శి, సిబ్బంది మార్చి5న దాఖలు చేస్తే కోర్టు హోలీ సెలవులు అనంతరం సుప్రీం బెంచ్ దాన్ని పరిశీలిస్తుంది.

భారత్‌కు మాల్దీవుల వార్నింగ్

మాలే: తమ దేశంలో తలెత్తిన సంక్షోభం పరిష్కారం కోసం జరిగే కృషికి హాని కలిగించే రీతిలో ఎటువంటి ప్రకటనలు చేయవద్దని భారత ప్రభుత్వాన్ని మాల్దీవుల ప్రభుత్వం హెచ్చరించింది. మాల్దీవుల్లో ఎమర్జెన్సీ పొడిగింపును భారత్ తీవ్రంగా నిరసించినట్టు వచ్చిన వార్తలపై మాల్దీవుల విదేశాంగ శాఖ స్పందించింది. ఇది పూర్తిగా మా ఆంతరంగిక వ్యవహారం.

వాస్తవాలు, క్షేత్ర స్థాయిలో పరిస్థితులు తెలుసుకోకుండా భారత్ స్పందించడం ఎంత మాత్రం సరికాదని మాల్దీవుల విదేశాంగ శాఖ ప్రతినిధి అన్నారు.ఇప్పుడు మా దేశం అత్యంత క్లిష్టమైన పరిస్థితులను ఎదుర్కొంటోంది.వీటిని అధిగమించేందుకు మేం చిత్తశుద్ధితో కృషి చేస్తున్నాం.ఈ తరుణంలో భారత్ వంటి పెద్ద దేశం తలదూర్చడంసమంజసం కాదని ఆ ప్రతినిధి అన్నారు. మాల్దీవుల్లో ఉత్పన్నమైన పరిస్థితిని చక్కదిద్దడంలో సహకరించేందుకు ముందుకు వచ్చే అంతర్జాతీయ సమాజం సూచనలను గౌరవిస్తామని ఆయన చెప్పారు.

రైల్వే రిక్రూట్‌మెంట్‌లో మార్పులు



న్యూఢిల్లీ: రైల్వే ఉద్యోగాల నియామకాల్లో అర్హతల్లో మార్పులు చోటుచేసుకు న్నాయి. రైల్వే గ్రూప్-డి లెవెల్-1 ఉద్యోగాలకు ఇక పదో తరగతి చదివినవారూ అర్హు లేనని రైల్వే శాఖ విద్యార్హతలను తగ్గించింది. అయితే, పదో తరగతితో పాటు ఐటీఐ, తత్సమాన విద్యార్హత ఉండాలని తొలుత షరతు విధించిన విషయం విదితమే. దీంతో నిరుద్యోగుల నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమైంది. దీంతో విద్యార్హతలను మార్పు చేస్తూ రైల్వే శాఖ నిర్ణయం తీసుకుంది. అంతేకాకుండా, పరీక్షార్థులకు 15 భారతీయ భాషల్లో ప్రశ్నాపత్రాలను అందించనున్నట్లు పేర్కొంది. హిందీ, ఆంగ్ల సహా అసోం, బెంగాలీ, గుజరాతీ, కొంకణి, మలయాళం, మణిపురి, ఒడియా, పం జాబీ, ఉర్దూ, కన్నడ, మరాఠీ, తమిళం, తెలుగు తదితర ప్రాంతీయ భాషల్లోనూ ప్రశ్నాపత్రాలు ఉంటాయని తెలిపింది. తద్వారా దేశంలోని అన్ని ప్రాంతాలవారికీ సమాన అవకాశాలు లభిస్తాయని రైల్వే శాఖ పేర్కొంది. అభ్యర్థులు ఏ భాషలోనైనా సంతకం చేయవచ్చని వెల్లడించింది.

రైల్వే స్టేషన్‌లో మహిళపై లైంగిక దాడి

ముంబై: నవీ ముంబైలో రైలు కోసం వేచిచూస్తున్న మహిళపై లైంగిక దాడి జరిగింది. టర్బె రైల్వే స్టేషన్‌లో లోకల్ రైల్ కోసం ఎదురుచూస్తున్న ఓ మహిళపై నరేష్ కుర్నాశంకర్(43) లైంగిక దాడిచేసినట్టు విధులు నిర్వర్తిస్తున్న రైల్వే ఏఎస్ఐ డీకే శర్మ తెలిపారు. గట్టిగా హత్తుకుని ముద్దుపెట్టుకున్నాడని, ఆమె విడిపించుకోటానికి పెనుగులాడుతూ అరిచిందని, వెంటనే గుర్తించి నరేష్‌ను అదుపులోకి తీసుకున్నట్లు శర్మ తెలిపారు. ఈ ఘటన స్టేషన్‌లో ఉన్న సీసీటీవీలో నిక్షిప్తమైందన్నారు. మహిళ వద్ద వివరణ తీసుకుని, నరేష్‌ను వాసిలోని రైల్వే పోలీసులకు(జీఆర్‌పీ) అప్పగించినట్టు, సెక్షన్ 354(ఎ) కింద కేసు నమోదు చేసుకున్నారని పేర్కొన్నారు.

భారత ప్రొఫెసర్‌కు 6 లక్షల డాలర్లు

హ్యూస్టన్: ముఖ చర్మాన్ని తొలిచే వ్యాధిని నిరోధించేందుకు పరిశోధనలు జరుపుతున్న భారత సంతతి ప్రొఫెసర్ చంద్రమోహన్‌కూ, ఆయన సహచరులు ఇద్దరికీ ఆరు లక్షల డాలర్ల గ్రాంటును యూనివర్సిటీ ప్రకటించింది.ఈ వ్యాధి ముదిరితే మూత్ర పిండాల సమస్యలు తలెత్తుతాయనీ, ఈ వ్యాధి ఎక్కువగా అమెరికా, ఆఫ్రికా, ఆసియాల్లో ఎక్కువ ఉందని చంద్రమోహన్ తెలిపారు.అమెరికాలో స్థిరబడిన ఆఫ్రికన్లలో ఈ వ్యాధి ఎక్కువగా వస్తుంటుందని ఆయన అన్నారు.

వారెవ్వా.. ఎగ్ బాయ్!

ఇది వింత. కోడి, బాతులులాగా మనిషి గుడ్లు పెడుతున్నాడు. ఏంటీ.. మనిషి గుడ్లు పెడుతున్నాడా? అదేంటి? అని బిత్తరపోతున్నారా? మీరు చదివింది అక్షర సత్యం అండి. రెండేళ్లుగా 20 గుడ్లు పెట్టాడు ఓ బాలుడు. అచ్చం కోడి గుడ్డు ఆకారంలో ఉన్న ఇవి.. ఆ బాలుడి మల విసర్జన ప్రాంతం నుంచి బయటకు వస్తున్నాయి. ఇది నిజం అని అక్మల్ కుటుంబ సభ్యులు చెబుతుంటే.. డాక్టర్లు మాత్రం పరీక్షలు చేస్తూ నిగ్గుతేల్చే పనిలో ఉన్నారు. ఇండోనేషియా దేశం గోవ ప్రాంతంలో నివాసం ఉంటాడు అక్మల్. ఇతడి వయస్సు 14 సంవత్సరాలు. 2016 నుంచి ఇప్పటివరకు 20 గుడ్లు పెట్టాడంటూ అతని తండ్రి చెబుతున్నాడు. ఈ విషయంపై డాక్టర్లను సంప్రదించాడు అక్మల్ తండ్రి. ఆస్పత్రికి తీసుకొచ్చిన తర్వాత కూడా రెండు గుడ్లు పెట్టాడని చెబుతున్నారు. ఆస్పత్రి బెడ్‌పై పడుకుని ఉన్న అక్మల్ నుంచి బయటకు వచ్చిన గుడ్డు వీడియోను కూడా చూపిస్తున్నారు. రెండేళ్లుగా 20 గుడ్లు పెట్టాడని గట్టిగా చెబుతున్నారు. ఇప్పటికీ అక్మల్‌ను ఆస్పత్రిలోనే ఉంచి డాక్టర్లు వైద్య పరీక్షలు చేస్తున్నారు. అక్మల్ గుడ్డు పెడుతున్న విషయంలో అంతర్జాతీయ పత్రికల్లో రావటంతో చర్చనీయాంశమైంది. గోవ పట్టణంలోని సైక్ యూసఫ్ ఆస్పత్రి ప్రత్యేక వైద్య సిబ్బందిని నియమించి మరీ అక్మల్ శరీరం మొత్తం స్కానింగ్ చేస్తున్నారు. కోడి లేదా బాతు గుడ్లను మింగితే.. అవి యథావిధిగా బయటకు వచ్చి ఉండొచ్చని చెబుతున్నారు డాక్టర్లు. అక్మల్ కుటుంబ సభ్యులు మాత్రం డాక్టర్ల వాదనను కొట్టిపారేస్తున్నారు. ఎలాంటి గుడ్లు మింగలేదని వాదిస్తున్నారు. కొన్ని పగలకొట్టి చూశాం అని.. లోపల అంతా వైట్‌గా ఉందని చెబుతున్నారు. మొత్తంగా యువకుడు గుడ్ల విషయం మాత్రం బీభత్సం అయిపోయింది. నిజమా, కాదా అనేది మాత్రం తేల్చాల్సింది డాక్టర్లే..



సరిహద్దుపై పాక్ టూర్

ఇస్లామాబాద్: వాస్తవాధీన రేఖ వద్ద పరిస్థితిని వక్రీకరించడం పాకిస్తాన్‌కి మొదటిసారి కాకపోయినా, ఇప్పుడు మరో అంకానికి తెరలేపింది. వాస్తవాధీన రేఖ వద్దకు ఆరు దేశాల దౌత్య వేత్తల పర్యటనను పాక్ ప్రభుత్వం ఏర్పాటు చేసింది.అక్కడ భారత వైపు నుంచి దాడులు పెరిగాయనీ, తమ వారిపై భారత్ సైనికులు అత్యాచారాలకు పాల్పడుతున్నారంటూ పాక్ ప్రభుత్వం ఎదురు దాడి ప్రారంభించింది. యునైటెడ్ కింగ్‌డమ్,ఫ్రాన్స్,చైనా, టర్కీ,ఇండోనేషియాలకు చెందిన దౌత్య వేత్తలను పాక్ ప్రభుత్వం వాస్తవాధీన రేఖ వద్దకు తీసుకుని వెళ్ళింది. ఈ ఆరు దేశాల దౌత్యవేత్తలకూ వాస్తవ పరిస్థితిని వివరించడం కోసమే తీసుకుని వెళ్ళినట్టు పాక్ సైన్యం ప్రతినిధి ఒకరు పేర్కొన్నారు.

భారత్ దౌత్యాధికారికి సమన్లు

పాక్‌లో భారత డిప్యూటీ హై కమిషనర్ జెపీ సింగ్‌ని పాక్ విదేశాంగ మంత్రిత్వ శాఖ పిలిపించి వాస్తవా ధీన రేఖ వద్ద భారత సైనికులు కవ్వింపు కాల్పులకు పాల్పడుతున్నారంటూ ఫిర్యాదు చేసింది.2018 లో ఇంతవరకూ భారత సైనికులు 335 సార్లు కాల్పుల విరమణ ఉల్లంఘనకు పాల్పడ్డారని ఆరోపించింది. గత ఏడాది మొత్తం 1970 సార్లు భారతసైన్యం కాల్పుల విరమణ ఉల్లంఘనకు పాల్పడినట్టు పేర్కొంది.



ఆగ్రా: తాజ్ మహోత్సవ్‌లో కెనడా నృత్యకారిణి నాట్యం

కేవ్స్‌కు కరెంట్

ముంబై: దేశ ఆర్థిక రాజధాని ముంబైకి సమీపంలోని ఎలిఫెంటా దీవులకు ఎట్టకేలకు విద్యుత్ సౌకర్యం లభించింది. ముంబై తీరానికి పది కిలోమీటర్ల దూరంలోని ఘరాపురీ దీవిలో ఉన్న ఎలిఫెంటా గుహలకు స్వాతంత్ర్యం వచ్చిన ఏడు దశాబ్దాల తరువాత ఈ సౌకర్యం వచ్చింది. ప్రపంచ వారసత్వ సంపదగా ఎలిఫెండా కేవ్స్‌కు యునెస్కో గుర్తింపు కూడా ఉంది.

బీజేపీ ఎమ్మెల్యేపై కేసు

అశోక్‌నగర్(ఎంపీ): మధ్యప్రదేశ్‌లో ఎన్నికల కోడ్ ఉల్లంఘించిన బీజేపీ ఎమ్మెల్యేపై పోలీసులు కేసు నమోదు చేశారు. ముంగావ్‌లి అసెంబ్లీ ఉప ఎన్నిక నేడు జరగనున్న నేపథ్యంలో ఈ ఘటన చోటు చేసుకోవటం నియోజకవర్గంలో చర్చనీయాంశంగా మారింది. ఈ సంఘటనపై పోలీసులు తెలిపిన వివరాలు ఈ విధంగా ఉన్నాయి. బీజేపీ ఎమ్మెల్యే శైలేంద్ర జైన్ ఎన్నికల ప్రచారం గడువు ముగిసినా ఆయన తన వాహనంలో ఎన్నికల ప్రచారం చేస్తుండటంతో ఎమ్మెల్యేపై కేసు నమోదు చేశామని పోలీసులు తెలిపారు. గురువారం సాయంత్రం ఐదు గంటలతో ఎన్నికల ప్రచారం గుడువు ముగిసిందన్నారు. కానీ ఎమ్మెల్యే శైలేంద్ర జైన్ తన స్పోర్ట్స్ యుటిలిటీ వెహికల్ (ఎస్‌యూవీ) వాహనంలో తిరుగుతూ ప్రచారం చేస్తున్నారని సమాచారం రావటంతో విచారించేందుకు వెళ్లగా నిజమేనని తేలిందన్నారు. ప్రచారం గడువు ముగిసిన తరువాత ప్రచారం చేయటం ఎన్నికల కోడ్‌కు విరుద్ధమన్నారు. దీంతో ఎమ్మెల్యే జైన్ (55), ఆయన వాహన డ్రైవరు రఖీబ్ ఖాన్ (26) ఇరువురిపై ఇండియన్ పీనల్ కోడ్ (ఐపీసీ) సెక్షన్ 188ప్రకారం కేసు నమోదు చేశామని ముంగావ్‌లి స్టేషన్ ఇన్‌స్పెక్టర్ కుశాల్ సింగ్ బదోరియా విలేఖరులకు వెల్లడించారు. ఎమ్మెల్యే వాహనాన్ని స్వాధీనం చేసుకున్నామన్నారు. అయితే ఈ కేసులో ఎమ్మెల్యేను అరెస్టు చేయలేదన్నారు. ఆయనకు నోటీసులు అందజేశామని ఈ నెల 26న ఎమ్మెల్యే కోర్టుకు హాజరవ్వాలని, ఆ రోజే కోర్టులో చార్జ్‌షీట్ దాఖలు చేస్తామని పోలీసులు తెలిపారు. కాగా నేడు ముంగావ్లీ నియోజకవర్గంతోపాటు శివపురి జిల్లా కొలారస్ అసెంబ్లీ స్థానానికి కూడా ఉప ఎన్నికలు జరగనున్నాయి.



'ధనుష్' మిస్సైల్ సక్సెస్

బాలాసోర్(ఒడిశా): ఒడిశా తీరంలోని నౌకాదళ ఓడ నుంచి 350కిలోమీటర్ల దూరంలో ఉన్న లక్ష్యాన్ని ఛేదించగల అణుసామర్థ్యం కలిగిన ధనుష్ బాలిస్టిక్ క్షిపణిని భారత్ నేడు విజయంతంగా పరీక్షించింది. ఈ క్షిపణి 500 కిలోల పేలుడు సామగ్రిని మోసుకు పోగలదని రక్షణశాఖ అధికారులు తెలిపారు. భూమి, సముద్ర ఆధారిత లక్ష్యాలను ఛేదించే సామర్థ్యం దీనికి ఉంది. రక్షణ దళాల వ్యూహాత్మక ఫోర్సు కమాండ్ దీనిని అభివృద్ధి చేపట్టింది. క్షిపణి ప్రయోగం దాని పనితీరు ఒడిశా తీరంలో డిఆర్ డివో టెలిమెట్రీ, రాడార్ సౌకర్యాల నుంచి అధికారులు పర్యవేక్షించారు. ఇంటిగ్రేటెడ్ గైడెడ్ మిస్సైల్ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం కింద డిఫెన్స్ రిసెర్చ్ అండ్ డెవలప్మెంట్ ఆర్గనైజేషన్ (డిఆర్ డివో) అభివృద్ధి చేసిన ఐదు క్షిపణులలో ఇది ఒకటి. గత పరీక్ష ఏప్రిల్ 9, 2015న విజయవంతంగా నిర్వహించారు.

శరద్ పవార్ కుల రాజకీయాలు: శివసేన

ముంబాయిః మాజీ రక్షణ మంత్రి, ఎన్సీపీ అధ్యక్షుడు శరద్ పవార్ కులపరమైన రిజర్వేషన్ల గురించి ఇటీవల చేసిన వ్యాఖ్యలపై శివసేన అధికార పత్రిక సావ్నా తీవ్రంగా విమర్శించింది.పవార్ మహారాష్ట్రలో దశాబ్దాలుగా కుల రాజకీయాలను ప్రోత్సహిస్తున్నారనీ, ఇప్పుడు కులపరమైన రిజర్వేషన్లకు మద్దతు పలుకుతున్నారని ఆ పత్రిక ఆరోపించింది. రిజర్వేషన్లు కులాలను బట్టి కాకుండా,ఆర్థికపరమైన వెనకబాటును బట్టి నిర్ధారించాలని ఆ పత్రిక సూచించింది.పవార్ రాష్ట్రస్థాయిలోనూ, జాతీయ స్థాయిలోనూ ప్రజలందరి గౌరవం పొందిన నాయకుడే అయినా, కులపరమైన రిజర్వేషన్ల విషయంలో సంకుచితంగా వ్యవహరిస్తున్నారని ఆ పత్రిక విమర్శించింది.

పవార్ కులపరమైన రిజర్వేషన్లను సమర్థించడాన్ని మహారాష్ట్ర నవనిర్మాణ సేన (ఎంఎన్ఎస్)కూడా తీవ్రంగా విమర్శించింది.కులపరమైన రిజర్వేషన్లకు తమ పార్టీ వ్యతిరేకమని ఎంఎన్ఎస్ అధ్యక్షుడు రాజ్ థాకరే పూణేలో విలేఖరులతో మాట్లాడుతూ అన్నారు. కులపరమైన రిజర్వేషన్ల కోసం జరిగే ర్యాలీలకు పవార్ మద్దతు ఇవ్వడం ఆయన కులతత్వానికి నిదర్శనమని థాకరే అన్నారు.



వరంగల్: భద్రకాళి అమ్మవారి చెంత పతీ సమేతంగా వరంగల్ అర్బన్ కలెక్టర్ ఆమ్రపాలి

క్రీడాప్రభ

అంతిమ సమరం

నేటి టీ 20 లకు కోహ్లీ, కౌర్‌సేనలు సిద్ధం



కోహ్లీ సేనకు విషమ పరీక్ష

కేప్‌టౌన్: దక్షిణాఫ్రికా పర్యటన కోహ్లీ సేనకు రోలర్ కోస్టర్‌గా మారింది. టెస్టుల్లో 2-1 తేడాతో అపజయం, వన్డేల్లో 5-1 తేడాతో విజయంతో ముందుకు సాగుతున్న భారత జట్టు మూడు టీ20 మ్యాచ్‌ల సిరీస్‌లో ఒకటి గెలిచి మరోది ఓడి 1-1సమంగా ఉంది. నేడు జరుగనున్న చివరి టీ20లో సిరీస్ ఎవరిదో తేలనుంది. జొహన్నెస్ బర్గ్‌లో జరిగిన తొలి టీ20లో కోహ్లీ సేన 28 పరుగుల ఆధిక్యంతో గెలుపొందింది. సెంచూరియాన్‌లో జరిగిన రెండో టీ20లో పుంజుకున్న దక్షిణాఫ్రికా జట్టు 6 వికెట్ల తేడాతో విజయం సాధించింది. కేప్‌టౌన్‌లోని న్యూలాండ్స్ మైదానంలో భారత్ ఇప్పటివరకు టీ20 మ్యాచ్ ఆడలేదు.

దక్షిణాఫ్రికాకు ఇక్కడ పరవాలేదనిపించే రికార్డే ఉంది. సఫారీలు న్యూలాండ్స్ మైదానం లో మొత్తం 8 టీ20 మ్యాచ్‌లాడగా 5 మ్యాచ్‌ల్లో ఓడిపోయారు. గెలిచిన మూడింట్లో రెండు విజయాలు 2007 ప్రపంచ కప్‌లో సాధించినవే. మరో విజయం 2016లో ఇంగ్లండ్ పర్యటించిన సందర్భంగా ఆడిన టీ20 మ్యాచ్‌లో సాధించింది. రెండో టీ20లో ప్రకృతి సహకరించ లేదన్న కోహ్లీ ఇటీవల చేసిన వ్యాఖ్యలు సగటు అభిమానికి కొంచెం మింగుడుపడక పోవచ్చు. ప్రకృతి రెండు జట్లపై ప్రభావం చూపింది. బాగా ఆడిన వారే గెలిచారు. కోహ్లీ సేన కూడా బాగా ఆడి రెండు సిరీస్‌లు గెలిచి తిరుగు ప్రయాణం అవుతుందని ఆశిద్దాం.

పిచ్ ఎలా ఉంటుదో..

వన్డే సిరీస్‌లో భాగంగా ఇక్కడ ఆడిన మ్యాచ్‌లో బంతి నెమ్మదిగా కదిలింది. గతంలో ఇక్కడ ఆడిన టీ20ల్లో నమోదైన అత్యధిక స్కోరు 188, అత్యల్ప స్కోరు 101. బౌలింగ్, బ్యాటింగ్ ఆటగాళ్ల సామర్థ్యమేరకే ఉంటుందని అంచనా. భారత స్పిన్నర్లలో కుల్దీప్ యాదవ్‌తో పోలిస్తే చాహల్ బౌలింగ్ నిలకడగా ఉంటుందని చెపవచ్చు. ఆ కారణంతోనే రెండు టీ20ల్లో చాహల్‌కు చోటు దొరికింది. రెండో టీ20తో చాహల్‌లో ఆత్మవిశ్వాసం తగ్గిందని చెప్పవచ్చు. కోహ్లీ మళ్లీ చాహల్‌కు లేక యాదవ్ అవకాశమిస్తాడా వీరిద్దరినీ కాదని పేసర్లతోనే దాడిని కొనసాగిస్తాడా అన్నది వేచిచూడాల్సిందే.



బుమ్రా బరిలోకి..?

రెండో టీ20లో భారత జట్టులో బుమ్రాలేని లోటు స్పష్టంగా కన్పించింది. పొత్తి కడుపు నొప్పితో బుమ్రా బాధపడుతుండటంతో జట్టులో మార్పు అనివార్యమైంది. సిరీస్ నిర్ణయాత్మక మ్యాచైన నేటి టీ20కి బుమ్రాను తీసుకునే అవకాశం ముంది. బుమ్రా ఫిట్‌నెస్‌పై ఇంకా స్పష్టత రాలేదు. ఈ విషయం మ్యాచ్ జరిగేంతవరకు తెలిసే అవకాశంలేదు. మరో రెండు వారాల్లో శ్రీలంకలో జరిగే ముక్కోణపు సిరీస్ ప్రారంభమవనున్న నేపథ్యంలో బుమ్రాను ఆడించి రిస్క్ తీసుకుంటారా అన్నది ప్రశ్నార్థకంగా మారింది. రెండు టీ 20ల్లో ఉనాద్కత్ 7.4 ఓవర్లలో 75 పరుగులిచ్చి 3 వికెట్లు తీశాడు. అయితే రెండో టీ20లో పరుగులెక్కువగా ఇచ్చి 2 వికెట్లు తీశాడు. చాహల్ రెండు మ్యాచుల్లో 8 ఓవర్లు వేసి 103 పరుగులిచ్చి ఒక వికెట్ తీశాడు. తొలి టీ20లో భువీ నాలుగు ఓవర్లు వేసి 24 పరుగులిచ్చి 5 వికెట్లు తీశాడు. దీన్ని బట్టి ఫేసర్లు రాణిస్తేనే మూడో టీ20 భారత్ గెలుచుకుంటుందని.. ఒకవేళ స్పిన్నర్లు రాణిస్తే అదనపు అవకాశంగా మారుతుందని పరిశీలకుల అంచనా. క్లాసెన్, డుమిని, బెహ్రాదీన్, మిల్లర్‌లను నిలువరించాలంటే పేసర్లే ఉత్తమమని వారు భావిస్తున్నారు. బుమ్రా ఆడితే ఉనాద్కత్‌కు విశ్రాంతినిచ్చే అవకాశ ముంది.

డుమిని సారథ్యం లోని సఫారీల జట్టు టీ20ల్లో సరిగ్గానే రాణిస్తున్నారు. తొలి మ్యాచ్‌లో 204 పరుగుల లక్ష్య ఛేదనలో దాదాపు గెలిచినంత పనిచేశారు. సెంచూరియాన్‌లో జరిగిన రెండో టీ20లో పూర్తి ఆధిక్యాన్ని ప్రదర్శించారు. ఈ సారీ కూడా సఫారీలు భారత్‌కు అవకాశమివ్వకపోవచ్చని పరిశీలకులంటున్నారు. రెండో టీ20 సఫారీ

సఫారీలు పట్టు బిగించారు

ఆటగాళ్లలో ఉత్సాహం, ఆత్మవిశ్వాసం నింపింది. వన్డే సిరీస్ నుంచి సఫారీలు పన్నిన వ్యూహాలు టీ20 సిరీస్‌లో మంచి ఫలితానిస్తున్నాయని డుమిని అన్న విషయం తెలిసిందే. వ్యూహ రచన ఎంత ముఖ్యమో దాన్ని అమలు చేయటం అంతే ముఖ్యమని సఫారీల గెలుపుతో నిరూపితమైందని చెప్పవచ్చు. భారత బ్యాట్స్‌మన్లను నిలువరించడానికి ఒక వ్యూహం, బౌలర్లను ఎదుర్కోవడానికి ఒక వ్యూహం అనుసరించారు. కాగా డుమిని తన జట్టులో ఎలాంటి మార్పులు చేయటంలేదని ప్రకటించాడు.

రాత్రి 9.30 గం. నుంచి సోనీ టెన్ 1,3 ఛానెళ్లలో ప్రత్యక్ష ప్రసారం



గెలిస్తే సిరీస్... ఓడితే డ్రా

టీ20 సిరీస్‌లు కీలక దశకు చేరుకున్నాయి. నేడు జరుగనున్న సిరీస్ నిర్ణాయక రెండు టీ20లు కోహ్లీ సేనకు, అటు మహిళా జట్టు కెప్టెన్ కౌర్ సేనకు పరీక్షగా నిలిచాయి. రెండు జట్లు గెలిస్తే సిరీస్‌లు భారత్ కైవసం అవుతాయి. కౌర్ సేన ఓడితే సిరీస్ డ్రా అవుతుంది. కోహ్లీ సేన ఓడితే 1-2 తేడాతో సిరీస్‌ను సఫారీలకు కోల్పోతుంది. ఈ నేపథ్యంలో నేటి మ్యాచ్ కోహ్లీకి విషమ పరీక్షగా మారింది. బలహీనతలను అధిగమించి కోహ్లీ సేన ప్రతిభ చూపుతుందని ఆశిద్దాం

కేప్‌టౌన్: భారత మహిళా జట్టు చివరి టీ20కి సమాయత్తమైంది. ఐదు మ్యాచ్‌ల సిరీస్‌లో కౌర్ సేన 2-1 ఆధిక్యంతో ఉంది. సిరీస్ గెలుపుకు ఈ మ్యాచ్ గెలవడం తప్పనిసరి.

ఇప్పటికే వన్డే సిరీస్‌ను 2-1 తేడాతో గెలిచిన భారత జట్టు పొట్టి ఫార్మాట్ సిరీస్‌ను గెలుచుకొని దక్షిణాఫ్రికా పర్యటనలో రెండు సిరీస్‌లు గెలిచిన తొలి భారత మహిళా జట్టుగా రికార్డుకు చేరువలో ఉంది. నాల్గవ టీ20 వర్షార్పణం కావడంతో ఐదోది చివరిదైనా నేటి టీ20 ఇరుజట్లకు కీలకంగా మారింది. భారత్ గెలిస్తే సిరీస్ గెలుస్తుంది. ఓడితే సిరీస్ డ్రా అవుతుంది. తొలి రెండు టీ20ల్లో భారత్ ఆధిక్యాన్ని ప్రదర్శించి గెలుపొందింది. మూడో మ్యాచ్‌లో సఫారీలకు మ్యాచ్ కోల్పోయింది. నేటి మ్యాచ్‌లో ప్రత్యర్థులకు ఎలాంటి అవకాశమివ్వకుండా గెలవాలని కెప్టెన్ హర్మన్ ప్రీత్ కౌర్ బావిస్తోంది.

పటిష్టంగా భారత బ్యాటింగ్

భారత బ్యాటింగ్ ముఖ్యం గా టాప్ ఆర్డర్‌పై ఆధార పడింది. మిథాలి, మంధాన, కౌర్‌లు రాణిస్తే జట్టు గెలవడం ఖాయం.

అదనంగా మిడిలార్డర్లో వేద, రోడ్రిగ్స్, శిఖాలు రాణిస్తే మరింత మంచింది. సీనియర్ క్రీడాకారిణి వన్డే కెప్టెన్ మిథాలి రాజ్ ఓపెనర్‌గా తొలి రెండు టీ20ల్లో వరుసగా 54,76 పరుగులు చేసింది. మూడో మ్యాచ్‌లో ఎవరూ వూహించని రీతిలో డౌకౌట్ అయింది. ఆమె ఓపెనింగ్ భాగస్వామి మంధాన మూడు మ్యాచుల్లో 28,57,37 పరుగులు చేసింది. కౌర్ మూడో మ్యచ్‌లో రాణించగా మిడిలార్డర్ విఫలమైంది. ఫలితం మ్యాచ్‌ను కోల్పోయింది. వేద 37, 23 పరుగులతో నాటౌట్‌గా నిలిచి జట్టుకు తోడ్పాటు నిచ్చింది.బౌలింగ్ విషయానికి వస్తే.. స్పిన్నర్ అంజు పాటిల్ తొలి మూడు మ్యాచుల్లో అత్యధిక వికెట్లు తీసిన బౌలర్‌గా నిలిచింది. వర్షంతో రద్దైన నాల్గో మ్యాచ్‌లో అంజు పేలవమైన ప్రదర్శన నిచ్చింది. 4ఓవర్లలో 44 పరుగులు ఇచ్చింది.

మరో స్పిన్నర్ పూనం యాదవ్, పేసర్ పూజా వస్త్రాకర్ రాణిస్తున్నారు. పేసర్ శిఖా పాండే ప్రత్యర్థులు పరుగులు తీయని విధంగా బౌలింగ్ వేయడంలో మెరుగు పడాల్సి ఉంది.

సా. 4.30గం. నుంచి సోనీ టెన్ 1,3 ఛానెళ్లలో ప్రత్యక్ష ప్రసారం

గెలిచి తీరాలన్న పట్టులో సఫారీలు

దక్షిణాఫ్రికా జట్టు వ్యాన్ నెయ్‌కెర్క్ నాయకత్వంలో మూడో మ్యాచ్ గెలిచి మరో విజయంకోసం ఉరకలేస్తోంది. ఆ మ్యాచ్‌లో సఫారీ జట్టులో బ్యాటింగ్, బౌలింగ్ ఫరంగా రాణించింది. బౌలింగ్‌లో షబ్నం ఇస్మాయిల్ అద్భుతంగా రాణించి తన టీ20 కెరియర్‌లో ఐదు వికెట్లు తీసింది.

ఆమె ప్రతిభ కారణంగా సిరీస్‌పై సఫారీల జట్టు ఆశలు సజీవంగా ఉన్నాయి. షబ్నంకు తోడుగా డేనియల్స్, క్లాస్‌లు కూడా రాణిస్తున్నారు. బ్యాటింగ్ కెప్టెన్ నెయ్‌కెర్క్, లీ, ల్యూస్ డు ప్రీజ్, ట్రియాన్‌లపై ఆధారపడివుంది. వీరిని భారత బౌలర్లు నియంత్రిస్తే సిరీస్ గెలపు ఖాయమని

ఏటీపీ టూర్ నుంచి బోపన్న, దివిజ్‌లు ఔట్

న్యూఢిల్లీ: ఏటీపీ వరల్డ్ టూర్‌లో భాగంగా జరిగిన ఆయా పోటీల్లో రోహన్ బోపన్న, దివిజ్ శరణ్‌లు ఓటమి పాలై టోర్నీ నుంచి నిష్క్రమించారు. శుక్రవారం ఫ్రాన్స్‌లోని మార్సెల్లీలో జరిగిన డబుల్స్ మ్యాచ్ ఓపెన్ 13 ప్రోవెన్స్ మార్సెల్లీ సెమీఫైనల్లో రెండో సీడెడ్ బోపన్న, ఎడ్వర్డ్ రోజర్ వాస్సెలిన్ జోడీ, ఫోర్త్ సీడెడ్ ద్వయం మార్కస్ డేనియల్, డొమ్నిక్ ఇంగ్లాట్ చేతిలి 1-6, 4-6 తేడాతో ఓడిపోయారు. ఈ ఈవెంట్ ప్రైజ్ మనీ 7,18,810 యూరోలు. ఏటీపీ టెన్నిస్‌లో భాగంగా అమెరికాలోని డెల్‌రే బీచ్ ఓపెన్ ఈవెంట్లో దివిజ్ శరణ్, స్కాట్ లిప్స్కి జోడీ మూడో సీడెడ్ ఆటగాళ్లు బెన్ మెక్‌లాఛ్లాన్, హుగో నైస్ చేతిలో 6-3, 3-6, 5-10 తేడాతో ఓటమి పాలయ్యారు. ఈ ఈవెంట్ ప్రైజ్ మనీ 6,22,675 డాలర్లు. ఈ ఈవెంట్ సింగిల్స్‌లో లియాండర్ పేస్, దివిజ్ శరణ్‌లు ఓపెనింగ్ రౌండ్లలోనే ఓటమి చెందారు.



ఒలింపిక్స్ హాకీ ఫైనల్లో రష్యా, జర్మనీ

గ్యాంగ్న్యూంజ్: శీతాకాల ఒలింపిక్స్ క్రీడల్లో శుక్రవారం జరిగిన ఐస్ హాకీ సెమీఫైనల్ మ్యాచులో జర్మనీ, కెనడాను ఖంగుతినిపించి ఫైనల్లోకి దూసుకెళ్లింది. రెండు సార్లు డిఫెండింగ్ ఛాంపియన్‌గా నిలిచిన కెనడా 3-4 తేడాతో జర్మనీకి తలవంచింది. ఫైనల్లో జర్మనీ, రష్యాతో ఆదివారం ఢీకొన నుంది. రష్యా హాకీలో 1992 నుంచి స్వర్ణంను గెలుపొందలేదు. ఈ సారీ ఎలాగైనా స్వర్ణ పతకంను గెలవాలన్న పట్టుమీద ఉంది. సెమీఫైనల్లో చెక్ రిపబ్లిక్‌ను 3-0తో ఓడించింది. జర్మనీ క్రీడాకారులు తాము ఫైనల్లోకి ప్రవేశించామన్నదానిని నమ్మలేకపోతున్నారు. ఇది ఒక కలలా ఉందని జర్మనీ క్రీడాకారిణి డాన్నిఅస్ డెన్ బ్రికెన్ అంది. ఆదివారం జరిగే ఫైనల్లో ఆడి మా స్వప్నాన్ని నిజం చేసుకుంటాం అని డాన్నిఅస్ తెలిపింది. ఈ అవకాశాన్ని ఎట్టి పరిస్థితుల్లోను కోల్పోకుండా స్వర్ణాన్ని సాధిస్తాము అని డాన్నిఅస్ చెప్పింది.





మహిళా హాకీ జట్టు కెప్టెన్‌గా రాణి రాంపాల్



న్యూఢిల్లీ: ప్రత్యర్థులను తేలికగా తప్పించుకుంటూ వారి గోల్ పోస్ట్‌లపై దాడిచేస్తూ గోల్స్ చేయటంలో దిట్టగా పేరుగాంచిన మహిళా హాకీ క్రీడాకారిణి రాణి రాంపాల్ కొరియాలో పర్యటించనున్న భారత హాకీ జట్టుకు కెప్టెన్‌గా బాధ్యత చేపట్టనుంది. 20 మంది క్రీడాకారిణులతో కూడిన భారత హాకీ జట్టును సెలక్టర్లు ప్రకటించారు. ఇటీవల గాయాలతో జట్టుకు దూరమైన ఫార్వార్డ్ క్రీడాకారిణి పూనం రాణి కూడా జట్టులోకి రానుంది. మార్చి 3 నుంచి 12 వరకు జరుగనున్న ఈ సిరీస్ మ్యాచులన్నీ జిన్‌చున్ జాతీయ అథ్లెటిక్ సెంటర్‌లో జరుగనున్నాయి. జట్టుకు సునీతా లక్రా వైస్ కెప్టెన్‌గా వ్యవహరించనుంది. గోల్ కీపర్ సవితాకు విశ్రాంతినిచ్చారు. కొత్తగా జట్టులో స్థానం పొందిన ఎ. రజని, లేదా స్వాతిలకు గోల్ కీపర్‌గా అవకాశం దొరకనుంది. డిఫెన్స్ క్రీడాకారిణుల్లో మోకాలు శస్త్ర చికిత్సతో గత ఏడాది నుంచి ఆటకు దూరమై మళ్లీ జట్టులోకి వచ్చిన దీపికాతోపాటు తౌడం సుమన్ దేవి, దీప్ గ్రేస్ ఎక్కా, సుశీలా చాను పుఖ్రాంబం, గుర్జిత్ కౌర్‌లున్నారు. మిడ్ ఫీల్డ్‌లో మోనికా, నమితా టప్పు, నిక్కి ప్రదాన్, నేహా గోయల్, ఉదిత, లిమ మింజ్ మిడ్ ఫీల్డ్‌లో ఆడనుండగా, స్ట్రైకర్లలో రాణి, వందన కటారియా, లాల్‌రెమిసియామి, నవజోత్ కౌర్, నవనీత్ కౌర్, ప్రనంలు ఉన్నారు. గత ఏడాది నవంబర్‌లో ఆసియా కప్‌లో విజేతగా నిలిచిన భారత్ అనంతరం ఆడుతున్న తొలి ఈవెంట్ ఇది. ఈ టూర్ త్వరలో ప్రారంభం కానున్న కామన్వెల్త్ క్రీడల్లో స్వర్ణ పతకం సాధించడానికి ప్రాక్టీస్‌గా ఉపయోగపడుతుందని కోచ్ హరేంద్ర సింగ్ అన్నాడు.

జట్టు: గోల్ కీపర్లు

ఎటమరపు రజని, స్వాతి, డిఫెండర్లు: దీపిక సునితా లక్రా (వైస్ కెప్టెన్) దీప్ గ్రేస్ ఎక్కా, సుమన్ దేవి తౌడమ్, గుర్జిత్ కౌర్, సుశీలా చాను పుఖ్రాంబం, మిడ్ ఫీల్డర్స్: మోనికా నమితా టప్పు, నిక్కి ప్రదాన్, నేహ గోయల్, లిలిమా మింజ్, ఉదిత, ఫార్వార్డ్ ఆటగాళ్లు: రాణి రాంపాల్(కెప్టెన్), వందన కటారియా, లాల్‌రెమ్‌సియామి, నవజోత్ కౌర్, నవనీత్ కౌర్, పూనం రాణి

స్ట్రాండ్జా బాక్సింగ్ టోర్నీలో సెమీస్‌కు వికాస్, గౌరవ్



సోఫియా(బల్గేరియా): మాజీ ఆసియన్ గేమ్స్ స్వర్ణ పతక విజేత వికాస్ కిషన్, గౌరవ్ సోలంకీలు స్ట్రాండ్జా మెమోరియల్ బాక్సింగ్ పోటీల్లో సెమీఫైనల్‌కు చేరారు. వికాస్ 75 కేజీల విభాగంలో కజకిస్తాన్‌కు చెందిన ట్యూర్సిన్‌బే కుల్యాక్‌మెట్‌పై విజయం సాధించాడు. వికాస్ తన చేతిగాయం నుంచి కోలుకున్న అనంతరం బరిలోకి దిగి సాధించిన తొలి విజయమిది. గౌరవ్ కిర్గిస్తాన్‌కు చెందిన అజత్ ఉసెనాలీవ్‌ను మట్టి కరిపించాడు. ఈ టోర్నీలో గురువారం నాడు జరిగిన క్వార్టర్ ఫైనల్స్‌లో భారత మహిళలు సెమీస్ చేరుకున్న విషయం తెలిసిందే. వికాస్, గౌరవ్‌ల గెలుపుతో ఈ టోర్నీ పురుషుల విభాగంలో సెమీస్‌కు చేరిన వారి సంఖ్య నాలుగుకు చేరింది. 49 కేజీల విభాగంలో అమిత్ ప్యాన్గల్, 56 కేజీల విభాగంలో మహ్మద్ హుస్‌ముద్దీన్‌లు సెమీస్‌కు చేరారు. మొత్తంగా చూస్తే.. ఈ టోర్నీలో భారత్‌కు 9 పతకాలు ఖాయం చేసుకుంది. వీటిలో ఐదు మహిళా బాక్సర్లు సాధించనుండటం విశేషం. వీరిలో మేరీకోం(48కేజీ) సరితా దేవి(60కేజీ) సీమా పూనియా(81కేజీ) స్వీటీ బూరా(75కేజీ) మీనా కుమారి దేవి(54కేజీ) భాగ్యబతి కచారి(81కేజీ) ఉన్నారు.



సమయం చాలలేదు

● లోదా సిఫార్సుల అమలుపై బీసీసీఐకు గంగూలీ లేఖ



న్యూఢిల్లీ: క్రికెట్‌లో అవినీతిని రూపుమాపి దేశంలో ఈ క్రీడను మరింత అభివృద్ధి చేసేందుకు సుప్రీంకోర్టు నియమించిన జస్టిస్ లోదా కమిటీ సిఫారసులను రాష్ట్రాల్లో అమలు చేయాలంటే.. కొన్ని నిర్మాణాత్మక ప్రతిబంధకాలు ఉన్నాయని తెలుపుతూ.. బెంగాల్ క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడు సౌరవ్ గంగూలీ, సౌరాష్ట్ర క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడు మధుకర్ వోరాలు బీసీసీఐకు శుక్రవారం లేఖలు రాశారు. లోదా కమిటీ సిఫారసుల అమలుకు ఆయా రాష్ట్ర యూనిట్లు తమ క్రీడా రాజ్యాంగాన్ని మార్చుకోవడంపై మీ అభిప్రాయాలను తెలపాలని బీసీసీఐ కార్యదర్శి అమితాబ్ చౌదరీ ఇటీవల అన్ని రాష్ట్ర క్రికెట్ అసోసియేషన్లకు మెయిల్స్ ద్వారా ఆదేశాలను పంపాడు. 13 యూనిట్లు ఇప్పటికే ఈ కొత్త నియామావళికి కట్టుబడి అఫడవిట్లు సమర్పించాయని చౌదరీ తన సందేశంలో పేర్కొన్నాడు. ఈ నేపథ్యంలో గంగూలీ ఒక లేఖ ప్రతిని మీడియాకు విడుదల చేశాడు. లోదా సిఫార్సుల అమలుకోసం బీసీసీఐ ఇచ్చిన ఆదేశాలపై బెంగాల్ క్రికెట్ అసోసియేషన్ కొన్ని నెలల క్రితం ప్రత్యేక సాధారణ సమావేశం(ఎస్‌జీఎం) జరిపింది. సభ్యులందరూ బీసీసీఐ నిర్ణయాన్ని సమర్థించారని గంగూలీ తెలుపుతూ.. దీన్ని అమలు చేయటంలో ఎదురయ్యే ఇబ్బందులకు సంబంధించి అఫడవిట్‌ను కోర్టుకు సమర్పించడం జరిగిందన్నారు. 'మరో దఫా ఎస్‌జీఎం భేటీ అయి మీరు లేవనెత్తిన అంశాలపై చర్చిస్తుంది. మీరు పంపిన మెయిల్ గత వారం అందింది. అందులో పేర్కొన్న కొత్త అంశాలపై ఎస్‌జీఎం సభ్యులకు సంప్రదించడానికి సమయం దొరకలేదని ' గంగూలీ తన లేఖలో పేర్కొన్నాడు. మరోవైపు సౌరాష్ట్ర క్రికెట్ అసోసియేషన్ ప్రెసిడెంట్ వోరా తన లేఖలో భిన్నంగా స్పందించారు. సుప్రీంకోర్టు లోదా సిఫార్సుల అమలుపై ఆయా అసోసియేషన్లు సమర్పించిన పత్రాలకు సంబంధించి కౌన్సిల్స్ వాదనలను వింటోంది. ఈ పరిస్థితిలో సిఫార్సుల సవరణలపై నిర్ణయం సుప్రీం కోర్టు పరిధిలో ఉందని.. అక్కడే చర్చలు పూర్తి కాలేదు.. కొత్తగా వీటిపై అభిప్రాయాలు తెలపాలని మీరు సందేశాలు పంపి.. ఏమి సాధించాలనుకుంటున్నారు అని ప్రశ్నించారు. నియమాలు, నిబంధనలు రూపొందకముందే సవరణలపై మాట్లాడటం తగదు అని పరోక్షంగా వోరా తన లేఖలో పేర్కొన్నారు.

స్విస్ ఓపెన్‌లో గురుసాయిదత్ ఓటమి

● ఆస్ట్రియా ఓపెన్‌లో కశ్యప్, శుభాంకర్‌లు క్వార్టర్స్ ఫైనల్స్‌కు

బాసెల్(స్విట్జర్లాండ్): స్విస్ ఓపెన్ సూపర్ 300 టోర్నీలో గురుసాయ్ దత్ టోర్నీనుంచి నిష్క్రమించాడు. శుక్రావారం జరిగిన సింగిల్స్ క్వార్టర్ ఫైనల్ మ్యాచ్‌లో దత్, థాయ్‌లాండ్‌కు చెందిన కంటాఫాన్ వాంగ్‌చరోయెన్ చేతిలో 8-21, 15-21, వరస సెట్లలో ఓడిపోయాడు. తొలి సెట్లో 0-3తో వెనకబడ్డ దత్ అనంతరం పుంజుకొని 4-3 లీడ్ సాధించాడు. అనంతరం థాయ్ షట్లర్ వేగంపెంచి స్కోరును 10-4తో దూసుకుపోయి గెలుచుకున్నాడు. రెండో సెట్లో దత్ తొలి సెట్లో లాగే 3-10తో వెనకబడి అనంతరం 14-16 కు చేరుకున్నాడు. దత్ మరొక పాయింట్‌ను పొందిన అనంతరం, ప్రత్యర్థి దత్‌కు అవకాశవ్వకుండా గేమ్‌ను సొంతం చేసుకున్నాడు. గురువారం పురుషుల డబుల్స్‌లో అర్జున్, రామచంద్రన్ శ్లోక్ జోడీ జర్మనీ జోడీ జోన్స్ రాల్ఫీ జాన్సెన్, జోష్ జుర్వాన్నెలపై 21-13, 21-17 తేడాతో గెలిచి క్వార్టర్ ఫైనల్స్‌కు చేరారు.

ఆస్ట్రియా ఓపెన్‌లో..

కామన్వెల్త్ గేమ్స్ ఛాంపియన్ పారుపల్లి కశ్యప్, శుభాంకర్ దేవ్‌లు పురుషుల సింగిల్స్‌లో క్వార్టర్స్ ఫైనల్స్‌కు చేరారు. కశ్యప్, మలేసియాకు చెందిన జియావెయ్‌తాన్‌ను 21-15, 22-20 తేడాతో విజయం సాధించాడు. శుభాంకర్, మెక్సికోకు చెందిన జాబ్ కాస్టిల్లోపై 21-6, 22-20 తేడాతో విజయం సాధించాడు. కశ్యప్ క్వార్టర్ ఫైనల్లో డెన్మార్కుకు చెందిన ఏడో సీడెడ్ ఆటగాడు విక్టర్ స్వెండ్‌సెన్‌తో పోటీ పడనుండగా, శుభాంకర్ మలేసియాకు చెందిన జున్ హావో లియాంగ్‌తో తలపడనున్నాడు.



Printed & Published by **MOOTHA GOUTAM** on behalf of Andhra Prabha Publications Ltd., and printed at Andhra Prabha Publications Ltd., 13-6-445/a/b1, Konejeti Enclave, Mehdhipatnam, Hyderabad-500028. Published from Andhra Prabha Publications Ltd., 8-2-293/82/A/75, Plot No.75, Road No.9, Jubilee Hills, Hyderabad-500033. Phones: 23559940/41/42/45, Fax No.23558812. Editor: Y S R Sarma, Responsible for News selection under PRB ACT. RNI Regd.No.32178/1977.

lifepage2012@gmail.com

I ఆంధ్రప్రభ

లైఫ్

శనివారం
24 ఫిబ్రవరి 2018



♦ ఇంటి నుండే టీనేజర్లలో పెరుగుతున్న మందు అలవాటు
♦ ఇంట్లో అందినా..అక్కడితో ఆగరంటున్న అధ్యయనాలు
♦ పిల్లల్లో పెరుగుతున్న వ్యసనం... నివ్వెర పరుస్తున్న నిజాలు

ఆల్కహాల్!

ఒరే బాబూ...కొంచెం తాగు!

టీనేజి కుర్రాళ్లు తాగి డ్రైవింగ్ చేయటం, దాంతో యాక్సిడెంట్లు జరగటం...ఈ మధ్యకాలంలో చాలా ఎక్కువగా చూస్తున్నాం. ఇలా జరిగినప్పుడు వెంటనే...ఏ వయసు వరకు మద్యం అమ్మవచ్చు...ఏ టైమ్ వరకు అమ్మవచ్చు...నిబంధనలను ఏ బార్‌లు, పబ్ లు అధిగమిస్తున్నాయి...లాంటి విషయాలన్నీ తెరమీదకు వస్తాయి.. ఆ తరువాత మళ్లీ ఆ విషయానికి ఎవరూ పెద్దగా ప్రాధాన్యత ఇచ్చినట్టుగా కనిపించదు. పిల్లలకు మద్యం ఎలా అందుబాటులోకి వస్తున్నది...అనే కోణంలో ఆలోచించినప్పుడు...ఇల్లు అనే అంశాన్ని ఎవరూ ఎక్కువగా పట్టించుకోరు. కానీ టీనేజి, లేదా ఆ వయుసు దాటిన పిల్లలను మద్యం వైపుకి ప్రోత్సహిస్తున్న అంశాల్లో ఇల్లు కూడా ఒకటని మర్చిపోకూడదు. చాలామంది పిల్లలు ఇంటినుండే ఈ అలవాటుని నేర్చుకుంటున్నారు. నాగరికత మరింతగా పెరిగిపోయిన నగర వాతావరణంలో...టీనేజి పిల్లల మద్యం అలవాటుని చూసిచూడనట్టుగా వదిలేసే తల్లిదండ్రులూ ఉంటున్నారు. పిల్లల మద్యం అలవాటుపై ఇంటి ప్రభావాన్ని గురించి ఆలోచించి తీరాలి....లేకపోతే...మూలం మరిచి...పైపై పరిష్కారాలు వెతకడమే అవుతుంది-

తల్లిదండ్రులకు తప్పుగా అనిపించనిది ఎప్పటికీ పిల్లలకు కూడా తప్పుగా కనిపించదు. ఇంట్లో తల్లిదండ్రులకు ఆల్కహాల్ తాగే అలవాటు ఉన్నపుడు పిల్లలు...తమకు అది తాగే వయసు వచ్చిందా లేదా...అనే విషయాన్ని ఆలోచించరు. పైగా అందులో ఉన్న ఆనందాన్ని తామూ ఎంత త్వరగా పొందుతామా అనే చూస్తారు. ఆల్కహాల్ అనేది ఇంటి సంస్కృతిలో భాగమైనప్పుడు...దానిని నాగరికతగా భావిస్తున్నపుడు దాని పట్ల తల్లిదండ్రులు పెద్దగా వ్యతిరేకతని చూపరు. కొంతమంది తల్లిదండ్రులు ఇంట్లోనే పిల్లలకు ఆల్కహాల్ అందుబాటులో ఉంటే...బయట తాగటం ఉండదని, లిమిట్‌గా తాగుతారని భావిస్తున్నారు అయితే అది నిజం కాదని అధ్యయనాలు చెబుతున్నాయి.

ఇంటిమందుతో... ఆగటం లేదు

ఆస్ట్రేలియాలోని న్యూసౌత్ వేల్స్ యూనివర్శిటీ నిర్వహించిన అధ్యయనంలో ..ఇంట్లో ఆల్కహాల్ అందుబాటులో ఉన్న పిల్లలు ఆల్కహాల్ విషయంలో నియంత్రణలో ఉంటారనటంలో నిజం లేదని...ఇంట్లో ఆల్కహాల్ అందని పిల్లల కంటే వీరి పరిస్థితి మెరుగ్గా ఏమీ లేదని...తేలింది. ఒక సంవత్సరం పాటు ఇంట్లోనే ఆల్కహాల్ తీసుకున్న టీనేజర్లు...తరువాత సంవత్సరం రెండింత లు ఎక్కువగా బయటినుండి ఆల్కహాల్ తీసుకుంటారని కూడా ఈ అధ్యయన నిర్వాహకులు అంటున్నారు.

చాలా దేశాల్లో పిల్లలు చట్టపరంగా అనుమతిలేని వయసులోనే తాగడానికి కారణం తల్లిదండ్రులే అవుతున్నారని, పిల్లలు మరీ ఎక్కువగా తాగకుండా ఉంటారని...వారికి ఆల్కహాల్‌ని అలవాటు చేస్తున్నా...అలాంటి ఫలితమేమీ ఉండటం లేదని న్యూసౌత్ వేల్స్ యూనివర్శిటీ ప్రొఫెసర్ రిచర్డ్ మాటిక్ తెలిపారు. 2010 నుండి 2016 వరకు 12-18 సంవత్సరాల మధ్య వయసున్న 1,927మంది టీనేజి పిల్లలను ప్రశ్నించి ఈ అధ్యయనం నిర్వహించారు.

ఇండియా ఊగుతోంది...

మద్యం తాగటం అనేది ఒక చెడు వ్యసనమే...అందులో ఎలాంటి సందేహం లేదు. తాగుడుకి బానిసలైన వారిని తాగుబోతులుగా ముద్రవేయటం వారికి సమాజంలో తగినంత విలువ లేకపోవటం...లాంటివి ఇంతకుముందు రోజుల్లో ఉండేవి. కానీ ఆ పరిస్థితి ఇప్పుడు అంతగా లేదు. ముఖ్యంగా మనదేశంలో మెట్రోసిటీల్లో దీనిని ఒక నాగరికతా చిహ్నంగా, విలాసవంతమైన కల్చర్‌గా భావిస్తున్నారు. దీనివలన పెద్దవాళ్లే కాదు...టీనేజి పిల్లలు సైతం తాగుడుకి అలవాటు పడుతున్నారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ అందిస్తున్న వివరాల ప్రకారం భారత జనభాలో 30శాతం మంది రోజూ ఆల్కహాల్ సేవిస్తున్నారు. 15 ఏళ్లకు లోపు అబ్బాయిల్లో తాగని వారి సంఖ్య ఇంతకుముందు 44శాతంగా ఉండేది. ఇప్పుడది 30శాతానికి పడిపోయింది. అమ్మాయిల్లో ఇంతకుముందు 50శాతం మంది తాగేవారు కాదు...ఇప్పుడు ఆ సంఖ్య 31శాతం మాత్రమే. ఎకనమిక్ కోపరేషన్ అండ్ డెవలప్‌మెంట్ సంస్థ నిర్వహించిన అధ్యయనంలో ఈ వివరాలు తెలాయి.

పిల్లలు తాగుతున్నది...అందుకే

ఇంట్లో అందుబాటులో ఆల్కహాల్ ఉండటం, తల్లిదండ్రులు తాగటం చూసి ఉండటం వలన..తాగితే ఎలా ఉంటుందో చూడాలన్న కుతూహలం, స్నేహితుల ఒత్తిడి..మద్యం తీసుకోవటం జీవనశైలిలో భాగంగా మారిపోవటం....ఈ కారణాలన్నీ టీనేజర్లను తాగుబోతులుగా మార్చేస్తున్నాయి. ఢిల్లీలో డీ-అడిక్షన్ సెంటర్‌ని నడుపుతున్న డాక్టర్ రాజేష్ కుమార్ అనే వైద్యుడు అదే చెబుతున్నారు. స్నేహితులనుండి తాగమనే ఒత్తిడి...అలవాటున్న వారితో స్నేహం చేయాలన్నా, ఆ గ్రూపులో కలవాలన్నా తాగకతప్పని పరిస్థితుల వలన పిల్లలు తాగుతున్నారని... ఒక్కసారి తాగి చూడు ఎలా ఉంటుందో...అనే స్నేహితుల బలవంతమే.. . ఆల్కహాల్‌వైపు మొదటి అడుగు వేయిస్తుందని ఆయన చెబుతున్నారు. ముంబయికి చెందిన సైకియాట్రిస్ట్ డాక్టర్ అవినాష్ డిసౌజా...ఆల్కహాల్‌ని తీసుకోవటం ఇప్పుడొక స్టేటస్ సింబల్‌గా భావిస్తున్నారంటున్నారు. ఇకమగపిల్లలయితే...ఎంత పరిమాణంలో తీసుకున్నా...ఎడిపోకుండా ఉంటాము...అనే ఛాలెంజ్‌తో తాగుతుం టారని ఆయన తెలిపారు.



స్కూల్లో...వోడ్కా

పిల్లలు ఇళ్లలోనే కాదు...స్కూళ్లలో సైతం తాగుతున్నారని అధ్యయనాల్లో తేలింది. కొంతమంది పిల్లలు తమకోసం తామే కొనుక్కుంటామని చెప్పగా కొందరు ఇంట్లో తల్లిదండ్రులు తెచ్చిపెట్టుకున్నదాన్ని తాము స్కూలుకి తెచ్చుకుంటామని చెప్పారు. ఇండోర్‌లో 12 తరగతి చదువుతున్న ఒక విద్యార్థిని....తన ఫ్రెండ్ వాటర్ బాటిల్‌లో వోడ్కా తెచ్చినట్టుగా చెప్పింది. పట్టుబడకుండా కాలేజిలో తాగడాన్ని ఆమె ఒక థ్రిల్లింగ్ అనుభూతిగా చెప్పింది. ఆమె స్నేహితురాలు వోడ్కాని తన తండ్రి బార్‌నుండి తెచ్చింది. ఢిల్లీలో 9వ తరగతి చదువుతున్న విద్యార్థి ఒకరు...మంచినీళ్లలో వోడ్కాని కలుపుకుని స్కూలుకి తెచ్చుకుంటున్నట్టుగా చెప్పాడు. క్లాసురూములోనే కాదు...బయటకూడా స్నేహితులతో పంచుకుని తాగటం అతని అలవాటు. అయితే ఒక రోజు ఇంటికి స్కూలు బస్‌లో వెళుతున్నపుడు పట్టుపడ్డాడు. తల్లిదండ్రులను స్కూలుకి పిలిపించారు. తన కొడుకు తాగుతాడంటే తాను నమ్మనంటేనమ్మనని అతని తల్లి వాదించింది. నిజంగా ఆమె ఈ విషయాన్ని ఊహించలేకపోయుంటుంది. పిల్లలను సరిగ్గా అర్థం చేసుకోలేకపోవటం, అంచనా వేయలేకపోవటం వలన ఇలాంటివి జరుగుతుంటాయి.



ఆ పరిధి దాటిపోయారు

ఇంతకుముందు టీనేజర్లు ఆల్కహాల్‌ని పార్టీలు, వీకెండ్ ట్రిప్స్ సందర్భాల్లో మాత్రమే తాగేవారు. కానీ స్కూళ్లకు తీసుకువెళ్లటం ఇప్పుడు కొత్త ట్రెండ్. మారుతున్న కాలంతో పాటు మన సమాజంలో ఎన్నో మార్పులు వచ్చాయి. ఆల్కహాల్ సులువుగా అనేక రూపాల్లో అందుబాటులో ఉండటం కూడా అందులో ఒకటి. వీటి మీద ఎలాంటి నియంత్రణ ఉండటం లేదు. బకార్డీస్ బ్రీజర్‌లో దాదాపు నాలుగుశాతం ఆల్కహాల్ ఉంటుంది. అయితే ఇది ఆల్కహాల్ షాపుల్లోనే కాదు...ఇతర షాపుల్లో సైతం దొరుకుతుందని ఒక స్కూలు ప్రిన్స్‌పాల్ వెల్లడించారు. మనదేశంలో తల్లిదండ్రులు పిల్లలకు అమితమైన స్వేచ్ఛని ఇస్తున్నారని....వాళ్లు... పిల్లలు అప్పుడప్పుడు బ్రీజర్ లేదా వైన్ తాగేందుకు అనుమతిస్తున్నారని ఆ ప్రిన్స్‌పాల్ అన్నారు. అయితే పిల్లలు ఒక్కసారి నిబంధనలు సడలించాక అక్కడితో ఆగటం లేదని విస్కీ ఇతర హార్డ్ డ్రింకులను సైతం తాగుతున్నారని తెలిపారు. అలాగే ఈ రోజుల్లో తల్లిదండ్రులు పిల్లలకు తాగొద్దని చెప్పలేకపోతున్నారని...పిల్లలతో వాళ్లు స్నేహంగా ఉండటమే అందుకు కారణమని ఆమె అన్నారు. అసలు అందరూ పిల్లలతో స్నేహితుల్లా ఉండాలనే అభిప్రాయం పెరిగిపోయిందని...అందరూ స్నేహితులుగా ఉంటే మరి తల్లిదండ్రులుగా ఎవరుంటారని ఆ ప్రిన్సిపాల్ ప్రశ్నించారు. పిల్లల పెంపకం అనేది చాలా ప్రధానమైన పని అని...ఇప్పుడు మెట్రోసిటీలలో ఆ అవసరం ఉందని ఆమె అభిప్రాయపడ్డారు.

మా అమ్మాయి తాగుతుందని తెలుసు

పిల్లలు ఇప్పుడు తమకు నచ్చినట్టుగా ఉంటున్నారని ఎవరిమాటా వినటం లేదని, నిబంధనలు పెడితే ఇంట్లో చెప్పకుండా చేస్తారని..అందుకే అపరిచితుల్లా ఉండేకంటే స్నేహితులుగా ఉండటమే మంచిదని...13 ఏళ్ల అమ్మాయి తల్లి... ఒకావిడ తెలిపింది. మా అమ్మాయి ఎక్కడ తాగుతున్నది, ఎంత తాగుతున్నది...అనేది తెలుసుకుం టానని, ఆమెభద్రత, ఆరోగ్య దృష్ట్యా ఆ జాగ్రత్తలు తీసుకుంటానని ఆమె చెప్పింది. స్కూలు పిల్లల పార్టీల్లో ఆల్కహాల్‌కి సంబంధించిన పానీయాలు ఉంటున్నాయని, వాళ్లు బయటకు వెళ్లినప్పుడు కూడా షాంపూ బాటిళ్లలో ఆల్కహాల్ తీసుకువెళుతున్నారని, తన 16ఏళ్ల కూతురు అప్పుడప్పుడు తాగుతుందని తనకు తెలుసునని మరొక తల్లి తెలిపింది.

ఒకేసారి ఎక్కువ మొత్తంలో...

టీనేజి పిల్లలు ఒకేసారి ఎక్కువ మొత్తంలో ఆల్కహాల్ తీసుకుంటున్నారని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆన్ ఆల్కహాల్ అబ్యూజ్ అండ్ ఆల్కహాలిజం...నిర్వహించిన ఒక సర్వేలో తేలింది. నెలకు ఒకసారి ఒకే సందర్భంలో ఐదు లేదా అంతకంటే ఎక్కువ మోతాదుల్లో డ్రింక్ చేస్తున్నామనిదాదాపు 53 లక్షలమంది తెలిపారు. నగరవాతావరణంలో వీకెండ్స్ లో అంతులేని ఆనందంలో తేలిపోవాలని దానికి పరిమితులు లేవని భావించడం కూడా పిల్లల్లో ఆల్కహాల్ అలవాటుని పెంచుతోంది.

ఒకేరకమైన చట్టాలు లేవు

ఇండియాలో ఆల్కహాల్ అనేది రాష్ట్రాలకు సంబంధించిన అంశం కావటంతో... దేశవ్యాప్తంగా ఒకేరకమైన చట్టపరమైన నిబంధనలు లేవు. మరో విషయం ఏమిటంటే...చట్టపరంగా ఆల్కహాల్‌ని కొనగల వయసు ఒకటుంటే...తాగగల వయసు ఒకటి ఉంటుంది. ఉదాహరణకు మహారాష్ట్రలో 18ఏళ్ల పిల్లలు విస్కీని కొనవచ్చు. కానీ తాగే వయసు పరిమితి మాత్రం 25సం.లు. అలాగే 18ఏళ్లలోపువారు బాలనేరస్తులుగా పరిగణించబడతారు కనుక...వారిని పోలీసులు పట్టుకున్నా తేలిగ్గా విడుదల కాగలుగుతున్నారు. అందుకే చట్టాల్లో మార్పులు రావాలని న్యాయవాదులు సూచిస్తున్నారు.

ఈ టీనేజర్లు...రేపటి తాగుబోతులు

ఎంత త్వరగా మద్యానికి అలవాటు పడితే అంతగా దానికి బానిసలై పోతారని శాస్త్రీయంగా నిరూపితం అయ్యింది. అందుకే ఆల్కహాల్‌కి వయోపరిమితి 21-25 మధ్య ఉండాలని అంటారు. అలాగే మనిషి మెదడు 18-20 సంవత్సరాల వయసు వరకు పెరుగుతుంది. అందుకే మెదడు అభివృద్ధికి ఆటంకం ఉండకూడదనే ఆల్కహాల్ వినియోగానికి వయోపరిమితి విధించారు. పిల్లల్లో ఆల్కహాల్ వినియోగం తగ్గాలంటే...దాని వలన కలిగే చెడుపై అవగాహన కలిగించడం ఒక్కటే మార్గమని ముంబయిలోని ఆల్కాహాలిక్స్ ఎనానిమస్ అనే స్వయం సహాయక సంస్థ నిర్వాహకులు అంటున్నారు. అయితే టీనేజర్లు ఆల్కహాల్‌ని మానడానికి సిద్ధంగా లేరని ఎఎలో కౌన్సెలర్‌గా పనిచేస్తున్న అశోక్ ఘాడ్గే చెబుతున్నారు. పద్నాలుగేళ్ల క్రితం మందుకి బానిస అయిన అతను... ఇప్పుడు దాన్నుండి బయటపడి కౌన్సెలర్‌గా మారాడు. పిల్లలు తమ సంస్థకి వచ్చినా...అలవాటు మానాలనే ధృడ నిశ్చయం మాత్రం వారిలో ఉండటం లేదని అశోక్ తెలిపాడు. తల్లిదండ్రులు వారిని ఆల్కహాల్‌కి దూరంగా ఉంచాలని, ఒకవేళ అలవాటు పడితే...తిట్టకుండా ఆ విషయం గురించి చర్చించాలని ఈ సంస్థ వైద్యులు సూచిస్తున్నారు.

✍ వడ్లమూడి దుర్గాంబ



వీల్‌చైర్‌తో...జైత్రయాత్రకి

కొంతకాలం క్రితం ప్రముఖ టెన్నిస్ క్రీడాకారిణి సానియామీర్జా...ఒక సందర్భంలో తమ రంగంలో ఉన్న వివక్షని గురించి సంచలన వ్యాఖ్యలు చేశారు. స్త్రీ పురుష వివక్ష అనేది ప్రపంచంలో అన్నిచోట్లా ఉందని...క్రీడారంగం అందుకు మినహాయింపు కాదని ఆమె పేర్కొన్నారు. వరల్డ్ టెన్నిస్ అసోసియేషన్‌లో ఇప్పటికీ తాము ...బహుమతిగా సాధించిన నగదులో సమాన వాటాకోసం పోరాటం చేస్తున్నామని ఆమె తెలిపారు. అంతేకాదు...మరొక విషయం కూడా ఆమె ఆ సందర్భంలో చెప్పుకొచ్చారు... తాను 2015లో వింబుల్డన్ కప్పు గెలుచుకుని భారత్‌కి తిరిగి వచ్చినప్పుడు....పిల్లలకోసం ఎప్పుడు ప్లాన్ చేసుకుంటున్నావు...ఎప్పుడు జీవితంలో సెటిల్ అవుతావు...అనే ప్రశ్నలు తనకు ఎదురయ్యాయని...జీవితంలో సెటిల్ కావటం అంటే ఇదేనా... అని ఆమె ప్రశ్నించారు. ఆమె మాటల్లోనే కాదు.... గ్లోబల్ స్పోర్ట్స్ శాలరీస్ సర్వే- 2017లో కూడా లింగవివక్ష అనేది రాజకీయ, విద్యా, వ్యాపార, వైద్య రంగాల్లోకంటే క్రీడారంగంలోనే ఎక్కువగా ఉందని తేలింది. ఇదంతా నడుస్తున్న చరిత్ర..అంత త్వరగా మార్పు వచ్చే అవకాశం కూడా లేదు. క్రీడల్లో మహిళల పరిస్థితి ఏమిటి...అనే ప్రశ్నకు స్పష్టమైన సమాధానంగా నిలిచే అంశాలు ఇవి. అయితే...వివక్ష ఉంది..దానిని అధిగమించి మహిళల జయజైత్రయాత్రలూ ఉన్నాయని సాక్షి, సింధు లాంటి అమ్మాయిలు నిరూపిస్తున్నారు. మమ్మల్ని ఎంతగా అణగ దొక్కినా...కిందపడిన బంతి ఎంత వేగంగా పైకి లేస్తుందో...అలా అంతే వేగంగా ముందుకే వెళతామని ఎంతోమంది అమ్మాయిలు నిరూపిస్తున్నారు. ఆ నిరూపణకి నిలువెత్తు సాక్ష్యాలు వీల్‌ఛెయిర్ల నుండి బాస్కెట్ బాల్ ఆడుతున్న ఈ అమ్మాయిలు కూడా.

వివక్ష ఉన్నా...విజయంవైపే...

అది ఒక విశాలమైన బాస్కెట్‌బాల్ కోర్టు...అందులో ఎంతో హుషారుగా శ్రమని లెక్కచేయకుండా వీల్‌ఛెయిర్‌లో కూర్చుని బాస్కెట్‌బాల్ ఆడుతున్న అమ్మాయిలు..ఆత్మవిశ్వాసానికి అధిదేవతల్లా కనబడుతున్నారు వాళ్లు. శిక్షకుల అరుపులు కేకలతో ఆ ప్రాంతంలో క్రీడోత్సాహం కదం తొక్కుతోంది. ఈ దృశ్యం చెన్నైలోని ఒక కాలేజిలోది. చక్రాల కుర్చీతో తప్ప కదలలేని దివ్యాంగులైన ఆ మహిళా క్రీడాకారులంతా ఏసియన్ పారా గేమ్స్ అర్హత పోటీలకు వెళ్లబోతున్నారు. ఈ పోటీలు వచ్చేనెలలో థాయ్‌ల్యాండ్‌లో జరగనున్నాయి. హరి ఆదివరేకర్ అనే ఫొటో జర్నలిస్ట్ కొన్నాళ్లపాటు దగ్గర ఉండి వారి శిక్షణని గమనిస్తూ ఫొటోలు తీశాడు అవేఇవి.



వివక్ష ఏం చేస్తుంది...?

ఇండియన్ నేషనల్ ఉమెన్స్ వీల్‌ఛెయిర్ బాస్కెట్ బాల్ టీమ్ పొందుతున్న శిక్షణని, తమ కలలు నింగిని అంటుతుంటే...కాళ్లతో పనేముంది... అని ప్రశ్నిస్తున్న వారి మనో ధైర్యాన్ని ఆయన తన కెమెరాలో బంధించాడు. భారత్‌నుండి ఇంటర్నేషనల్ పారా టోర్నమెంట్‌లో భారత బాస్కెట్‌బాల్ మహిళల జట్టు పాల్గొనటం ఇదే మొదటిసారి. వీరు అక్టోబరులో ఇండోనేషియాలో జరిగే ఫైనల్స్ వరకు వెళితే...2020లో జరిగే పారా ఒలింపిక్ గేమ్స్‌కి ఆడగలుగుతారు. వీరు రోజుకి ఏడుగంటలు సాధన చేస్తున్నారు. వీరిలో రేఖ అనే అమ్మాయి అందరికంటే చిన్నది. ఆమె వయసు 16. ఆమెకు సంవత్సరం వయసున్నపుడు అంగవైకల్యం కలిగింది. మూడేళ్ల క్రితం నుండి మాత్రమే వీల్‌చెయిర్‌ని వాడుతోంది. అయినా...ఇప్పుడున్నవారిలో అత్యంత వేగంగా ఆడుతూ అందరికంటే ముందుంది.. ఇలాంటి ఆత్మవిశ్వాసం ఉన్న అమ్మాయిలు ఆడుతుంటే...ఇక వివక్షని ఓడించకుండా ఉంటారా?



3


ఒక ప్రశ్న... రెండు సమాధానాలు..!

వరల్డ్ ఉమెన్స్ డే -2018

చింతన

శ్రీ రమణాశ్రమ లేఖలు, స్మృతులు

కరతల భిక్ష



(గత సంచిక తరువాయి భాగం)

"అందుకే, 'కరతామరసేవ సుపాత్ర వతా' అని గణపతిముని స్తుతించారు" అన్నారొకరు. "నిజమే. సహజమైన చేతులుండగా ఇవన్నీ ఎందుకో. నేను భిక్షకు వెళ్లిన రోజుల్లో బలే హుషారుగా ఉండేది. ఇట్లా దోసిలిపట్టి భిక్ష తీసుకొని తింటూ వీధుల మధ్య పోతుండేవాణ్ణి. తినటం అయితే, చేయి నాకుతూ పోయేవాణ్ణి. ఏదీ లక్ష్యం ఉండేది కాదు. ఎవరినిగానీ, ఎప్పుడూ అడుగుటకు అభిమానం గదా? అప్పుడు కరతల భిక్షఎంతో వేడుకగా ఉండేది. ఈ ప్రక్కా, ఆ ప్రక్కా పెద్ద పెద్ద శాస్త్రులవారుండేవారు. ఒక్కొక్కప్పుడు గొప్పగొప్ప ఉద్యోగస్థులూ ఉండేవారు. ఎవరుంటే నాకేమి? దరిద్రుడై భిక్షకు వెళ్ళితే దీనత్వం తోస్తుందిగాని, అహం నాశనమైన అద్వైతికి అది మహాభాగ్యంగా తోస్తుంది. అప్పుడు చక్రవర్తి వచ్చినా లక్ష్యం ఉండదు. నేనా విధంగా భిక్షకు వెళ్లినప్పుడు నన్నెరిగినవారు చప్పట్లు కొట్టగానే స్వామి వచ్చారని భయభక్తులతో భిక్షపెట్టేవారు. ఎరుగని వారు. 'ఏమయ్యా, బాగా బలిసి ఉన్నావే. భిక్షకు రాకుంటే కూలికిపోరాదూ?" అనేవారు. నవ్వు వచ్చేది. మౌనస్వామిని గదా? మాట్లాడనాయె. ఇట్లాగనటం సహజమేనని నవ్వుతూ వెళ్లేవాణ్ణి. వాళ్ళన్నకొద్దీ, సరదా ఎక్కువయ్యేది. అదొక వేడుక సుమా".

"భగీరథుడు గంగను భూమికి రప్పించక పూర్వం జరిగిన కథ వాసిష్ఠంలో ఉన్నది వారు చక్రవర్తులు గదా? వారికి ఆత్మజిజ్ఞాస వల్ల, ఆ రాజకీయం భారంగా తోచించి. సద్గురుని సలహానుసరించి, యాగమనే నెపంతో, ధనధాన్యాదులన్నీ దానమిచ్చారు. రాజ్యం ఎవరూ అంగీకరించలేదు. ప్రక్కనే తరివేచి ఉన్న శత్రు రాజును చేరబిలిచి స్వరాజ్యం ధారాదత్తం చేశారు. ఇక దేశపరిత్యాగం చేయాలి. అర్థరాత్రి మారువేషంతో పలాయనమంగీకరించి, పరదేశంలో తమ్ము ఇతరులు గుర్తించనట్లు అక్కడక్కడ దాక్కొని, రాత్రి రాత్రి భిక్షాటనతో కాలం గడుపుతూ, కొన్నాళ్లకు పగలే భిక్షమెత్తి, అభిమానరహితమైన మనఃపరిపాకం కలిగిందని నిశ్చయించారు. ఆ వెనుకస్వదేశమేల పోరాదని అక్కడికిన్నీ వచ్చి, భిక్షాటన సాగించారు. ప్రజలు గుర్తింపనట్లుగా కొన్నాళ్లుండి కరతల భిక్ష గ్రహిస్తూ అన్ని చోట్లా తిరిగి మన అంతఃపురమన్న అభిమానం ఎందుకని, ఒకనాడక్కడికే వెళ్లారు. కావలివారు గుర్తించి, మహారాజా వచ్చారని ఆదరాభిమానములు చూపి, వణకుతూ అప్పటి రాజుకు విన్నవించారు. వారాత్రతతో వచ్చి, రాజ్యం గ్రహింపుడని ప్రార్థిస్తే, మహాసంతోషంతో గ్రహించి వెళ్లారు. ఆ వెనుక ఏదో నెపంతో, ఏదో రాజ్యానికి రాజయి, తమ రాజ్యమేలే రాజు గతిస్తే, ప్రజల ప్రార్థనానుసారం అదిన్నీ పాలించారట. ఆ కథంతా వాసిష్ఠంలో విపులంగా ఉన్నది. మొదట భారంగా తోచిన రాజ్యం అప్పుడేమీ బాధించలేదట. ఇంతకూ చెప్పవచ్చిందేమంటే, భిక్ష సుఖం వారికే తెలుస్తుంది. దరిద్రుడై భిక్షమెత్తటం, ఎంగిలాకుల్లో మెతుకులు ఏరి తినడం, ఘనం కాదు. చక్రవర్తి భిక్షమెత్తాడంటే, ఆ భిక్ష ఘనం చెప్పాలా? భిక్ష అంటే ఆ భిక్ష భిక్షగాని, ఇప్పటి భిక్షలా యేమి, ఇప్పుడిక్కడ భిక్షంటే వడాపాయసం తప్పదు. కొన్ని కొన్ని మఠాలలో మరీ గొడవలు, పాదపూజలకే పైసా తెమ్మంటారు. మాట్లాడుకున్న మొత్తం అక్కడ పెడితే గాని ఆపోశనం పుచ్చుకోమంటారు. మహత్తరమైన ఆ కరతల భిక్ష తాత్పర్యం ఈ తీరున పరిణమించింది" అన్నారు భగవాన్.

శ్లో॥ 'మూలం తరోః కేవల మాశ్రయంతః।
పాణిద్వయం భోక్తు మమత్రయంతః।
కంథామివ శ్రీమపి కుత్సయంతః।
కౌపీనవంతః ఖలుభాగ్యవంతః॥
(ఆచార్యకృత యతిపంచకం)

- సూరి నాగమ్మ

శ్రీ రమణాశ్రమము, తిరువణ్ణామలై వారి సౌజన్యంతో

Facebook page https://www.facebook.com/ Sri Ramana Telugu
website http://www.sriramanamaharshi.org/ tel/

దినఫలాలు

మేష రాశి: కుటుంబ సఖ్యత పెరుగుతుంది. విద్యాప్రయత్నాలు లాభిస్తాయి. అధికారులతో సంబంధ, బాంధవ్యాలు మెరుగవుతాయి. ఆధ్యాత్మిక కార్యాలలో పాల్గొంటారు. ఆరోగ్య ప్రతికూలత తగ్గుతుంది. స్థిరాస్తి వ్యవహారాల్లో శుభపరిణామాలు చోటు చేసుకొంటాయి.ఆదాయంలో మెరుగైన వాతావరణం ప్రారంభమవుతుంది.

వృషభ రాశి: ఆరోగ్య పరీక్షలు మేలును కలిగిస్తాయి. కోర్టు వ్యవహారాల్లో జాగ్రత్తలు పాటించాలి. ఆరోగ్యంలో ఖర్చులు పెరుగుతాయి. రాజకీయ వత్తిడులు పెరుగుతాయి. ఆదాయంలో ఇబ్బందులను నెట్టుకురాగలుగుతారు.

మిథున రాశి: గృహకార్యాలు, కార్యక్రమాలు అనుకూలం. అసహన పరిస్థితులు ఆర్థికంగా కొనసాగుతాయి. ఆరోగ్యం పర్వాలేదు. శ్రమతో కూడిన కార్యాలు, అసంతృప్తి ఉంటాయి. ఆదాయంలో గట్టి ప్రయత్నాలు తప్పనిసరి.

కర్కాటక రాశి: ఆరోగ్య పరీక్షలు ఉపశమనం కలిగిస్తాయి. స్థిరాస్తి విషయాలు అనుకూలం. మానసిక ధైర్యం పెరుగుతుంది. నిర్ణయాలు అమలు పరచగలుగుతారు. రాజకీయ వ్యవహారాల్లో చుక్కెదురు ఉంటుంది. పనులపై ఒత్తిడి అధిగమించగలుగుతారు. ఆదాయంలో అనుకూలత పెరుగుతుంది.

సింహ రాశి: ఆర్థిక లావాదేవీలు ఊరట కలిగిస్తాయి. స్థిరాస్తి విక్రయాలు/ వాహన విక్రయాలు లాభిస్తాయి. రుణ ఒత్తిడులు కొనసాగుతాయి. ఆరోగ్యం విషయంలో శ్రద్ధ తప్పనిసరి. ఆందోళన పరిస్థితులను అధిగమించలేకపోతారు. ఆదాయంలో అయోమయ పరిస్థితులున్నా అధిగమించగలుగుతారు.

కన్యా రాశి: సాహస నిర్ణయాలు లాభిస్తాయి. వాహన విషయాల్లో జాగ్రత్తలు పాటించాలి. ఆరోగ్యంలో ప్రతికూలత తగ్గుతుంది. ఆదాయంలో ఆశించిన ఫలితాలు పొందగలుగుతారు.

తులా రాశి: స్థిరాస్తి కొనుగోళ్లు, ఆరోగ్య పరీక్షలు ఉపకరిస్తాయి. విదేశీ లావాదేవీలు లాభిస్తాయి. వేగవంతమయిన నిర్ణయాలు తీసుకోలేకపోతారు. ఆరోగ్యం ప్రతికూలత తగ్గుతుంది. పొరపాట్లను విస్మరించటం ద్వారా సమస్యలు ఎదురవుతాయి. ఆదాయంలో ప్రోత్సాహక పరిస్థితులు ఆనందాన్ని కలిగిస్తాయి.

వృశ్చిక రాశి: రాజకీయ నిర్ణయాలు అనుకూలం. నూతన ఒప్పందాలు కలిసి వస్తాయి. పరీక్షలు ఆరోగ్యపరంగా ఉపకరిస్తాయి. శ్రమ అధికమవుతుంది. ఆరోగ్యంలో జాగ్రత్తలు పాటించాలి. పనులలో ఆలస్యం ఉంటుంది. శ్రమ పెరుగుతుంది. ఆదాయం పర్వాలేదు.

ధనూ రాశి: విదేశీ సంభాషణలు / లావాదేవీలు లాభిస్తాయి. ఒత్తిడులని వేగవంతంగా ఎదుర్కోలేకపోతారు. ఆరోగ్యంలో అనుకూలత పెరుగుతుంది. వృత్తిలో పోటీ పెరుగుతుంది. ఆదాయంలో మెరుగైన అవకాశాలు దగ్గరవుతాయి.

మకర రాశి: వ్యాపార ఒప్పందాలు ఊరట కలిగిస్తాయి. అవమానకర పరిస్థితుల్ని ఎదుర్కోలేకపోతారు. ఆరోగ్యం ప్రతికూలత ఉంటుంది. మంచి కార్యాలలో కూడా విమర్శలకు గురవుతారు. ఆదాయంలో ఆటంకాలని చవిచూస్తారు.

కుంభ రాశి: విదేశీ లావాదేవీలు ఉపకరిస్తాయి. ఆనందకర సంఘటనలు గృహంలో ఏర్పడతాయి. శ్రమ అధికంగా ఉన్నా, విజయాలు సాధ్యపడతాయి. ఆరోగ్యంలో శ్రద్ధ పెరుగుతుంది. స్థిరాస్తి విషయాల్లో శ్రద్ధ తప్పనిసరి. నూతన ప్రణాళికలు వృత్తిలో లాభిస్తాయి. ఆదాయంలో ప్రోత్సాహ పరిస్థితులు ఆనందాన్ని కలిగిస్తాయి.


మీన రాశి: విదేశీ ప్రయాణాలు కలసివస్తాయి. అలసత్వం పెరుగుతుంది. అవకాశాలను సద్వినియోగ పరచుకోగలుగుతారు. ఆరోగ్యం ప్రతికూలత ఉంటుంది. ఉద్యోగ వ్యవహారాల్లో అనుకూల పరిస్థితులు ఉంటాయి. ఆదాయంలో అనుకూల మార్పులు గోచరిస్తాయి.



శ్రీ నూకల సూర్యనారాయణ
nookalasuryanarayana@gmail.com

సత్యానికీ సనాతన ధర్మం పట్టం

మన సంస్కృతిలో సత్యవచనానికి ప్రథమ ప్రాధాన్యతనిచ్చారు. శ్రీరామచంద్రుడు సత్యవాది. అందుకనే అతను హిందువుల ఆరాధ్య పురుషుడు. హరిశ్చంద్రుడు సత్యవాది కనుకనే సత్యం ఆయన పేరు ముందు చోటు చేసుకుంది. పరమాత్మకు సత్యుడనే పేరు ఉంది. ఇక అందరికీ పరిచయమైన సత్యనారాయణుడుండనే ఉన్నాడు.



**దృష్టిపూతం న్యసేత్పాదం
వస్త్రపూతం జలం పిబేత్
సత్యపూతం వదేద్వాచం
మనఃపూతం సమాచరేత్**

ఇది ఒకసుభాషితం. కంటితో పరిశీలించి అడుగేయాలి. వడబోసిన నీరు తాగాలి. సత్యంతో వడకట్టిన మాటను పలకాలి. మనస్సుతో వడపోసిన ఆలోచనను ఆచరించాలి అని దీని అర్థం. మన సంస్కృతిలో సత్యవచనానికి ప్రథమ ప్రాధాన్యతనిచ్చారు. శ్రీరామచంద్రుడు సత్యవాది. అందుకనే అతను హిందువుల ఆరాధ్య పురుషుడు. హరిశ్చంద్రుడు సత్య వాది కనుకనే సత్యం ఆయన పేరు ముందు చోటు చేసుకుంది. పరమాత్మకు సత్యుడనే పేరు ఉంది. ఇక అందరికీ పరిచయమైన సత్యనారాయణుడుండనే ఉన్నాడు.

సత్యాన్ని మించిన ధర్మం లేదు. సత్యమే జ్ఞానం, సత్యమే ధర్మ స్వరూపం, సత్యమందే సర్వ జగత్తు ప్రతిష్ఠితమై ఉంది. సత్యం సర్వోత్కృష్టమైంది, సర్వ శ్రేయస్కరమైనదని శాస్త్రవచనం. మన జాతిపిత మహాత్మా గాంధీ సత్యం కన్న గొప్ప దేవుడు ఎవరూ లేరని ఒక సందర్భంలో పేర్కొన్నారు.

అసత్యమాడినందున మేలు జరగదు కాని కీడు జరుగుతుంది. నిప్పుని తెలిసి ముట్టుకున్నా, తెలియక ముట్టుకున్నా చేయి కాలుతుంది. అలాగే అసత్యాన్ని అవసరార్థం పలికినా, పరిహాసానికి పలికినా హాని జరుగుతుంది. ఒక గొర్రెల కాపరి, తోడేలు కథ అందరికీ తెలిసిందే. తోడేలు వచ్చిందని గొర్రెల కాపరి మూడు సార్లు అబద్ధమాడేడు. నాలుగోసారి నిజంగా తోడేలు వచ్చినా వాడు అబద్ధమాడుతున్నాడని ఎవరూ సాయానికి రాలేదు. తోడేలు వచ్చి ఒక గొర్రెని ఎత్తుకుపోయింది. ఇలాంటి సంఘటనలు మన నిత్య జీవితంలో తరచూ జరుగుతుంటాయి. సత్యం పలకడం వల్ల హాని జరగదు. అబద్ధాలాడేవారిని ఎవరూ నమ్మరు. మనం ఏ పని చేస్తే మన కుటుంబం, సమాజం, దేశం హర్షిస్తాయో అదే నైతికం. దేన్ని చేయడం ద్వారా తిరస్కరించబడతాయో అది అనైతికం. ఏదైనా పని చేసినప్పుడు మీరు దాన్ని రహస్యంగా ఉంచే ప్రయత్నం చేస్తున్నారేమో గమనించండి. ఒకవేళ దీనికి సమాచారం 'అవును' అయితే అది అనైతికం. ఇతరుల నుంచి మనను వేరు చేసే ఏ పనిని కూడా చేయవద్దు. ఎందు కంటే మనమంతా ఈ సమాజంలో పరస్పర సంబంధం కలిగి, పరస్పర సహకారంతో ఒకరిపై ఒకరం ఆధారపడి జీవిస్తున్నాం. మనమంతా మానవత్వం అనే ఒకే కులానికి చెంది నవారం. 'అందరిలో నిక్షిప్తమై ఉన్న ఆత్మ ఒక్కటే' అనే ఉప నిషద్వాక్యాన్ని గుర్తుంచుకుని అలాగే మసలుకుంటే శత్రు త్వం ఉండదు.

'సత్యమేం చెప్పాలి. ప్రియమే పలకాలి. ప్రియమైనా అసత్యం చెప్ప కూడదు' అని మను ధర్మ శాస్త్రం చెబు తుంది.

అపరిశుద్ధమైన మేధస్సు మనిషిని పత నావస్థకు చేరుస్తుంది. పరిశు ద్ధమైన మేధస్సు మాత్రమే అద్భుతమైన శక్తిని, అమోఘమైన సంకల్ప బలాన్ని కలిగి స్తుందని అంటారు స్వామి వివేకానంద. **'శ్రేయాంసి బహు విఘ్నాని'** మంచి పనులకు అడ్డంకులు అనేకం. ప్రతి పనిని మెచ్చుకునే వారు కొందరు, తప్పు లెన్నేవారు మరికొందరుంటారు. మీరు మీపని చేసుకు పొండి. ఎవరికీ జవాబు చెప్పవలసిన పనిలేదు. **'సత్యమేవ జయతే నానృతం'**. సత్యమే జయిస్తుంది అసత్యం కాదు అని దీని అర్థం.

ఉన్నది ఒకే సత్యం. రామకృష్ణ పరమ హంస ఒక పర్యాయం మాట్లాడుతూ, 'హైందవ మతంలోని వైష్ణవ, శైవ, శాక్తేయ, వేదాంతాది పలు సంప్రదాయాలను, మహమ్మదీయ, క్రైస్తవ మతాలను అవలంబించి సాధన చేశాను. ఏ మార్గమైనా ఒకే గమ్యానికి చేరుస్తుందనే సత్యాన్ని కనుగొన్నాను' అన్నారు. డాక్టర్ అబ్దుల్ కలాం ఒకసారి విద్యార్థులను సంబోధించి మాట్లా డడానికి వెళుతూ, 'నేను పిల్లలతో మాట్లాడడానికి వెళుతున్నాను. ఏమి చెప్పాలో ఒక సలహా ఇస్తావా' అని ఒక మిత్రుని అడిగారు. దానికి సమా ధానంగా ఆ మిత్రుడు ఇలాగన్నాడు. 'నువ్వు మాట్లాడినపుడు సత్యమే మాట్లాడు. నీవు చేసిన వాగ్దానాల్ని నెరవేర్చు. నీ మీద పెట్టిన నమ్మకాన్ని నిలబెట్టుకో. చేతుల్ని హింసకు దూరంగా ఉంచు. సక్రమం కానిదాన్ని అందుకోకుండా చేతుల్ని వెనక్కు తియ్యి'. ఈ సూక్తిని తాను ఒక మహ్మదీయ మత పెద్ద నుంచి గ్రహించానన్నాడా మిత్రుడు. ఆ సలహాలో మొదట చెప్పినది సత్యమే. దానిలో అసలు మనిషి ఎలా ఉండాలో చెప్పే ఎన్నో సత్యాలు ఇమిడి ఉన్నాయి. ఎదుట మనిషిని సంతోష పెట్టడం కన్నా మించిన సాధన లేదు. సత్యమే పరమ ధర్మం. నిజం ఆలోచిస్తే ఈ సృష్టి అంతా భగవంతుని కుటుంబమే. ఎవరు ఇతరుల హితం కోరుతారో వారే భగవంతునికి ప్రీతి పాత్రులు. అభివృద్ధి చెందాలంటే మనిషికి స్వేచ్ఛ కావాలి. నీ స్వేచ్ఛ ఇతరులకు హాని కలిగించరాదు. యమ నియమాలను నిబద్ధతతో ఆచరించినప్పుడే మనిషి ఉన్నతుడవుతాడు. ఈ యమం అనేది నైతిక అభివృద్ధికి పునాది వేస్తుంది. యమం అంటే సత్యం, దయ, క్షమ, ధృతి, మితాహారం, ఆర్జవము, బ్రహ్మ చర్యం, అస్తేయం, అహింస, శౌచం. దానిలో కూడా ముందు ఉన్నది సత్యమే.

- గుమ్మా ప్రసాదరావు
(భిలాయ్ నుంచి)
9755110398

శివపార్వతుల కల్యాణవేదిక

దేవతామూర్తుల కల్యాణాలకి ఎంతో ప్రాముఖ్యత ఉంది. గిరిజా కల్యాణం, సీతారాముల కల్యాణం వంటివి ప్రసిద్ధం. ఇక తిరుమలలో వేంకటేశ్వరునికి ప్రతిరోజూ కల్యాణం జరుగుతూంటుంది. అయితే శివ పార్వతుల కల్యాణానికి ఎంతో ప్రాముఖ్యత ఉంది. ఎందుకంటే వారు ఆదిదంపతులు. ఇక గౌరీ దేవి అంటే పార్వతీ దేవి మంగళకర స్వరూపం. అందుకే మంగళ గౌరీవ్రతం చేస్తారు. అంతేకాక వివాహాలలో ముందుగా వధువు చేత గౌరీ పూజ చేసే సంప్రదాయం కూడా ఉంది. శివ పార్వతుల కల్యాణం గురించి పురాణాలలో ఎన్నో కథలు ఉన్నాయి. అయితే మహత్తరమైన శివపార్వతుల కల్యాణం జరిగిన ప్రదేశంగా చెప్పే పుణ్య స్థలం ఎన్నో పుణ్య క్షేత్రాల నెలవైన ఉన్న ఉత్తరాఖండ్‌లోని రుద్ర ప్రయాగ జిల్లాలో ఉంది. ఇక్కడి త్రియుగి నారాయణ్ అనే గ్రామంలో ఒక ప్రాచీన శివాలయం ఉంది. శివుని వివాహమాడడం కోసం పార్వతీ దేవి ఇక్కడే అనేక సంవత్సరాలపాటు తపస్సు చేసిందని, తర్వాత ఇక్కడి శివుని దేవాలయంలోనే వారి కల్యాణం జరిగిందని చెబుతారు. దేవాలయంలో హవన్ కుండ్ అనే ప్రదేశంలో ఉన్న హోమకుండం వద్ద బ్రహ్మ సాక్షిగా, విష్ణువు సమక్షంలో శివ పార్వతులు దంపతులయ్యారు. విష్ణువు దగ్గరుండి శివ పార్వతుల కల్యాణం జరిపించాడనే కథ కూడా ఉంది. ఈ ఆల యంలోని అఖండ్ ధునిలో యాగాగ్ని నిరంతరాయంగా వెలుగు తూనే ఉంటుందని చెబుతారు. ఇక్కడే అగ్నికుండం చుట్టూ శివపార్వతులు ఏడడుగులు వేశారని అంటారు. వివాహానికి వచ్చిన శివుడు, బ్రహ్మ, విష్ణువు ఇతర దేవతలు స్నానం చేశారని చెప్పే మూడు కుండాలు ఇక్కడ ఉన్నాయి. బ్రహ్మ స్నానం చేశాడని చెప్పే దానికి బ్రహ్మ కుండ్, విష్ణువు స్నానం చేశాడని చెప్పే దానిని విష్ణు కుండ్ అంటారు. బ్రహ్మకుండ్‌లో స్నానం చేస్తే పాపాలు తొలగి పోతాయని నమ్ముతారు. శివుడు, ఇతర దేవతలు స్నానం చేశా రనిచెప్పే దాన్ని రుద్ర కుండ్‌గా పిలుస్తారు. ఇక్కడ స్నానం చేసిన వారికి సంతాన సమస్యలు నివారణ అవుతాయని విశ్వసిస్తారు. ఈ ఆలయాన్ని ముఖ్యంగా పెళ్ళి చేసుకునే వారు, పెళ్లయిన వారు సందర్శిస్తే వారికి ఏవైనా దాంపత్య సమస్యలుంటే తీరిపోతాయని, అటువంటివేమీ లేకుంటే వారి జీవితం మరింత సుఖమయం అవుతుందని అంటారు. అసలు శివ పార్వతుల కళ్యాణం జరిగిన ప్రదేశమే ఎంతో పుణ్యప్రదమైనది.



త్రియుగి నారాయణ్ గ్రామంలో శివాలయం




హవన్ కుండ్



అఖండ్ ధుని



రుద్రకుండ్



భగవద్గీత

నిరంతర స్మరణమగ్నులు నన్ను చేరుతారు

అధ్యాయం 8

శ్లోకం. 8

**అభ్యాసయోగయుక్తేన
చేతసా నాన్యగామినా।
పరమం పురుషం దివ్యం
యాతి పార్థానుచింతయన్॥**

తాత్పర్యం

ఓ పార్థా! మనస్సును ఎల్లవేళలా నా స్మరణయందే నియుక్తం జేసి ఏ మాత్రం మార్గం తప్పక నన్నే దేవదేవునిగా ధ్యానం చేసేవారు నన్ను తప్పక చేరగలరు.

భాష్యం

ఈ శ్లోకంలో శ్రీకృష్ణుడు తనను స్మరించటం ఆవశ్యకతను తెలియజేస్తూ ఉన్నాడు. 'హరే కృష్ణ' మహా మంత్రాన్ని జపించడం ద్వారా కృష్ణుణ్ణి జ్ఞప్తికి తెచ్చుకొనవచ్చును. ఈ విధంగా నాలుక, మనస్సు, చెవులను వినియోగించవచ్చును. భగవంతుణ్ని చేరుకొనేందుకు ధ్యానం చాలా సులభమైనది. ప్రతి జీవి బద్ధస్థితిలో తానే పురుషుణ్ని అని, ఆనందించవలసిన వ్యక్తిని అని భావించవచ్చునేమోగాని, నిజానికి మనమందరమూ ఆనందింపచేయవలసిన వ్యక్తి పరమపురుషుడని ఇచ్చట స్పష్టముగా తెలియజేయటమైనది. ఆ పరమ పురుషుడు నారాయణుడుగా, వాసుదేవుడుగా, రాముడుగా, కృష్ణుడుగా వ్యక్తమవుతాడు. 'హరేకృష్ణ' మంత్ర జపం ద్వారా వీరిలో ఎవరినైనా కొలవవచ్చును, భగవద్ధామానికి చేరవచ్చును. యోగం లక్ష్యం ఏ విధంగా హృదయంలోని పరమాత్మను స్మరించేందుకు ఉద్దేశించబడినదో అదే విధంగా 'హరేకృష్ణ' మంత్రం కూడా మనస్సును కృష్ణునిపై లగ్నం చేసేందుకు ఉద్దేశించబడినది.

అంతర్జాతీయ కృష్ణ చైతన్యసంఘ సంస్థాపకాచార్యులు కృష్ణ కృపామూర్తి శ్రీశ్రీల ఎసి భక్తి వేదాంతస్వామి ప్రభుపాదులు రచించిన 'భగవద్గీత' యథాతథము ఆధారంగా సమర్పిస్తున్నాము.



వేమన పద్యం

అల్పుడెపుడు బల్కు నాడంబరముగాను
సజ్జనుండు పలుకు చల్లగాను
కంచు మ్రోగినట్లు కనకంబు మ్రోగునా
విశ్వదాభిరామ వినురవేమ!

తాత్పర్యం: విలువలేని కంచు మోగినట్లుగా అత్యంత విలువైన బంగారం మోగదు. అలాగే మంచి వాడి మాటలు చాలా చల్లగా ఉంటే చెడ్డవాడి మాటలు అడంబరంగా ఉంటాయి.

బాలప్రభ

పొడుపు కథ

కాళ్లు లేవుగానీ నడుస్తుంది
కళ్లు లేవుగాని ఏడుస్తుంది.

చిత్రమైన పోటీ

కథ

చాణిక్యపురానికి రాజు చిత్రసేనుడు. ఆయన పరిపాలన ప్రజారంజకంగా ఉండేది. కళా పోషకుడైన చిత్రసేనుడు సాంస్కృతిక కార్యక్రమాలు చిత్ర విచిత్ర పోటీల ద్వారా ప్రజలకు గొప్ప వినోదాన్నించే ఏర్పాట్లు చేయించేవాడు. విజేతలకు బహుమతులు ఇచ్చేవాడు. దాంతో ఆ రాజ్య పౌరులలో దాగి ఉన్న విద్యలకు కళలు బయట పడేవి. ఒకసారి ఇదే ఆనవాయితీ ప్రకారం చిత్ర సేనుడు ఒక ప్రకటన చేయించేవాడు. అదేమిటంటే ఎవరైనా సరే చింతకాయలు గింతకాయలు. పన్నీరు గిన్నీరు బొమ్మిడాయలు గిమ్మి డాయలు అబ్బబ్బ అమ్మమ్మ. అయ్యయ్య అన్నన్నలను తీసుకురావాలి. ఇలా ఎవరైనా తీసుకువస్తే వారికి తగిన బహుమతి వుటుందని రాజ్యమంతా చాటింపు వేయించాడు. ఈ కొత్త పోటీ తాలూకు చాటింపు విన్న ప్రజలు ఈసారి ఇంకా ఆశ్చర్యపోయారు. చింతకాయలంటే తెలుసుకానీ ఈగింతకాయలేమిటి? అని ఒకరు. పన్నీరు అంటే అందరికీ తెలిసిందే కానీ, గిన్నీరు అంటే ఏమిటి? అని మరొకరు ఇలా ప్రజలు రకరకాలుగా చర్చించుకుని చివరికి వాటి సంగతి ఏమీ తెలియక బుర్రలు పట్టుకున్నారు. దీనిలో ఏదో కిటుకు వుందిరా లేకపోతే రాజుగారు ఇటువంటి ప్రకటన చేయరు అని ఒక పౌరుడు అన్నాడు. ఆ రోజంతా ఆ దేశ ప్రజలకు ఇదే చర్చ.

చిత్రసేనుడు గడువు పెట్టిన రోజు ముగిసింది. ఇంతకు ముందు జరిగిన పోటీల కన్న ఇది మరీ చిత్రంగా వుండటం వలన రాజుగారు అడిగినవి తెచ్చి ఎవరు గెలుస్తారో చూద్దామనే ఉత్కంఠతో ఆ రోజు సభకు పెద్ద సంఖ్యలో ప్రజలు వచ్చారు. సభ మొదలయ్యింది. చిత్ర సేనుడు సింహాసనం అధిష్టించాడు. పోటీకి వచ్చిన వారు ఒక్కొక్కరు తాము తెచ్చిన వాటిని రాజుగారికి చూపించి వివరణ ఇస్తున్నారు. వారిలో ఏ ఒక్కరు చెప్పింది చిత్ర సేనుడికి సహేతుకంగా అనిపించలేదు. నేను అడిగినవి తెచ్చేవారు ఈ రాజ్యంలోనే లేరా? అని అడిగాడు చిత్ర సేనుడు. అక్కడ సభలో ఉన్న వారంతా జవాబు చెప్పలేక మౌనం వహించారు. ఇంతలో గుమికూడి ఉన్న ఆ జనంలోంచి ఓ పదిహేను సంవత్సరాల కుర్రాడు నేనున్నాను. మహారాజా అంటూ ముందుకొచ్చాడు. వాడి పేరు రాముడు. అతని చేతిలో ఓ కుండ వుంది.



రాజు ఆశ్చర్యంగా చూస్తూ నేను అడిగిన చింతకాయలు గింతకాయలు పన్నీరు గిన్నీరు మొదలైనవన్నీ తెచ్చావా? అని అడిగాడు. తెచ్చాను మహారాజా! అన్నీ ఈ కుండలోనే ఉన్నాయి అని ధీమాగా సమాధానం చెప్పిన రాముడి వైపు పౌరులందరూ ఆశ్చర్యంగా చూశారు. కుండలోంచి ఒక్కొక్కటి తీసి, మహారాజా ఇవి చింతకాయలు. ఇది పన్నీరు. ఇవి బొమ్మిడాయలు అంటూ చూపించాడు రాముడు. రాజుతో పాటు అందరూ పెద్ద పెట్టున నవ్వారు. అందరూ చూపించినవే నీవు చూపిస్తున్నావు. నేనడిగిన మిగతావన్నీ ఏవి? అని అడిగాడు చిత్రసేనుడు. రాముడు ఏ మాత్రం జంకకుండా మీరు అడిగినవన్నీ తెచ్చాను. మహారాజా! స్వయంగా మీరే తీసి చూడండి అని ఆయన ముందుకుండ పెట్టాడు. ఈ కుండలో వున్నాయా? అని చిత్ర సేనుడు ఆ కుండలో చేయి పెట్టి వెదికాడు. అంతే. అబ్బబ్బ అమ్మమ్మ అయ్యయ్య అన్నన్న అంటూ చిత్ర సేనుడు చెయ్యి ఊపుకుంటూ చిందులు వేయసాగాడు. జనంలో కలకలం మొదలయ్యింది. రాజు గారికి ఏం జరిగిందో అర్థం కాలేదు. రాజ వైద్యులు వచ్చారు. చిత్ర సేనుడి చెయ్యి చూసి ఆయన్ని తేలు కుట్టిందని గ్రహించి ప్రథమ చికిత్స చేశారు. బాధ ఉపశమించిన చిత్ర సేనుడికి ఆ కుర్రాడి మీద కోపం రాలేదు. వాడి తెలివికి ఆశ్చర్యపోతూ అబ్బబ్బ అమ్మమ్మ అమ్మమ్మ అన్నన్నలను బాగా చూపించావు. మరి మిగతావి ఏవి? అని అడిగాడు. అవన్నీ ఆ కుండలోనే ఉన్నాయి.

మహారాజా ఏ మాత్రం తొణకకుండా సమాధానం చెప్పిన ఆ కుర్రవాణ్ని చూసి కుండలో మళ్లీ చెయ్యి పెట్టే ధైర్యంలేని చిత్రసేనుడు నవ్వకుండా వుండలేకపోయాడు. రాజుగారి నవ్వు చూసి జనమంతా పకపకా నవ్వారు. ఇంక నేను కుండలో చూడవలసిన పనిలేదు. నువ్వన్నీ తెచ్చి మమ్మల్నందరినీ మెప్పించావు. నీ తెలివి తేటలు అమోఘం. ఈ పోటీలో నువ్వే గెలిచావు అంటూ రాముడి భుజం తట్టి మెచ్చుకుని ఆ కుర్రాడికి బట్టలు ధనం బహుమతిగా ఇచ్చాడు.

- ఉలాపు బాలకేశవులు

పక పక

ఇంటికి తెచ్చుకుని తింటా



డాక్టర్: మీరు బయట తినకండి. లేకపోతే ఎలర్జీ తగ్గదు

రామారావు: అలాగేనండి. బయట కొనుక్కున్నా ఇంటికి తెచ్చుకునే తింటాను.

రవ్వల హారం



కొడుకు: ఈ భాగహారం లెక్కలు ఎలా చేయాలో కాస్త చెప్పమ్మా.

తల్లి : మీ నాన్నగారినే అడుగు. నాకు రవ్వలహారం తప్ప భాగహారం తెలియదు

ఎండ తగ్గిందో లేదో..




చింటు: నీ గొడుగుకు చిల్లు పడింది..

బిట్టు: ఎండ తగ్గిందో లేదో తెలియడానికి ఉంటుందని నేనే పెట్టా!

పట్టుచీర

భర్త: అంత అద్భుతమైన రాజకోటలో నీకు బాగా నచ్చింది ఏంటో చెప్పు..

భార్య: అద్దాల్లో భద్రపరిచిన రాణిగారి పట్టుచీర



రూపాయికో...పద్యం!

బాలసాహితీ బంధువులు-41



చిరునామా
వడిచర్ల సత్యం
ఇ. నెం 1-2
రాఘవపురం(గ్రా)
యాలాల్ (మం)
వికారాబాద్ -501144
తెలంగాణ
సెల్ : 9441350137

బాలల మిత్రుడుగా బాలల కోసం అనేక రచనలు చేశారు వడిచర్ల సత్యం మామయ్య. నాటి మహబూబ్‌నగర్ నేటి వికారాబాద్ జిల్లా బొమ్మరాసుపేట మండలం వడిచర్ల గ్రామంలో 08 ఏప్రిల్ 1973న పుట్టారు. అమ్మ కురుమ లక్ష్మమ్మ. నాన్న మాసయ్య. పేద కుటుంబంలో పుట్టి ఉన్నత చదువులు చదివి బాలసాహిత్యంలో విశేష కృషి చేస్తున్నారు వడిచర్ల సత్యం మామయ్య.

ఎంఎ చదివారు. తర్వాత తెలుగు పండిత శిక్షణ పొందారు. బషీరాబాదు మండలం గొట్టిగఖుర్దు జిల్లా పరిషత్ పాఠశాలలో తెలుగు పండిత వృత్తిలో ఉన్నారు. 2000 సంవత్సరంలో రాష్ట్ర సాంస్కృతిక మండలి, యువజన సర్వీసుల శాఖ సంయుక్తంగా నిర్వహించిన రచయితల శిక్షణాశిబిరంలో పాల్గొని 15 రోజులు శిక్షణ పొందారు. శ్రీపద వీరి కలంపేరు. ఊరిపేరునే ఇంటిపేరుగా మార్చుకొని బాలలకోసం అన్ని ప్రక్రియలో రచనలు చేశారు. కథలు, గేయాలు, పద్యాలు, వ్యాసాలు, నాటికలు అనేకం రాశారు. కొన్నిటిని పుస్తకాలుగా ముద్రించి బాలలకు అందించారు. అక్షరాలతో ఆడుకుందాం, విప్పి చెప్పు బాల, జాబిలమ్మ పదాలు, తెలుగు శతకం, తెలంగాణ పదాలు వంటి పుస్తకాలు ప్రచురించారు. ఇంకా కొత్త పలక, వెన్న ముద్దలు సిద్దంగా ఉంచారు. అక్షరాలతో ఆడుకుందాం అనేది సరళ సాధన తెలుగు వాచకం. భాష పట్ల పిల్లలకు అభిమానాన్ని, ఆసక్తిని కలిగిస్తుంది. సరళమైన పదాలను ఏరుకుని సరదాగా పలికించటమే కాకుండా పిల్లల్లోని ప్రజ్ఞా, జిజ్ఞాసలను తృప్తి పరిచే విధంగా భాషా క్రీడలను, పొడుపు కథలను సవాళ్లను చేర్చారు. పిల్లలు వీరిగేయాలతో ఆడుతారు. పాడుతారు. సొంతంగా చదవగలుగుతారు. ఆనంద అనుభూతులు పొందుతారు.

2012 సంవత్సరం తిరుపతి, 2017 సంవత్సరం హైదరాబాద్‌లో జరిగిన ప్రపంచ తెలుగు మహాసభలను పురస్కరించుకుని వారం రోజుల వ్యవధిలో 100 పద్యాలు నేర్చుకునే విధంగా తాను పనిచేస్తున్న పాఠశాల విద్యార్థులను ప్రోత్సహించారు. నైతిక విలువలతో కూడిన సరళమైన పద్యాలను తానే స్వయంగా సేకరించి పిల్లల కందించారు. వారం రోజుల నిబంధనకు కట్టుబడి దాదాపు 80 మంది విద్యార్థులు వంద పద్యాలను కంఠస్థం చేసి అప్పజెప్పినారు. పద్య సాహిత్యం పట్ల పిల్లలకు విముఖత కలుగకుండా ఉండేందుకు రూపాయికో పద్యం పథకంను పాఠశాలలో ప్రవేశపెట్టారు. పద్య భయాలను పోగొట్టి, వారిలో ఆసక్తిని, జిజ్ఞాసను కలిగించి స్వత హాగా వారే పద్యాలను నేర్చుకునేలా చేయడానికి ఈ పథకం పనిచేస్తుంది. శతకాల నుండి కావ్యాల నుండి భాగవతం నుండి సులభంగా అర్థమయ్యేవి. శబ్దాలంకారాలను కూడినవి చమత్కారమైన పద్యాలను సేకరించి పిల్లలకు అందిస్తున్నారు.

బాలసాహిత్యంలో చేసిన కృషికి బాలల మిత్రుడు, కవిరత్నం బిరుదులు పొందారు. తెలుగు భాష పట్ల పిల్లలకి అభిమానాన్ని, ఆసక్తిని కలిగించాలంటారు సత్యం మామయ్య.



నిర్వహణ: పైడిమర్రి రామకృష్ణ
సెల్: 9247564699

హోళీ...రంగులకేళీ!

హాయ్ ఫ్రెండ్స్.. మనందరం ఇష్టపడే పండుగ హోలి కదూ.. చిన్న పిల్లలు మొదలుకొని పెద్దవారి వరకు ఎంతో ఆనందంగా ఉత్సాహంగా హోలి జరుపుకుంటారు. గ్రామీణ ప్రాంతాల్లో హోలికి కొద్ది రోజుల ముందే జాజిరి ఆట, కాముని పాటలు ఆటలతో ఆనందిస్తుంటారు. హోలికంటే ఒక రోజు ముందే కామదహనం చేసుకుంటారు. ఈ పండుగను పాల్గుణ పౌర్ణమినాడు జరుపుకుంటారు. హోలి హోలి రంగహోలి చెమ్మ కేళిర హోలి అనే పాటలు కూడా గుర్తొస్తున్నాయి కదా. శీతాకాలం నుంచి వేసవికాలంలో అడుగు పెడుతున్న సందర్భంగా ఈ పండుగ జరుపుకుంటారు. గతంలో గ్రామీణ ప్రాంతాల్లో మోదుగపూవులతో హోలిరంగులను తయారు చేసుకునే వారు. కానీ ఇప్పుడు నగరాల్లో రకరకాల రసాయన రంగులు దొరుకుతున్నాయి. కానీ ఇవి వాడటం వల్ల చర్మానికి కూడా హాని కలుగొచ్చు అని నిపుణులు చెబుతుంటారు. పసుపు, కుంకుమ గులాలు వాడితే ఆరోగ్యరీత్యా కూడా మంచిది. అయితే కుల మత బేధం లేకుండా భారతదేశంలో ఎంతో ఆనందంగా జరుపుకుంటారు. రాష్ట్రపతి భవన్ మొదలుకొని, రాజ్ భవన్ వరకు దీన్ని జరుపుకోవడం అలవాటు. ఈ పండుగను కేవలం భారతదేశంలోనే కాకుండా భారతీయులు వలస వెళ్లిన ప్రతి దేశంలోనూ జరుపుకుంటున్నారు. అయితే విదేశాల్లో పండుగ రోజు సెలవు ఉండదు కాబట్టి వారికి అనుకూలంగా వారంతపు సెలవురోజుల్లో ఈ పండుగను జరుపుకోవడం అలవాటు. ఈ సారి కొందరు ఫిబ్రవరి 28 నాడు జరుపుకుంటే మరి కొందరు మార్చి 1వతేదీన జరుపుకుంటున్నారు. కానీ అందరికంటే ముందే ఫిబ్రవరి 25వ తేదీన ఆక్లాండ్ (న్యూజిలాండ్)లో జరుపుకుంటున్నారు. ఈ పండుగ రోజున పిల్లలంతా ఎప్పుడు తెల్లవారుతుందా ఎవరిపై రంగులు చల్లుదామా అని ఆలోచిస్తుంటారు.. కదూ.. అయితే అందరు రంగుల కేళిని చాలా సున్నితంగా ఆడాలి. కేళి అంటే ఆట. రంగులకేళి అంటే రంగుల ఆట అని. ఈ పండుగ రోజున మధ్యాహ్నం వరకు రంగులు చల్లుకుని స్నానాలు ముగించుకున్న తర్వాత




మిఠాయిలు పంచుకోవడం అలవాటు. అంతేకాదు పిల్లల మెడల్లో కుడుకుల పేర్లు, బత్తీస పేర్లు వేయడం కొన్ని కుటుంబాల్లో సంప్రదాయం. కరీంనగర్ జిల్లా కేంద్రం సమీపంలో నల్లగొండ అనే ఊరు. అక్కడ ఒక కొండపై లక్ష్మి నరసింహ స్వామి ఆలయం వద్ద జాతరగా జరుగుతుంది. ఆ పరిసర గ్రామాల వారు పండుగ కాగానే అందరు జాతరాకు వెళ్లే వారు. ఇది నా బాల్య జ్ఞాపకం. బహుష ఇప్పటికీ ఈ అలవాటు ఉంది. మరి ఇంత పసందైన పండుగ ప్రత్యేకంగా తెలంగాణ ప్రాంతంలో ఎంతో ఉత్సాహంగా జరుపుకుంటారు. వావి వరసలు లేకుండా అందరిపై రంగులు చల్లుకోవడం ఒక ఆనందం. మరి మీరు కూడా చాలా జాగ్రత్తగా పండుగను జరుపుకోవాలి. కళ్లలో రంగులు పడకుండా చూసుకోవాలి. మోటు సరసాలకు దూరంగా ఉండాలి. సరేనా.. రంగుల పండుగలో మునిగి తేలండి ఆనందించండి.. సరేనా..


- టి. వేదాంతసూరి

బంగారు పలుకు

ఎంతటి శత్రువునైనా ప్రేమతో చూడాలి.


- గాంధీజీ





వెన్నెల బాల

పుస్తకాల తోట



ఏమర్రా బుజ్జాయిలూ! ఏమిటి దీర్ఘంగా ఆలోచిస్తున్నారు రాబోయే పరీక్షలకోసమా! ఏమీ భయం లేదు. భయం దూరం చేసుకుంటేనే పరీక్షలు చకచకా రాసేయొచ్చు. అందుకోసం మీకు ఈ వారం పుస్తకాల తోటలో చక్కని బాలగేయాల పుస్తకం గురించి చెబుతానే! ఇవి చదివితే గాల్లో తేలినంతగా ఉయ్యాల ఊగినంత ఆనందం కలుగుతుంది తెలుసా? 'వెన్నెల బాల' అనే పేరుగల ఈ బాలగేయాల పుస్తకం ఖమ్మంకు చెందిన సునంద అత్తమ్మ వ్రాసింది. ప్రతి గేయంకు ఒక బుల్లి బొమ్మ కూడా ఉంది. ఎంత ముద్దుగా వున్నాయో ఈ గేయాలు కేవలం చదువుకుని పాడుకోవడానికే కాదు ఎంచక్కా అభినయం చేసుకుంటు ఆడుకోవడానికి కూడా వీలుగా ఉన్నాయి.

''పిల్లలమూ మేం పిల్లలమూ'' అంటూ సాగే గేయంలో మీరు చేసే చెయ్యాల్సిన పనుల గురించి సునంద అత్తయ్య ఎంత చక్కగా చెప్పిందో మీరే మచ్చుకు చదవండి. అమ్మగోరు ముద్దలు తింటూ/ కమ్మనికలలు కంటాము/ నాన్న చెప్పే మంచి మాటలు/ కసిరి విసురుగా కోపం చేస్తే/ కంటికి దూరం దాక్కుంటాం/ ప్రేమగ పిలిచి తాయిలమిస్తే / కబురులు ఎన్నో చెబుతాము

మనఅందరం భయపడే ఎండలు గురించి ఎంత చక్కగా చల్లగా చెప్పారో ఎండలు గేయంలో ఇది చదివితే ఎండల గురించిన భయం పోవడం ఖాయం. ఇంకా ఇందులో మనకు ఇష్టమైన మువ్వలు గురించి బాల్యం, ఆనందం, ఆకాంక్ష, తెలుగుభాష, చిలక, వర్షం, పడవ వంటి వాటి గురించి భలే భలే గేయాలు ఎంత ముద్దుగా వున్నాయో!! చదివే కొద్ది మళ్లీ మళ్లీ చదవాలనిపిస్తాయి. చదువుతున్నంత సేపు మరో కొత్త లోకంలో తిరుగుతున్నట్టు అనిపిస్తుంది తెలుసా? ''కాగితం- ఇంగితం'' అనే గేయం మాత్రం మిగతా గేయాలన్నింటికన్నా చిత్రంగా వుంది తెలుసా? చిన్ని కాగితం మీలాంటి బుజ్జి పాపాయికి ఎలాంటి జ్ఞానోదయం కలిగించిందో తెలుసుకోవాలంటే నేను చెప్పడం కాదు గాని మీరు చదివితేనే గమ్మత్తుగా వుంటుంది అలాగే బాలకృష్ణుని గేయం కూడా సుమా!!

ఇంత చక్కని బుల్లి పుస్తకం చదువుతుంటే నిజంగానే వెన్నెల్లో విహరిస్తున్నట్టు వుంటుంది ఇంకెందుకు ఆలస్యం చదివేయండి చకచక.

దీనిలో మొత్తం పేజీలు 30, వెల: పదిరూపాయలు, బండారు పబ్లికేషన్ వారు ప్రచురించిన ఈ పుస్తకం

చిరునామా పురిమిళ్ల సునంద, ఇంటినెంబర్: 11-10-694/5 బుర్హాన్‌పురం, ఖమ్మం 507001 సెల్ : 9441815722

పరిచయకర్త: డాక్టర్ అమ్మిన

తగ్గని డిజిటల్ ప్రొవైడర్లు
మార్చి 2 నుంచి థియేటర్లు బంద్

దక్షిణాది ఐదు రాష్ట్రాల్లోని సినిమా థియేటర్లు మార్చి 2 నుంచి మొదలయ్యే బంద్ కారణంగా మూతపడనున్నాయి. డిజిటల్ ప్రొవైడర్లు అనుసరిస్తున్న విధానాలకు వ్యతిరేకంగా ఈ బంద్ జరగనుంది. ఒకప్పుడు సినిమా థియేటర్లకు రీళ్లతో కూడుకున్న బాక్స్‌లను పంపించేవారు. అయితే వాటి స్థానంలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం అందుబాటులోకి రావడంతో థియేటర్ల ప్రదర్శనారంగంలో మార్పులు చోటుచేసుకున్నాయి. శాటిలైట్ అనుసంధానంతో సినిమా ప్రదర్శనలో డిజిటల్ ప్రొవైడర్లు కీలకంగా మారారు. సినిమాల ప్రదర్శన విషయంలో ఒక్కో రాష్ట్రంలో ఒక్కోరకంగా డబ్బులు వసూలుచేస్తూ తాము నిర్ణయించిందే శాసనం అన్నట్లుగా మోనోపోలీగా ప్రొవైడర్లు వ్యవహరిస్తున్నారని చాలాకాలంగా విమర్శలు వెల్లువెత్తుతున్న సంగతి తెలిసిందే. ఇప్పటికే ఎందరో నిర్మాతలు, డిస్ట్రిబ్యూటర్లు, ఎగ్జిబిటర్లు దీనిపై నిరసన గళమెత్తి ప్రొవైడర్ల చర్యలను ఖండించారు కూడా. గత కొద్దిరోజులుగా డిజిటల్ ప్రొవైడర్లకు, దక్షిణాది ఐదు రాష్ట్రాలకు చెందిన జాయింట్ యాక్షన్ కమిటీకి మధ్య చర్చలు జరిగినప్పటికీ అవి ఫలప్రదం కాకపోవడంతో శుక్రవారం బెంగళూర్‌లో జరిగిన సమావేశంలో బంద్ చేయాలన్న నిర్ణయం జరిగిందని తెలుగు ఫిలిం చాంబర్ కార్యదర్శి, కమిటీకి చెందిన ముత్యాల రాందాస్ వెల్లడించారు. రెండు తెలుగు రాష్ట్రాలతో పాటు దక్షిణాదిలోని మిగతా రాష్ట్రాలైన తమిళనాడు, కేరళ, కర్ణాటక రాష్ట్రాల్లోని థియేటర్లు అన్నీ బంద్ కారణంగా మార్చి 2 నుంచి మూతపడనున్నాయని ఆయన తెలిపారు. జాయింట్ యాక్షన్ కమిటీకి డి.సురేష్‌బాబు అధ్యక్షుడిగా వ్యవహరిస్తుండగా, ఈ కమిటీలో తెలుగు చిత్ర పరిశ్రమకు చెందిన సి.కిరణ్ తదితరులు కూడా ఉన్నారు. అలాగే దక్షిణాది ఇతర సినీరంగాల వాళ్లను కలుపుకుని మొత్తం 45 మందితో ఏర్పడిన జాయింట్ యాక్షన్ కమిటీ అనివార్యమైన పరిస్థితులలో బంద్ నిర్ణయం తీసుకుందని తుమ్మలపల్లి రామసత్యనారాయణ చెప్పారు. సినిమా షూటింగ్‌లను బంద్ చేసే విషయం కూడా పరిశీలనలో ఉందని, దానిపై నిర్ణయం జరగాల్సి ఉందంటున్నారు. శనివారం హైదరాబాద్‌లో జరగబోయే ఫిలిం చాంబర్ ఎగ్జిక్యూటివ్ బాడీ మీటింగ్‌లో కూడా దీనిపై చర్చ జరగనున్నట్లు సమాచారం.

విజయ్ కొత్త అవతారం

విజయ్ దేవరకొండ నటిస్తున్న తాజా చిత్రం షూటింగ్ పూర్తయింది. జిఏ 2, యువీ క్రియేషన్స్ సంయుక్తంగా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఎస్‌కెఎన్ నిర్మాత. రాహుల్ సంకృత్యాన్ దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. విజయ్ టాక్సీవాలాగా కనిపిస్తారు. ఈ సినిమా టైటిల్ ఇంకా ప్రకటించలేదు.

నిర్మాత మాట్లాడుతూ విజయ్ దేవరకొండకు ఉన్న పాపులారిటీ, క్రేజ్ తగినట్టుగా ఈ చిత్రం ఉంటుంది. అన్ని వర్గాల ప్రేక్షకులను ఆకట్టుకునే విధంగా హీరో పాత్రని దర్శకుడు తీర్చిదిద్దాడు. షూటింగ్ పూర్తికావడంతో ప్రస్తుతం పోస్ట్‌ప్రొడక్షన్ పనులు జరుగుతున్నాయి. మే 18న సినిమాను విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నాం అన్నారు.

విజయ్ దేవరకొండ, ప్రియాంక జువాల్కర్, మాళవికా నాయర్, కల్యాణి, మధునందన్, రవిప్రకాష్, రవివర్మ, ఉత్తేజ్, విష్ణు తదితరులు ఇతర పాత్రధారులు.

ఈ చిత్రానికి ఛాయాగ్రహణం సుజిత్ సారంగ్, స్క్రీన్‌ప్లే, మాటలు సాయికుమార్ రెడ్డి, సంగీతం జిక్సన్ బిజాయ్.





పూజా హెగ్డే



ప్రభుదేవా

లక్ష్మి చిత్రంలో డ్యాన్స్‌లు అదరహో...

ఇండియన్ మైకేల్ జాక్సన్‌గా గుర్తింపు పొందిన ప్రభుదేవా తాజాగా ఓ డ్యాన్స్ కథాంశంతో రూపొందుతున్న లక్ష్మి చిత్రంలో నటిస్తున్నారు. కొరియోగ్రాఫర్‌గా, నటుడిగా, దర్శకుడిగా ఇలా అంచెలంచెలుగా ఆయన తన అభిరుచిని చాటుకున్నారు. తాను ఏ శాఖలో విజయాలు అందుకుని పేరుపొందినా డ్యాన్స్‌కు ఆయన విపరీతమైన ప్రాధాన్యాన్ని ఇస్తూనే వచ్చారు. దాదాపు ఐదేళ్ల క్రితం ఆయన కథానాయకుడిగా డ్యాన్స్ నేపథ్యంలో బాలీవుడ్‌లో ఎబిసిడి (ఎనీ బడీ కెన్ డ్యాన్స్) అనే చిత్రం వచ్చిన సంగతి తెలిసిందే. తాజాగా ఆయన ప్రధాన పాత్రలో రూపొందుతున్న లక్ష్మి చిత్రానికి ఎ.ఎల్.విజయ్ దర్శకత్వం వహిస్తున్నారు. తమిళంతో పాటు తెలుగులో కూడా ఈ చిత్రం విడుదల కానుంది. ఈ చిత్రంలో డ్యాన్స్ టీచర్‌గా ప్రభుదేవా పాత్ర మలచబడిందని, ఆయనకు విద్యార్థినిగా దిత్యాభాండే నటించినట్లు తెలిసింది. రియాల్టీ షో సూపర్ డ్యాన్సర్ పోటీ విజేతగా నిలిచిన దిత్యాభాండే ఈ చిత్రంలో ప్రభుదేవాకు సరిసమానంగా డ్యాన్స్‌లో అసమాన ప్రతిభ చూపిందని అంటున్నారు. తాజాగా విడుదల చేసిన ఈ చిత్రం టీజర్‌లో ప్రభుదేవాకు ఏ మాత్రం తక్కువ కాకుండా ఆ చిన్నారి చేసిన డ్యాన్స్ ఆకట్టుకుంటోంది. ఈ చిత్రం విడుదల తేదీని ఇంకా ఖరారు చేయకపోయినప్పటికీ వేసవిలో ప్రేక్షకుల ముందుకు తీసుకుని వచ్చేందుకు చిత్రబృందం సన్నాహాలు చేస్తోంది. ఇందులో ఐశ్వర్య రాజేష్ కథానాయికగా నటించగా, నిరవ్‌షా ఛాయా గ్రహణాన్ని అందించారు. శామ్ సి.ఎస్. సంగీతాన్ని సమకూరుస్తున్నారు.

ఆకృతి కోసం...

ఫిట్‌నెస్ అన్నది ప్రతీఒక్కరికీ అవసరమే. ఇక సినిమారంగంలో హీరోలకే కాదు హీరోయిన్లూ ఫిట్‌నెస్ కోసం ఎంతగానో పరిశ్రమిస్తుంటారు. రెగ్యులర్‌గా జిమ్ ప్రాక్టీస్ చేయడమే కాదు కొన్ని తరహా ప్రత్యేక పాత్రల కోసం, అలాగే పాత్ర డిమాండ్ మేరకు అందుకు తగ్గట్టుగా బాడీలాంగ్వేజ్‌ను మార్చుకోవడం చూస్తున్నదే. హీరోయిన్ల విషయానికి వస్తే ఒకప్పుడు జిమ్ ప్రాక్టీస్ అంతగా ప్రాచుర్యం పొందకపోయినా నేటి హీరోయిన్లకు వ్యాయామం నిత్యకృత్యమైపోయింది. కొందరు హీరోయిన్లు అయితే వత్తిడులను తగ్గించుకునేందుకు యోగాను ప్రాక్టీస్ చేస్తున్నారు. అగ్రశ్రేణి హీరోయిన్లు సమంత, రకుల్‌ప్రీత్‌సింగ్ వంటివారు లోగడ తాము చేస్తున్న జిమ్ ప్రాక్టీస్‌ను వీడియో రూపంలో, ఫొటోల రూపంలో పోస్ట్ చేశారు కూడా. కేవలం టాలీవుడ్‌లోనే కాదు కోలీవుడ్, బాలీవుడ్ వంటి భారతీయ సినీరంగంలోని చాలామంది తారలు వ్యాయామాన్ని తప్పనిసరిగా చేసుకున్నారు. తాజాగా మరో అందాల భామ పూజాహెగ్డే కూడా తన నాజూకుతనం, ఫిట్‌నెస్‌కు కారణం జిమ్ ప్రాక్టీసేనని చెప్పకనే చెప్పినట్లుగా అందుకు సంబంధించిన ఓ వీడియోను పోస్ట్ చేసింది. జిమ్‌లో ఓ క్రమ పద్ధతిలో ఆమె ఎంత పరిశ్రమిస్తుందో ఆ వీడియోలో కనిపిస్తోంది. ఈ పోస్ట్‌కు విపరీతమైన లైక్‌లు వస్తున్నాయి. ఇదిలావుండగా...నిన్నటివరకు తన కెరీర్ ఏమౌతుందోనని ఆందోళన చెందిన పూజ ఇప్పుడు ఆనందంతో ముందుకు సాగుతోంది. గతంలో టాలీవుడ్‌లో ఆమె నటించిన చిత్రాలు, బాలీవుడ్‌లో ఎంట్రీ ఇచ్చిన చిత్రాలు ఆశించినంతగా ఆడకపోవడంతో తన కెరీర్ ఎలా ముందుకు సాగుతుందోనని అప్పట్లో ఆమె భీతిల్లారు. అయితే అదే సమయంలో డి.జె. (దువ్వాడ జగన్నాథమ్) చిత్రంలో అవకాశం రావడం, ఆ చిత్రం బాక్సాఫీసు వద్ద బాగానే ఆడటంతో పూజాకు సినిమాలు వరుసపెట్టాయి. ప్రస్తుతం బెల్లంకొండ శ్రీనివాస్ సరసన సాక్ష్యం చిత్రంలోనూ, హిందీలో సల్మాన్‌ఖాన్ రేస్-3 చిత్రంలోనూ నటించడంతో పాటు రంగస్థలంలో ప్రత్యేక పాటలో కూడా ఆమె నర్తించింది. తాజాగా మహేష్‌బాబు, దర్శకుడు వంశీ పైడిపల్లి కాంబినేషన్‌లో తెరకెక్కనున్న చిత్రంలోనూ, జూ.ఎన్టీఆర్, దర్శకుడు త్రివిక్రమ్‌ల కలయికలో రూపొందుతున్న చిత్రంలో పూజహెగ్డే నటిస్తున్నట్లు తెలిసింది. ఇలా స్టార్ హీరోల సరసన వరుస అవకాశాలను అందిపుచ్చుకుంటూ పూజహెగ్డే అందరి దృష్టిని ఆకర్షిస్తోంది.

టాలీవుడ్‌లో శాండల్‌వుడ్ చిత్రాల జోరు..

దక్షిణాదిలో తెలుగు సినిమాకు కన్నడతో ఎక్కువ అనుబంధం ఉంటుంది. మన అగ్ర కథానాయకుల చిత్రాలు కన్నడనాట మంచి ఆదరణ పొందుతాయి. మన స్టార్‌ను అక్కడా స్టార్స్‌లాగే చూస్తారు. వాళ్లతో చూస్తే మనం కన్నడ చిత్రాలను చూసేది తక్కువ. అయితే నేరుగా కాకున్నా...త్వరలో రీమేక్‌ల రూపంలో కన్నడ చిత్రాలను తెరపై చూడబోతున్నాం. ఎందుకంటే ప్రస్తుతం కన్నడ చిత్రాలు తెలుగు చిత్ర పరిశ్రమను బాగా ఆకట్టుకుంటున్నాయి. శాండల్‌వుడ్ కొత్త తరహా చిత్రాలు తెలుగులో జోరుగా పునర్నిర్మాణమవుతున్నాయి.

క్యాంపస్ లవ్ స్టోరీలు ఎప్పుడూ ప్రేక్షకులను అలరిస్తాయి. ఇలాంటి ప్రయత్నమే కిరిక్ పార్టీ చిత్రంతో చేశారు దర్శకుడు రిషబ్ శెట్టి. ఆయన దర్శకత్వం వహించిన కిరిక్ పార్టీ కన్నడలో అద్భుత విజయాన్ని సాధించింది. కాలేజీలో అల్లరి గ్యాంగ్ చేసే చేష్టలు థియేటర్‌లో నవ్వులు పూయించాయి. ఈ సినిమా ప్రస్తుతం తెలుగులో కిర్రాక్ పార్టీ పేరుతో పునర్నిమానమైంది. నిఖిల్, సిమ్రాన్, సంయుక్త హెగ్డే నాయికలుగా నటించారు. శరన్ కొప్పిశెట్టి దర్శకత్వం వహించిన కిర్రాక్ పార్టీ వచ్చే నెలలో విడుదలకు సిద్ధమవుతోంది.

విద్యా విధానంలో లోపాలను చూపిస్తూ కన్నడలో తెరకెక్కిన చిత్రం ఫస్ట్ ర్యాంక్ రాజు. అన్ని పరీక్షల్లో ముందుండాలని, తనే మొదటి స్థానంలో నిలవాలనే పట్టుదల గల విద్యార్థి రాజు. అతనో పుస్తకాల పురుగు. ఈ పాత్రను ఆధారంగా చేసుకుని విద్యా వ్యవస్థలో జరిగే తంతును వినోదాత్మకంగా చూపించారు దర్శకుడు నరేష్ కుమార్. ఈ సినిమా తెలుగులో అదే పేరుతో పునర్నిర్మాణమవుతోంది. దర్శకుడు మారుతి ఈ సినిమాకు సమర్పకులుగా వ్యవహరిస్తుండగా...గల్ఫ్ చిత్ర హీరో చేతన్ మద్దినేని ప్రధాన పాత్రలో నటిస్తున్నారు. ఈ సినిమా ప్రస్తుతం రెగ్యులర్ చిత్రీకరణలో ఉంది.

గతేడాది దర్శకుడు పవన్ కుమార్ కన్నడలో తెరకెక్కించిన యూటర్న్ సినిమా ఘన విజయం సాధించింది. ఓ ఫ్లైఓవర్ దగ్గర అనేక ప్రమాదాలు జరుగుతుంటాయి. వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించకపోవడం వల్లే ఈ దుర్ఘటనలు జరుగుతున్నాయని అంతా అనుకుంటారు. అయితే ఈ ప్రమాదాల వెనుక ఉన్న కుట్ర కోణాన్ని తన పోలీసు మిత్రుడితో కలిసి ఓ యువ పాత్రికేయురాలు ఛేదిస్తుంది. మాతృకలో శ్రద్ధా శ్రీనాథ్ నటించిన పాత్రను తమిళంలో సమంత పోషించబోతోంది. కథ బాగా నచ్చిన సమంత యూటర్న్ లో నటిస్తోంది. త్వరలో పాత్రికేయురాలిగా సమంతను చూడబోతున్నారు ప్రేక్షకులు.



సమంత



ఫస్ట్ ర్యాంక్ రాజు



కిర్రాక్ పార్టీ



యు టర్న్

సస్పెన్స్ థ్రిల్లర్ ఎం6

మారుతి, శ్రావణి, ప్రియ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న సినిమా ఎం6. జైరామ్ వర్మ దర్శకత్వం వహిస్తున్నారు. విశ్వనాథ్ ఫిలిం ఫ్యాక్టరీ, శ్రీలక్ష్మి వెంకటాద్రి క్రియేషన్స్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నాయి. సస్పెన్స్ థ్రిల్లర్ కథాంశంతో తెరకెక్కిన ఎం6 చిత్ర ట్రైలర్ విడుదల కార్యక్రమం హైదరాబాద్ ప్రసాద్ ల్యాబ్స్‌లో జరిగింది. ఈ సందర్భంగా దర్శకుడు జై రామ్ వర్మ మాట్లాడుతూ...సస్పెన్స్ థ్రిల్లర్ కథతో ఈ చిత్రాన్ని రూపొందించాను. వినోదాత్మకంగా కథనం సాగుతుంటుంది. యువతకు కావాల్సిన సందేశం చెబుతున్నాం. సంగీతం, సినిమాటోగ్రఫీ ప్రధాన ఆకర్షణగా నిలుస్తాయి. అన్నారు. కథానాయకుడు మారుతి మాట్లాడుతూ...నేను నటిస్తున్న తొలి చిత్రమిది. నాది బెంగళూరు అయినా తెలుగు సినిమాలంటే చాలా ఇష్టం. అందుకే నా తెరంగేట్రం తెలుగు సినిమాతో కావాలని అనుకున్నాను. నటనలో శిక్షణ తీసుకోలేదు. దర్శకులు ఎలా చెబితే అలా నటిస్తూ వచ్చాను అన్నారు. నిర్మాత విశ్వనాథ్ తన్నీరు మాట్లాడుతూ...దర్శకుడు చెప్పిన కథ నచ్చి సినిమా నిర్మాణానికి ముందుకొచ్చాం. అనుకున్న దానికంటే ఇంకా ఆకట్టుకునేలా దర్శకుడు చిత్రాన్ని రూపొందించారు. అన్నారు.

రఘు, గోవింద, హరిత, వంశీ, ఇంద్రతేజ, రహీం, మురళీ తదితరులు నటించిన ఈ చిత్రానికి ఎడిటింగ్ - వంశీ కందాల, సినిమాటోగ్రఫీ - రియాజ్



మారుతి, శ్రావణి



అనురాగ్
శ్వేతా

ఈ క్షణమే ప్రారంభమైంది

అనురాగ్, శ్వేతా జంటగా జననీ క్రియేషన్స్ సంస్థ నిర్మిస్తున్న చిత్రం ఈ క్షణమే. సాయి దేవరామన్ ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తున్నారు. ఈ క్షణమే చిత్ర ప్రారంభోత్సవం హైదరాబాద్ రామానాయుడు స్టూడియోలో జరిగింది. దర్శకులు బి. గోపాల్ ఈ కార్యక్రమానికి అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నిర్మాత లక్ష్మణాచారి మాట్లాడుతూ...కథే ప్రధాన బలం అని నమ్ముతున్నాం. మా చిత్రానికి మంచి కథ కుదిరింది. మా సంస్థలో తొలి చిత్రమిది. ప్రేక్షకుల ఆదరణ పొందుతుందని ఆశిస్తున్నాం. మొత్తం చిత్ర బృందానికి పేరు తీసుకొచ్చే సినిమా కావాలి అన్నారు. కథానాయకుడు అనురాగ్ మాట్లాడుతూ...నాకీ అవకాశం ఇచ్చిన దర్శక నిర్మాతలకు కృతజ్ఞతలు. మంచి చిత్రంతో తెరకు పరిచయం అవడం సంతోషంగా ఉంది. మరో పది రోజుల్లో రెగ్యులర్ చిత్రీకరణ ప్రారంభిస్తాము అన్నారు. ఈ కార్యక్రమంలో నటుడు సంపూర్ణేష్ బాబు, డాక్టర్ ప్రకాశ్, కిలారీ మనోహర్ తదితరులు పాల్గొన్నారు. ఈ చిత్రానికి సినిమాటోగ్రఫీ - సతీష్, పాటలు - అనంత్ శ్రీరామ్, మాటలు - హేమంత్ కార్తీక్.